

THE LARGEST CIRCULATED TELUGU WEEKLY
స్వాతి
ESTABLISHED 1984
₹20
5.4.2019
ఆర్థిక ఆనందం


"రోజంతటి అలసట తరువాత
నాకు ఇస్తుంది క్రొత్త ఉత్సాహం"
నా తైలం నాకు ఇస్తోంది
రెండు లాభాలు
మరి మీది ?
"నా జుట్టును ఉంచుతుంది
అందంగా ఎల్లప్పుడూ"
"ఇంక ఏ తైలమైనా నాకు నవరత్న లైట్ లాగా టెన్షన్ నుండి విముక్తి మరియు జుట్టును పొడవుగా, ఒత్తుగా మరియు అందంగా చేసే రెండు లాభాలు ఇవ్వలేదు.
ఇందులోని జాగ్రత్తగా ఎంపిక చేయబడిన 9 ఆయుర్వేద వనమూలికలు, నా తలను చల్లగా ఉంచుతూ టెన్షన్, తలనొప్పి మరియు అలసటను తొలగిస్తూ, దీనిలోని గ్రీన్ అల్మండ్ మరియు మహాభృంగరాజ్ వంటి ముఖ్య వనరులు నా జుట్టును ఆశ్చర్యకరంగా ఒత్తుగా చేసి మెరుపు నందిస్తాయి.
సాయంత్రం రోజూ యొక్క, నా అలసటను తొలగించడానికి నవరత్న లైట్ తో నా తలను తేలికగా మసాజు చేయవలసి ఉంటుంది. దీనివలన మరునాటి ఒత్తిడిని ఎదుర్కొనేందుకు సరిక్రొత్త ఉత్సాహాన్ని పొందగలను
కాబట్టి నవరత్న లైట్ ని ఈనాటినుంచే వాడండి మరియు పొందండి రెండు లాభాలు."
హాయి హాయి
Cool Cool
Himani
Navratna
OIL
Lite
Navratna
OIL
Lite



Dazzle with Extra ordinary skin
glycerine
with extra goodness of
natural herbs to give
extra smoothness
extra glow
extra moisture
NEW
emami
PURE SKIN®
GLYCERINE BAR
emami
PURE SKIN
emami
PURE SKIN
emami
PURE SKIN
GLYCERINE BAR
emami
Saffron
Makes skin even toned giving it a natural glow.
Turmeric
Makes skin radiant and soft.
Olive
Moisturizes the skin making it soft and supple naturally.
Aloe Vera
Repairs damaged skin and stimulates skin growth making you look young.
Swiss Apple
Prevents skin pigmentation from UV rays.
Almond
Nourishes and tones the skin.

©
THE LARGEST CIRCULATED TELUGU WEEKLY
సచిత్ర వార పత్రిక
స్వాతి ©
FOUNDER PROPRIETOR EDITOR : VEMURI BALARAM

ఏకాగ్రత

చిత్రకారులు, కవులు మొదలైనవారు ఏకాగ్రతను అవలంబిస్తుంటారు. అలాగే ఓ గొప్పలెక్క చేయాలన్నా ఏకాగ్రత అవసరం.

ఉన్నత పరీక్షలు రాసే విద్యార్థులు కూడా ఏకాంతాన్ని, ఏకాగ్రతను కోరుకుంటారు.

సామాన్యంగా ఒక చిన్న సూది బెజ్జం లోకిదారాన్ని ఎక్కించవలనన్నా, సూక్ష్మమయిన గురితో లక్ష్యాన్ని ఛేదించాలన్నా ఏకాగ్రత అవసరం. కనుకే మహర్షులు, యోగీశ్వరులు ఏకాంతమున చెత్తైకాగ్రత కలిగి పరమాత్మానుభవాన్ని పొందారు.

వర్తమానకాలంలో ఇంద్రియపరవశులైనవారికి ఇది కొంత కఠినంగా లేక అనవసరంగా తోచినా ఇంద్రియాలను జయించి,

ఇంద్రియాతీతమయిన పరబ్రహ్మాన్ని పొందిన వారికి ఇది అతిశయోక్తిగా అనిపించదు.

శ్రీ బుద్ధ,శ్రీ యేసు, శ్రీ మహమ్మద్ మొదలైన పరమహంసల యొక్క చరిత్రను జీర్ణం చేసుకున్న వారికి ఇది సత్యంగానే, అనవసరంగానే అనిపిస్తుంది. మన వేదాంత గ్రంథాలు, ఉపనిషత్తులు, భగవద్గీత మొదలైన ఆర్షగ్రంథాలన్నీ ఈ పరమసత్యాన్నే తెలియజేస్తున్నాయి.

బుద్ధుడు మొదలైన మహనీయులంతా జనులకు ధర్మాన్ని, జ్ఞానాన్ని, దైవతత్వాన్ని బోధించలేదా అన్న ప్రశ్న ఒకటి బయటపడుతుంది.

అయితే ఆ పరమసత్యాన్ని,ఆ దైవత్వాన్ని పొందే వరకు ఆ మహనీయాత్ములు ఏకాంతమున ఏకాగ్రత కలిగివుంటారని, దానిని పొందినతర్వాత జన సమూహానికి వచ్చి బోధించారని వారి చరిత్రలో మనకు తెలుస్తుంది.ఘటము కాలినతర్వాత నీటిలో వుంచినా, వానలో తడిసినా కరగదు. కాలకమునుపు నీటిలో వుంచినా, వానలో తడిసినా కరుగుతుంది. ముముక్షువులు గ్రహిస్తే చాలు.

-శ్రీ మలయాళ స్వాములవారు



పాఠక దేవుళ్ళకు నమస్కారం


ఎడిటర్
వేమూరి బలరామ్

ESTABLISHED 1984 | సంపుటి 35 | 5.4.2019 | సంచిక 40
అనిల్ బిల్డింగ్స్ సూర్యారావుపేట పోస్ట్ బాక్స్ 339 విజయవాడ 520 002

Live a life of abundance by counting your blesings

సీరియల్స్

కథలు



ముఖచిత్రం పూజాహెగ్డే

చందాను www.swatipublications.com వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చు
E-mail: advtswati@gmail.com swativja@eth.net

విడిప్రతి ₹20 12 నెలలకు ₹1076
విదేశాలకు సంవత్సర చందా (ఎయిర్ మెయిల్) ₹6666 (100 డాలర్లు)

Editor : VEMURI BALARAM Swati Publications Anil Buildings Suryaraopet Vijayawada 520 002 Printed and Published by the owner VEMURI BALARAM
Printed at Anil Swati Press Autonagar Vijayawada Cover at Kala Jyothi Process Pvt.Ltd., Hyderabad
Tel.: (0866) 243 1862 243 4017 Advt. 243 1233 Mktg. 243 3938 Fax: 0866-243 0433

Maddipati Lakshmi Narayana Chowdary Memorial Trust

MLNC
MEMORIAL TRUST

విజ్ఞాపన


ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా

దెందులూరు గ్రామంలో అక్షయపాత్ర

విద్యా వైద్య సౌకర్యాలు, ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలకు కల్పించడానికి ఏర్పడిన మద్దిపాటి లక్ష్మీనారాయణ చౌదరి మెమోరియల్ ట్రస్టుకు శ్రీ ఎమ్.ఎస్.రామమోహన్‌రావు గారు మేనేజింగ్ ట్రస్టీ. వీరు చెన్నై బ్రహ్మయ్య అండ్ కంపెనీ చార్టర్డ్ ఎకౌంటెంట్స్ సంస్థ మద్రాసులో సీనియర్ పార్టనర్ మరియు రమేష్ హాస్పిటల్స్ ఛైర్మన్.

ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లాలోని పదివేలమంది పైచిలుకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అక్షయపాత్ర సంస్థ ద్వారా మధ్యాహ్న భోజనం సరఫరా చేయుటకు మరియు పేద, బడుగు వర్గాలకు "అన్నా క్యాంటీన్" ద్వారా ఆహార పదార్థములు అందించుటకు దెందులూరు గ్రామములో కోటి రూపాయలు విలువచేసే స్థలములో మూడుకోట్ల రూపాయలు (ఫిబ్రవరి 15వ తేదీ వరకు ఖర్చు పెట్టినది 1.9 కోట్లు) విలువ చేసే "అక్షయపాత్ర వంట భవనము" నిర్మించి హెచ్.కె.ఎమ్. చారిటబుల్ ఫౌండేషన్‌కు ఇచ్చుటకు మద్దిపాటి లక్ష్మీనారాయణ చౌదరి మెమోరియల్ ట్రస్ట్ నిర్ణయించినది.

పశ్చిమగోదావరి జిల్లాలోని పాఠశాలలకు, అన్నాక్యాంటీన్లకు ఆహారపదార్థములు సరఫరాచేయుటకు కావల్సిన రవాణావాహనములు, వంటసామానులు మొదలైన పరికరములు సమకూర్చుటకు సుమారు 2.5 కోట్ల రూపాయలు ఎనగ్జర్-A అదనంగా అవసరమవుతుంది. ఎమ్.ఎల్.ఎన్.సి ట్రస్ట్‌కు ఇచ్చే విరాళము లన్నిటికీ సెక్షన్ 80-జి, ఇన్‌కమ్‌టాక్స్ యాక్ట్1961 ప్రకారము మినహాయింపు వర్తిస్తుంది. వ్యక్తిగతంగానూ, సంస్థాపరంగానూ పవిత్రమైన కార్యక్రమానికి ముఖ్యంగా సమాజంలోని బడుగు బలహీనవర్గాలకు చెందిన పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడానికి పేద ప్రజలకు ఆహారాన్ని సరఫరా చేయటానికి వదాన్యులైన మీ చేయూత ఎంతైనా అవసరం.



ఆరోగ్యంగా, ఆనందంగా విద్యాభ్యాసాన్ని పిల్లలు గడపటానికి పేద ప్రజలు పౌష్టికాహారాన్ని పొందటానికి మీ వదాన్యత ఎంతగానో ఉపయోగపడుతుంది.

Maddipati Sita Rama Mohan Rao
Managing Trustee

ఎమ్.ఎస్.రామమోహన్ రావు, మేనేజింగ్ ట్రస్టీ

నెం.54-16-14, రమేష్ హాస్పిటల్ రోడ్, విజయవాడ-520 008, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 9951883888, 9985663333

అత్యధిక సర్క్యులేషన్‌గల ఏకైక తెలుగు వారపత్రిక



సాక్షి

22.3.2019

'హెల్త్ బిట్స్' సూచనలు ఆకట్టుకున్నాయి. 'సత్యాన్వేషణ'లో పంచాయతనం గురించి విశ్లేషణ ఆధ్యాత్మికంగా ఉంది. 'మిజోరాం ప్రజల ఆతిథ్యం' ఎంతో ఉన్నతంగా ఉంది.

సుభద్ర నాదెళ్ళ రాజమండ్రి

జీవితం సఫలం కావాలంటే, ఉత్సాహం, సాహసం, ధైర్యం ఉండాలి.

ప్రయత్నంలో సాధనపరులై, దీక్షా బద్ధులై, చురుకుదనం కలిగిన గిత్తల్లా ఉత్సాహంగా ఉండాలన్న సందేశం అందరికీ శిరోధార్యం.

'అనిల్' పేజీలోని చిరువ్యాసాలన్నీ ఉపయోగకరంగా ఉన్నాయి.

ఎన్.ఎస్.సి.బోస్ విశాఖపట్నం

'చందమామ రావే' కథలో విచ్చలవిడిగా దానధర్మాలు చేస్తే చివరకు అన్నివిధాలా నష్టపోతారని చక్కనినీతిని బోధించారు. 'బంధు' కథ నీతికి, నిజాయితీకి దర్పణం పట్టింది.

'ది మేనేజర్' కథలో అహంభావం లేకుండా అందరితో కలసిమెలసిఉంటే ఎంతటి ఔన్నత్యానికైనా ఎదగవచ్చని చక్కగా చాటిచెప్పారు. 'ఈ శీర్షిక మీదే', 'B హ్యాపీ' నవ్విస్తున్నాయి.

ఎన్.శేషగిరిరావు రాజమహేంద్రవరం

జి.ఎస్.టి.గురించి మంచి చెడులు, ఇంకా రావలసిన మార్పుల గురించి చక్కగా విశ్లేషించారు.

కొత్తగా దంపతులైనవారు ఎలా నడుచుకోవాలి, జీవితం ఎలా పండించుకోవాలి... చక్కని గైడెన్స్ ఇచ్చారు.

'అందాలకు కోణాలు అనేకం' కథ అద్భుతంగా వుంది.

క్రైం ప్రధానాంశంగా సాగుతున్న రెండు సీరియల్స్ ఎంతో బాగున్నాయి. అలాగే రొమాంటిక్ సీరియల్ 'రెండు అబద్ధాలు' సెమీ హిస్టారికల్ 'ఇద్దరి కలయిక' ఆసక్తికరంగా అలరిస్తున్నాయి.

పి.శాండిల్య కాకినాడ

'సత్యాన్వేషణ'లో శ్రీకృష్ణ ప్రార్థన శ్రీ జగద్గురువుని ప్రార్థించి అంజలి ఘటింపచేసింది.

దైవసాక్షాత్కారం పొందాలన్నా,మరే కార్యసాధనకైనా 'సాధనయందు దీక్ష' అవసరమని శ్రీరామకృష్ణపరమహంస బోధన ద్వారా అవగతమయింది.

'అనిల్' శీర్షికలో పిల్లల గురించి తల్లులకిచ్చిన సలహాలు, సూచనలు ఆచరణీయం. 'హోలికా పూర్ణిమ' విశిష్టత తెలుసుకున్నాం.

'కొత్త ప్రారంభం', 'ఆహార కలుషితాలు', 'చిరుతిండ్లకు దూరం' స్పెషల్ ఫీచర్స్ విజ్ఞానాన్ని అందించాయి.

'వరఫలం' దిశానిర్దేశం చేస్తోంది.

'అందాల కోణాలు అనేకం', 'ది మేనేజర్' కథలు బాగున్నాయి. సీరియల్స్ ఆసక్తిగా సాగుతున్నాయి.

సి.వి.ఎస్.రావు సికింద్రాబాద్

ఇది మంచి సమయం



28.3.2019 నుండి 3.4.2019 వరకు శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, ఫాల్గునమాసం, కృష్ణపక్షం.

28.3.2019 గురువారం
తిథి: అష్టమి రా. 10.34 వరకు
నక్షత్రం: మూల ప. 10.10 వరకు
వర్జ్యం: ప. 8.27 నుండి 10.10 వరకు, రా. 8.47-10.33 వరకు
దుర్ముహూర్తం : ప. 10.15-11.02 వరకు, మ. 2.59-3.46 వరకు
రాహుకాలం: మ.1.43-3.12 వరకు
మంచి సమయం: సా. 4.10 నుండి 6.00 వరకు
సూర్యోదయం: 6.03కి
సూర్యాస్తమయం: 6.14కి

29.3.2019 శుక్రవారం
తిథి: నవమి రా. 12.49 వరకు
నక్షత్రం: పూర్వాషాఢ ప.12.41 వరకు
వర్జ్యం: రా. 9.40-11.28 వరకు
దుర్ముహూర్తం: ప.8.44 నుండి 9.31 వరకు. మ. 12.39-1.26 వరకు
రాహుకాలం: ప.10.47-12.15 వరకు
మంచిసమయం: ఉ.7.10 నుండి 8.00 వరకు
సూర్యోదయం: 6.02కి
సూర్యాస్తమయం: 6.14కి

30.3.2019 శనివారం
తిథి: దశమి రా. 3.23 వరకు
నక్షత్రం: ఉత్తరాషాఢ మ.3.37 వరకు
వర్జ్యం: రా. 8.09-9.58 వరకు
దుర్ముహూర్తం: ఉ. 6.22-7.56 వరకు
రాహుకాలం: ప. 9.18-10.47 వరకు
మంచి సమయం: సా.4.10 నుండి 5.00 వరకు
సూర్యోదయం: 6.01కి
సూర్యాస్తమయం: 6.14కి

31.3.2019 ఆదివారం
తిథి: ఏకాదశి పూర్తి
నక్షత్రం: శ్రవణం సా.6.46 వరకు
వర్జ్యం: రా.11.17-1.00 వరకు
దుర్ముహూర్తం: సా.4.35-5.22 వరకు
రాహుకాలం: సా. 4.40-6.09 వరకు
మంచి సమయం: ఉ. 7.03 నుండి 8.30 వరకు
సూర్యోదయం: 6.01కి
సూర్యాస్తమయం: 6.14కి

1.4.2019 సోమవారం
తిథి: ఏకాదశి ఉ. 6.04 వరకు
నక్షత్రం: ధనిష్ఠ రా.9.54 వరకు
వర్జ్యం: లేదు
దుర్ముహూర్తం : మ. 12.32 నుండి 1.21 వరకు.మ. 2.59-3.48 వరకు
రాహుకాలం: ఉ. 7.31-9.03 వరకు
మంచి సమయం: ఉ. 6.10 నుండి 7.00 వరకు
సూర్యోదయం: 6.00కి
సూర్యాస్తమయం: 6.14కి

2.4.2019 మంగళవారం
తిథి: ద్వాదశి ప. 8.39 వరకు
నక్షత్రం: శతభిషం రా.12.49 వరకు
వర్జ్యం : ఉ. 5.59-7.47 వరకు
దుర్ముహూర్తం: ప. 8.26-9.15వరకు రా.10.56-11.45 వరకు
రాహుకాలం: మ.3.11-4.43 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 5.59కి
సూర్యాస్తమయం: 6.14కి

3.4.2019 బుధవారం
తిథి : త్రయోదశి ప.10.56 వరకు
నక్షత్రం: పూర్వాభాద్ర రా.3.24 వరకు
వర్జ్యం : ఉ. 7.54-9.40 వరకు
దుర్ముహూర్తం: ప.11.41-12.30 వరకు
రాహుకాలం: మ.12.06-1.39 వరకు
మంచి సమయం: ఉ. 6.10 నుండి 7.30 వరకు
సూర్యోదయం: 5.58కి
సూర్యాస్తమయం: 6.14కి

* అనవసరంగా కొన్నవి అవసరానికి ఉపయోగపడతాయ్.



'అట్లాంటా'ని
గెలుచుకోవడం కోసం
ఆమెతో పరుగుపందెం పోటీలో
ప్రేమదేవత ఇచ్చిన గోల్డెన్ యాపిల్స్
సహాయం పొందాడో గ్రీకువీరుడు.
అయితే ఇప్పుడీ అందగత్తెను గెలుచుకోవడానికి
ఆమెను ప్రేమించిన ఓ యువకుడి చేతిలో
గోల్డెన్ యాపిల్ లేదుకానీ అంతకంటే విలువైన బ్రెయిన్‌మాత్రం
ఉంది. ఆ బ్రెయిన్‌తో అతనేం చేశాడో చదవండి.
ఆమెతో తన ప్రేమ చెలగాటాన్ని ఎలా ప్రారంభించాడో
'చెలగాటం' లో చదవండి.
త్వరలో ప్రారంభం!
బి.గీతిక
రొమాంటిక్ ఎడ్వంచరస్
సీరియల్
Courtesy : VANITHA

మహిళల ఓట్లే కీలకం

ఎన్నికల ప్రచారం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత మొదలైనట్లుగా కనిపిస్తుందేకాని వాస్తవ ప్రచారం ఎన్నికలకన్నా ఐదారు ముందు నెలలనుండే మొదలవుతుంది.

అందునా అధికారంలో వున్నవారికి ఆ ప్రచారాన్ని ప్రభుత్వపరంగా ప్రారంభించగల్గిన అవకాశంవుంటుంది. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల ప్రచారసరళిని గమనించేవారికి ఆ విషయం బాగానే అర్థమౌతుంది.

ఢిల్లీనుండి పాలించే ప్రధాని నరేంద్రమోడీ, అమరావతి కేంద్రంగా పాలనచేస్తున్న చంద్రబాబు నాయుడు ఏ వర్గాలను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నదీ గమనించేవుంటారు.

ఓటర్లలో ఏ వర్గం కీలకమవుతుందో, ఏ వర్గం వారిని ఆకట్టుకోవడం సులభంగా కన్పిస్తుందో,ఏ వర్గమైతే సంకుచిత అంశాలకు ఆవల తమ ఆర్థిక,సామాజిక ఎదుగుదలను చూసి ఓటు వేస్తారో ఆ వర్గాన్ని ఆకట్టుకునే పథకాలను అధికారంలోవున్నవారు అమలుచేస్తారు ఎన్నికల సమయంలో.

అలా చూసినపుడు జాతీయస్థాయిలో నరేంద్ర మోడీ,రాష్ట్రస్థాయిలో చంద్రబాబు నాయుడు మహిళలను ఆకట్టుకునే యత్నం చెయ్యటం సహజం.

మగువలను ఆకట్టుకుంటేనే విజయం

అధికారంలో లేనివారికి అటువంటి అవకాశం వుండదు. అందుకని మహిళలకోసం బృహత్తరమైన అంశం ఒకటి తీసుకుని ప్రచారంలోకి దిగుతారు.

అందులో భాగమే కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఇటీవల కాలంలో తరచుగా ప్రస్తావిస్తున్న చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లు.పాలక,ప్రధానప్రతిపక్షాలేకాదు ఇతర శక్తివంత ప్రాంతీయపార్టీలు కూడా మహిళను ఆకట్టుకునే అంశాలనే తమ ప్రచార అస్త్రాలుగా ఎంచుకోవడం జరుగుతున్నది.

నేడు ప్రతిపక్ష శిబిరంలో ఇద్దరు శక్తివంతమైన మహిళానేతలున్నారు. ఒకరు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ కాగా, రెండవది ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బి.ఎస్.పి. అధ్యక్షురాలు మాయావతి.

వీరితోపాటుగా జమ్మూ-కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తి కూడా మహిళా అంశాలను ప్రస్తావిస్తున్నది.

అయితే ఆమె ప్రభావం సొంత రాష్ట్రానికి ఆవల వుండదు. మాయావతి, మమతాబెనర్జీలిద్దరూ శక్తివంతమైన నాయకులు. ప్రతిపక్ష శిబిరం నుండిప్రధాని పదవికి రేస్‌లో వున్నవారు.

అందుకే వారు మహిళల భద్రత, మహిళా సాధికారత గురించి ప్రచారంలో ప్రస్తావిస్తున్నారు.

కేవలం ప్రస్తావించటమేకాదు మమతాబెనర్జీ ఒక అడుగు ముందుకు వేసింది.

తన పార్టీ తృణమూల్ కాంగ్రెస్ తరపున 40 శాతం మంది మహిళలను నిలబెట్టింది. ఆ అభ్యర్థుల్లో ఎక్కువమంది టీవీనటులు, సినీతారలు వున్నారు. అది వేరే విషయం. అయితే 'మహిళల గురించి ఆలోచించే పార్టీ మాది' అనే సందేశం ప్రజలలోకి పంపగలిగింది. మహిళలకు అభ్యర్థుల జాబితాలో ఆ స్థాయిలో ప్రాధాన్యతనివ్వకపోయినా పార్టీ మొత్తం నా గుప్పిట్లో పనిచేస్తున్న వైనం మరచిపోవద్దు అన్నది మాయావతి వాదన. ప్రచారంలో కూడా మాయావతి ఆ విషయమే ప్రస్తావిస్తున్నది.

ఓటు వేసే మహిళలు పెరుగుతున్నారు

'మన పార్టీ పురుషులందరినీ నేను నియంత్రిస్తా' అంటూ ఆమె హామీ ఇచ్చింది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్‌లో మహిళలకు కరువైన రక్షణ గురించి ఆమె విశేషంగా ప్రచారం చేస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ సి.ఎం. చంద్రబాబునాయుడు ఎన్నికలకు ఆరు నెలల ముందునుండే మహిళా ఓటర్లను ఆకట్టుకునే పథకరచన చేశాడు. ఆ ఆలోచన నుండి వచ్చినవే డ్వాక్రా మహిళ పసుపు కుంకుమ కార్యక్రమాలు. మహిళలకు ముందస్తుగా చెక్కుల పంపిణీలు.



నేటి బ్యాంకింగ్ రంగాన్ని కొంతమంది తమ అధీనంలోకి తీసుకుని శాసిస్తున్నారు.
-రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు

జాతీయస్థాయిలో బిజెపి, కాంగ్రెస్‌లు రెండూ మహిళా ప్రాధాన్యతా పార్టీలుగా చెప్పుకోవటానికి నానా తంటాలుపడుతున్నాయి.

కేంద్రప్రభుత్వంలో కీలకమైన రక్షణ, విదేశాంగ వ్యవహారాల శాఖలు మహిళలైన నిర్మలా సీతారామన్, సుష్మాస్వరాజ్‌ల చేతికి అప్పగించిన వైనం ప్రస్తావిస్తున్నారు. పార్టీలో వివిధ స్థానాలలో వున్న మహిళలను ప్రచారంలో ప్రముఖంగా కనిపించమన్న ఉత్తర్వులు ఇచ్చింది భారతీయ జనతా పార్టీ.

కాంగ్రెస్ పార్టీ చివరిక్షణంలో ప్రియాంక వాద్రాని రంగంలోకి దించింది, మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకే. కీలకమైన ఉత్తరప్రదేశ్ తూర్పుప్రాంతంలో మహిళలకు అతి చేరువగా వెళ్ళి ప్రచారం నిర్వహించటానికే ప్రియాంకను రంగంలోకి దించింది కాంగ్రెస్. ప్రస్తుతం ప్రియాంక ప్రచారం మహిళను ఆకట్టుకుంటున్నదన్నది వార్త.

కేంద్రంలో అధికారం చేపట్టినప్పట్నుండి నరేంద్ర మోడీ అమలుచేస్తున్న పలు పథకాలు మహిళలను దృష్టిలో పెట్టుకుని రూపొందించినవే.

స్వచ్ఛ భారత్ పథకం, మరుగుదొడ్ల నిర్మాణం రెండూ మహిళలను ఆకట్టుకునే పథకాలే.

ఇంటింటికీ ఉచిత వంటగ్యాస్ సరఫరా పథకమైన 'ఉజ్వల' మగువలను మెప్పించినదే. అదేవిధంగా ప్రతిఒక్కరికీ బ్యాంక్ ఎకౌంట్స్, మహిళల ఆరోగ్యఅంశం మీద ప్రత్యేక దృష్టిపెట్టిన పథకాలే. బిజెపి ముస్లిమ్ మహిళలను తలాక్ రద్దు చట్టంతో ఆకట్టుకుంది.

తలాక్‌కి ప్రత్యామ్నాయచట్టంగా ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రతిపాదించినది. పార్లమెంట్ ఆమోదంపొందకపోవడం వేరే విషయం. ఐతే తలాక్ ద్వారా అన్యాయం అయిపోతున్న మహిళలను ఆదుకునే ప్రభుత్వంగా నరేంద్రమోడీ నిలవగలిగాడు.

గత యు.పి.శాసనసభ ఎన్నికల్లో బిజెపికి సంపూర్ణ మెజారిటీ లభించటంలో ముస్లిమ్ మహిళల పాత్ర వుంది. బాలికలస్థాయినుండి వృద్ధుల వరకు అన్ని దశలలో మహిళలకోసం ప్రత్యేక పథకాలను రూపొందించటంలో అన్ని ప్రభుత్వాలు పోటాపోటీగా వ్యవహరిస్తున్నాయి. 'బేటీ బచావో' నినాదం అందులో భాగమే. విద్యార్థినులకు ఉచిత

విద్య దాదాపు అన్ని రాష్ట్రాలూ అమలుచేస్తున్నాయి. బెంగాల్ ప్రభుత్వం విద్యార్థినులందరికీ వారి విద్యా స్థాయినిబట్టి స్కాలర్‌షిప్‌లు మంజూరుచేస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత యూనిఫామ్స్, సైకిళ్ళ పంపిణీ జరిగింది. ఇలా ప్రతి ఒక్క ప్రభుత్వం, పార్టీ మహిళలమీద ప్రత్యేక ప్రేమ ప్రదర్శించటానికి కారణం గత పలు ఎన్నికలుగా మహిళా ఓటర్లు తీర్పును ప్రభావితం చెయ్యటమే.

భారతదేశంలో మహిళాఓటర్ల మనస్తత్వం, వారి ఓటింగ్ సరళిమీద జరిగిన పలు అధ్యయన ఫలితాలు ఇటీవలికాలంలో విడుదలయ్యాయి. ఆ అధ్యయనాలన్నింటిలో మహిళలు పార్టీల భవిష్యత్తును తారుమారు చేయగలిగిన శక్తిని కలిగివున్నారని నిరూపించబడింది.

మహిళల ఓట్లు గణనీయంగా పెరిగాయి. సామాజికంగా వచ్చిన మార్పులు, పెరిగిన మహిళ విద్య శాతం, మహిళా-సాధికారత, మహిళా ఉద్యమాలు వగైరాలన్నీ కలిసి మహిళలు స్వతంత్రంగా ఆలోచించి, తమ ఓటింగ్ నిర్ణయాన్ని తీసుకుంటున్నారు. ఆ స్వతంత్ర భావనే మహిళలు అధికసంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనేలా చేస్తున్నది.

1967 ఎన్నికల్లో పురుషులలో 66.7 శాతం ఓటింగ్ నమోదుకాగా, మహిళలు కేవలం 55.5 శాతం మాత్రమే ఓటింగ్‌లో పాల్గొన్నారు.

అటువంటిది 2014 ఎన్నికల్లోకి వచ్చేసరికి పురుషుల ఓటింగ్ కేవలం 0.4 శాతం మాత్రమే పెరగ్గా, మహిళల ఓటింగ్ 9.8శాతం పెరిగింది.మొత్తం 65.3 శాతం మహిళలు ఓటింగ్‌లో పాల్గొని,బిజెపి గెలుపులో కీలకపాత్ర పోషించారన్నది విశ్లేషణ.

ఓటింగ్‌లో పాల్గొనాలనే ఉత్సాహం మహిళల్లో పెరిగింది. ఇదివరలో మహిళలు ఓటర్ల జాబితాలో పేరు చేర్చుకునేందుకు అంతగా ఉత్సాహం చూపేవారు కాదు. కాని ప్రస్తుతం తమకు ఓటరు కార్డు

పోటీ అభ్యర్థుల్లో మాత్రం మహిళలు తక్కువ

వుండితీరాలని అంటున్నారు.

2018లో కర్ణాటకలో జరిగినఎన్నికలు చాలాకీలకమైనవి. ఆ ఎన్నికల ఫలితాల తర్వాతే బిజెపికి వ్యతిరేకంగా ప్రతిపక్షకూటమికి ఒక రూపం వచ్చింది.అత్యధిక సీట్లు గెల్చుకున్నా మెజారిటీ సాధించలేకపోయిన బిజెపిని అధికారానికి దూరం చెయ్యగలిగారు.

ఆ ఎన్నికలకు ముందు కర్ణాటకలో ఓటర్ల జాబితాను కొత్తగా తయారుచేశారు. ఆ రివిజన్‌లో మహిళా ఓటర్లు 13 శాతం పెరిగాయి.ఆ ఓట్లే బిజెపిని అక్కడ నంబర్‌ఒన్ పార్టీగా నిలబెట్టాయి.

అదేవిధంగా 2017లో యు.పి.లో జరిగిన ఎన్నికల్లో మహిళలు 63.26 శాతం ఓటింగ్‌లో పాల్గొనగా,పురుషులు 59.43 శాతం మాత్రమే పాల్గొన్నారు. ఆ ఎన్నికల ఫలితం కూడా బిజెపివైపు మొగ్గు చూపింది.

గతంలో కాంగ్రెస్ పార్టీ గ్రామపెద్దలు, కుటుంబ పెద్దలను గుప్పిట్లో పెట్టుకుని ఎన్నికలను గెలుస్తుండేది.ఒక గ్రామంవారినందరినీ బెదిరించి, లేదా నచ్చచెప్పి ఒక పార్టీవైపుకు మళ్ళించగలిగిన శక్తి గ్రామ పెద్దలకు వుండేది.

అదేవిధంగా ఒక కుటుంబ పెద్ద చెప్పిన ప్రకారం ఆ ఇంట్లోని ఆడ, మగ మొత్తం ఓట్లు వేసేవారు.

అయితే 1990ల నుండి క్రమంగా ఆ పట్టు సడలింది. ఇప్పుడు ఒక గ్రామమంతా ఒక పార్టీకి ఓటు వేయటంలేదు. కుటుంబపెద్దల మాటనుబట్టి మహిళలు ఓటువేయటం మానేశారనే విషయం ఇటీవలి సర్వేలో తేలింది. ఆ సర్వేలో పాల్గొన్న దాదాపు 75 శాతం మహిళా ఓటర్లు తాము ఓటింగ్ నిర్ణయం సొంతంగా తీసుకుంటున్నామని చెప్పారు.

భర్తల మాట విన్నట్టుగా నటిస్తున్నామేగాని వారు చెప్పిన పార్టీకిగాని అభ్యర్థికిగాని ఓటువేయటం లేదని చెప్పారు. ఎన్నికల సమయంలోగాని, పాలనాపరంగాగాని మగవారు పరిగణనలోకి తీసుకునే అంశాలు,

ప్రభుత్వ పథకాలలో లబ్ధి మగువలకే

ఆడ ఓటర్లు పట్టించుకునే అంశాలు భిన్నంగా వుంటున్నాయని ఆ సర్వేలో తేలింది.

మగవారు కులం,మతం, భాష వంటి సంకుచిత అంశాలకు ప్రాధాన్యతనిస్తున్నారు. కాని మగువలు మాత్రం వాటికి అతీతంగా తమ సంక్షేమం,నిజాయితీ, పారదర్శకత అంశాలను చూసి ఓటేస్తున్నారు.

స్వతంత్రంగా సమాచారం అందుకోగలిగిన స్థాయిలో మహిళలు వున్నారు. ఇంటర్నెట్, సోషల్ మీడియాను అనుసరించే మహిళల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇదివరలోలాగా మగవారు చెప్పిన ప్రతిదానినీ గుడ్డిగా నమ్మి వారికి ఓటువేసే పరిస్థితిలో వారు లేరు. తాము విన్న విషయాన్ని మరో మార్గంద్వారా పరిశీలించి నిర్ధారించుకుని ఓటు వేస్తున్నారు. అందుకే ప్రచారంలో మహిళలను ఆకట్టుకునే అంశాలకు ప్రాధాన్యత పెరుగుతున్నది. ప్రభుత్వ పథకాలను మగువలను దృష్టిలో పెట్టుకుని రూపొందించాల్సిన అవసరం ఏర్పడింది.

జనాభాలో సగం శాతం వున్న మహిళలను కాదని పార్టీలు గెలవటం లేదా పాలన సాగించటం జరిగేది కాదు. ఆ విషయం పార్టీలు గ్రహించాయి.

అయితే మహిళలను ఓటర్లుగా ఆకట్టుకునేందుకు పార్టీలు ప్రయత్నిస్తున్నాయేమోగాని వారికి చట్టసభలలో నాయకత్వం ఇవ్వటానికి, ఎన్నికలలో నిలబెట్టటానికి పార్టీలు సిద్ధంగా లేవు. పార్టీలో కీలకపదవులు మహిళలకు కట్టబెట్టడంలో బిజెపి ముందంజలో వుంది. మిగిలిన పార్టీలు ఇప్పుడిప్పుడే మహిళలకున్న ప్రాధాన్యతను గుర్తిస్తున్నాయి. 2014 ఎన్నికల ఫలితాలను విశ్లేషించినపుడు పార్టీలన్నీ కలిసి మహిళలకు ఇచ్చిన టికెట్లు 30 శాతానికి అటు ఇటుగానే.

అందునా 21శాతం సీట్లు షెడ్యూల్డ్ కులాలు,తెగల సీట్లలోనే మహిళలను నిలబెట్టారు. జనరల్ కేటగిరీలో కేవలం 8 శాతం మందినే నిలబెట్టారు. ఐతే విజేతల జాబితా గమనించినపుడు 11శాతం మంది మహిళలు జనరల్ కేటగిరీలో గెలవగా, 14 శాతం ఎస్.సి, 13 శాతం ఎస్.టి. కేటగిరీ స్థానాలలో గెలిచారు.

చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యం క్రమంగా మెరుగవుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో లేదన్నది నిజం. ఇప్పుడు 2019 ఎన్నికల వేళ నాయకులందరూ ఈ గణాంకాలు పరిశీలించి, మహిళా ఓటరు శక్తి లెక్కలు వేసుకునే అభ్యర్థులను నియమిస్తున్నారు.

అయినా ఇప్పటికీ మహిళలను తమ పార్టీ ఓటు బ్యాంక్‌గానే పార్టీలు చూస్తున్నాయేగాని, వారికి ప్రాధాన్యత పెంచటంలేదన్నది ఫిర్యాదు.

మహిళలను గెలుపు గుర్రాలుగా చూడలేని మనస్తత్వం పార్టీలనేతలలో వుంది. వారిని నిలబెట్టి, గెలిపించే బాధ్యత భుజాన వేసుకోవడం భారమన్నది కార్యకర్తల నుండి అందుతున్న సమాచారం.

మహిళా క్యాండిడేట్లతో కలిసి పనిచేయలేమని కార్యకర్తలు ప్రచారం మధ్యలో తప్పుకుంటారన్నది పార్టీల భయం. అందుకే 2019 ఎన్నికలకు మహిళలనే నేరుగా ప్రచారంలోకి దించుతున్నాయి పార్టీలు. వీధుల వెంట పార్టీ టోపీలు పెట్టుకుని, జెండాలు పట్టుకుని ఇంటింటా తిరుగుతున్న మహిళలు కనిపించటం పెరిగింది.

అయితే మరో సర్వే ప్రకారం మహిళా కార్యకర్తలు ఎన్నికలసమయంలో ఆదాయంకోసం పార్టీ జెండాలు మోస్తున్నారేకాని వారి మనసులో ఆ జెండా పార్టీ వుండటం లేదని తేలింది.

మహిళలను ప్రచారంలో అధికంగా వాడుకున్న చోట మహిళల ఓటింగ్ శాతం పెరుగుతుందేమోకాని ఫలితం తమకు అనుకూలంగా వుంటుందన్న నమ్మకం పార్టీ నాయకులలో లేదు.

సర్వేలు, గణాంకాలు ఏమీ చెపుతున్నా మహిళా ఓటర్లు కీలకం అనేది నిర్వివాదాంశం. వారి ఓటు ఫలితాలను తారుమారు చేస్తున్నాయి.

ఇదివరలో ఊహకు అందని కొత్త అంశాలను, కొత్తగా మహిళాకోణంలో చూసి విశ్లేషించుకోక తప్పనంతగా మహిళా ఓటర్ల ప్రాధాన్యత పెరిగింది. రాజకీయ పార్టీలను లొంగదీసుకోగలిగామన్న ఆనందం మహిళా ఓటర్ల ముఖాల్లో కనిపిస్తోంది.

డా॥ దుగ్గరాజు శ్రీనివాసరావు

స్ట్రాతో ఎలా తాగుతాం

కొబ్బరిబొండాం నుంచి నీళ్ళు, సీసాలో చల్లని డ్రింక్- ఏదైనా స్ట్రాతో సౌకర్యంగా తాగుతాము. ఇలా స్ట్రానుంచి ఎలా పీల్చుకుంటాం?

వాతావరణంలో గాలికి కొంత పీడనం వుంటుంది. గాలి ఎక్కువ పీడనం వున్న ప్రదేశం నుంచి తక్కువ పీడనం వున్న ప్రదేశాలకు ప్రవహిస్తుంది.

గ్లాసు లేదా బొండాం మరే దానిలోని పానీయం అయినా స్ట్రాలోకి రావాలంటే స్ట్రాలోని పీడనాన్ని తగ్గించాలి.

స్ట్రా నోటిలో వుంచుకుని అందులోని గాలిని పీల్చినప్పుడు అదే జరుగుతుంది. గ్లాసులోని పీడనంకంటే స్ట్రాలోని పీడనం తగ్గిపోవడంతో, వెలుపలి గాలి దానిలోకి ప్రవేశించే ప్రయత్నం జరుగుతుంది.

ఇటువంటి ప్రయత్నంలోనే గ్లాసులోని పానీయం స్ట్రాలోకి నెట్టబడి, నోటిలోకి వస్తుంది.

మంటల్ని ఎలా ఆర్పుతారు

ఎక్కడైనా అగ్నిప్రమాదాలు జరుగుతుంటే అగ్నిమాపక సిబ్బంది వచ్చి వాటిని ఆర్పేస్తుంటారు.

ఎలా ఆర్పుతారు? మంటల్ని ఆర్పడానికి నీటిని మాత్రమే వాడరు. అనేక పదార్థాలు వాడి ఆర్పుతారు.

మంటకు ఆక్సిజన్ అందకుండా చేయడం, కాలే వస్తువు వేడి తగ్గించడం, మండడానికి అవసరమయ్యే ఇంధనం దొరకకుండా చేయడం వంటివిచేస్తారు. గడ్డివాములు, పూరిళ్ళు వంటివి ఐతే నీటిని వేగంగా జల్లుతారు.

కార్బన్‌డయాక్సైడ్ సిలిండర్లు, ఫోమ్ డ్రై కెమికల్ పౌడర్ వంటివాటిని కూడా వాడతారు. మంటలు తీవ్రంగా వున్నప్పుడు మంటకు ఆక్సిజన్ అందకుండా చూడడానికిగాను కార్బన్‌డయాక్సైడ్ సిలెండర్లు ఉపయోగిస్తారు.

ఆటాడుకుందాం

గుంపులో బంతి ఆటలో పది నుంచి పన్నెండు మంది పిల్లలు పాల్గొనవచ్చు. ఖాళీ ప్రదేశంలో ఆడుకోవడానికి బావుంటుంది.

గుండ్రంగా ఓ గీత గీసుకుని ఆడే పిల్లలందరూ దాన్లో నిలబడాలి.

ఈ వృత్తం బయట నిలుచున్న అమ్మాయి లేదా అబ్బాయి బంతిని గీతలోపలున్న వారికేసి కొట్టాలి.

అది ఎవరికి తగిలితే వాళ్ళు అవుట్ అయి, బయటకు రావాలి. అలా అవుటైన వాడు బయట నుంచి బాల్ విసరాలి. ఇలా అవుటైన వాళ్ళంతా బయటకు వచ్చేస్తుండాలి.

చివరిదాకా బాల్ తగలకుండా ఉన్న వాళ్ళుగెలిచినట్లులెక్క అన్నమాట.

బొమ్మల పజిల్

ఈ బొమ్మలకి **VE** అనే అక్షరాలు మాత్రం వున్నాయి. వీటిని ఉపయోగించుకుంటూ ఈ క్రింది పదాలను పూరించండి.


○○○VE○


○○VE


○○VE○○○○○


VE○○○○



○○○○○○VE


○○VE


○○○VE○


○○VE○○


○○○○○VE



అనిల్

పరిశుభ్రత

పిల్లలకు చిన్నవయస్సునుంచే పరిశుభ్రత నేర్పించాలి. ప్రతి భోజనానికీ ముందు, తర్వాత యాంటీ సెప్టిక్ సోప్‌తో చేతులు కడుక్కోవడాన్ని అలవాటు చెయ్యాలి. బయట ఆటలు ఆడినా, ఇంట్లో స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లతో ఆడినా చేతులు కడుక్కున్నాకే ఏదైనా తినడానికి అంగీకరించాలి.

పిల్లలతో పచ్చికూరగాయలు తిననివ్వకపోవడమే మంచిది. వీటిపైన మురికి, బ్యాక్టీరియా వంటివివుంటాయి. పై చర్మం ఒలిచేవి అయితే పర్వాలేదు. ద్రాక్ష వంటి పండ్లను ఉప్పునీటిలో పది నిమిషాలు నానబెట్టి కడిగి ఇవ్వాలి.

పిల్లల దుస్తులు,అలమరలు ఎప్పటికప్పుడు నీట్‌గా సర్దుతుండాలి.

The greater the ignorance the greater the dogmatism

స్క్రీన్ టైమ్

పిల్లల స్క్రీన్‌వేళల్ని రోజుకు రెండు గంటలకు పరిమితం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

దీనివల్ల వారికి చాలినంత నిద్ర, వీలయిన మేరకు శారీరక చురుకుదనం లభిస్తాయి. అంతేకాకుండా వారి మెదడు పనితీరుకూడా మెరుగవుతుందనిపరిశోధనలు పేర్కొంటున్నాయి.

టెలివిజన్ చూసే వేళలు తగ్గడం, చాలినంత నిద్రలకు జ్ఞాపకశక్తి మెరుగుదల, శారీరక ఆరోగ్యాలకు నడుమ దృఢమైన సంబంధం వుంటుందని అధ్యయనాల్లో గుర్తించారు. ఎక్కువసేపు టీవీచూడడంవల్ల పిల్లల్లో జ్ఞాపకశక్తి సంబంధిత సమస్యలు తలెత్తుతాయని వారు హెచ్చరిస్తున్నారు.

మంచి చిరుతిండి

సీజన్‌తో నిమిత్తం లేకుండా డ్రై ఫ్రూట్స్ తినే అలవాటును పిల్లలకు చేయాలి. వాల్‌నట్స్, అవిసెగింజలు, గుమ్మడిగింజలు, బాదంపప్పులు,పుచ్చగింజలు, పొద్దుతిరుగుడు గింజలు వంటివాటిని వారితో రోజులో ఎప్పుడైనా చిరుతిండిగా తినిపించవచ్చు.

కొన్ని సీజన్లలో పండ్లు, కూరగాయలపై బ్యాక్టీరియా ఉండవచ్చునేమో కాని, డ్రైఫ్రూట్స్‌కు అటువంటి ఇబ్బందులు వుండవు.

పైగా పిల్లలకు మంచి శక్తిని అందిస్తాయి. ఎప్పుడైనా, ఎక్కడైనా తినగల సౌలభ్యమూ వుంటుంది.

గులాబీరంగు చిగుళ్ళు బయటపడేలా నోరారా ఆమె నవ్వుతూవుంటే ఎంతో మనోహరంగా వుంది. ఎవరో గుప్పిళ్ళతో రంగురంగుల పువ్వులు వెదజల్లుతున్నట్లుగా వుంది. ఇంత అందగత్తె అయిన భార్యని విడిచిపెట్టి ఈమె భర్త యు.ఎస్.లో ఏంచేస్తున్నట్లో?! కనీసం ఈమైనా ఆయన దగ్గరకు వెళ్ళకుండా ఇక్కడ ఒంటరిగా ఎందుకున్నట్టో?! ఇలా ఎందుకున్నారో?!

కె.కె.భాగ్యశ్రీ

ఒక జాబిలి-ఒక తారక

లవ్లీ సీరియల్లో చదవండి
19.4.2019 సంచికలో
ప్రారంభం!





ఆర్థిక ఆనందం

డబ్బుపట్ల అవగాహన పెంచుకోవాలి | జీవితంలో గొప్ప గుణపాఠం | కరెన్సీ వాడకం తగ్గింది | లాభాలబాటలో నడుస్తారు

జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా, సంపన్నంగా గడపాలన్నకోరిక లేనివారుండరు. వయసుతోపాటు సంపద పెరుగుతుంటే దాని తోపాటే ఆనందం వస్తుంది. ఆరోగ్యసూత్రాలను అర్థం చేసుకుని అమలు చెయ్యగలుగుతారు.

కాని దురదృష్టవశాత్తు డబ్బుపట్ల సరైన అవగాహనలేక ఆర్థిక సమస్యలను కొనితెచ్చుకుని జీవితంలో ఆనందానికి, ఆరోగ్యానికి దూరమవుతుంటారు. 'ఆదాయం బాగానేవుంది. కాని వెనక్కి తిరిగి చూస్తే సంపదలేదు. నా సంపాదనంతా ఏమైందో తెలియటం లేదు' అనేది చాలామంది ఆడవారి నోటివెంట వినిపించే మాట. మరికొందరు మహిళలు అసలు ఆర్థిక అంశం తమకు సంబంధించినది కాదన్నట్లుగా ప్రవర్తిస్తారు.

కాని వాస్తవంలో తమ సంపాదనకు సంబంధించిన అవగాహన మహిళలకు వుండితీరాలి.

నాటివరకు ఆర్థిక వ్యవహారాలను చక్కబెడుతున్న మగవాడు అనుకోని పరిస్థితిలో తప్పుకుంటే మగువ జీవితం తలకిందులవుతుంది. ఏది ఎక్కడుందో, ఎంత ఆస్తివుందో ఎంత అప్పువుందో తెలియని స్థితిలో సంసారభారమంతా ఒక్కసారిగా మీదపడుతుంది. అటువంటి పరిస్థితి రావాలని కాదు. కాని దురదృష్టవశాత్తు ఎదురైతే ఏం చేయగలరు?


ఉద్యోగాలు చేస్తున్న మహిళలు కొత్త ప్రదేశానికి వెళ్ళి పనిచేయాల్సివస్తుంటుంది. కొత్తనగరంలో ఒంటరిగా తన వృత్తి, కుటుంబబాధ్యతలు నిర్వహించాల్సిన అవసరం ఏర్పడవచ్చు.

ప్రసూతి సెలవు తర్వాత ఆరునెలలు ఆఫీసుకు దూరంగావుండి తిరిగి ఆఫీసుకొచ్చినపుడు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటారో అటువంటి ఇబ్బందే హఠాత్తుగా ఎదురైన ఆర్థికపరిస్థితుల్లోనూ ఎదుర్కొంటారు. ఆర్థిక సమస్యలు కొనితెచ్చుకోకుండా వుండాలంటే డబ్బుపట్ల అవగాహన పెంచుకోవాలి.అందుకు తగిన రీతిలో మానసిక సర్దుబాటు అవసరం.

» అవగాహన లేమి

ఆడవారిలో చాలామందికి డబ్బుగురించిన విషయాలు తమకు అనవసరం అనే అభిప్రాయం వుంటుంది. భర్త వున్నాడు కదా అంతా ఆయన చూసుకుంటాడులే అని వదిలేస్తారు.

కుటుంబ బాధ్యతల పంపకంలో ఆదాయ వ్యయాలు మగవారి బాధ్యతగా భావిస్తారు.అది వారు పెరిగిన కుటుంబంనుండి వారసత్వంగా నేర్పిన విషయం. ఆ రోజుల్లో ఆ విభజన సరైనదే.



Courtesy : DEBONAIR

అప్పట్లో సంపాదించేది మగవాడు మాత్రమే. కాని ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఆడవారు సంపాదిస్తున్నారు. సంపాదించేవారికి ఆర్థికఅంశంపై పెత్తనం అనే సూత్రాన్ని అంగీకరించినపుడు, నేడు సంపాదనాపరురాలైన మహిళలు తమ ఆదాయం మీద తమ పెత్తనం ఉంచుకోవటంలో తప్పేముంది.

ఆర్థికపరమైన అంశాలలో అవగాహన పెంచుకోమని. తమకు నెలకు ఎంత జీతం వస్తుందో కూడా తెలియదనే ఉద్యోగినులున్నారు.

ఇక డి.ఎ., హెచ్.ఆర్.ఎ. వంటి పదాలకు అర్థాలే తెలియవు.ఇలా తీసుకురావటం అలా ఇంటిలో పెట్టడంచేస్తారు. పాస్‌బుక్ అప్‌డేటింగ్ చేయించని ఆడవారు అనేకమంది. డబ్బుకు దూరంగా వుండటంలో కొందరిది డబ్బు అంశాలమీద అయిష్టత అవగా,కొందరు హాయిగా ఆయన చూస్తున్నప్పుడు నాకెందుకు ఆ గోల అనే నిర్లక్ష్యం. మరికొందరిది మాత్రం తప్పనిసరి పరిస్థితిలో పెత్తనం భర్తకి ఇవ్వటం.

ఆదాయం,వ్యయం రెండింటిమీదా ఆడవారికి అవగాహన అవసరం. నెలలో ఒకరోజు తమ ఆదాయ వ్యయాల గురించి భార్యాభర్తలిరువురూ చర్చించుకోవడం అవసరం. ఒకవేళ బాధ్యత ఆయన నిర్వహిస్తుంటే వ్యయం విషయం అప్పుడప్పుడు అడగడంలో తప్పులేదు. ఇరువురికీ కలిపి ఎంత ఆదాయంవస్తుంది, ఎంత ఖర్చు అవుతుంది అనేది ఇద్దరికీ తెలిసివున్నప్పుడే మీ డబ్బు సద్వినియోగం అవుతుంది.

ఆర్థికపరమైన నిర్ణయాలలో భార్యను భాగస్వామిని చేసిన భర్తలు చాలా సుఖపడతారు.

» భయం వద్దు

తమ చేతిమీదుగా డబ్బు ఎవరికైనా అందించటమంటే భయం. నోట్లను సరిగా లెక్కపెట్టలేమన్న పిరికితనం. ఎక్కువ తక్కువలైతే మాట పడాల్సివస్తుందన్న ఆందోళన. ఇలాంటి బలహీనతల నుండి మగువలు బయటకు రావాలి.ఖర్చు గురించిన కంగారు అనవసరం. డబ్బు గురించి అర్థంచేసుకోవటమంటే మీ భావోద్వేగాలను అర్థంచేసుకుని అదుపులో పెట్టడమే. దానినిబట్టే ఆడవారి విలువలు, ప్రాధాన్యతలే కాదు, మానసిక పరిస్థితులు మారిపోతాయి.

జీవితం మెరుగ్గా సాగాలంటే డబ్బు చూసి భయపడటం మానెయ్యాలి. జీవితంలో ఆనందం, సుఖం, సంతోషం వెల్లివిరియాలంటే డబ్బుతో అనుబంధం పెంచుకోవాలి. ప్రారంభంలో ఇబ్బంది అనిపిస్తుంది. కాని అలవాటు అయితే జీవితంలో ఒక గొప్పపాఠం నేర్చుకున్నామనిపిస్తుంది.

ప్రతిరోజూ మీ చేతిమీదుగా ఎంత డబ్బు ఖర్చు అయింది వివరంగారాసుకోండి.ఇప్పుడు చాలా చెల్లింపులు కార్డ్ ద్వారా జరుగుతున్నాయి కాబట్టి సెల్ ఫోన్‌కి సంక్షిప్త సందేశాలు వస్తాయి. కాబట్టి వారాంతంలో కూర్చుని ఆ వారంలో పెట్టిన ఖర్చులన్నింటినీ ఒక చోటుకు చేర్చండి. నెల తిరిగేసరికి మీకు ఎంత ఖర్చు వుంటుందో అర్థమవుతుంది. ఒక నెలలో అధికంగా, మరో నెలలో కొంచెం తక్కువగా వుండవచ్చు. కాబట్టి నాలుగు నెలలు గడిచిన తర్వాత సరాసరి నెలకు ఎంత ఖర్చు అనేది అర్థమవుతుంది.

రోజువారీ ఖర్చు రాయటం ఇబ్బందిగా వుందనుకుంటే మీ ఆదాయాన్ని మూడు భాగాలుగా విభజించండి. ఆదాయంలో 50 శాతం ఇంటి ముఖ్య అవసరాలకు అంటూ ఒక కవర్‌లో పెట్టండి. 20 శాతం డబ్బు ఆదాకింద పక్కన పెట్టాల్సిందే.

మిగిలిన 30శాతం డబ్బు సరదాలకు సరిపెట్టండి. ఒక కవర్‌లోది మరో ఖర్చుకు వాడవద్దు. సరదాల కోసం కేటాయించిన 30 శాతం ఖర్చయిపోతే అంతే... ఆ పైన సరదాలకోసం డబ్బు తీయడానికి వీలులేదు. ఆ క్రమశిక్షణపాటించగలిగితే మహిళలు ఇంటి ఆర్థిక అంశాలమీద పట్టుసాధించినట్లే.

» కార్డ్ వాడకం

ఇటీవలికాలంలో కరెన్సీ వాడకం తగ్గింది, కార్డ్‌ల వాడకం పెరిగింది.ప్రభుత్వం కూడా డిజిటల్ చెల్లింపులకు ప్రాధాన్యతనివ్వండి అనే ప్రచారం చేసింది. ఫలితంగా జీతగాళ్ళ దగ్గర క్రెడిట్, డెబిట్ కార్డులు వుంటున్నాయి. జేబులోవున్న డబ్బు తీసి లెక్కించి ఇవ్వడం కొందరికి బాధ అనిపిస్తుంది.

తన దగ్గరున్న డబ్బు కళ్ళఎదుట కరిగిపోతున్నదన్న భావన వస్తుంది. కాని కార్డుతో అది లేదు. అందుకే ఎడాపెడా వాడుతుంటారు.



కార్డ్‌లనేవి మంచి సాధనం. అందునా క్రెడిట్ కార్డ్ అనేది మరీ ఉత్తమం. అయితే దానిని సక్రమంగా ఉపయోగిస్తేనే లాభం. అలాకాక క్రెడిట్ లభిస్తుంది కదా అని అడ్డగోలుగా వాడితే 'రుణ ఊబి'లో ఇరుక్కుపోతారు. కార్డును వస్తువు కొనుగోలుకు వాడటం ఒక పద్ధతి. కార్డుమీద డబ్బు అప్పుగా తీసుకోవడం మరో పద్ధతి. ఈ రెండవ పద్ధతి ప్రమాదకరం.

క్రెడిట్‌కార్డ్ అనేది డబ్బును తెలివిగా ఉపయోగించే వారికి, చేతిలో డబ్బుంచుకుని క్రెడిట్‌కార్డ్ ద్వారా ముందస్తుగా బ్యాంక్ డబ్బును ఉపయోగించుకోగలిగిన నేర్పు వున్నవారికే లాభసాటి. ఒక్కసారి సమయానికి క్రెడిట్ కార్డు బిల్లు చెల్లించకపోతే అర్థమవుతుంది ఆ కార్డు ఎంతభారమైనదో,క్రెడిట్ ఊబిలోపడి ఎలా కొట్టుకుంటారో.డబ్బుమీద అదుపుకు క్రెడిట్‌కార్డును తెలివిగా ఉపయోగించటం కూడా అవసరం.

» టెక్నాలజీ వాడండి

ప్రతినెలా లెక్కలు చూసుకోవడం, ఆ లెక్కల ప్రకారం ఖర్చు చేయడం అనేది సమయం వృధాగా అనిపించవచ్చు. ఎంత ఖర్చు చెయ్యాలి, ఎంత ఆదా చెయ్యాలి అనేది తేల్చుకోవడం టెక్నాలజీ సహాయంతో చేయవచ్చు.ప్రతినెలా చెల్లించాల్సిన బిల్లులు నిర్దేశిత తేదీకి చెల్లింపు జరిగేలా బ్యాంక్‌కి సూచించవచ్చు.

ఇంటి అద్దె లేదా సొంత ఇంటి ఇ.ఎమ్.ఐ., విద్యుత్, నీటిబిల్స్ వంటివన్నీ బ్యాంక్ ద్వారా చెల్లించవచ్చు. అదేవిధంగా ఆదా చెయ్యదలచుకున్న డబ్బును బ్యాంక్ నుండి నేరుగా వెళ్ళిపోయేలా చేయగలరు.

ఆర్.డి, ఫిక్స్‌డ్ డిపాజిట్స్, మ్యూచువల్ ఫండ్స్, షేర్స్ వంటివి ఏవైనాసరే ప్రతినెలా కొంతమేర పెట్టుబడిగా వెళ్ళేలా ఏర్పాటుచేసుకోవచ్చు.

దీనిని 'ఆటోమేషన్' అంటారు.టెక్నాలజీ సాయంతో తొలి వారంలోనే నికరంగా మీ చేతిలో ఎంత మిగులుతున్నదీ తెలిసిపోతుంది.

» ఋణ స్థాయి

అప్పు గురించి ఎవరు ఎన్నిరకాలుగా భయపెట్టినా అప్పు చెయ్యకుండా జీవితంసాగదు. ఏదో ఒక దశలో ఏదో ఒకదానికి వ్యక్తులనుండి లేదా సంస్థల నుండి ఋణం తీసుకోవాల్సివుంటుంది.

ఆ ఋణం అనేది ఆర్థిక పలుకుబడినిబట్టి ఇస్తారు. దీనికి ఆధారం క్రెడిట్ స్కోర్. ఒక మనిషి క్రెడిట్ స్కోర్ ఎంత అనేది సిబిల్ రేటింగ్ ద్వారా తెలుసుకోవటాన్ని ఆర్‌బిఐ తప్పనిసరి చేసింది.

గతంలో తీసుకున్న అప్పులు, దానిని తిరిగి చెల్లిస్తున్న తీరు వగైరాల ఆధారంగా క్రెడిట్ రేటింగ్ వుంటుంది. ఆ క్రెడిట్ రేటింగ్ ఆరోగ్యకర స్థాయిలో వుండేలా చూసుకోండి. క్రెడిట్‌స్కోర్ 300 నుండి 900 మధ్యలో వుంటుంది. ఆ స్కేల్‌లో క్రెడిట్ స్కోర్ 750 పైన వుండేలా చూసుకోవాలి.

ఆ స్కోర్ వున్నప్పుడు కొత్తగా ఋణం పొందటం సులభం అవుతుంది. లేకుంటే ఋణమంజూరి స్థాయిలో మీరు వెనకపడిపోతారు.

» సుఖసంతోషాలు

పుట్టుకతోనే ఏ కళా రాదు. ఆర్థికపరమైన అంశం కూడా అంతే. మిగిలినవాటిని కష్టపడి నేర్చుకున్నట్టే డబ్బుకు సంబంధించినవి ప్రయత్నంతో సాధించుకోవాల్సింది. డబ్బు లాభాలు, పెట్టుబడులకు సంబంధించిన వ్యాసాన్ని వారంలో ఒకటి చదవాలి.

యూట్యూబ్‌లో లేదా ఫైనాన్షియల్ అంశాల ఛానెల్స్‌లో లభించే ఆర్థిక అంశాల లెక్చర్స్ లేదా సంభాషణలను వినటం అలవాటుచేసుకోవాలి. తద్వారా పెట్టుబడులపట్ల వున్న అనుమానాలు తీరిపోతాయి.

ధైర్యం వస్తుంది. మీ డబ్బు మీ చేతిలో అదుపులో వుంటుంది. లాభాల బాటలో నడుస్తూ కోరుకున్న సుఖసంతోషాలను పొందుతారు.

ఎన్. సుదర్శన్

వింటర్ సోల్‌స్టిస్

ఇదివరకెప్పుడూ అనుభవించని ఆనందోద్వేగంతో, స్నానం చేసి, శయనమందిరంలో అడుగు పెట్టాడతను. బయట చలి వణికించేస్తోంది. గుండె చెరువుకి గండిపడినట్లు ఆనందం పొంగి పొర్లుతోంది. గులాబీరంగు చీరలో ముగ్ధమనోహరంగా ముస్తాబై ఉంది ఆమె.

డిసెంబర్,22. ఏదో తెలీని వింత మిలమిలతో మెరిసిపోతూ, వయ్యారంగా పరిగెడుతోన్న ఒక నదీప్రవాహం.ఆ నదిఒడ్డున, కొన్నివందల ఎకరాల మేర ఏపుగా ఎదిగిన గులాబీతోట విరబూసిన ఎర్రగులాబీలు, పచ్చని ఆకులమధ్య నవనవలాడుతూ పరిమళభరితంగా మెరిసిపోతున్నాయి. అసలా తోటలో ఆకులకన్నా పూలే అధికంగా వున్నాయి.

కోటి తాజా గులాబీపూలన్నిటినీ ఒకచోట రాసి పోసి, ఆ పూలరేకులతో మలచిన అపురూపశిల్పం ఒకటి, తోటమధ్యన పచ్చని పచ్చికపై వెల్లకిలా పడుకుని ఉంది! యాభైరెండు కిలోల ఆ అద్భుతశిల్పాన్ని చూసి, ఇంతందమైన కొత్తపువ్వుని మునుపెన్నడూ చూడలేదే అన్న విభ్రమతో ఓ నెమలి కుతూహలంగా ఆ శిల్పం దరికి చేరింది.

ఆ మధురశిల్పం, ఇరవై రెండేళ్ళ ఓ యువతి అని గుర్తించి ఆ నెమలి మరింత అబ్బురపడింది. 'అల్లరిగా, ఆ యువతి ధరించిన ఆకుపచ్చచీర పైటంచు, ముక్కుతో పట్టిలాగింది.

ఉలిక్కిపడి ఆమె కదిలింది."కట్"చెప్పాడు పవన్. కథానాయికగా నటిస్తున్న ఆ యువతి, లేచి పవన్ దగ్గరకి వచ్చి చిరునవ్వు నవ్వుతూ "షాట్ ఓకేనా సర్?" అనడిగింది. పవన్ ఏమీ చెప్పలేదు. నవ్వును కూడా నవ్వలేదు. "నాట్ ఓకే?" ఆమె మళ్ళీ అడిగింది. అప్పుడు కూడా అతను ఏమి బదులివ్వలేదు.

అసిస్టెంట్ డైరెక్టర్‌వైపు చూసి"ప్యాకప్"అన్నాడు.

పవన్ పూర్తి పేరు మధుపవన్. ముప్పైరెండేళ్ళకే తెలుగు సినీపరిశ్రమలో అగ్రదర్శకుడిగా ఎదిగిపోయాడు. ఇంతవరకూ ఆరు సినిమాలకు రచన చేసి దర్శకత్వం వహించాడు.

అన్నీ ఘనవిజయాలే. ప్రేమకథల్ని తెరకెక్కించడంలో దిట్ట అన్న పేరు సంపాదించాడు.

అతనో రసజ్ఞుడు. సౌందర్యపిపాసి. భావుకుడు. అతని చిత్రాలన్నీ దృశ్యకావ్యాలవ్వడానికి ప్రేరణ కావ్యే. అతని భావుకతాదాహార్తిని తీర్చేంత అత్యంత సౌందర్యరాసి కావ్య.

పవన్ కావ్యను గాఢంగా ప్రేమించాడు. తర్వాత, ఆమెప్రేమను జయించాడు.ఆ తర్వాత, ఆమె మెడలో మూడుముళ్ళువేసి తనదాన్ని చేసుకున్నాడు. తొలిరేయి నాడు కావ్య చెప్పింది, "మధూ! నేను అందంగానే ఉంటానంటారు అందరూ.

కానీ మీ చిత్రాలు చూస్తే మీలో ఎంత సౌందర్యారాధకుడున్నాడో ఎవరికైనా తెలుస్తుంది.

మీలోని ఆ 'ఈస్థెటిక్ సెన్స్'ని సంతృప్తిపరిచేంత అందం నిజంగా నాలో ఉందా అన్న సందేహమొస్తోంది నాకు. సందేహం కాదు భయం"

ఆ మాట విని విభ్రమంగా భార్యవైపు చూశాడు పవన్. "ఏయ్ పిచ్చీ! తెరపైనే చూపించేది అంతా కృత్రిమం. మేకప్పూ, లైటింగూ, కెమెరా మాజిక్కూ, ఖరీదైన సెట్స్, గ్రాఫిక్‌వర్క్స్... ఇలా ఎన్నో కలిస్తే వచ్చే "అందం" అది. నువ్వు నిజం. నువ్వు సహజం.భావుకత కొమ్మకు పూచిన స్త్రీత్వపు పువ్వువి నువ్వు. యు ఆర్ ది మోస్ట్ ఎక్స్‌క్విజిట్లీ బ్యూటీఫుల్ గాళ్ ఇన్ ది యూనివర్స్ టు మై ఐస్" అన్నాడు.

రివ్వున వెళ్ళి అతని ఎదపై వాలిపోయింది.


మధు, కావ్యల దాంపత్యం ఓ సుమధురకావ్యంలా సాగిపోతోంది. భార్య సౌందర్యం ప్రేరణగా అందమైన చిత్రాలు రూపొందిస్తూ అద్భుత విజయాలందుకుంటున్నాడు మధు. వారి దాంపత్య జీవితానికి ఐదేళ్ళ వయసువచ్చేసింది. కొన్నాళ్ళుగా మధుని ఓ సమస్య వేధిస్తోంది.అది-తనింకా తండ్రికాలేకపోవడం.

దానికి కారణం అతని శారీరక సమస్యలేవీ కావు. అలా అని కావ్యలోనూ ఎలాంటి ఫెర్టిలిటీ సమస్యలూ లేవు. అసలు సమస్య ఏమిటంటే :

"... ఓ రెండు మూడేళ్ళంటే, అది జస్టిఫైడ్. హాయిగా మ్యారీడ్‌లైఫ్‌ని ఎంజాయ్ చేయడానికి అని అనుకోవచ్చు. కానీ కావ్యా, మనకి వివాహమై ఐదేళ్లైపోయింది. ఇంకా పిల్లలొద్దు. కొన్నాళ్ళు ఆగుదాం



గుమ్మడి రవీంద్రనాథ్



అనడంలో అర్థంలేదు" చెప్పాడు మధ్య భార్యతో. అతని గొంతుక ఒకింత అసహనం కనిపిస్తోంది. అప్పుడు రాత్రి పది దాటింది.

"...ఇ...ఇంకో ఏడాది ఆగుదాం మధూ. అంతే. ఆ తర్వాత మీ ఇష్టం" అంది కావ్య.

అతను దిగ్భ్రాంతితో చూశాడు. "ఏ ఆడపిల్లైనా, వివాహమవ్వగానే, తనకడుపు పండాలని ఆశగా ఎదురుచూస్తుంది. 'అమ్మా' అన్న పిలుపుకోసం తపించిపోతుంది. ను...నువ్వసలు ఆడదానివేనా అన్న సందేహమొస్తుంది" కోపంతో ఆ మాట అనేశాడు మధు. ఈ ఐదేళ్ళలో అతను అంత పరుషంగా ఎప్పుడూమాట్లాడలేదు.కావ్యఅంటే ప్రాణం. శరీరంపై చేసే దాడి మాత్రమే హింసకాదు. మనసుని గాయపరచడమూ హింసే అని నమ్ముతాడు. కానీ, ఆ క్షణం... తెలీని ఆవేశంతో ఆ మాట అనేశాడు.

ఆ మాటతో కావ్యలోనూ కోపం పొంగుకు వచ్చింది. భర్తవైపు రోషంగాచూస్తూ "నాకసలు పిల్లల్ని కనడం ఇష్టంలేదు. గర్భవతికావడం, తొమ్మిది నెలలు మోయడం, ప్రసవం... ఇదంతా టెర్రిబుల్! అయ్ జస్ట్ కాన్ట్ స్టాండ్ దట్!"

వారిరువురి మధ్యా ఇంత పెద్దఎత్తున వాగ్వివాదం ఎన్నడూ జరగలేదు. మధు నిర్విణ్ణుడై అలా ఉండిపోయాడు.కోపం, బాధ, అశక్తత, నిరాశ... అన్ని భావోద్వేగాలూ ఒకేసారి ముప్పిరిగొనగా అక్కడి నుండి బయటకువచ్చేశాడు. అప్పుడొచ్చింది ఆమెలో దుఃఖం. పరుపుపై పడిపోయి వెక్కివెక్కి ఏడ్చేస్తోంది.

గతరాత్రి రేగిన ఆ మాటల గాయాలు, మధు పవన్‌ని షూటింగ్ మీద దృష్టిని కేంద్రీకరించనీయడం లేదు. అందుకే అర్ధాంతరంగా ప్యాకప్ చెప్పేశాడు.

"రావే జ్యోతీ!" స్నేహితురాల్ని చూడ్డంతోనే, ఏదో ఆసరా దొరికినట్టు ఉద్వేగంగా చెప్పింది కావ్య. జ్యోతి లోపలికి రాగానే తలుపుమూసి, జ్యోతి చేతులు పట్టుకుని థాంక్స్ అంది.

ఇద్దరూ సోఫాలో కూర్చున్నారు. వాళ్ళిద్దరూ ప్రాణ స్నేహితులు జ్యోతికి కావ్యకంటే ముందే వివాహమైపోయింది. ఇద్దరు పిల్లల తల్లి తను.

"మాట్లాడాలి అర్జంటుగా రమ్మన్నావ్. ఏంటి చెప్పు" అడిగింది జ్యోతి, కావ్య ముఖంలో కనిపిస్తోన్న దిగులు, ఆందోళన ఒత్తిడిని గమనిస్తూ.

"నా సమస్య ఒకటి నీతో చెప్పాలి..." మధూకీ తనకూ మధ్యజరిగిన గొడవ గురించి చెప్పింది. విన్న తర్వాత, ఆశ్చర్యంగా చూసింది జ్యోతి.

"పిల్లలొద్దనడమేంటి, చిత్రంగా ఉంది. ఇంకొన్నాళ్ళు ఆగుదామనా లేక అసలు పిల్లలే వద్దనా?" అడిగింది. దానికి సమాధానం చెప్పలేదు కావ్య.

"పోనీ ఎవరైనా అనాథశిశువుని తెచ్చుకోవాలనుకుంటున్నావా?" అడిగింది జ్యోతి.

"..............."

"చెప్పవేంటే? పిల్లల్ని కనను అనడానికి కారణమేంటి?" సూటిగా అడిగింది జ్యోతి. అదెలా చెప్పాలో తెలీనట్లు సంకోచిస్తూ చూసింది కావ్య.

"చెప్పు కావ్యా. ఏంటసలు?" ఇక అప్పుడు నోరు విప్పింది కావ్య. పూర్తిగా విని, నమ్మలేనట్లు విభ్రాంతితో చూసింది జ్యోతి.

"ఇది కారణం అని పవన్‌గారికి తెలుసా అసలు?" లేదన్నట్లు తల అడ్డంగా ఊపింది కావ్య.

అప్పుడు జ్యోతి నిట్టూర్పు విడిచి, "చాలా విచిత్రంగా ఉంది నువ్వు చెప్పేది. ఒక సైకలాజికల్ కాంప్లెక్స్‌లానూ ఉంది. కానీ ఒకటి మాత్రం చెప్పగలను కావ్యా,పవన్ గారికి నువ్వంటే ప్రాణం. మాటలు చాలని అవధుల్లేని ప్రేమ. ఆ ప్రేమ ముందు ఇదొక సమస్య కానేకాదనుకుంటున్నాను.

ఇదంతా నువ్వు అనవసరంగా ఊహించుకుంటున్న భయం. ఒక అపోహ. దంపతుల మధ్య చాలా సమస్యలు మనసువిప్పి మాట్లాడుకోకపోవడంవల్ల ఉత్పన్నమౌతాయి. దీని గురించి మీ వారితో ఓపెన్‌అవ్వు... చర్చించు. అప్పుడు తెలుస్తుంది నీదసలు సమస్యే కాదని!" డిసెంబర్‌మాసపు చలి లోకాన్ని చుట్టుముడుతోంది. సాయంత్రం ఆరున్నరైంది.

మరో అరగంటనిరీక్షణ తర్వాత,క్రింద పార్కింగ్ స్థలంలో, వాహనం ఆగిన చప్పుడైంది. ఆమె గుండెలో ఉద్వేగం. దిగ్గున లేచి వెళ్ళి తలుపు తెరిచి ఉంచింది. గతరాత్రి జరిగిన ఘర్షణ అతన్ని వేధిస్తూనే ఉన్నా, భార్యను చూసి చిరునవ్వు నవ్వాడు.

కానీ ఆ నవ్వు ఎప్పటిలా లేదు. అదిమిపెట్టుకున్న ఒక బాధ ఉంది దాని వెనుక. తలుపు మూసేసింది



'పైసా' పిల్లకు ఛాన్స్

'పైసా' పిల్ల సిధికశర్మ తన తదుపరి తెలుగు సినిమాకు సంతకాలు చేసింది.

మోడల్‌గా, నటనతో మెప్పించిన సిధికను దర్శకుడు కోరి తీసుకున్నాడట. టాలీవుడ్‌లో బ్రేక్ ఇవ్వగల పాత్రకోసం కళ్ళుకాయలుకాచేలా ఎదురు చూస్తున్నదేమో కథను వివరించగానే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసి, సెట్స్‌లోనూ చేరిపోయింది.

పాత్రకు తాను న్యాయం చెయ్యగలనని, తనకూ కెరీర్‌లో ఇది ఉపయోగం కాగలదని ఆశపడుతున్నది సిధికశర్మ.

కావ్య. అతను హాల్లోని సోఫాపై కూర్చున్నాడు. సినిమా స్క్రిప్ట్ పేపర్లున్న బ్యాగ్ టేబిల్‌మీద ఉంచాడు.

కావ్య వెళ్ళి భర్త ప్రక్కనే కూర్చుంది.

అతని ముఖంలోకే తదేకంగా చూస్తూ ఉంది. కొన్నిక్షణాలు అలాగే తదేకంగా చూసి, చప్పున అతని చేతిని పట్టుకుంది. "మధూ..." ఎందుకో ఏమీ చెప్పకుండానే, ఆమె కళ్ళల్లోకి కన్నీరుబికిపోతోంది.

"...మీతో మాట్లాడాలి"

"చెప్పు కావ్యా"

"అయామ్ సారీ. టెర్రిబ్లీ సారీ!.. 'నాన్నా' అన్న పిలుపుకోసం నువ్వెంత తపిస్తున్నావో నాకు తెలుసు అనిర్వచనీయమైన ఆ ఆనందాన్ని 'దూరం' చేస్తున్న ఈ 'వెర్రిదాన్ని' క్షమించండి. ప్లీజ్... స్త్రీ జీవితానికీ నిండుతనాన్ని తెచ్చే మాతృత్వాన్ని 'కావాలనే' ఎందుకువద్దనుకుంటున్నానో తెలుసా? అంటూ, తన మనసువిప్పి చెప్పింది. విని స్థాణువైపోయాడతను.

అతడొక క్షణం ఆగాడు. అప్పుడు మళ్ళీ తనే అంది. "మధూ, మన తొలి రేయినాడు, భావుకత కొమ్మకు పూచిన స్త్రీత్వపు పువ్వువి నువ్వు' అన్నావ్. నేనంత అందంగా ఉంటానో లేదో తెలీదు కానీ నీ చూపుతో నాకు ఆ 'ఫీలింగ్' కనిపించేది.


నా శరీరాన్ని, చూసే నీ కన్నుల్లో అంతులేని ఒక పరవశం గోచరమయ్యేది.నీ కళ్ళల్లో కనిపించే ఆతృప్తి, ఆ పారవశ్యం నా స్త్రీత్వానికి సార్థకతలా భావించేదాన్ని. నీ ముఖంలో కనిపించే ఆ బ్లిస్, నా సౌందర్యానికి ఒక పరమార్థంలా అనిపించేది నాకు.

యుగాల నిరీక్షణ తర్వాత, నీ కళ్ళ సౌందర్యదాహమొకటి తీరుతున్న ఓ తీయని సంతృప్తిని చూస్తాను. దాన్ని కోల్పోతానేమోనన్న భయంతో..."

భార్య హృదయారాటాన్ని అర్థం చేసుకున్నవాడిలా, ఆమెను లాలనగా దగ్గరకు తీసుకుని ఆమె వీపు చుట్టూ బాహువులల్లి "కావ్యా! అయ్ అండర్‌స్టాండ్. నిన్న రాత్రి 'గర్భవతి కావడం, తొమ్మిది నెలలు మోయడం, ప్రసవం... ఇదంతా టెర్రిబుల్' అని నువ్వనగానే హడలిపోయాను.

బాధతో గుండె విలవిలలాడిపోయింది. కానీ దానికి నువ్వు చెప్పిన కారణం ఏమిటో తెలిశాక మనసు తేలికపడింది. ప్రెగ్నెన్సీ సమయంలో నీ చర్మంపై ఏర్పడే 'స్ట్రెచ్ మార్క్స్' చూసి నేనెక్కడ 'నిరాశ'కు గురైపోతానో అన్న భయంతో నువ్వు ఇన్నాళ్ళుగా సతమవుతున్నావని తెలిసి ఎలా స్పందించాలో కూడా తెలీడంలేదు.

కానీ నాపై నీకున్న 'పిచ్చిప్రేమ'తెలుస్తోంది. గర్భం కారణంగా శరీరంపై ఏర్పడే మచ్చల్ని (స్ట్రెచ్ మార్క్స్) చూసి నాలో సౌందర్యాధకుడు నిరాశపడిపోతాడనుకున్నావ్. పిచ్చి కావ్యా! నీకు తెలుసా? నీ అందాన్ని చూసే ప్రతిసారీ- జీవితంలో మొట్టమొదటిసారి నిన్న చూస్తున్నంత పరవశంగా ఉంటుంది.



ఉగ్రవాదంపై మన్మోహన్‌సింగ్ వైఖరి మోడీ అంత కఠినం కాదు.

-షీలా దీక్షిత్, కాంగ్రెస్ నేత

సేమ్ టైమ్... 'ఇదే ఆఖరిసారి నిన్ను చేసే భాగ్యం' అన్నంత అపురూపంగానూ ఉంటుంది! గర్భం కారణంగా అలాంటి మచ్చలు ఏర్పడ్డా నా చూపులోని ఆ ఆరాధనాభావం చెక్కుచెదరదు. హృదయంలో నీపై ఉన్న ప్రేమా తరగదు.

నిజానికి, అవి మచ్చలు కావు. నాకు తండ్రి పదవినందించడానికోసం నువ్వు చేసిన ఓ 'త్యాగానికి' అపురూప చిహ్నాలు! నన్ను నాన్నను చేయడానికి, తొమ్మిదినెలల ఆపసోపాలు, ప్రసవ వేదన అనుభవించి, నా ప్రతిరూపాన్ని నాకందించావన్న 'కృతజ్ఞతా భావం'తో, నీపైప్రేమ ద్విగుణీకృతమౌతుంది.

నీలో ఇంత గాఢమైన ఫీలింగ్స్ ఉన్నాయని అర్థం చేసుకోలేకపోయాను. అర్థం చేసుకోకపోగా, 'నువ్వసలు ఆడదానివేనా' అంటూ దారుణంగా మాట్లాడి నీ మనసు గాయపరిచావు. నీ 'ఆడమనసు'ని అర్థం చేసుకోలేకపోయాను. నన్ను క్షమించు కావ్యా ప్లీజ్" ఉద్వేగంతో చెప్పాడు మధు.

భర్తని మరింత గాఢంగా అల్లుకుపోతూ చెప్పింది "అయాయ్ సారీ టు మధూ. నువ్వే నన్ను క్షమించాలి. నీ 'చూపుల' మాయలోపడి, ఏవేవో ఊహించుకుని ఇన్నేళ్ళూ అమ్మతనానికి దూరమయ్యాను.

'లెక్క' వేసి చూశాను. ఈరోజు మోస్ట్ 'అన్ సేఫ్ మనకు! 'పద్నాలుగవ రోజు' సూత్రం కాదు. ఇంకా ఖచ్చితంగా తేల్చే 'కాలిక్యులేటర్' ద్వారా తెలుసుకున్నాను. ఇవేళ చాలా 'ఫెర్టైల్ డే' త్వరగా స్నానం చేసి రా! నిన్ను నాన్నని చేసేస్తా! మధుకావ్యం రాసేస్తా!" ఆర్ణవమైన ఆనందంతో మధుపవన్ కళ్ళు మతాబుల్లా వెలిగి పోతున్నాయి.

ముక్తాయింపు : ఇదివరకెప్పుడూ అనుభవించని ఆనందోద్వేగంతో, స్నానం చేసి, శయనమందిరంలో అడుగుపెట్టాడు మధుపవన్. బయట చలి వణికించేస్తోంది. గుండె చెరువుకి గండిపడినట్లు ఆనందం పొంగిపొర్లుతోంది. గులాబీరంగు చీరలో ముగ్ధమనోహరంగా ముస్తాబై ఉంది కావ్యసుధ.


"ఏయ్ కావ్యా, నువ్ 'లెక్క' వేసి నిర్ణయించిన ఈ 'అన్‌సేఫ్ సుముహూర్తా'నికి ఇదో ప్రత్యేకతుంది తెలుసా?" అన్నాడు మధు.

"ఏంటది?" ఆసక్తి కనపరిచింది కావ్య.

"ఈరోజు డిసెంబర్ 22 కదా.దీన్ని 'వింటర్ సోల్‌స్టిస్' అంటారు. అంటే మిడ్ వింటర్ సంవత్సరంలో అత్యంత 'సుదీర్ఘమైనరాత్రి' ఇదే. లాంగెస్ట్ నైట్ ఆఫ్ ది ఇయర్. భూమి తాలూకు ఒక ధృవం, సూర్యుడికి అత్యంత దూరంగా ఒరగడం వల్ల ఇలా జరుగుతుందట. నీ 'లెక్క'తప్పదు!" కొంటెగా నవ్వాడు.

"ఓం అలానా? నేను 'కాలిక్యులేటర్'తో వేసిన లెక్కకి, గ్రహాల 'అనుకూలత' కూడా ఉందన్నమాట. ఎందుకైనా మంచిది ముందుజాగ్రత్తగా సూర్యుడికి విజ్ఞాపన చేద్దాం- 'రేపు పొద్దుపొడవద్దని!' సుమధు రంగానవ్వింది కావ్య.

మధు కావ్యం ఆరంభం.


ఎప్పుడెప్పటివో...
మనసు-మనసు పడినప్పుడల్లా
గుండెని అలా మీటి వెళ్తుంటాయి...
గువ్వల్లా రెక్కలు కట్టుకుని వాల్తాయి...
అవి ఎప్పటికీ...
పచ్చగా
వెచ్చగా
పొలమారిన జ్ఞాపకాలు
19.4.2019 సంచికలో
ప్రారంభం
వంశీ కథలు
పొలమారిన జ్ఞాపకాలు

అంతా రాజకీయమే

కంటి తుడుపు

పాలకులకు ఎన్నికలు దగ్గరపడినపుడు చాలా చాలా పాత విషయాలు గుర్తుకురాకతప్పదు. ఆ కోవలోకి వస్తుంది లోక్‌పాల్ నియామకం.

ఐదేళ్ళనుండి పెండింగ్‌లో వున్న లోక్‌పాల్ నియామక డిమాండ్‌ని ఎన్నికల షెడ్యూల్ విడుదల సమయంలో గుర్తుకువచ్చింది.

అధికారంలోవున్న వారిమీద వచ్చే ఆరోపణల మీద విచారణ చేపట్టేందుకు రాష్ట్రాలలో లోకాయుక్త, కేంద్రంలో లోక్‌పాల్ వ్యవస్థలు వుండాలంటుంది చట్టం. కాని చాలా రాష్ట్రాలలో లోకాయుక్త నియామకాలు లేవు.

కేంద్రంలో లోక్‌పాల్ లేదు. 2019 ఎన్నికలకు వెళ్ళేవేళ మాజీ సుప్రీమ్‌కోర్టు న్యాయమూర్తి పినాక్ ఘోష్‌ని లోక్‌పాల్‌గా ప్రకటించారు.

అయితే లోక్‌పాల్ వ్యవస్థను పూర్తిచేయలేదు. అదనంగా వుండాల్సిన సభ్యులు వగైరాల ఊసే లేదు ఉత్తర్వులో. అందుకే ఇది ఎన్నికల కంటి తుడుపుగా మిగిలిపోతున్నది. ◆

సెంటిమెంట్ పిండుకో

చెరుకురసం తీసే యంత్రంలో చెరుకులోని రసం పిండేందుకు ఆ గడలను ఎన్నిరకాలుగా మడిచిపెట్టి పిప్పి చేస్తారో అందరికీ తెలిసిందే. కె.సి.ఆర్. రాష్ట్రంలో రెండవ సారి గెలవటానికి ఆ సెంటిమెంట్‌నే పిండాడు.

లోక్‌సభలో సీట్ల గెలుపుకు అదే సెంటిమెంట్‌ని పిండుతున్నాడు. అయితే ఎక్కడో ఏదో చిన్న సందేహం మనసులో వుంది.

సెంటిమెంట్ విషయంలో ప్రజలను అతిగా పిండుతున్నాను, అది గమనించి ఓటర్లు జారిపోతారేమోనన్నది ఆయన భయం. అందుకే ఇప్పుడు జాతీయస్థాయి రాజకీయాలవైపు సెంటిమెంట్‌ని మళ్ళిస్తున్నాడు.

మీ తెలంగాణ బిడ్డకు జాతీయరాజకీయాల్లో పాత్ర పోషించే అవకాశం ఇవ్వండి, నా సత్తా ఢిల్లీలో చూపించి తెలంగాణపేరు మారుమోగిస్తా అంటూ కొత్తనినాదం అందుకున్నాడు.ప్రజలను తెలంగాణ సెంటిమెంట్ నుండి వెలుపలికి రానిస్తే ఆయన పార్టీమీద ప్రశ్నలు తలెత్తుతాయి.

అందుకే ప్రజలను సెంటిమెంట్ మిషన్‌లోపెట్టుకుని పిండుకోవటమే కె.సి.ఆర్. లక్ష్యం. ◆

రాజకీయ గో.పి.

ఎవరు అధికారం చేపట్టినా అందులో తన కంటూ ఒక ప్రత్యేకస్థానం ఏర్పరుచుకోగలిగిన నేర్పు వుంది శరద్ పవార్ దగ్గర. ఇప్పుడు 2019 ఎన్నికల ముందు కూడా ఆ నేర్పు మహా గొప్పగా ప్రదర్శిస్తున్నాడు. తాను పోటీ చెయ్యటంలేదు అని ముందే చెప్పాడు.

తన వారసులను పోటీకి దింపాడు. ఒకవైపు మెజారిటీ ఎన్.డి.ఎ.దే అంటారు. మరోవైపు ఎన్.డి.ఎ.గెలిచినా మోడీ ప్రధాని కాలేడు అంటారు. రాహుల్‌గాంధీకి ప్రధాని లక్షణాలు లేవంటాడు. అయినా తాను యు.పి.ఎ. వైపే అంటాడు.

అయితే అదంతా వెలుపల చెప్పే మాటలేనని ఆయన ఇప్పటికే ఎన్.డి.ఎ.తో మంతనాలు మొదలుపెట్టాడనే విషయం తెలియజేసే ఒక రహస్య వీడియో వెలుగుచూసింది.

అందులో ఆయన పార్టీ ఎన్.డి.ఎ.తో బేరం పూర్తిచేసుకుని కూర్చున్నదని, ఫలితాలు వచ్చి ఎన్.డి.ఎ. తిరిగి అధికారంలోకి వస్తే తమ పార్టీ అటు జంప్ చేస్తుందని ఆ పార్టీ ప్రతినిధి చెప్పటం స్పష్టంగా కన్పించింది, విన్పించింది.ఆయనపార్టీని బట్టి దేశరాజకీయంలో గెలుపెవరిదో ఇట్టే తేలిపోతోందని ఎన్.డి.ఎ. సంతోషపడుతోంది. ◆

ఓటుబ్యాంక్‌కై పట్టు

యు.పి.లో బి.సి.లకోసం ఎస్పీ పుట్టింది.అగ్రవర్ణాలు బిజెపివైపు వెళ్ళాయి.ఫలితంగా యు.పి.లో కాంగ్రెస్ పరిస్థితి అధోగతికి చేరింది.

యు.పి.లో పార్టీ కోలుకోవాలంటే పాత ఓటు బ్యాంక్‌ల దగ్గరే మొదలుపెట్టాలనుకున్న కాంగ్రెస్ పార్టీ ఎస్.సి. ఓటుబ్యాంక్ మీద పట్టుకోసం ప్రయత్నాలు చేస్తున్నది.

భీమ్ ఆద్మీనేత అజాద్‌ని ప్రియాంక వాద్రా వెళ్ళి వ్యక్తిగతంగా కలిసి, ఎస్.సి.ల మద్దతు కాంగ్రెస్‌కి మళ్ళించమని అభ్యర్థించింది. ఆ విన్నపాన్ని భీమ్ ఆద్మీ వారు ఏ మేరకు విన్నారో తెలియదు. కాని దళిత నేతను వారణాసిలో నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా నిలబెట్టాలన్న ఏకాభిప్రాయానికి వస్తున్నారు. ఇది మంచి ఎత్తుగడే.

అయితే ఎస్.సి. ఓటుబ్యాంక్‌ని మళ్ళీ కాంగ్రెస్ పార్టీ తీసుకుపోతానంటే నేను ఊరుకోవాలా! అంటూ రంకెలు వేస్తోంది మాయావతి. ◆

నిలిచేనా

గోవాలో ప్రభుత్వం ఏర్పాటు చేయటంలో, ఆ ప్రభుత్వానికి విశ్వసనీయత తీసుకురావటానికి మూలమైన మనోహర్‌పారికర్ క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ మరణించాడు.

ఇప్పుడు పారికర్ మరణం తర్వాత గోవాలోని బిజెపి సంకీర్ణాన్ని నడిపించే నాయకుడు కరువయ్యాడు పార్టీకి. సామంత్‌ని కొత్త ముఖ్యమంత్రిగా నియమించినా, గోవాలో ప్రభుత్వం పడగొట్టాలన్న పట్టుదలకి వచ్చిన కాంగ్రెస్ నుండి ముప్పు పొంచివుంది. అధిక సీట్లు గెలుచుకున్న పార్టీకి తొలుత తమను ఆహ్వానించలేదన్నది నాటినుండి కాంగ్రెస్ ఆరోపణ.

ఇక ఇప్పుడు రెండు ఉప ఎన్నికలు జరగాల్సి వుంది. కొత్త ఉత్సాహంతో ఆ రెండు సీట్లను కాంగ్రెస్ గెలుచుకుంటే గోవాను బిజెపి వదులుకోవాల్సివస్తుంది. అలాకాక ఏదో ఒక 'ట్రిక్'తో మరికొందరు కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఎ.లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నంలో బిజెపి సఫలమైతే ఆ ప్రభుత్వం నిలబడుతుంది. ◆

ప్రియాంక సీరియస్


గత పలు ఎన్నికలలో తూర్పు యు.పి.లో అధిక సీట్లు గెలుచుకున్న పార్టీనే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేయడం ఆనవాయితీగా వస్తోంది.

ఆ సెంటిమెంట్‌ని చూసే ప్రియాంకని ఆ ప్రాంతానికి ప్రత్యేక ఇన్‌ఛార్జిగా నియమించారు. ఇప్పుడు ప్రియాంక తనకిచ్చిన బాధ్యతను సీరియస్‌గానే తీసుకుంది.

గంగానదీతీరం వెంట పడవప్రయాణం చేస్తూ ప్రచారం చెయ్యాలన్న ఆమె ఆలోచనకు పార్టీ నుండి పూర్తి మద్దతు వచ్చింది. అయితే ఆమె పడవ ప్రయాణ ప్రచారం వల్ల ఒక ఇబ్బందివుందని కాంగ్రెస్ వారంటున్నారు.

ఇటీవలే వారణాసి ప్రాంతంలో గంగానదిని కాలుష్యం నుండి రక్షించి స్వచ్ఛగంగ తయారు చేశాడు నరేంద్రమోడీ. ప్రియాంక పడవప్రయాణం వల్ల శుభ్రపడిన గంగానది కూడా కెమెరాలలో బంధించబడి అది బిజెపి ఘనతగా వారి ప్రచారానికి వాడుకుంటారేమోనన్నది కాంగ్రెస్ పెద్దల భయం. అయితే ప్రియాంక వాద్రా మాత్రం తాను అనుకున్న రీతిలో ముందుకు వెళుతున్నాను అని, సీరియస్‌గా చెప్పి పడవ ఎక్కింది.

మేలుచేసిన దొంగ



ఒక వెన్నెలరాత్రి ఒకదొంగ. దొంగ తనానికి బయలుదేరాడు. కాని దురదృష్టవశాత్తూ గొప్ప ఇళ్ళల్లోకి ప్రవేశించటం అతనికి కష్టమైంది.

చివరకు ఒక పూరిగుడిసెలో జొరబడ్డాడు. అది బీదవారి ఇల్లని అతనికి తెలుసు. ఐనప్పటికీ, తిరిగి తిరిగి విసుగెత్తి ఒట్టి చేతులతో ఇంటికిపోవటం ఇష్టంలేక పూరింట్లోకి ప్రవేశించాడు.

లోపల దీపమన్నా లేదు. ఇంటికప్పులోని పాత తాటాకులు నాలుగైదు గాలికి కొట్టుకొనిపోవటంవల్ల వెన్నెల లోపలకు పడుతోంది.

ఆ ఇంటిలో ఆ వెలుగు మాత్రమే వుంది.

చలికాలమేమో ఆ ఇంట్లో నివసించే ముసలి దంపతులు ముడుచుకుని పడుకున్నారు.

ముసలిదానికి మెలకువ వచ్చి, దొంగను చూసింది కాని, తన ఇంట్లో దొంగ ఎత్తుకుని పోగలిగినవి ఏమీ లేనందువల్ల ఆమె మంచంమీద నుంచి లేవటం అనవసరమని నిశ్చయించుకుంది. తగినన్ని గుడ్డలు లేనందువల్ల, లేస్తే చలివేస్తుందని అలాగే చూస్తూ పడుకుంది.

దొంగ అగ్గిపుల్లలు గీసుకుంటూ కొంపంతా గాలించాడు. కాని అతనికేమీ దొరకలేదు. చివరకు వంటింట్లో పేలపిండి కుండ వుంది.

ఆ పేలపిండి అన్నా తీసుకునివెళ్దామనుకుని పేలపిండి మూటకట్టుకునేందుకని పైపంచె పరిచాడు.

వేరొక తావులో పంచెపరిస్తే పేలపిండి పోసేందుకు వెలుగు ఉండదని, సరిగ్గా వెన్నెల పడుతున్న స్థలంలోనే పంచెను పరిచాడు.

తెల్లని వెన్నెట్లో తెల్లని పైపంచెను దొంగ పరిచాడు. ఆ రెండు రంగులూ ఏకవర్ణంగానే కనిపించసాగినాయి



చందమామ రావే

ఏది గుడ్డ, ఏది వెన్నెల అని తెలియటం లేదు. ఇక పేలపిండి తెచ్చేందుకని దొంగ వంటింట్లోకి వెళ్ళాడు.

ఈ సమయంలోనే ముసలిది లేచి వెళ్ళి, వెన్నెట్లో పరిచిన పైపంచెను తీసి కప్పుకొని వెచ్చగా పడుకుంది.

దొంగ పేలపిండి తెచ్చి, వెన్నెలను తన పైపంచెగా భావించి, నేల మీదనే కుండను రాల్చి, మూటకట్టేందుకని పంచె చెంగుల్ని లాగసాగాడు.

వెన్నెల అంచులే తన పైపంచె అంచులనుకొని ఎంత లాగినా చేతికి అందకపోవటంతో దొంగకు కాస్త అనుమానం తగిలింది.

ఇంతలో ముసలిది ఇలా అంది.

"దొంగన్నా! నీదయవల్ల నాకు కప్పుకునేందుకు గుడ్డ దొరికింది. మీ బావకు కూడా ఇంకొక్కగుడ్డ ఇచ్చావంటే నీ మేలును మరవను"

ఇంట్లోవాళ్ళు మేల్కొనే వున్నారని గ్రహించి దొంగ కాళ్ళకు బుద్ధి చెప్పాడు.

డి.ధనరాజు

మానవ శరీరంకూడా ఒక యంత్రంవంటిదే అనేది ఇటీవలికాలంవరకు వున్న అభిప్రాయం. ఒక యంత్రం పనిచేయగా పనిచేయగా అందులోని భాగాలు అరుగుదలకు గురై ఆ తర్వాత క్రమంగా సామర్థ్యం కుంటుపడి పనిచేయటం ఆగిపోతుంది. అదేవిధంగా మానవశరీరంలోని భాగాలు ఏదో ఒక సమయంలో అలసిపోయి విశ్రాంతి కోరుకుంటాయి. దానితో జీవితం ఆగిపోతుంది. ఇది నేటివరకు సామాన్య యంత్రాలను, మనిషి అనే జీవయంత్రాన్ని పోల్చిచెప్పిన విషయం.



తరగని యవ్వనం

ఒకసారి మరమ్మతులు అవసరంపడిన యంత్రం తిరిగి కోలుకోనట్టే. ఒకసారి ఇబ్బందులకు గురైన మనిషి తిరిగి కోలుకోలేడు అని చెప్పేవారు. చాలామంది అది నిజమే అనుకుని,ఒక వయసురాగానే తమ పని అయిపోతుందనే అభిప్రాయానికి వచ్చి జీవితాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు.

అటువంటి వారంతా తాజాగా అందుబాటులోకి వచ్చిన పరిశోధనాఫలితాలను చదివి,అర్థం చేసుకుని తమ జీవన దృక్పథాన్ని మార్చుకోవాల్సిన అవసరం వుంది. మానవుని శరీరం యంత్రం వంటిదే అనవచ్చు. కాని అది పూర్తిగా భిన్నమైనది.

సాధారణ యంత్రంలో లేని ఎన్నో ప్రత్యేకతలు మానవ శరీరానికి వున్నాయి. శరీరం అనేది భౌతిక రూపం. అంతవరకు మాత్రమే ఇతర యంత్రాలతో పోలిక. ఆపైన మానవశరీరంలోని విశేషాలుభిన్నమైనవి. మానవ శరీరంలోవున్న శక్తి, మేథ రెండూ ఒక దానితో మరొకటి కలిసి ఒక భిన్నమైన అనుభవం మనిషికి అందిస్తుంది.

శరీరంలోని శక్తి మెదడుచేసేతమాషాలను అర్థంచేసుకున్న వారిజీవితాలు భిన్నంగా, మెరుగ్గా వుంటాయి.

వయసు పెరిగినా వారి జీవిత దృక్పథం యవ్వనంగానే వుంటుంది. వయసుతో మార్పులు వస్తాయి. అవితప్పవు. కాని వాటిని అంగీకరించే తీరులోనే తేడా వుంటుంది. వయసు పెరుగుతున్నది అనే భావనే ఒకరకంగా తప్పుడు సంకేతాలను పంపిస్తుంది.

మేము పెద్దవారిమవుతున్నాము అనే ఆలోచన మనసులో కలగగానే ఇక శరీరంలోని భాగాలు, మెదడు రెండూచురుకుతనం కోల్పోతాయి. అది ఆలోచనలతో వచ్చే ఇబ్బంది.ఆలోచనలు మంచివైతే మంచి జరుగుతుంది.వ్యతిరేక ఆలోచనలైతే వ్యతిరేకప్రభావం చూపుతాయి. మనసులో కలిగే ఆలోచనలకు స్పందన చూపుతుంది మెదడు. ఆ మెదడు శరీరంలోని ప్రతికణాన్నీ ప్రభావితం చేస్తుంది.

మెదడులోవార్ధక్యపు ఆలోచన మొదలైతే ఆ వయసు మళ్ళిన సందేశమే నరనరానికీ పంపించబడుతుంది. ఆ సందేశ ప్రభావాన శరీరంలోని భాగాలు పనితీరు మందగిస్తుంది.

అదే సమయంలో మెదడు చూపే ఉత్సాహ ప్రభావం శరీరం మొత్తంమీద వుంటుంది. మెదడు ఎంత గొప్పది అంటే శరీరాన్ని మందగించేలా చేయగలదు, కొత్త ఉత్సాహంతో పనిచేయించగలదు.

వయసు సందేశం

ఒక దశనుండి మరో దశకు సులభంగా మార్చగలదు. మెదడుకు, వయసు మళ్ళిన భావానికి వున్న సంబంధం పలు అధ్యయనాలు నిరూపించాయి. వయసుపెరగటం అనే అంశంమీద సమాజంలో నాటుకున్న బలీయ విశ్వాసాలు ప్రభావం చూపుతాయి. అదే సమయంలో మెదడు ప్రభావం వుంటుంది.

ఒక వయసురాగానే ఆడవారు జడవేసుకోకూడదు. ముడిపెట్టుకోవాలి అంటుంది సమాజం.

అదినమ్మితే అన్నిరకాలుగా ఆరోగ్యంగా, హుషారుగా వున్న ఆడవాళ్ళుకూడా ముసలివారిమయ్యామనే భావనలోకి వెళతారు. అదే విధంగా ఉద్యోగంలో నుండి రిటైర్ అవటం అంటే ఇక ఎందుకు పనికిరానివారిగా తయారవటం అనుకునే మగవారికి రకరకాల అనారోగ్య లక్షణాలు కనిపిస్తాయి.

అయితే ఏ అంశం అయినా మానసిక స్థిరత్వంలో మార్చుకోవచ్చు అని నిరూపించాడు హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు ఎలెన్ లాంగర్. వయసు పెరుగుతుండగా వచ్చిందని భావించే వినికిడి సమస్య, కంటిచూపు సమస్య, జ్ఞాపకశక్తి వంటివన్నీ మరచిపోయి సాధారణ ఆరోగ్యస్థాయికిరావటం సాధ్యమనుకున్నది ఆ పరిశోధనలో తేల్చిన అంశం.


మానసికంగా ఎటువంటి ఆలోచనలు చేస్తారో,

శరీరం భిన్నమైన యంత్రం

ఎలాంటి అంశాలనునమ్ముతారో దానిని బట్టే వారివారి జీవితాలు వుంటాయి అన్నది చివరిగా చెప్పినది. ఆరోగ్య ప్రవర్తన అనేది కొంతమేర వంశపారంపర్యంగా వచ్చేదే అనేదానిలో సందేహం లేదు.

అటువంటి లక్షణాలు ముందస్తే నిర్ణయించబడతాయి. అయితే ప్రయత్న మాత్రంగా వాటిని మార్చుకోవచ్చన్నది మానసిక శాస్త్ర అధ్యయనకారులు చెపుతున్న విషయం.

మనిషితన ప్రవర్తన, ఆహారనియమావళి, అనుభవాలను ఆధారంగా అసలు వయసుకు, మానసిక వయసుకు వున్న సంబంధాన్ని అధిగమించవచ్చు. ఈ సాధనతోశారీరక వయసు ఇబ్బందులను దూరంగా నెట్టగలదు.



Courtesy : Abhiyaan

తమలో దాగున్న అంతర్గత శక్తిమీద విశ్వాసం ఎటువంటి పరిస్థితిలో తగ్గకూడదు. ప్రతి మనిషిలో నిద్రాణశక్తి, సృజనాత్మకత, ఉత్సాహం ఉంటుంది. కాని వాటిని సరైనపద్ధతిలో బయటకు తీసుకురాలేకపోవటమే అసలులోపం.

ఎవరైతే తమ జీవితాన్ని సక్రమంగా అర్థం చేసుకుని, సంపూర్ణశక్తియుక్తులను వినియోగించుకుంటారో వారిలో వార్ధక్య లక్షణాలు కనపడవు అటువంటి వారిని అనారోగ్యాలు వేధించవు.

ఆహార ప్రభావం శరీరంమీద వుంటుందనేదిఎంత ముందుగా అర్థం చేసుకుంటే అంత మంచిది. పోషక పదార్థాలు సరిగా శరీరానికి అందాలి.

ఆహారం వేళకి తీసుకోవాలి. అన్నిరకాల ఆహార పదార్థాలు తీసుకోవటం అవసరం.

నిద్ర

జీవన క్రియలను మెరుగుపరచటానికి అన్ని రుచులు అవసరం. ఏది తిన్నా తాజాగా వుండాలి. నిలవవుంచిన ఆహారపదార్థాలు ఆరోగ్యం పాడు చేస్తాయి. జంక్ ఆహారం అస్సలువద్దు. ఫ్రిజ్‌లో దాచినది, కోల్డ్‌స్టోరేజ్‌లో పెట్టినవి, డబ్బాలలో దాచిఅందించే ఆహారాలు తీసుకోవద్దు.

కూరగాయలు, పండ్లు తాజాగా తినాలి. మితంగా తినాలి. మిరియం, కాకరకాయ, అల్లం వంటివాటి రుచి ఇబ్బంది అనిపించినా అవికూడా అవసరం.

ఆలస్యంగా ఆహారం, నిద్రలేమి రెండూ జతకలిసి శరీరంలోని ప్రతిభాగంమీదా వ్యతిరేకప్రభావం చూపుతాయి. శరీరం లోపలవుండే ఒకరకపు కీలక సమతుల్యతను దెబ్బతీస్తుంది.

నిద్రసరిగా లేకుంటే రోగ నిరోధక వ్యవస్థ బలహీన పడుతుంది. కళ్ళలో కాంతితగ్గి, శరీరంమీద ప్రభావం చూపి అసలు వయసుకన్నా పెద్దవారిగా కనిపించేలా చేస్తుంది. తగినంత నిద్ర వార్ధక్యాన్ని దూరం చేయటంలో సహాయపడుతుంది.

వ్యాయామం

వయసు లక్షణాలు కనపడకూడదంటే వ్యాయామం చెయ్యాల్సిందే. వయసుతో వచ్చే లక్షణాలైన కండబలం తగ్గటం, కండలు జారటం, శ్వాసశక్తి తగ్గటం, ఎముకల బలహీనత, కొలెస్టరాల్ స్థాయి వంటి అంశాలు వ్యాయామం చెయ్యనివారిలో, వ్యాయామం క్రమంతప్పక చేసేవారిలో భిన్నంగా వుండటం గమనించారు.

వ్యాయామం చేసేవారిలో గుండె పనితీరు, రక్త ప్రసరణ మెరుగ్గా వుంటుంది. రక్తప్రసరణ సక్రమంగా జరిగినందున శరీరం ఆరోగ్యంగా వుంటుంది. శరీర పటుత్వం నిలిచి, వయసు లక్షణాలు రావు.

ఒత్తిడికి గురయ్యేవారిలో వయసు లక్షణాలు త్వరగా వస్తాయి. రిలాక్స్ అవటం తెలియక నిరంతరం ఒత్తిడిలో గడిపేవారు నాడీసంబంధిత ఇబ్బందులు కొనితెచ్చుకుంటారు.

ఒత్తిడికి విరుగుడు ధ్యానం. దీనివలన రక్తపోటు, శ్వాసక్రియ, ఒత్తిడి హార్మోన్‌ల స్థాయి స్థిరపడతాయి. ధ్యానంతో మానసిక ప్రశాంతత వస్తుంది. మనసు తేలికపడితే శరీరం రిలాక్స్ అవుతుంది.

క్రమంతప్పక ధ్యానంచేసేవారిలోరక్తపోటు, గుండె

వయసు శరీరానికి మాత్రమే

జబ్బులు,ఆదుర్దాఇతర నాడీసంబంధిత ఇబ్బందులు తక్కువగా వుండటంగమనించారు.ఒత్తిడివల్ల వార్ధక్య లక్షణాలు త్వరగా వస్తాయి అని నిరూపణ అయింది.

ప్రేమ, స్నేహం

ఒంటరితనం, నిరాదరణ మనుషులను క్షోభకు గురిచేస్తుంది. దీని వలన వయసు లక్షణాలు త్వరగా మీదపడతాయి. వయసు లక్షణాలను దూరంగా వుంచగలిగిన శక్తి ప్రేమకు, స్నేహానికి వుంది. అందుకే ఏ వయసులో అయినా ప్రేమపూర్వక సంబంధాన్ని వదులుకోకూడదు.

ఎప్పుడూ మాటలు, మనసు ఇచ్చిపుచ్చుకోవటాలు సాగుతుండాలి. పుస్తకాలూ టెలివిజన్ వంటివి కాలక్షేపానికి పనికొస్తాయి. కాని మానసికఆరోగ్యాన్ని ఇవ్వవు. ప్రేమ, స్నేహపూర్వక వాతావరణం వున్నప్పుడు మనుషులు హుషారుగా, వయసులో వచ్చే ఇబ్బందులకు గురికాకుండా వుంటారు.

ఏదో ఒకరకమైన సేవ, సంబంధ కార్యక్రమాలలో పాలుపంచుకోవటం ద్వారా వయసుమీద పడిందనే భావనను దూరంగా నెట్టగలరు. వయసు లక్షణాలు రాకుండా రక్షించుకోగలరు.

వయసు పెరుగుతుంటే మనసు మారుతుంది. బాల్యంలో వుండే అమాయకత్వం పోయి,క్రమంగా ఈలోకపు పోకడ అర్థంచేసుకుని దానికి అనుగుణంగా వాడకాలు వాడటం మొదలుపెడతారు.

కోపతాపాలు, పగలు ప్రతీకారాలు వంటి వ్యతిరేక భావనలు మొదలవుతాయి.

స్వచ్ఛమైన నవ్వు కరువవుతుంది. ఇవన్నీ వయసు లక్షణాలు అతివేగంగా మీదకు తెచ్చేవి. అందుకే అటువంటి వ్యతిరేక భావజాలాన్ని కాదని ప్రశాంతచిత్తంతో వ్యవహరించగలగాలి.

ప్రశాంతత వల్ల శరీరానికి మేలు కలుగుతుంది. ఆరోగ్యం మెరుగవుతుంది.

మరణంలేని ఆత్మను అర్థం చేసుకోగలుగుతారు. అది భారతీయతత్వం. ఆ విషయమే మన వేదాలు చెప్పేది. నిన్ను నువ్వు తెలుసుకుని, సహజత్వానికి దగ్గరగా జీవిస్తే వయసు పెరిగినా యవ్వనపు లక్షణాలు నిలిచి వుంటాయి.

టి.సుప్రియ

నేనెవరో తెలుసా!

భారతదేశం మరో సారి ఎన్నికలకు వెళుతోంది.1947లో భారత దేశం స్వాతంత్ర్యం అందు కున్నప్పుడు ప్రజాస్వామ్య పాలనావిధానాన్ని ఎంచు కుంది. బ్రిటీష్ వారి పార్ల మెంటరీ ప్రజాస్వామ్యమే మనది అనుకున్నాం.

నాటినుండి అదే పద్ధ తిలో క్రమంతప్పక ఎన్నికలు నిర్వహించుకుంటున్నాం.ఆ వరసలో ఇది 17వ లోక్ సభకు జరిగే ఎన్నికలు.

మనతోపాటుగా మన ఇరుగుపొరుగున పలు దేశాలు అదే సమయంలో స్వాతంత్ర్యం పొందాయి. వారు ప్రజాస్వామ్యవిధానమే తమది అన్నారు.

కాని ఏ ఒక్కదేశం ప్రజా స్వామ్యాన్ని నిలబెట్టుకోలేక పోయాయి. తిరుగుబాట్లు, సైనిక నియంతృత్వం, హత్యలు వారి చరిత్ర. కాని భారతదేశంలో మాత్రం ప్రజల తీర్పును గౌరవిస్తూ ఓడిపోయిన ప్రభుత్వం తప్పుకుని కొత్తప్రభుత్వానికి పాలన అప్పగిస్తుంది.

ఇంతటి ఉత్కృష్ట ప్రజా స్వామ్య వ్యవస్థ నిర్మాణం ఎవరి వల్ల జరిగింది! చాలా మంది ఆ ఘనత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూది అంటారు.

ఆయన ప్రజాస్వామ్యవాది కాబట్టి ఈ దేశం ఇలా నిలబడింది అంటారు. కాని నిజానికి జవహర్‌లాల్ నెహ్రూకి ఆ ఘనత ఎంతగా దక్కాలో అంతే ఘనత ప్రతిపక్షాలకు దక్కాలి.

ప్రజాతీర్పును గౌరవించి తమ స్థానం ప్రతి పక్షమేనని అంగీకరించిన నాయకుల పాత్ర కాదన లేనిది. అలా అటు పాలక, ప్రతిపక్షాలు రెండూ ప్రజా స్వామ్యబద్ధంగా వ్యవహరించటానికి కారణంవారికి ప్రజాస్వామ్యంలో జరుగుతున్న ఓటింగ్ విధానం,

ఆ ఓటింగ్ నిర్వహించే ఎన్నికల సంఘం నిబద్ధత మన విశ్వాసం. అంతటి దృఢమైన విశ్వాసం ఒక వ్యవస్థ పొందటం అంత సులభం కాదు.

అందునా ఒక కొత్తగా ఏర్పడిన వ్యవస్థ, ఎటువంటి ఎన్నికల అనుభవం లేనటువంటిది, ఎన్నికల నిర్వ హణకు తగిన సిబ్బంది లేనిది విజయవంతంగా తొలిఎన్నికలను నిర్వహించిందంటే అది ఎంత గొప్ప విశేషం. ఒక వ్యవస్థ నిర్మాణ సమయంలో దానికి బాధ్యత వహించేవారు పాటించే నిబద్ధత, తీసుకునే నిస్వార్థ నిర్ణయాలు, అనుసరించే న్యాయమార్గం బట్టి ఆ వ్యవస్థ చిరకాలం నిలబడుతుంది. అటువంటి వారి చేతిలో పడింది కాబట్టే నేటికీ మనం ఎన్నికల కమిషన్ గురించి ఘనంగా చెప్పుకుంటున్నాం.

1947లో స్వాతంత్ర్యం వచ్చింది. 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాం గంలో ఎన్నికల కమిషన్ వుండాలని పొందుపరిచారు. ఎన్నికల సంఘానికి రూపం ఇవ్వటం ఎలా! దానికి తగిన నియమనిబంధనల తయారీ ఎలా! ఆ కీలక బాధ్యతలు ఎవరికి అప్పగించాలి.

ఎవరిని తొలిగా ఆ కమిషనర్ కుర్చీలో కూర్చో పెట్టడం ద్వారా దేశానికి మేలు కలుగుతుంది అనే చర్చలు జరిగాయి.చివరిగా నాడు అధికారంలో వున్న జాతీయ ప్రభుత్వం ఒక వ్యక్తిని గుర్తించింది.

కలకత్తాలో వున్న ఆ అధికారిని ఢిల్లీ పిలిపించి గురు తర బాధ్యత నీమీద పెడుతున్నాం అన్నది. ఆయన ఆ రోజు ధైర్యంగా ఆ బాధ్యత చేపట్టాడు కాబట్టి, ఎంతో నిజాయితీతో పనిచేశాడు కాబట్టి మనం ప్రజా స్వామ్యదేశమని గర్వంగా చెప్పుకోగలుగుతున్నాం.

ప్రజాస్వామ్యానికి ఓటింగ్ ప్రక్రియ పునాదిని నిర్మించిన ఆయన ఒక సాంప్రదాయ బెంగాలీ కుటుం బంలో పుట్టాడు. కలకత్తాలో, లండన్‌లో చదువుకుని ఐ.సి.ఎస్. పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు.

బెంగాల్ అధికారిగా పనిచేశాడు. ఆ సమయంలోనే నిజాయితీతో వ్యవహరించే అధికారిగా పేరుతెచ్చు కున్నాడు. ఆయనలోని టాలెంట్‌ని చూసిన నాటి బ్రిటీష్ ప్రభుత్వం బెంగాల్‌కి ఆ కాలంలోనే చీఫ్ సెక్రెటరీగా నియమించింది.

బ్రిటీష్ పాలనలో ఒక భారతీయుడు అందుకోగలి గిన అత్యున్నత అధికార పదవి అదే. స్వాతంత్ర్యం వచ్చింది.కొత్తగా ఏర్పడినప్రభుత్వం ఆయనను చీఫ్ సెక్రెటరీ పదవిలో కొనసాగించింది.

ఆ హోదాలోనే ఆయన్ని ఎలక్షన్ కమిషన్‌కి డెప్యు టేషన్ మీద పంపించారు. ప్రధాని నెహ్రూ అప్పటికి ప్రజలు ఎన్నుకున్న ప్రధాని కాదు. బ్రిటీష్ ప్రభుత్వం అప్పగించగా అందుకున్న పదవి అది.

అందుకని ఎన్నికలు త్వరగా నిర్వహించి తాను ప్రజల ప్రధానిని అనిపించుకోవాలన్నది కోరిక. అందు కోసం ఎన్నికలు వెంటనే నిర్వహించమని ఒత్తిడి తెచ్చాడు. కాని ఆ అధికారి లొంగలేదు.

'ఎన్నికలు... నిర్వహణ... ఓటు విలువ తెలియ కుండా, అర్థం చేసుకోకుండా ఎన్నికలు నిర్వహించి దేశానికి చెడ్డపేరు తీసుకురాలేను అని, అన్నిరకా లుగా తయారయ్యేవరకు వేచివుండాల్సిందేనని నెహ్రూకి తేల్చి చెప్పాడు.

అప్పటికి దేశంలో ఓటర్ల జాబితా లేదు.21 ఏళ్ళు నిండినవారికి ఓటు హక్కు అనే దానిప్రకారం ఓటర్ల జాబితా తయారుచేయించాడు ఆయన.

ఓటింగ్ గది ఎలా వుండాలి! ఓటింగ్ బాక్స్‌లు తయారుచేయాలి. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి. బ్యాలెట్ పేపర్ తయారీ, నామినేషన్ల పరిశీలన... అన్నీ తొలిసారిగా జరుగుతున్నవే.

ఎటువంటి తప్పులూ జరగకుండా అంతా ఒక సారి పరిశీలించి చూసుకుని మేము ఎన్నికల నిర్వ హణకు రెడీ అంటూ నాడు ఆయన చేసిన ప్రక టనతోనే భారతదేశపు ఎన్నికలు మొదలయ్యాయి.

ఆ విధంగా 1952లో తొలిసారిగా రాష్ట్రాలకు, లోక్‌సభకు ఏకకాలంలో దేశవ్యాప్త ఎన్నికలను విజయ వంతంగా నిర్వహించిన వ్యక్తిగా చరిత్రలోకి ఎక్కాడు. ఆయన ఇద్దరు ప్రాంతీయ ఎలక్షన్ కమిషనర్స్, ప్రతి రాష్ట్రానికీ ఒక ఎలక్షన్ కమిషనర్ సహాయంతో ఆ భారీ ఎన్నికల ప్రక్రియను 1952లోనే కాదు ఆ తర్వాత 1957లో కూడా నిర్వహించాడు.

ఎక్కడ ఎటువంటి పొరపాటు జరగకుండా,ఫిర్యాదు లకు తావు లేకుండా భారతదేశంలో ఎన్నికలు నిర్వ హించటం ఆయనకు మాత్రమే చెల్లింది.

ఆయన సేవలకు గుర్తింపుగా భారతప్రభుత్వం పద్మభూషణ్ బిరుదుతో సత్కరించింది. సూడాన్ దేశం తమదేశపు ప్రధానఎన్నికల కమిషనర్‌గా రమ్మని ఆహ్వానించింది. ఆ దేశంలోనూ ఎన్నికలను నిర్వహిం చాడు. ఆ తర్వాత బెంగాల్‌లో ఒక కొత్త విశ్వవిద్యాల యం ప్రారంభిస్తున్నప్పుడు దానికి తొలి వైస్ ఛాన్స లర్‌గా ఆయన్ని నియమించారు.

నిజానికి ఆయన ఎన్నికల అనుభవాలు ఆ తర్వాతి తరానికి మార్గదర్శిగా నిలిచేవి. కాని ఆయన అస్సలు ప్రచారం కోరుకోలేదు.

తన గురించిగాని, తన అనుభవాల గురించి గాని ఇంటర్వ్యూలు ఇవ్వలేదు, వ్యాసాలు రాయ లేదు, ఎవ్వరికి చెప్పలేదు. తన బాధ్యత తాను దేశానికి నిర్వహించాను అని వెళ్ళిపోయిన నిష్కామ కర్మయోగి ఆయన. ఇంతకీ...

1. ఆ విశేష వ్యక్తి పేరేమిటి?

2. ఆయన తొలి వి.సి. పనిచేసిన విశ్వవిద్యా లయం ఏది?

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇన్‌లాండ్ కవర్‌పై రాసి స్వాతి చిరునామాకు **6 ఏప్రిల్ 2019 తేదీలోగా పంపించండి.** కరెక్టు సమాధానాలు రాసినవారిలో లాటరీ పద్ధతిద్వారా ఒకరిని విజేతగా ఎంపిక చేసి ₹ 500/- నగదు బహుమతిని అందజేస్తాం.

22.3.2019 సంచికలో ప్రచురించబడిన 'నేనెవరో తెలుసా!' శీర్షిక సమాధానాలు :
1. కోట్ల విజయభాస్కరరెడ్డి, 2. పాణ్యం
₹ 500/- బహుమతి పొందిన విజేత :
ఎన్.వి.రాజు, C/o ఐడియల్ స్కూల్, జిన్నూరు-534 265, పశ్చిమగోదావరి జిల్లా



సత్యాన్వేషణ

దశావతార స్తుతి

మత్స్యః కూర్మో వరాహశ్చ నారసింహశ్చ వామనః।
రామో రామశ్చ రామశ్చ కృష్ణః కల్కిః తథైవ చ॥

మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ వామన, రామ, పరశురామ, బలరామ, కృష్ణ, కల్కి అవతారాలెత్తిన ఓ శ్రీమహావిష్ణూ! నీకు నమస్కారము! ❐

శ్రీకృష్ణ డోలోత్సవం

ఫాల్గున మాసంలో బహుళ నవమి నాడు కృష్ణుణ్ణి ఉయ్యాల్లో పడుకోబెట్టి ఆయన బాల్యక్రీడలని చక్కని కీర్తనలుగా, పద్యాలుగా పాడుతూ స్త్రీలంతా సాయంకాలపు వేళ ఓ ఉత్సవాన్ని చేస్తారు. దీన్నే శ్రీకృష్ణడోలా (ఉయ్యాల) ఉత్సవమని పిలుస్తారు.

ఇలాగే ఆ రోజులలో యశోదమ్మ ఉయ్యాలలో కృష్ణుణ్ణి పడుకోబెట్టి తన కొచ్చిన పాటలతో నిద్రబుచ్చి అలా వెళ్ళిందో లేదో దొంగకృష్ణుడు ఇలా లేచి మిత్రులతో కలిసి మళ్ళీ వెన్న దొంగతనాలకి వెళ్ళిపోయాట్ట.

మరీ చిన్నతనమయితే పడుకున్నట్టుగా నటిస్తూ ఒంటి కంటితో సన్నగా చూస్తూ అంతనీ (ప్రపంచాన్నీ) గమనిస్తూండేవాడుట. ❐

పాపవిమోచనీ ఏకాదశి

'పాప - పాపాలనుండి, విమోచనీ- విడిపించుకోగల శక్తినిచ్చే ఏకాదశి'అని దీని అర్థం. ఇది ఈ సంవత్సరంలో వచ్చే చిట్టచివరి ఏకాదశి. ఊరికే ఏకాదశి పేరుని తలుచుకుంటేనూ,తల్చుకున్నంతమాత్రాన పాపాలు పోతాయా? అనిపిస్తుంది మనకి.

విషయం అదికాదు, **'కృష్ణ స్తు భగవాన్ స్వయమ్'** అన్నారు కాబట్టి భగవంతుడని నిర్ధారింపబడిన కృష్ణుని ఆలయానికి వెళ్ళి- మౌనంగా మనం చేసిన పాపాలన్నింటినీ ఏకరువుపెట్టుకోవాలిట ఈ రోజున.

ఉదయ కాలములోనే ఈ పనిని చెయ్యాలంటోంది ధర్మశాస్త్రం.

ఈ రోజున అలా చెప్పుకుంటే ఈ రోజుకు వున్న గొప్పదనం కారణంగా మళ్ళీ అదే తప్పు చేయకూడదనీ భావం పుడుతుందట. ❐

పుణ్యక్షేత్రాల దర్శనం

ఎందరో అక్కడికి ఇక్కడికంటూ పుణ్యక్షేత్రాలని దర్శించేసుకొస్తూ ఎంతో పుణ్యం వచ్చేసిందనుకుంటూ ఉంటారు. నిజానికి పుణ్యక్షేత్ర దర్శనమంటే ఆ దైవాన్ని దర్శించుకొచ్చెయ్యడంకాదు. ఆ దైవాన్నిగురించిన విశేషాలని బాగా తెలుసుకొని ఆయన మనకి వశమయ్యే మంత్రాన్ని మననం చేసి ఆ మంత్రశక్తిని ఆ దైవసాన్నిధ్యంలో- **'ఏ తత్ఫలం సర్వం శ్రీ పరమేశ్వరార్పణమస్తు!'** అంటూ దానంచేసి రావడమేది వుందో అదీ పుణ్యక్షేత్ర దర్శన ఫలాన్ని పొందడమంటే.

పచ్చినిజం నచ్చకపోవచ్చునేమోగాని ఉదయం విమానంలో ఎగిరి మధ్యాహ్న దర్శనం చేసుకుని రాత్రికి తిరిగిరావడమంటే దైవాన్ని చూసినట్లవుతుంది తప్ప దర్శించినట్లు కాదు. ఎందరో చేస్తున్నది చూసిరావడాన్నే. ❐

ఆశీర్వచనం

కౌత్సుడు అనే ఓ శిష్యుడు తన గురువుగారికి ఈయవలసిన గురుదక్షిణకోసం రఘుమహారాజుని ఆశ్రయించాడు. ఆ రఘుమహారాజు కూడా యాగాన్ని చేసి అంత ధనాన్నీ దానంగా చేసేసి నిర్ధనుడుగా ఉన్నా కుబేరుని నుండి ధనాన్ని తెప్పించి ఇచ్చాడు కౌత్సునికి.

ఆ ధనాన్ని తీసుకువెళ్తూన్న కౌత్సుడు రఘుమహారాజుని ఏమని ఆశీర్వదించాలా? అనే ఆలోచనలో పడ్డాడు.

రూపం, సంపద, దాతృత్వం, మాట మీద నిలబడేతనం... అన్నీ ఉన్న నీకు ఏమని ఆశీర్వచనాన్ని ఈయాలి? అనుకుని- నీ తండ్రికున్న ఉత్తమ లక్షణాలని కలిపి నువ్వెలా జన్మించావో, అలా నీలాటి ఉత్తమ లక్షణాలుకల పుత్రుణ్ణి పొందు! అని ఆశీర్వదించాడు. నిజంగా ఇదేకదా నిజమైన ఆశీర్వచనం! ❐

పాణిగ్రహణం

భార్యాభర్తలు ఒకరి చిటికెనవేలుని మరొకరు పట్టుకుని తిరగడాన్ని అన్యోన్యతకి గుర్తుగా చెప్పేస్తున్నారు నేటి కాలంలో. ఎక్కడా ఏ వేదం పురాణం ఇతిహాసం... మొదలయినవాటిలో ఈ విషయం కనిపించదు.

ఎవడో ఒకడు అలా తిరిగితే, దాన్ని ఓ చిత్రకారుడు చిత్రిస్తే, ఆ బొమ్మ వేలకొలది జనానికి ప్రచారంకాగా ఈ పద్ధతిని అనుసరిస్తున్నారు సంప్రదాయమనుకుని. 'పాణిగ్రహణ'మని వివాహానికి పేరు. ఒకరి అరచేతిని మరొకరు స్పృశిస్తూ వెళ్ళేదీ తిరిగేదీ ప్రదక్షిణం తప్ప చిటికెన వేళ్ళు కలిపి తిరిగితే ప్రదక్షిణం కా(బో)దు. ❐

భక్తిశ్రద్ధలు


భగవంతుడు ఏ అంగడిలో ఎంత ఖరీదైన వస్తుసామగ్రిని ఎంత పరిమాణంలో భక్తుడు / భక్తురాలు తెచ్చారా? అని చూడడు. ఎంతటి భక్తిశ్రద్ధలు వున్నాయా? అనే గమనిస్తాడు.

కాబట్టి పూజాసామాగ్రి లేనప్పుడు హృదయంతో భక్తిని నిష్కపటంగా ప్రదర్శిస్తే చాలు- పూజాసామగ్రితో వెళ్ళినవారికంటే ఉత్తమ ఫలితాన్ని ఇస్తాడు. తిన్నణ్ణి శంకరుడు అందుకే 'భక్తావతంసుడు' (భక్తుల అందరికీ గొప్పవాడవుతున్న అలంకారంలాంటి వాడు) అన్నాడు.

{ భగవంతుడు పొగడ్తనుకాక శ్రేష్ఠకార్యాన్ని ఇష్టపడతాడు. }

సీరియల్

ఇద్దరి కలయిక



ఆ తరువాత అనుకున్న ప్రదేశాల్లో డైనమైట్ పెట్టి పేల్చటంతో రైల్వే ట్రాకు వంకర్లు తిరిగిపోయింది చిట్టగాంగ్‌లో ఏనుగులు ఎక్కువ.

లాల్‌మోహన్‌కి పరిచయమైన వ్యక్తి ఒక ఏనుగును మావటివాడితోసహా తీసుకువచ్చాడు. అది పేలిపోయి వంకర్లు తిరిగిన ట్రాకును తీసుకువెళ్ళి దూరంగా పారేస్తుంది.

పుట్టగంటి గోపీకృష్ణ

తరువాత రోడ్డుమార్గం నాశనంచేసే పనిలో పడ్డారు. రోడ్డును ఒకచోట తవ్వితే దాని పక్కనుండి వెహికల్స్ వచ్చే అవకాశం ఉంటుందికాబట్టి వంతెనలను కూలగొట్టాలని అనుకున్నారు. వంతెనలను పునరుద్ధరించటం అంత తేలిక కాదు.

అందుకే ఆ నిర్ణయం తీసుకున్నారు. అన్నీ అనుకున్నది అనుకున్నట్లు జరిగి చిట్టగాంగ్‌లోకి కనీసం కొంతకాలంపాటు బయటనుండి ఎవరూ ప్రవేశించే అవకాశం లేకుండాపోయింది.

పని పూర్తయ్యాక వారు మిగిలినవారికి సహకరించటానికి నగరంలోకి బయలుదేరారు. అదే సమయంలో... అంబికా చక్రవర్తి తనకు అప్పచెప్పిన పనిని విజయవంతంగా ముగించి టెలిగ్రాఫ్ మరియు టెలిఫోన్ భవనం నుండి బయటకొస్తున్నాడు.

అతను తన దళ సభ్యులతో ఆ భవనం దగ్గరకు వచ్చినప్పుడు నామమాత్రపు ప్రతిఘటన ఎదురైంది. గేటు దగ్గర ఉన్న ఇద్దరు సాయుధ గార్డులు దూరం నుండి వస్తున్న దళసభ్యుల మీద కాల్పులు జరపటానికి ప్రయత్నించారు.

అయితే దానికి దళ సభ్యులు దీటుగా సమాధానం ఇస్తున్నారు. ఇరువైపులా కాసేపు తుపాకులు పేలాయి. గార్డులిద్దరూ గాయపడటంతో గార్డుల అడ్డు తొలగిపోయింది. ఆ తరువాత భవనంలో ఉన్న ఉద్యోగులెవరు వారికి అడ్డు చెప్పలేదు.

గది గదికీ వెళ్ళి అక్కడ ఉన్న పరికరాలను నాశనము చేశారు దళ సభ్యులు. టవర్‌నీ, జనరేటర్ రూమ్‌నీ పేల్చేశారు.

అయితే టెలిగ్రాఫ్ భవనం నగరం మధ్యలో ఉండటంతో ఇక్కడ జరుగుతున్న విషయం పోలీసులకు వెంటనే తెలిసింది. ముందు అదేదో ఆకతాయి చర్య అని అనుకున్నారు వారు. నలుగురైదుగురు పోలీసులక్కడి పరిస్థితిని అదుపులోకి తేవటానికి వచ్చారు.

అప్పటికల్లా భవనంలో పాడుచేయటానికి ఇక ఏమీ మిగల్లేదు. తన దళ సభ్యులను కీలక ప్రదేశాల్లో మోహరించాడు అంబికా చక్రవర్తి.

సురక్షితమైన భవనం నుండి కాల్పులు జరిపిన దళసభ్యులు వచ్చిన నలుగురైదుగురు పోలీసులను అడ్డును తేలిగ్గా తప్పించారు. ఇక అక్కడ ఉండే కంటే మిగిలి దళసభ్యులతో కలవటం వలన ఉపయోగం ఉంటుందని అటు కదిలారు.

ఐతే మిగిలిన ప్రదేశాల్లో దాడులు అన్నీ అనుకున్నవి

అనుకున్నట్లు జరగటం లేదు. ప్రణాళికలో లోపాలు నెమ్మదిగా బయట పడుతున్నాయి. అందులో మొదటి వైఫల్యం నరేష్ రాయ్‌కి ఎదురైంది.

అతనికి అప్పచెప్పిన పని యూరోపియన్ క్లబ్‌ను స్వాధీనం చేసుకుని దానిలోని యూరోపియన్లను బందీలుగా చేసుకోవటం. అయితే వారందరూ మరచిపోయిన విషయం ఆ రోజు గుడ్‌ఫ్రైడే అని. యూరోపియన్లందరికీ గుడ్‌ఫ్రైడే పెద్ద పండుగ. అందరూ ఆ పండుగను సెలబ్రేట్ చేసుకుని ఎవరి ఇళ్ళల్లో వారున్నారు.

అదీకాక అక్కడ ఎవరూ యూరోపియన్లు లేకపోవటానికి మరో కారణం కూడా ఉంది. యూరోపియన్ క్లబ్ తరుపున ఈ మధ్య ఒక విహారయాత్ర నిర్వహించారు. యాత్రకు అండమాన్ వెళ్ళిన యూరోపియన్లు ఆ ఉదయమే తిరిగివచ్చారు.

కాబట్టి ఖాళీ క్లబ్ దర్శనమిచ్చింది నరేష్ రాయ్‌కి. ఒకరిద్దరు పనివాళ్ళు తప్ప అక్కడ ఎవరూ లేరు. పైగా ఈ దాడి సంగతి తెలుసుకున్న యూరోపియన్లు టెలిఫోన్ భవనం పేలిపోయేలోపే కలకత్తాలోని అధికారులకు సమాచారం అందించటంలో కృతకృత్యులయ్యారు. అక్కడ కూర్చుని చేసేదేమీలేక వెంటనే వెనుతిరిగాడు నరేష్‌రాయ్.

అనంత్‌సింగ్, గణేష్ ఘోష్ తమ లక్ష్యంవైపు దూసుకెళ్ళారు. వారికి అప్పచెప్పిన బాధ్యత పోలీస్ లైన్లో ఉన్న ఆయుధాగారాన్ని వశం చేసుకోవటం.

అన్ని పనుల్లోకీ కష్టమైనది ఇదే అని వారి అభిప్రాయం. ఆయుధాగారం కాబట్టి పోలీసు పహరా ఎక్కువ ఉంది. అయితే దానికి తగిన ప్రణాళిక కూడా ముందే రచించి ఉన్నాడు సూర్యసేన్.

చిట్టగాంగ్ హార్బర్‌కు బొగ్గు సరఫరా చేసే ఒక పెద్ద ట్రక్ ఆరు టన్నుల సరుకుతోసహా సిద్ధంగా ఉంది. గణేష్‌ఘోష్ ఆ ట్రక్కును నడిపి గోడలు బద్దలు కొట్టే బాధ్యత తీసుకోగా అనంత్‌సింగ్ పోలీసులను పక్కదోవ పట్టించే బాధ్యత తీసుకున్నాడు. ముందుగా మెయిన్ గేటుదగ్గరకు తన దళ సభ్యులతోసహా చేరుకున్నాడు అనంత్‌సింగ్.

వారిని చూడగానే పోలీసులనుండి కాల్పులు మొదలయ్యాయి. అనంత్‌సింగ్ మనుషులు కూడా ముందుకు వెళ్ళే యోచన లేకుండా సురక్షిత స్థానాల్లో ఉండి అప్పుడప్పుడూ ఒక బుల్లెట్ కాలుస్తూ పోలీసుల చేత ఎక్కువ కాల్పులు చేసేలా చేస్తున్నారు.

ఆయుధాగారంలోని మిగిలిన ప్రదేశాల్లో ఉన్న పోలీసులు మెయిన్ గేటుదగ్గర గుమిగూడారు. తాము కూడా కాల్పుల్లో భాగమయ్యారు.

పోలీసులంతా ఒకచోట గుమిగూడారనుకున్న తరువాత గణేష్ ఘోష్ తన ట్రక్ తీసుకుని బయలు దేరాడు. వీలైనంత ఎక్కువ వేగాన్ని పాటిస్తూ ఆయుధాగారపు ప్రహరీ గోడను గుద్దాడు.

సరిగ్గా ట్రక్కు ఆయుధాగారపు గోడని గుద్దే ముందు అతను ట్రక్‌నుండి దూకేశాడు.

చాలా బరువున్న ట్రక్కు అంత వేగంతో గోడని గుద్దటంతో బలమయిన గోడ కూడా కుప్పకూలింది. కూలిన గోడమీదుగా గణేష్ ఘోష్ మనుషులు ఆయుధాగారంలోకి ప్రవేశించారు. పరుగెత్తుతూ మెయిన్‌గేటువైపు వెళ్ళారు.

ఒక్కసారిగా పోలీసులు అడకత్తెరలో చిక్కుకున్నట్లయింది. ముందు నుండి అనంతసింగ్ మనుషులు, వెనుక నుండి గణేష్ ఘోష్ మనుషులు కాల్పులు జరుపుతుంటే ఎటు ఎదురుదాడి చేయాలో నిర్ణయించుకునేలోపే చాలామంది గాయాలపాలయ్యారు. కొంతమంది పోలీసులు చనిపోయారు.

మరో గంటసేపు మిగిలిన పోలీసులు ప్రతిఘటించారు కానీ వారి మందుగుండు అయిపోవటంతో వారు కూడా లొంగిపోక తప్పలేదు.

ఇంక్విలాబ్ జిందాబాద్... నినాదాలతో ఆయుధా



జరిగిన కథ

17

గణేష్ ఘోష్‌తో ప్రయాణం మొదలు పెడుతుంది అంబిక. ఆమెను చిట్టగాంగ్‌లో కల్పన అనే యువతికి అప్పజెపుతాడు.

గోవిందు, అంబిక ఊహాచిత్రాలను గీయించి వారిని వెదికిపట్టుకునే ప్రయత్నంలో పడతాడు నాగరాజు. అంబిక ఊహాచిత్రాన్ని చూసిన ఓ సైనికుడు ఆమెను చిట్టగాంగ్‌లో చూశానని నాగరాజుకు చెబుతాడు.

ఓడలో రహస్యంగా ప్రయాణిస్తున్న గోవిందు చివరికి చిట్టగాంగ్ చేరుకుంటాడు.

సూర్యసేన్ బ్రిటీష్‌వారిపై జరిపే పోరాటంలో ఓ బాధ్యతను అంబికకు అప్పజెపుతాడు.

ఓ ఇంట్లో అంబిక తారసపడుతుంది గోవిందుకు. ఆ ఇంటిని చుట్టుముడుతున్న నాగరాజు సైనికులలో ఒకడిని తుపాకీతో కాల్చేస్తాడు గోవిందు. నాగరాజు గోవిందును పట్టుకుంటాడు. తర్వాత జరిగేది చదవండి.


కోరిక తగ్గుతుంది

ప్రయాణాల్లో ఉన్నప్పుడు తమన్నాకు బాగా తినాలన్న కోరిక కలుగుతుంటుందట.

అయితే కోరిన రుచులన్నీ అప్పుడు అందుబాటులో ఉండవుకదా. ఇందుకోసం ఆమె న్యూట్రీషియన్ ఓ సలహా చెప్పిందట-

"ప్రయాణాలు చేస్తున్నప్పుడు ఉదయంపూట అల్పాహారంగా కోడిగుడ్లు తీసుకొమ్మని చెప్పింది. అది నచ్చకపోతే శనగపిండితో చేసిన పదార్థాలు తినమని సూచించింది.

తను చెప్పినట్లే చేస్తున్నా. ప్రొటీన్లు ఎక్కువగా తీసుకున్నప్పుడు అంతగా ఆకలి వెయ్యకపోవడాన్ని గమనించా. అలాగే నచ్చినవి తినాలన్న కోరికలూ అదుపులో వుంటున్నాయి" అని తెలిపింది.



గారం మారుమోగింది. బందీల దగ్గర తాళాలు తీసుకుని ఆయుధాగారపు వాల్టులు తెరిచారు. వేలాది తుపాకులు వరుసగా పేర్చి ఉన్నాయి. వాటిని తీసుకెళ్ళటానికి ట్రక్కులు కూడా ముందే ఏర్పాటు చేయటం సూర్యసేన్ ప్లానింగ్‌కు ఉదాహరణ.

ఆయుధాలన్నింటినీ ట్రక్కులో సర్దిస్తుంటే మొదటిసారి గణేష్ ఘోష్‌కి మందుగుండు లేని ఆయుధాలు నిరుపయోగం అన్న ఆలోచన వచ్చింది. వెంటనే అతను పోలీసులను మందుగుండు నిల్వలు ఎక్కడ ఉన్నాయో చెప్పమని బెదిరించాడు.

తమ దగ్గర ఉత్తిఆయుధాలు మాత్రమే ఉంటాయని వారు నమ్మబలికారు. నిజానికి ఆ ఆయుధా గారానికి ఉన్న నేలమాళిగలో మందుగుండు నిలవ చేస్తారు. పోలీసులకు ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలో సరైన శిక్షణ ఇచ్చి ఉండటంతో వారందరూ మందుగుండు ఎక్కడ ఉందో తెలియదంటూ ఒకటే మాట చెప్పారు.

బహుశా రెండో ఆయుధాగారంలో మందుగుండు ఒకటి ఉంటుందేమో అనుకున్నారు విప్లవకారులు. అదే సమయంలో చిట్టగాంగ్‌లోని రెండో ఆయుధాగారం మీద నిర్మల్‌సేన్, లోకనాథ్ తమ దాడిని కొనసాగిస్తున్నారు.మొదటి ఆయుధాగారం అంత తేలిగ్గా దీనిమీద దాడి సాగటంలేదు.

ఇప్పటికే తన అనుచరులను ఇద్దరిని కోల్పోయాడు నిర్మల్‌సేన్. ఒకానొక దశలో దాడి విఫలం అవుతుందేమో అనికూడా అనుకున్నారు. కానీ అనుకోకుండా యూరోపియన్ క్లబ్‌మీద దాడికి వెళ్ళిన నరేష్ రాయ్ తన అనుచరులతో అక్కడకు వచ్చాడు.

వారుకూడా సైనికుల మీద విరుచుకుపడటంతో క్రమంగా ఆధిక్యం సైనికుల వైపునుండి విప్లవ దళాల వైపు మొగ్గింది. ఇక్కడకూడా విప్లవవీరులకు మొదటి ఆయుధాగారం దగ్గర ఎదురైన అనుభవమే ఎదురైంది. ఆయుధాలైతే వందల సంఖ్యలో దొరికాయి కానీ, మందుగుండు దొరకలేదు.

ఒకరితో ఒకరు మాట్లాడుకునే వీలులేదు కాబట్టి, రెండు దళాలూ వేరే దళానికి మందుగుండు దొరికి ఉంటుందనుకున్నారు.

ట్రక్కు నిండా ఆయుధాలతో చనిపోయిన ఇద్దరు వీరుల శవాలతో వెనక్కి తిరిగారు వారు.

అంబిక మనసు అల్లకల్లోలంగా ఉంది.

ఒక మనిషి జీవితంలో మరో మనిషి... ఇంతలా, ఏళ్ళ తరబడి, ఇష్టంలేకుండా చొరబడి మరీ విధ్వంసం సృష్టించటం ఎక్కడైనా జరిగివుంటుందా?

తను ఆ నాగరాజుకి ఏమి కీడుచేసిందని ఇంతలా పగబట్టటం. అదే సమయంలో తన దురదృష్టానికి కూడా ఆమె కుమిలిపోతోంది. ఎప్పుడెప్పుడు తను తన గోవిందుతో సుఖంగా ఉండొచ్చ నుకుందో అప్పుడల్లా అడ్డు వచ్చాడు ఆ నాగరాజు.



సినిమావాళ్ళు రాజకీయాల్లోకి రావటాన్ని తక్కువచేసి చూడకండి.

-జయసుధ, నటి

ఈరోజు కూడా అదే జరిగింది. ఇంట్లో కూర్చుని తనకు అప్పచెప్పిన బాధ్యతగురించి ఆలోచించుకుంటున్న తను, కల్పనను బయటకు పంపి తలుపు వేసుకోవటానికి వీధిలోకి వచ్చిందో,లేదో ఇంటి ఎదురుగా రోడ్డుకు అవతల తుపాకీ పేలిన శబ్దం వినిపించింది.

వెంటనే అలర్ట్ అయింది అంబిక.ఆ శబ్దం వినిపించినవైపు చూసింది. అప్పుడు అక్కడ కనిపించాడు గోవిందు. తుపాకీ చేతబట్టి సైనికులమీదకు దూసుకువెళుతున్నాడు. అప్పటికే ఒక సైనికుడు గోవిందు దెబ్బకు గాయపడి కిందపడి ఉన్నాడు.

హఠాత్తుగా అలా కనపడిన గోవిందును చూసి ఆమె ఆశ్చర్యపోయింది. 'అండమాన్ జైలునుండి తప్పించుకోవటం ఎవరికీ సాధ్యం కాదు అంటారు. అలాంటి చోటునుండి తప్పించుకుని మరీ తనను వెతుక్కుంటూ వచ్చాడన్నమాట తన గోవిందు.

ఆరేళ్ళలో అతను బాగా సన్నబడ్డాడు. కానీ, ఇదేమిటి? జైలునుండి తప్పించుకున్నవాడు ఎటో ఒక చోటుకు పారిపోవాలి కానీ... ఇలా పోలీసులమీద కలబడితే వాళ్ళు ఊరుకుంటారా?'


ఆమె ఆలోచనలు ఒక కొలిక్కి రాకముందే అక్కడ కనిపించాడు నాగరాజు. అప్పటిదాకా ఎక్కడ ఉన్నాడో తెలియదు కానీ... గోవిందును ఎదుర్కోబోతున్నాడు. గోవిందు, నాగరాజు ఒకరిని ఒకరు వాటేసుకుని విడిపించుకోవటానికి పెనుగులాడుతున్నారు. మిగిలిన సైనికులు వేగంగా వారిని సమీపిస్తున్నారు. తను వారి మధ్యకు వెళ్ళినా తను పట్టుబడటంతప్ప గోవిందును విడిపించే అవకాశం లేదని అంబికకు అర్థం అయింది.

బహుశా గోవిందు ఇంత గొడవ చేస్తుందే తనకు తప్పించుకునే అవకాశం ఇవ్వటానికని ఆమె కొద్దిగా ఆలస్యంగా అర్థం చేసుకుంది. వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెనుక ద్వారం నుండి బయట పడి అక్కడనుండి మాయమైంది అంబిక.

ఇంటినుండి బయటపడిన ఆమె విప్లవవీరులు ముందే ఏర్పాటుచేసుకున్న రహస్య ప్రదేశంలో మిగిలినవారిని కలుసుకుంది. సూర్యసేన్ ప్రణాళిక ప్రకారం అంబిక, కల్పన, మరో పదిమంది విప్లవ వీరులు కేంద్ర కారాగారంమీద దాడిచేయాలి.

ఆమె తన వ్యక్తిగతబాధలను మనసులోనే అణచుకుని చేయవలసిన పనిమీద దృష్టి సారించింది. ఈ లోపు ఆమెకి మరో ఆలోచన వచ్చింది. ఒకవేళ గోవిందును కూడా తను దాడిచేయబోతున్న కారాగారానికే తీసుకెళ్ళివుంటారా? మిగిలినవారు కూడా దానికే ఎక్కువ అవకాశం ఉందన్నారు.

కల్పన కూడా వారిని కలుసుకున్న తర్వాత సూర్యసేన్ ఆశీర్వాదం తీసుకుని కారాగారం మీద దాడికి బయల్దేరారు వారందరూ. ఒకసారి గోవిందు కూడా



జాతీయ భద్రత అంశంలో ప్రతిపక్షాలు అవాకులు, చెవాకులు పేలుతున్నాయి.

-అరుణ్ జైట్లీ, కేంద్రమంత్రి

కారాగారంలో ఉంటాడేమో అన్న అనుమానం వచ్చాక అంబిక ఎప్పుడెప్పుడు దాడి మొదలుపెడదామా అని చూస్తోంది. స్వామి కార్యంతో పాటు స్వకార్యం కూడా నెరవేరే అవకాశం ఉండటంతో మరింత ఉత్సాహంగా అడుగులు వేస్తోంది ఆమె.

అయితే కారాగారానికి మిగిలిన అన్ని ప్రభుత్వ ప్రదేశాల కంటే ఎక్కువ రక్షణ ఉంటుంది.

దాని గోడలు ఎత్తుగా ఎక్కటానికి వీలులేకుండా ఉంటాయి. దాని తలుపులు దృఢంగా పగలకొట్టటానికి దుర్భేద్యంగా ఉంటాయి. అందుకే మిగిలిన వాటికి భిన్నంగా దానిని వశం చేసుకోవటానికి సూర్యసేన్ ఎవరూ ఊహించని ప్లాను వేశాడు.

జైలు సూపరింటెండెంట్ నెగ్గెట్ కుటుంబాన్ని తన మరో దళం చేత కిడ్నాప్ చేయించాడు. వారిని వదలాలంటే విప్లవకారులకు జైలులోకి వెళ్ళే అవకాశం కల్పించాలని బేరం పెట్టాడు.

జైలులో పనిచేస్తున్న నెగ్గెట్ సిబ్బందికి ఎవరికీ ఏ హానీ జరగదని హామీ ఇచ్చాడు.

సరిగ్గా అంబిక బృందం కారాగారాన్ని చేరుకునే టప్పటికి నెగ్గెట్ అక్కడికి వచ్చి ఉన్నాడు.

తన కుటుంబాన్ని కాపాడుకోవటానికి సూర్యసేన్ షరతులను ఒప్పుకోవటం కంటే మరోమార్గం కనపడలేదు నెగ్గెట్‌కి. తెరుచుకున్న తలుపుల మధ్యనుండి విప్లవదళం జైలులోకి ప్రవేశించింది.

గదిగదినీ వెతుకుతూ తలుపులకున్న తాళాలు పగులకొట్టి ఖైదీలను విడిపిస్తున్నారు దళసభ్యులు.

"అస్సాం రైఫిల్స్ సైనికులు ఇక్కడే ఉంటారు కదూ..." అని అడిగింది అంబిక నెగ్గెట్‌ని.

అవునన్నట్లు తల ఊపాడతను.

"నాగరాజు ఎక్కడ ఉంటాడు?"

ఒక చివరగా ఉన్న బ్యారక్ చూపించాడు నెగ్గెట్. అటు పరిగెత్తింది అంబిక.

బంధించి తీసుకువచ్చిన నాగరాజును చెప్పిన మాట ప్రకారం డాసన్‌కి అప్పచెప్పాడు నాగరాజా.

గోవిందును చూడగానే డాసన్ మిగిలిన ఒక్క కంటిలో కాస్త మెరుపు కనిపించింది. అతను ఎప్పటి మాదిరే గోవిందును తనదైన పద్ధతుల్లో చిత్రహింసలు పెట్టటానికి వేదిక తయారుచేసుకుంటున్నాడు.

"నామాట విని ఇతన్ని వెంటనే చంపెయ్! పోయిన సారే ఆ పనిచేసుంటే ఇంతవరకు వచ్చి ఉండేవాడు కాదు..." అన్నాడు నాగరాజు డాసన్‌తో.

అతని మనసు ఎందుకో అల్లకల్లోలంగా ఉంది. ఏదో ప్రమాదం జరగబోతోందన్నట్లు హెచ్చరికలు జారీ చేస్తుంది. నాగరాజు మాటలు విన్న డాసన్ చివుక్కున తల ఎత్తాడు. నాగరాజు మాట విన్న అతనిలో కోపం కనిపించింది.

'ఇష్టం లేకపోతే నువ్వు బయటకు వెళ్ళు' అన్నట్లు తలుపువైపు చెయ్యి చూపించాడు.

"నన్ను బయటకు వెళ్ళమంటున్నావు. ఇంతకు ముందు నువ్వు ఒక్కడివే వాడికి ఎదురుబదురు అయినప్పుడు ఏం జరిగిందో గుర్తుందిగా?" విసుగ్గా అన్నాడు నాగరాజు.

"నా మాట విను. వీడిని చంపెయ్యి.." అన్నాడు. డాసన్ అతని మాటల్ని పట్టించుకోకుండా తన ఏర్పాట్లు తను చేసుకుంటున్నాడు.

నాగరాజు కోపంగా తల విదిల్చి ఆ గదినుండి బయటకు వెళ్ళిపోయాడు. తరువాత ఆ భవనం నుండి బయటకు వచ్చి తన ఆఫీసు ఉన్న బ్యారక్‌వైపు వెళ్ళిపోయాడు.

ఇంతకు ముందు గోవిందు, డాసన్ ఒకరికొకరు ఎదురైనప్పుడు డాసన్ ఒక ఎలక్ట్రిక్ యంత్రాన్ని చూపించాడు. దాన్ని ఉపయోగించి తక్కువ స్థాయిలో కరెంటు షాకులు ఇచ్చే అవకాశం పరిశీలిస్తున్నానని చెప్పాడు. ప్రస్తుతం ఆ యంత్రం సంతృప్తికరంగా పనిచేస్తోంది.

విడిపించటానికి వీలులేకుండా బంధింపబడ్డ గోవిందును ఆ యంత్రందగ్గరకు తీసుకొచ్చారు.

గోవిందు తన జీవితంమీద ఆశను ఎప్పుడో వదిలేసుకున్నాడు ఎప్పుడైతే తను నాగరాజుకు పట్టుబడ్డాడో అక్కడినుండి తన ఆఖరి క్షణాలు మొదలయ్యాయని అతనికి తెలుసు.

నిజం చెప్పాలంటే అతను అండమాన్ నుండి తప్పించుకోదలచుకున్నప్పుడే ప్రాణాల మీద ఆశ వదిలేసుకున్నాడు. ఆ తరువాత తను పీలుస్తున్న ప్రతి ఊపిరి ఒక బోనస్ అని అతనికి తెలుసు.

తప్పించుకోవటానికి అసాధ్యమైన జైలు అని పేరు బడ్డ జైలునుండి తప్పించుకున్న తనను బ్రతకనివ్వటం బ్రిటీషు ప్రభుత్వ ప్రతిష్ఠకు సవాల్. దాని అహానికి దెబ్బ. కాబట్టి చావుఅనేది తప్పదని అతనికి తెలుసు. కాకపోతే అతని మనసులో ఒక చిన్న కోరిక.

చనిపోయే ముందు ఒకసారి అంబికను, తనకు పుట్టిన బిడ్డనూ చూస్తే చాలనుకున్నాడు. ఎక్కడ ఉన్నారో తెలియనివారిని చూడటానికి ఎన్ని ప్రయత్నాలు చేయాలో అనుకున్నాడు.

ఓడలో తప్పించుకుని తీరంచేరిన అతనికి గోడల మీద తన పోస్టర్ పక్కన దర్శనమిచ్చింది తన సహచరి. తన గురించి పోలీసులు వెతుకుతుంటారని అతనికి తెలుసు. కానీ, అంబిక పోస్టర్ ఇక్కడ పెట్టారంటే ఆమెను కూడా ఇక్కడే వెతుకుతున్నారన్న మాట. కారణం ఏమై ఉంటుంది?

ఆ ప్రశ్నకు సమాధానం దొరక్కముందే అనుకోకుండా ఆమె ఉనికికూడా తెలుసుకోగలిగాడు. కానీ, అదే సమయంలో నాగరాజు అక్కడ ప్రత్యక్షమవటం దైవవిచిత్రి కాక మరేమిటి? పైగా అతను అక్కడకు వచ్చింది అంబికని పట్టుకోవటానికని తెలిశాక ఏదో నిర్ణయం క్షణాల్లో తీసుకోవలసివచ్చింది.

ఆస్వాదిస్తున్నా

జీవితంలో ముందుకు వెళ్ళడానికి సహకరిస్తున్న దేవుడికి, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు చెప్పుకుంటున్నది సమంత. "నా ప్రయాణంలో అనేక ఎత్తుపల్లాలను చూశాను. వ్యక్తిగతంగా, వృత్తిరీత్యా ఎదగడానికి కొంత సమయం పట్టింది.


ఇప్పుడు ఎదుగుదలకు సంబంధించిన సంతృప్తిని ఆస్వాదిస్తున్నాను" అంటున్న సమంత తాను నటించిన 'ఓ బేబీ' సినిమా తనకు ఎంతో ప్రత్యేకమైనదని ఉత్సాహంగా, ఆనందంగా చెప్తోంది.



ఇల్లీనే ముందు

సినీతారల వ్యక్తిగత విషయాల్ని ఆరాతీయాలన్నా, తెలుసుకోవాలన్నా పబ్లిక్ ముందుంటుంది. వీటికి ఇప్పుడు సామాజిక మాధ్యమాలు మాంచి వేదిక అయ్యాయి. ఈ విషయమై చేసిన సర్వేలో ఇలియానా ముందు ఉన్నదట.

ఇల్లీ విషయాలు తెలుసుకోవడానికి ఆసక్తి చూపినవారే ఎక్కువమంది ఉన్నారట. పెద్ద పెద్ద తారలంతా ఈమె వెనుకవరసలోనే వుండిపోయారంటేనే ఇలియానా హవా అర్థం అవుతున్నది.



అంబిక క్షేమం ముఖ్యమా? తన క్షేమం ముఖ్యమా? ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి. అతను ఆలస్యం చేస్తే అంబికను పట్టుకుపోవటానికి నాగరాజు తయారుగా ఉన్నాడు. ఆమెను ఎట్టి పరిస్థితుల్లో నాగరాజు చెరలో ఊహించుకోలేకపోయాడు గోవిందు.

అందుకే తను పట్టుబడతానని తెలిసినా అజ్ఞాతం నుండి బయటపడి నాగరాజును మరోసారి ఎదిరించక తప్పలేదు. తను పట్టుబడగానే అక్కడకక్కడే కాల్చేస్తారని అనుకున్నాడతను.

అలా చేయకుండా ఇంతదూరం జైలుదాకా తీసుకురావటం అతనికి ఆశ్చర్యం కలిగించింది.

ఆ ఆశ్చర్యానికి జవాబు డాసన్‌ని చూశాక తీరింది. తన ఈ శరీరం వీడి ఆనందం తీర్చటానికి ఉపయోగపడబోతుందన్న మాట... అనుకున్నాడతను.

ప్రస్తుతం అతను ప్రాణాలు పోగొట్టుకోవటానికి మాత్రమే కాదు, చిత్రహింసలు భరించటానికి కూడా తయారయ్యాడు. అతని ఆలోచనలు అర్థమైనట్లు తల ఊపాడు డాసన్. అతని గొంతు నుండి ఒక విచిత్రమైన శబ్దం వచ్చింది. అది అతని నవ్వని అర్థం చేసుకున్నాడు గోవిందు.

డాసన్ తన మొహం మీద ఉన్న ముసుగును తొలగించాడు. ముసుగు కింద ఉన్న మొహం ఎలా ఉంటుందో తెలిసినా ఒక్కసారిగా అది కనిపించటంతో తన శరీరం జలదరించకుండా ఆపుకోలేకపోయాడు గోవిందు.

ఆరేళ్ళ క్రితం చూసినప్పటికంటే మరింత వికృతంగా తయారైంది ఆ మొహం.

అతని ఆలోచనలతో సంబంధం లేకుండా మెషీన్ నుండి వేలాడుతున్న తీగలను గోవింద్ శరీరానికి అతికిస్తున్నాడు డాసన్.

ఆ సన్నటి తీగలు తనను ఎలా హింసిస్తాయో తెలియక వాటిని విచిత్రంగా చూస్తున్నాడు గోవిందు. మెషీన్ మీద ఉన్న ఒక డయల్ వోల్టేజీని, మరో డయల్ సమయాన్ని సూచిస్తుంది.

ఓల్టేజీని 40 దగ్గరా, సమయాన్ని ఒక సెకండు దగ్గరా సెట్ చేసి స్విచ్ వేశాడు డాసన్.

ఒక్కక్షణంపాటు తగిలిన షాకుతో అతని శరీరం అదిరిపడింది. షాకు ఆగాక కూడా కొన్నిక్షణాలు పాటు ఆ అదిరిపాటు కొనసాగింది.

షాకుతిన్న శరీరం ఆ తాకిడికి కంపిస్తుంది. ఒక్కక్షణంలో తనని ఇంతలా పీడించిన తీగల్లో ఉన్న కరెంటు శక్తి గోవిందుకు అవగతమైంది.

ఆ తరువాత డాసన్ గోవిందు శరీరంతో ఆడుకోవటం మొదలుపెట్టాడు. ఓల్టేజి పదిపాయింట్లు పెంచి ఒక షాకు. సమయం ఒక సెకండు నుండి అయిదు సెకండ్లకు పెంచి మరో షాకు.

గోవిందు కాళ్ళని నీళ్ళలో పెట్టి ఇంకో షాకు.షాకు మీద షాకు. మొదట్లో గోవిందు బాధకు తట్టుకున్నాడు. తరువాత షాకు తగిలిన ప్రతిసారీ కేకలుపెట్టాడు. తరువాత స్పృహ తప్పాడు. స్పృహ వచ్చేదాకా ఎదురుచూసి తిరిగి తనపని మొదలుపెట్టాడు డాసన్.

మామూలుగా అయితే డాసన్ అతన్ని మరుసటి రోజుకు దాచుకునేవాడు. కానీ ఇప్పుడు అంత రిస్క్ తీసుకోదలచుకోలేదు.

ఇంతలో మరోసారి ఇచ్చిన షాక్‌కు పెనుకేక పెట్టాడు గోవిందు. విహ్వాలంగా ధ్వనించిన కేక ఆ సెల్‌నే కాదు, ఆ భవంతినే వణికించింది.

ముందుగా విప్లవవీరులు కారాగార సిబ్బందిని బందీలు చేశారు.

ఆమెతో వచ్చిన కల్పన మిగిలినవారితో కలిసి బందీలను విడుదల చేసే పనిలోపడింది.

అంబిక గోవిందును వెతుకుతూ కొద్దిగా ఎడంగా నడిచింది. గోవిందు ఇక్కడ ఉండి ఉంటే ఎక్కడ ఉంటాడు?

ఆమెకు నాగరాజు గురించి బాగా తెలుసు. గోవిందును మిగిలిన అందరిలా మామూలు సెల్‌లో పెట్టాడు. వీలైనంత త్వరగా గోవిందును చంపటానికి చూస్తాడు. ఆలోచిస్తూనే మరింత ముందుకు నడిచింది.

నెగ్గెట్ చూపించిన భవనం వైపు నడుస్తుంటే... అప్పుడు వినిపించింది గోవిందు పెట్టిన పెనుకేక. ఆ అరుపు గోవిందుదని ఎవరూ చెప్పకుండానే ఆమెకి అర్థమైంది. అటువైపు పరుగెత్తింది అంబిక. ఆ శబ్దం చీకటిగా ఉన్న ఒక భవనం నుండి వస్తోంది. ఇంతలో ఆమె ఒక్కసారిగా ఆగింది.

ఆ భవనంలోకి వెళ్ళే తలుపు దగ్గర ఇద్దరు సైనికులు కాపలా ఉన్నారు. వారు ఆమెని ఇంకా చూడలేదు. దూరంగా కారాగారం దగ్గర వినిపిస్తున్న కలకలం విని అప్పుడే వారు ఎలర్ట్ అవుతున్నారు.


అంబిక తన చేతిలోని తుపాకిని ఒకసారిచూసింది. ఆలస్యం చేసేకొద్దీ గోవిందు ప్రాణాలు కాపాడుకోవటం మరీ కష్టమవుతుందని ఆమెకి తెలుసు. అందుకే ఎక్కువ ఆలోచించకుండా ఆ ఇద్దరి సైనికుల కాళ్ళను గురిచూసి కాల్చింది.వాళ్ళు బాధతో అరస్తూ కింద పడిపోయారు. వాళ్ళను దాటుకుని భవనంలోకి వెళ్ళింది అంబిక. భవనం చీకటిలో మునిగి ఉంది.

ఒక చివర ఉన్న గదిలో మాత్రం వెలుతురు కనిపిస్తోంది. అటు పరుగెత్తింది అంబిక. అప్పుడే డాసన్ మరో షాక్ ఇవ్వటానికి స్విచ్ నొక్కబోతూ బయట కాల్పుల శబ్దం విని ఆగి వరండాలోకి వచ్చి చూశాడు. **ఇంకా ఉంది**



ఒక దేశచరిత్రలో ఇప్పుడు భారతదేశానికి వున్నటువంటి నాయకత్వం లభించటం చాలా అరుదు.

-నిర్మలా సీతారామన్, కేంద్రమంత్రి



మా ఆయన స్నానం ఆలస్యం, రెడీ అవటానికి ఆలస్యం. చివరికి పక్కమీదికి చేరటానికి కూడా అదే ఆలస్యం.

-దీపికా పడుకొనె, నటి

హెల్త్ బిట్స్



ఎండ మంచిదే

'అబ్బ ఏం ఎండలు చచ్చిపోతున్నాం' అని విసుక్కునే ఈ తరంవారికి, సూర్యుడు ప్రత్యక్ష దైవం అని కొలిచినవారికి వున్నటువంటి తేడాను పరిశోధ కులు వివరిస్తున్నారు.

అమెరికాలోని ఒరెగాన్, హార్వర్డ్ విశ్వవిద్యా లయ పరిశోధకులు ఇళ్ళల్లో కర్టెన్లు వేసుకుని, చీకటి చేసుకుని, కృత్రిమ విద్యుత్ వెలుతురులో వుండటంవల్లనే అనారోగ్యాలకు గురవుతున్నారని పరిశోధనలో తేల్చారు.

భారతీయులు ధారాళంగా వీచేటు వంటి గాలికి, ఇళ్ళలోకి ఎండపడటానికి ఎందుకు ప్రాధాన్యతని ఇచ్చారో అర్థం అవుతున్నది అని ప్రయోగాత్మకంగా నిరూపించారు. ఏయే గదులలో ఐతే సూర్యకాంతి పడటంలేదో ఆ గదులలో బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులు అత్య ధికంగా వుండటం గమనించారు.

ముఖ్యంగా శ్వాసకోశ ఇబ్బందులు తెచ్చే రోగకారక సూక్ష్మజీవులు అధికమవుతున్నాయి. వెలుతురు వుండి, ఎండపడే గదుల్లో బ్యాక్టీరి యాల సంఖ్య బాగా తక్కువగా ఉంది.


ఆరోగ్యం మెరుగ్గా వుండాలంటే ఇంటిలోనే కాదు. ఒంటిమీద కూడా ఎండ పడాల్సిందే.

ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఎండమీద విసుగెం దుకు అన్నది వారి ప్రశ్న. ఎండలేక మా దేశాలు ఏడుస్తున్నాయి. ఎండపడే భారతదేశం అదృష్ట దేశం అన్నది వారి చివరి పలుకు. ◆

ఆ హార్మోన్ తగ్గితే

పురుషుడి జీవితంలో కీలకపాత్ర పోషిస్తుంది టెస్టోస్టెరోన్ అనే హార్మోన్. అది పురుషత్వాన్ని అందించేది. లైంగిక కోర్కెలు, అంగస్తంభన వంటి వన్నీ ఆ హార్మోన్‌వల్లనే జరుగుతాయి.

వయసు పెరుగుతున్నకొద్దీ క్రమంగా ఆ హార్మోన్ ఉత్పత్తి స్థాయి తగ్గుతుంది. అందుకే



కోర్కెలు తగ్గుతాయి, అంగస్తంభన ఆలస్యం అవుతుంటుంది. 60ల వయసులోకి వెళ్ళిన తర్వాత మగవారు ఎదుర్కొనే ఇబ్బందులలో శ్వాసకోశ ఇబ్బందులు అధికంగా వుంటున్నాయి. ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తుతున్నాయి.


గాలినాళాలు మూసుకుపోయినట్టుగా అయి, శ్వాసశక్తి తగ్గుతుంది. ఫలితంగా తగినంత ఆక్సి జన్ అందదు.

హఠాత్తుగా ఊపిరి అందక ఇబ్బందిపడతారు. ఇవన్నీ కలిపి వైద్యపరిభాషలో క్రోనిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సి.ఓ.పి.డి.) అంటారు.

దీనికి టెస్టోస్టిరోన్ స్థాయి తగ్గుదలకు సంబంధం వుందంటారు. ఈ హార్మోన్ తగ్గగానే అలసట పెరుగుతుంది. ఎముకలు బలహీన మవుతాయి.పురుషులలో లైంగిక కోర్కెలు తగ్గు తాయి. భుజభాగం తగ్గినట్లుగా కనిపిస్తారు.

అటువంటిలక్షణాలు కనిపించినవారికి టెస్టో స్టిరోన్ హార్మోన్ ఇంజక్షన్‌ద్వారా అందించే ప్రయో గంద్వారా విజయం సాధించారు.

మూత్రపిండంలో రాళ్ళు!



మూత్రపిండాలలో రాళ్ళు వున్నాయనే అనుమానం వైద్యులు వ్యక్తీకరించి చికిత్స ప్రారంభిస్తే ఆ మందులతోపాటుగా చేయ వలసినది సోడా తాగటం తగ్గింపు. మంచి నీళ్ళ వాడకం పెంచటం.

చికిత్స సమయంలోనే కాదు ఆ తర్వాత తిరిగి మరోమారు ఆ 'కిడ్నీస్టోన్స్' సమస్య రాకూ డదంటే దినవారి కనీసంగా రెండు లీటర్ల మూత్రం బయటకు వచ్చేలా వుండాలి. అందుకు తగినట్టుగా ప్రతిరోజూ అందరూ నీరు తాగాలి. ◆

సోరియాసిస్‌కి...

పలువురిని వేధించే చర్మవ్యాధి సోరియాసిస్. ఆ చర్మవ్యాధికి చికిత్స చేయించుకోకుంటే రక్త నాళ సమస్యలు, గుండె సమస్యలు వస్తాయి.

సోరియాసిస్‌కి పలురకాల చికిత్సలు ఉన్నా అందులో ఒకరకం మందును జీవులనుండి తీసిన పదార్థాల ద్వారా తయారుచేస్తారు.

అటువంటి మందును సోరియాసిస్ తగ్గించేం దుకు ఉపయోగించినవారిని, ఇతర పద్ధతుల్లో చికిత్స చేయించుకున్నవారిని ఆరోగ్యపరి స్థితి దృష్ట్యా పోల్చిచూశారు. అలా పోల్చినపుడు ఎవరైతే సోరియాసిస్‌కి తగిన చికిత్స చేయించుకోలేదో వారి రక్తనాళాలలో భిన్నరకాల గార అడ్డుపడటం గమనించారు. రక్తనాళాలలో అడ్డుపడే కొవ్వు, కొలె స్టరాల్‌వంటి వాటివల్ల గుండెపోటు వస్తుంది. ◆



బ్రెయిన్ బూస్టర్



'హాజల్‌నట్' నట్స్ జాతికి చెందినది. దీనిని పర్వతపుప్రాంతపు బాదం అని పిలుస్తారు. హాజల్ నట్ అనేపేరు దీనికి ఇంగ్లీషు వారు పెట్టారు.

అదే పేరును వ్యాపారులు ఉపయోగించారు. ఈ నట్ పైనవుండే పెంకు లేత గోధుమరంగులో, బంగారు వర్ణంలో మెరిసిపోతుంది. లోపలవున్న నట్ తెల్లగాగానీ, లేత గోధుమరంగులో గానీ వుంటుంది. ఈ పండు చుట్టుకొలత సుమారుగా 0.39 నుండి 0.59 అంగుళాలు, ఎత్తు 0.59 అంగుళాలు వుంటుంది.

ఈ నట్ చెట్టు పూత వేసిన సుమారు ఎనిమిది నెలల తరువాత, రాలి క్రిందపడుతుంది.

నేటి రోజులలో, దీని పెంకుపై వుండే లేత గోధుమ రంగు చాలామంది స్త్రీలకు ఇష్టమైన జుట్టురంగు.

'హాజల్‌నట్' చెట్టు ఆసియా మైనర్ ప్రాంతానిది. 5000 సంవత్సరాల పూర్వంనుండే ఇవి వున్నట్టుగా చైనాదేశపు రాతప్రతుల ద్వారా తెలుస్తోంది. గ్రీకులు, రోమన్ల ద్వారా ఈ చెట్టు ఐరోపా దేశాల్లో వ్యాపించింది.

కొన్ని వందల సంవత్సరాల నుంచి నేటివరకు వారు దానిని వినియోగిస్తూవుంటారు.

ఈరోజు ఉత్పత్తి అవుతున్న వివిధరకాల హాజల్ నట్స్ 19వ శతాబ్దానికి చెందినవి.

నేడు టర్కీ దేశం వారు వీటిని అత్యధికంగా పండిస్తున్నారు. 2000, 2005 సంవత్సరాల మధ్య ప్రపంచ ఉత్పత్తిలో 67 శాతం టర్కీది. 16.5 శాతం ఇటలీ రెండవ స్థానంలో వుంది.

హాజల్ నట్ బ్రౌనీ

కావాల్సిన పదార్థాలు : 1/4 కప్పు చక్కగా మర పట్టిన పిండి, 1/4కప్పు తురిమిన హాజల్‌నట్, 1/3 కప్పు తీపి వేయని కోకోపౌడర్, 1/2 స్పూన్ ఉప్పు, ఒక టేబుల్ చెంచా ఎక్స్‌ప్రెసో (కాఫీ) పౌడర్,

ఒక కప్పు ఉప్పు వేయని వెన్న, 170 గ్రాముల డార్క్ చాక్లెట్ తురిమినది. 85 గ్రా. కరిగించిన డార్క్ చాక్లెట్, ఒక కప్పు పంచదార, 3 పెద్ద గుడ్లు, రెండు టీ చెంచాల వెనీలా పౌడర్.

తయారీ విధానం : ఒవెన్‌ను ముందుగానే 170^0 సెంటీగ్రేడ్ దగ్గర వేడిచేయండి. 8x8 బేకింగ్ డిష్‌ను ఫాయిల్‌తోసహా సిద్ధం చేసుకోండి.



ఒక మధ్యరకం గిన్నెలో హాజల్‌నట్ పిండి, కోకో పౌడర్, ఉప్పు, కాఫీ పొడి అన్నీ బాగా కలుపుకుని, మైక్రోవేవ్‌కు పనికివచ్చే గిన్నెలో వెన్నను, చాక్లెట్‌ను 30 సెకన్లపాటు వేడిచేసి కలియబెట్టాలి.

మళ్ళీ 30 సెకన్లు, వేడిపెట్టాలి. అలా అవి పూర్తిగా కరిగేవరకు చేయాలి. ఆ తర్వాత చల్లబడేందుకు పక్కనుంచుకోవాలి. వెన్న, చాక్లెట్ మిశ్రమం, పంచదార, గుడ్లు, వెనీలా ఎసెన్స్‌ను బాగా మెత్తగా పేస్ట్‌లాగా కలుపుకోవాలి. దానిలో హాజల్‌నట్ మిశ్రమాన్ని వేసి బాగా కలియబెట్టాలి.

అలా తయారైన మిశ్రమాన్ని బేకింగ్ డిష్‌లోకి చక్కగా వొంపి నలభై నిమిషాలసేపు ఒవెన్‌లో పెట్టాలి. అప్పుడు నాలుగువైపులా అంచులు గట్టి పడ్డాయా లేదా అన్నది చూడాలి. దాంతోపాటు మధ్యభాగం మెత్తగానే వుండాలి.

అలా తయారైన బ్రౌనీని పూర్తిగా ఫ్రిజ్‌లో పెట్టి చల్లబరచాలి. ఇవి వేడిగా వున్నప్పుడు అతి సున్నితంగా వుంటాయి. పూర్తిగా చల్లబడ్డ తర్వాత మిగిలిన చాక్‌లెట్‌ను దానిపై చల్లుకుని ముక్కలు చేసుకుని అందరూ తినాలి. ◆

1989లో అమెరికాలోని ఒరెగాన్ రాష్ట్రంవారు దీన్ని తమ రాష్ట్రఫలంగా ప్రకటించారు.

'హాజల్‌నట్' చెట్టు పెరగటానికి బాగా ఎండ అవసరం. బాగా నీడను కూడా అవి భరించగలవు,

కానీ వెలుగు అందకపోవటంచేత ఉత్పత్తి పడిపోతుంది. ఒకమాదిరి తేమగలిగిన నేల వీటి పెంపకానికి ఎంతో అవసరం. 6.1 నుంచి 7.5 వరకు మధ్య ఆల్కలైన్ నేల దీనికి మంచిది.

దీనిలో 200 పైగా రకాలున్నా, వ్యాపారపరంగా 20 రకాలకు మాత్రమే విలువుంది. తొండ రొమనా, బాసిలోనా, మెగ్రెట్, తొండజిఫోని, తొండ జెనిటిలేడల్ లంగే, పౌవుటెట్, తంబుల్ ముఖ్యమైన రకాలు.

ఫెర్రో రోచర్

అతి తక్కువ ఉష్ణోగ్రత 31^0. సంవత్సరం సగటు వర్షపాతం 750 మి. మీటర్లు వున్న దేశాలలో బాగా పండుతుంది. వీటికి కొంత గాలి మార్పు కావాలి. అతి వేడిని తట్టుకోలేవు, అలాగే ఒకే ఋతువు మరీ ఎక్కువున్నా, గాలి ఎక్కువున్నా పాడిబారిపోతాయి.

వీటిని తినేందుకు ఎక్కువ పద్దతులు ఏవీలేవు, వాటిని పచ్చిగా తినటం లేదా 175^0 సెంటిగ్రేడ్ వద్ద 10 నుంచి 15 నిమిషాల సేపు పైనవున్న తోలు పగిలే వరకు వేయించాలి. ఒకసారి వేయించిన తరువాత మనం సలాడ్‌లలోను, ప్రైలలోను వాడుకోవచ్చు.

వాటిని పొడిచేసుకుని ఏదైనా వంటకాన్ని అలంకరించటానికి లేదా క్రీమ్ తయారుచేయటానికి వాడవచ్చు. ఈ హాజల్‌నట్‌తో బాగా కలిసేది చాక్లెట్. ఈ రెండింటిదీ విడదీయరాని సంబంధం.

అవి ఒకదానిని ఒకటి అతి గొప్పగా పూరకం చేసుకుంటాయి. హాజల్‌నట్ నూనెను వంటకు వాడుకోవచ్చు. ఈ హాజల్ నూనెలో ప్రఖ్యాతి చెందిన బ్రాండ్‌లు న్యూటెల్లా మరియు ఫెరోరోచర్.

ఫెర్రో రోచర్ ప్రపంచ ఉత్పత్తిలో 25 శాతాన్ని వాడుతుంది. సాధారణంగా ప్రజలు నట్స్‌లో వుండే కార్బోహైడ్రేట్లు, కొవ్వు అంటే భయపడుతూ వుంటారు. కానీ హాజల్‌నట్స్ హ్యాద్రోగాలతో, మధుమేహంతో పోరాడుతుంది.

హాజల్ నట్ మౌసీ

కావాల్సిన పదార్థాలు :

పంచదార పాకపు హాజల్ నట్స్ కోసం : 375 గ్రా. హాజల్ నట్స్, 140 గ్రా.పంచదార, 45 గ్రా.నీళ్ళు.

పంచదార కాండీ పేస్ట్ తయారీకి : 100 గ్రా. హాజల్ నట్ల పాకం.

హాజల్ నట్స్ మౌసీ తయారుచేయటానికి : 160 గ్రాముల హెవీ క్రీమ్, 160 గ్రాముల హోల్ మిల్క్, 60 గ్రా. షుగర్ కాండీ పేస్ట్, 100 గ్రా. గుడ్డుసొన, 30 గ్రా. పంచదార, 3 గ్రా. జెలటిన్ షీట్లు, 322 గ్రాముల హెవీ క్రీమ్.

తయారీ విధానం :

హాజల్ నట్ పాకం : ముందుగా ఒవెన్‌ను 175^0 సెంటిగ్రేడ్‌కు వేడిచేయండి. షీట్ పరచిన పాన్‌లో హాజల్‌నట్‌లను బంగారు గోధుమవర్ణంలోకి వచ్చి సువాసన బయటకు వచ్చేదాకా ప్రతి కొద్ది నిమిషాలకు ఒకసారి కలపాలి.

ఒక సాస్ పాన్‌లో పంచదార, నీళ్ళు కలిపి తక్కువ మంటలో పంచదార కలిసేవరకు కలపాలి.

మంట పెంచి 115^0 సెంటిగ్రేడ్ వరకు సిరప్‌ను ఉడికించాలి. దానిలో బాగా వేయించిన హాజల్ నట్స్‌ను కలపాలి. వాటిని చక్కగా ప్రతి ఒక్కదానిపై పంచదార కోటింగ్ వచ్చేలా సరిగా కలపాలి.

హాజల్‌నట్స్ పాకం రెండూకూడా తెలుపు పోయి పూర్తి జేగురు వర్ణంలోకి వచ్చేదాకా ఉండికించాలి. అప్పుడు దానిని తీసి బేకింగ్ షీట్‌మీదవుంచి చల్లబరచాలి. సుమారు 150 గ్రా. హాజల్‌నట్స్‌ను పొద్దు తిరుగుడు గింజల పరిమాణంలో తరిగిపెట్టుకోవాలి.


షుగర్‌కాండీ పేస్ట్ తయారీ : ఒకచిన్న ఫుడ్ ప్రాసెసర్‌లో 100 గ్రా. హాజల్‌నట్ పాకాన్ని తీసుకోవాలి. దాన్ని మెత్తగా పేస్ట్ అయ్యేవరకు బ్లెండ్ చేయాలి.

మౌసీ తయారీ : ఒక చిన్న గిన్నెలో గుడ్డుసొనను, పంచదారను వేసి బాగా గిలకొట్టాలి. జిలటిన్ షీట్లను మంచినీటిలో మెత్తబడేందుకు వుంచాలి.

ఒక మధ్యరకం సాస్ పాన్‌లో క్రీము, పాలు, ఐస్ కాండీ పేస్ట్ వేసి ఒక మాదిరిగా వేడి చేయాలి. ఐస్ కాండీ పేస్ట్ కరిగేట్టు బాగా కలియబెట్టాలి. పాలు కొద్దిగామిగిలేట్టుగావుంచి దాన్ని గుడ్డుసొన మిశ్రమంలోకి వంపాలి. దానిని బాగా చిలకాలి.

తిరిగి ఆ మిశ్రమాన్ని పాన్‌లో వుంచి, మధ్యరకం మంటపై వుంచాలి. నెమ్మదిగా కలుపుతూ, అవసరమైతే మంటను తగ్గిస్తూ మధ్యమధ్యలో గడ్డలు లేకుండా మొత్తం కరిగేట్టు చూడాలి. అది బాగా చిక్కగా వుండాలి. మంట ఆపుచేసి జల్లెడ ద్వారా ఈ మిశ్రమాన్ని ఒక శుభ్రమైన గిన్నెలో పోయాలి.

జిలటిన్ షీట్‌లో వున్న నీటిని పిండేసి కస్టర్డ్‌లో కలపాలి. దానిని 24^0 సెలియస్ వరకు చల్లబరచాలి.



Courtesy : UPPERCRUST

క్రీమ్‌ను బాగా గిలకొట్టాలి. ఆ తర్వాత కస్టర్డ్ చల్లబరచేదాకా ఫ్రిజ్‌లో పెట్టాలి. కస్టర్డ్ 24^0 చల్లబడిన తర్వాత నిదానంగా మూడోవంతు క్రీమును కస్టర్డ్‌లోకి వంపాలి. మీకు ఇష్టమైనటువంటి గ్లాసులో కస్టర్డ్‌ను పోసుకోవాలి. వాటిపైన తురిమిన హాజల్ నట్స్‌ను టాపప్ చేసుకోవాలి.


గ్లాసులో ఇంకాస్త మౌసీని వంపుకోవాలి. మూడు గంటల వరకు ఫ్రిజ్‌లోవుంచాలి.

అది చల్లబడిన తర్వాత దానిమీద తురిమిన హాజల్‌నట్స్‌ను మామూలు హాజల్‌నట్స్‌తో పైన అలంకారం చేయాలి. అందరికీ వడ్డించాలి. ◆

మెదడు యొక్క కార్యకలాపాలను మెరుగుపరుస్తుంది. అన్నింటికంటే ముఖ్యంగా మీ బరువు సమస్యను తీరుస్తుంది.

హాజల్‌నట్‌లో మోనోసాట్యురేటెడ్ కొవ్వు ఆమ్లాలు బాగా ఎక్కువ స్థాయిలో వున్నాయి. అవి చెడ్డ కొలెస్ట్రాల్ అయిన ఎల్.డి.ఎల్ స్థాయిలను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ హెచ్.డి.ఎల్ స్థాయిలను పెంచుతాయి.

అమెరికన్ సొసైటీ ఆఫ్ న్యూట్రీషియన్ వారి పరిశోధన ప్రకారం వీటిలో మెగ్నీషియమ్ బాగా లభిస్తుంది. మెగ్నీషియమ్ మన శరీరంలో కాల్షియం, మరియు పొటాషియమ్‌ల స్థాయిలను నియంత్రిస్తుంది. దానివల్ల రక్తపుపోటు సరైనస్థితిలో వుంటుంది.



2015లో అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ వారు చేసిన పరిశోధనలో వీటిలో వుండే మాంగనీసు స్థాయి గ్లూకోజు ఇన్‌టాలరెన్స్‌ను మెరుగుచేస్తుంది.

అరుగుదలకు ఉపయోగించే ఎంజైములు విడుదలకు సహాయం చేస్తుంది. దానివల్ల, అధికబరువువున్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

హాజల్‌నట్‌లో విటమిన్ ఇ మరియు ప్రొయాంథోసైనడ్స్ పుష్కలంగా లభిస్తాయి.

ఇవిఇన్‌ఫ్లమేషన్స్, వయస్సు పెరుగుదలను నియంత్రిస్తాయి.క్యాన్సర్‌రాకుండా అడ్డుకుంటాయి. చర్మం, జుట్టు, మరింత ఆరోగ్యవంతంగా తయారయ్యేట్టు చూస్తాయి.

ఇది మెదడును చాలా బాగా ప్రభావితం చేస్తుంది.

వీటిలోఉండే థియామైన్, ఫొలేట్స్ మరియు కొవ్వు ఆమ్లాలు, అల్జీమర్స్, పార్కిన్‌సన్స్, చిత్తవైకల్యం రాకుండా అడ్డుకట్ట వేస్తాయి. అంతేకాక, గుర్తింపుకు సంబంధించిన మెదడుచేసేటువంటి క్రియాకలాపాలకు కావాల్సిన ఉత్సాహాన్ని ఇస్తాయి.

హాజల్ నట్

న్యూట్రిషన్ న్యూరోసైన్స్ వారి అధ్యయనం ప్రకారం, హాజల్‌నట్‌లో వుండే ఫొలైట్ తల్లి గర్భంలో వున్నప్పుడు, వెన్నెముక, మెదడు సరిగా ఏర్పడేట్టు, ఎదిగేట్టు చూస్తుంది. 'హాజల్ నట్' తింటే పడకపోతే చాలా అపాయకరస్థితి ఏర్పడుతుంది.

కొన్నిసార్లు ప్రాణానికి ప్రమాదంరావచ్చు. తమకు పడుతుందో లేదో తెలియనప్పుడు దీనిని తినకుండా వుండటమే మంచిది. ఎవరికైతే బ్రెజిల్ నట్స్, మకడామియాలాంటివి పడవో, వారికి ఇవికూడా పడవు.


ప్రాచీన రోమ్‌లో హాజల్‌నట్ మొక్కలను ఇతరులకు బహుమతిగా అందచేసే సాంప్రదాయంవుండేది. ఇలాచేయటంవల్ల సంతోషాన్ని కొనితెస్తుందని నమ్మేవారు. ఫ్రెంచివారి ఆచారాల ప్రకారం, హాజల్‌నట్ ఫలదీకరణకు సారవంతమైన స్థితికి సంకేతం.

హాజల్‌నట్‌వల్ల కలిగే లాభాలు నిజంగానే ఆరోగ్యరూపంలో సంతోషాన్నిస్తాయి. కొత్త ఉత్సాహాన్ని నింపుతాయి.

వి.శారద

వా'కింగ్!'

కామెడీ కథ



CHAITANYA

ఉలిక్కిపడి నిద్రలేస్తేటైము ఐదున్నరయింది. "అరే, వాకింగ్‌కి టైమయిపోయిందే" అని హడావుడిగా మంచం దిగాను.

"వెళ్ళేటప్పుడు తాళంపెట్టి వెళ్ళండి. ప్రభ వచ్చేలోగా వచ్చెయ్యండి" అంది నా భార్య మాల మత్తుగా. ప్రభ మా పనిమనిషి.తను ఆరున్నరకీ ఏడుకీ మధ్యలో వస్తుంది. ఆలోగా మాల నిద్రలేవదు.

'ఏం అదృష్టం నీది తల్లీ!' అనుకున్నాను. నిజానికి ఈ వాకింగ్ తనది. కానీ నేను చెయ్యాల్సొచ్చింది. అదెలాగంటే నేను రిటైరై నాలుగేళ్ళయింది.

అబ్బాయి ఆస్ట్రేలియాలో ఉన్నాడు. అమ్మాయి సింగపూర్లో ఉంది. వాళ్ళిద్దరికీ మా ఆరోగ్యంగురించి ఒకటే బెంగ! నిజానికి మేమిద్దరం పిడుగుల్లా, నడి వయస్కులు చూసి అసూయపడేలా ఉన్నాం. కానీ మా పిల్లలొప్పుకోరు.

"అలా అనుకునే మీ తరంవాళ్ళు యాభయ్యేళ్ళకే ముసలివాళ్ళలా అయిపొయ్యేవారు.అరవైఏళ్ళకే కన్ను మూసేవారు. వయసు పెరుగుతున్నకొద్దీ కంటికి కనిపించని రోగాలు ఒంట్లో చేరుతుంటాయి.

వాటిని గుర్తించడానికిప్పుడు బోలెడు సదుపాయాలున్నాయి. మీరు తరచుగా టెస్టులు చేయించుకోండి" అని ఇద్దరూ ఒకటే పోరు. వాళ్ళని నొప్పించలేక ఓ వెంకట్‌గారిని సలహా అడిగాను.

ఆయన తరచూ హాస్పిటల్స్‌కి వెళ్ళొస్తుంటాడు. వెంకట్ వెంటనే "నేనూ మా పిల్లలమాటవిని టెస్టులకని ఓ పెద్ద డాక్టరు దగ్గరకెళ్ళాను. ఆయన ఏవో టెస్టులు చేయించి రిపోర్టు రాగానే నన్ను ఐసియులో పెట్టించాడు. అంతవరకూ నిక్షేపంలా ఉన్నవాణ్ణి. అప్పట్నించీ రెగ్యులర్‌గా హాస్పిటల్సుచుట్టూ తిరుగుతున్నాను. ఒకసారి అలవాటు పడ్డాక అదీ ఓ వ్యసనమైపోతుంది.

శ్రేయోభిలాషిగా చెబుతున్నాను. మీరా వ్యసనానికి బానిసకాకండి.మీకో డాక్టరు పేరు చెప్తాను. ఆయన మాకు దూరపు చుట్టం. పెరటిచెట్టు వైద్యానికి పనికి రాదని, కానీ చాలా మంచి డాక్టరు. మీరాయన్ని ఫ్యామిలీ డాక్టర్‌గా చేసుకోండి"అని సలహా ఇచ్చాడు.

సరేనని మేమాయన చెప్పిన వ్యక్తిని కలుసుకున్నాం. ఆయన పేరు వేణు.

ఆయన మా కథ విని, "మీ పిల్లలు మీకు ఇచ్చిన సలహా మంచిది. టెస్టులు చేయించుకోవాలి. అలాగే వెంకట్‌గారి సలహా కూడా చాలా మంచిది. రిపోర్టులు పెద్ద హాస్పిటల్ డాక్టర్ల చేతిలో పడకూడదు. పడ్డాయో అయిపోతారు" అంటూ మమ్మల్ని తనకి తెలిసిన ఓ డయాగ్నోస్టిక్కు సెంటర్‌కి రిఫర్ చేశాడు.

రిపోర్టులు చూశాక, "నన్నిక మీ ఫ్యామిలీ డాక్టరు కాదు, ఫ్యామిలీ మెంబర్ అనుకోండి" అన్నాడు.

ఆయన చెప్పిన ప్రకారం నా రిపోర్టులన్నీ నార్మల్‌గానే ఉన్నాయి. మాలమాత్రం షుగరు, బిపి విషయంలో బోర్డరులో ఉంది. "ఆహారంలో ఉప్పు కాస్త తగ్గించాలి. తీపి తినడంలో హద్దులు పాటించాలి. బరువు పెరక్కుండా చూసుకోవాలి. అందుకు రోజూ ఉదయం బరువు చూసుకోవాలి.

ఆ పైన రోజుకో గంట వాకింగ్ చెయ్యాలి. ఇలా చేస్తే మందులు అక్కర్లేకుండా కొన్నాళ్ళు మేనేజ్ చెయ్యొచ్చు" అన్నాడు.

మర్నాట్నించే వాకింగ్ మొదలెట్టాం. ఆ రాత్రి ఒళ్ళంతా నొప్పులని చెప్పి మర్నాటి వాకింగ్‌కి ముందే సెలవు ప్రకటించేసింది. ఇలాగైతే ఎలాగని కలవరపడితే, "నొప్పులు తగ్గనివ్వండి, మళ్ళీ మొదలెడదాం" అంది. పిల్లలకి విషయం చెప్పాను.

వాళ్ళామెని గట్టిగా మందలించారు. తను వాకింగ్ చేస్తానని వాళ్ళకి బోలెడు వాగ్దానాలు చేసింది.

"ఇకమీదట నేను రోజూ నీ గురించి పిల్లలకి రిపోర్టు ఇస్తుంటాలే" అన్నాను.

"ఏమిటీ ఎలకయ్యండీ పిల్లిని బెదిరిస్తున్నారు? మీరు పిల్లలకి నేనేం చెప్పమంటే అదే చెబుతారు. తెలుసుకోండి" అంది మాల వెంటనే.

అంటే నాది పిల్లికి ఎలక సాక్ష్యంలా అవుతుందని గ్రహించి, "ఇది చాలా అన్యాయం. నేను పిల్లలకి అబద్ధం చెబితే తప్పు నాదౌతుంది" అన్నాను.

"ముందిది చెప్పండి మీరు తప్పు మీదౌతుందని భయపడుతున్నారా, నా ఆరోగ్యం గురించి భయ

జొన్నలగడ్డ రామలక్ష్మి

పడుతున్నారా?" అంది మాల.

నేనన్నది అలాకూడా అర్థంచేసుకోవచ్చని గ్రహించినవాడనై, "నాకు నీ ఆరోగ్యంగురించే బెంగ"అన్నాను తడుముకోకుండా. అది నిజంకూడా మరి.

"అయితే రేపట్నుంచి నా బదులు మీరు వాకింగ్ చెయ్యండి. నేను 'మమ' అనుకుంటాను" అంది మాల.

"నీకు బదులు నేను తింటే నీ ఆకలి తీరుతుందా? ఇదీ అంతే నీ వాకింగ్ నువ్వే చెయ్యాలి" అన్నాను.

"వాకింగ్‌కీ తిండికీ ముడిపెడతారేంటి? తిండి మనకి అవసరం. తిండి లేకపోతే నీరసమొస్తుంది. వాకింగ్ అలా కాదు. అది మనకి అవసరం కాదు. ఆరోగ్యం కోసం చేసే వ్రతంలాంటిది.

మీరు పచ్చగా ఉండాలని నేను నోములూ,వ్రతాలూ చెయ్యడం లేదూ! అలాగే నా ఆరోగ్యంకోసం మీరు వాకింగ్ వ్రతంచెయ్యండి.అందువల్ల రెండు లాభాలు. ఒకటి వాకింగ్ చేసింది మీరు కాబట్టి మీ ఆరోగ్యమూ మెరుగవుతుంది. చేసింది నాకోసంకాబట్టి నా ఆరోగ్యమూ బాగుంటుంది" అంది మాల.

తెల్లబోయాను. తర్వాత అనునయంగా, "నువ్వే ఆలోచించు మాలా! ఈ లాజిక్కులు ఆరోగ్యానికి సహకరించవు. నువ్వు వాకింగ్ చెయ్యాల్సిందే, తప్పదు" అన్నాను.

"నో వే. వాకింగ్ ఓ వ్రతం. నాకోసం మీరా వ్రతం చేస్తారు. పిల్లలడిగితే మీ వాకింగ్‌ని నా వాకింగ్‌గా చెబుతారు" అని ఆర్డర్ పాస్‌చేసింది మాల.

అలా మొదలైంది నా వాకింగ్. ఒక్కణ్ణే ఎక్కడికైనా వెళ్ళాలంటే చిరాకు నాకు. అందుకని తోడుకోసం ప్రయత్నించాను. కొందరేమో మరీ నాలుగింటికే లేచి వాకింగ్‌కి వెళ్ళిపోతున్నారు.

కొందరేమో బ్రిస్క్ వాకింగంటూ నడకనే పరుగు చేస్తున్నారు. చివరికి కాస్త నెమ్మదిగా నడిచే ఓ శంకర్ దొరికాడు. శంకర్ బక్కగా, పీలగా ఉన్నాడు. అసలాయనకి నడకెందుకో నాకు అర్థంకాలేదు. తనకీ అర్థం కాలేదన్నంత నెమ్మదిగా నడుస్తాడు. నాకెప్పుడూ అంత నెమ్మదిగా నడిచే వ్యక్తి తటస్థపడలేదు. నేను నాలుగడుగులు వేసేసరికి ఆయన ఒక్కడుగేస్తున్నాడు. ఆగడమో, వెనక్కి రావడమో చెయ్యాల్సొచ్చేది.

"ఇలా నడిస్తే ప్రయోజనముండదు. ఒక్క కేలరీ కూడా ఖర్చు కాదు" అన్నానొకరోజున ఆయనతో.

"కేలరీల ఖర్చు నాకెందుకు? నా నడక రిలాక్సేషన్ కోసం" అన్నాడు శంకర్.

"అంటే!" అన్నాను అర్థంకాక. ఆయన వివరించాడు. "ఏ మనిషైనా తిని కూర్చుంటే అనారోగ్యమంట. రిలాక్సేషన్‌కి వాకింగ్‌నిమించిన ఉపాయం లేదుట"

"ఇలా నెమ్మదిగా నడిస్తే నాకు చాలా హాయిగా అనిపిస్తోంది. ఆ తృప్తి ఇచ్చే సంతోషమే నాకు సగం బలం. ఇలా నెల్లాళ్ళనుంచి నడుస్తున్నాను. ఇప్పటికి అరపౌను బరువు పెరిగాను" అన్నాడాయన.

బరువు తగ్గడానికే కాదు, పెరగడానికీ వాకింగ్ పనికొస్తుందని నాకప్పుడు తెలిసింది. ఆయన చేస్తున్నది 'వెయిట్ గెయిన్ వాక్' అన్నమాట!

"మిమ్మల్ని మెచ్చుకోవాలి ఇంత నెమ్మదిగా నడవగల్గుతున్నందుకు" అన్నాను.

"అబ్బే నాదేం స్లో? స్లో అంటే మీ పొరుగింటి రాయుడుది. ఎటొచ్చీ ఆయనది వెయిట్ గెయిన్ కోసం కాదు, వెయిట్ లాస్‌కి" అన్నాడు శంకర్.

రాయుడు నాకు తెలుసు. ఇంచుమించు నా వయసే ఉంటుంది. మనిషి లావూ సన్నం కాకుండా సరిసమంగా ఉంటాడు. హుషారైన మనిషి. రోజూ ఉదయం చాలాసేపు ఆయన మాటలు మా ఇంట్లోకి కూడా గట్టిగా వినబడుతుంటాయి. "ఆయన వాకింగ్ చేస్తాడని నాకు తెలియదే" అన్నాను.

"మీకేమిటి, ఆయనకే తెలియదేమో!" అన్నాడు శంకర్. అప్పటికది చమత్కారము కాబోలనుకున్నాను.

ఆ రోజే రాయుడుకి ఫోన్‌చేశాను. ఆయన ఎంతో సంబరపడి, "ఒక్కణ్ణే వాకింగ్ చెయ్యడం బోరుగా ఉంటోంది. తోడొకరుండిన అదే భాగ్యమూ అనుకుంటూంటే మీ ఫోనొచ్చింది. మీరొస్తానంటే, అంతకంటేనా! రేపుదయం ఐదున్నరకల్లా మా ఇంటి గేటు దగ్గరకొచ్చెయ్యండి" అన్నాడు.

అదీ నేటి నా వాకింగ్ నేపథ్యం.

త్వరగా కాలకృత్యాలు తీర్చుకుని ట్రాక్ సూట్ వేసుకుని, రాయుడుగారి ఇంటికి వెళ్ళేసరికి పావు తక్కువ ఆరు అయింది. అప్పటికాయన చాలా దూరం వెళ్ళిపోయుంటాడనుకున్నాను కానీ ఇంకా గేటుదగ్గరే ఉన్నాడు. నన్ను చూస్తూనే- "మీరు పావుగంట లేటు" అన్నాడాయన.

"సారీ అండీ! నాకు ఈరోజు మెళకువ వచ్చేసరికే అయిదున్నర" అన్నాను.

"ఇందులో సారీదేముంది? తెల్లారితే ఓ పట్టాన నాకూ మెలకువ రాదు. ఎటొచ్చీ మా ఆవిడకి నా వాకింగంటే మహా శ్రద్ధ. అయిదున్నర అయ్యేసరికల్లా నేను మా ఇంటి గేటుదగ్గరుండి తీరాల్సిందే" అన్నాడు రాయుడు.

"సారీ చెప్పింది నాకు మెలకువ రానందుకు కాదండీ! మిమ్మల్ని గేటు దగ్గర నాకోసం పావుగంట వెయిట్ చేయించానా అందుకు" అన్నాను.

"నాచేత వెయిట్ చేయిస్తే కదా, మీరు సారీ చెప్పాలి. నా వాకింగ్ యథాప్రకారం పావుగంట క్రితమే మొదలయింది. ఎటొచ్చీ నేను సరిగ్గా గంట మాత్రమే వాకింగ్ చేస్తాను. ఆ మేరకి ఈరోజుకి మనం కలిసి వాకింగ్ చేసే టైమ్ ఓ పావుగంట తగ్గింది" అన్నాడు రాయుడు.


'ఓహో, నేనొచ్చేలోగా ఈ చుట్టుపక్కల అటూ ఇటూ తిరిగొచ్చేడన్న మాట' అనుకున్నాను.

రాయుడు వెంటనే వాకింగ్ గురించి కబుర్లు మొదలెట్టాడు. తన దగ్గర వాకింగ్ గురించిన పుస్తకాలు పన్నెండున్నాయిట. ఒక్కొక్కటి వెయ్యి పేజీలట. ఇప్పటికి రెండు పుస్తకాలు పూర్తి చేసి మూడో పుస్తకంలో మూడొందల నలభయ్యారో పేజీలోకి వచ్చేట్ట. వాటిలో సైన్సుంది. కథలున్నాయి.

వేదాంతముంది.చమత్కారముంది.అన్నీ వాకింగ్ గురించే! "వాకింగ్‌మీద ఇంత మేటర్ వుందా?" అన్నాను ఆశ్చర్యంగా.

రాయుడు జవాబిచ్చేలోగా ఇంట్లోంచి, "ఇందాకా

రంజాన్ ఉపవాసదీక్ష చేసే ముస్లిమ్‌లు తమ దినవారీ పనులు చేసుకుంటూనేవుంటారు.
-షానవాజ్ హుస్సేన్, బి.జె.పి. నేత



వెలుపలిదాన్నే

బాలీవుడ్‌లో ఎంత సక్సెస్, పేరు సంపాదించినా తాను వెలుపలిదానిగానే ఫీలవుతున్నానంటున్నది తాప్సీపన్ను. "ఈ పరిశ్రమలో పని గ్యారెంటీ ఇవ్వగల గాడ్‌ఫాదర్ ఎవరూ నాకు లేరు.

కాబట్టి బాక్సాఫీస్‌వద్ద ఎన్ని హిట్లు, ఫ్లాప్స్ ఇచ్చానన్నదాంతో సంబంధం లేకుండా నేను ఔట్ సైడర్‌నే. ఈ అవుట్ సైడర్ సిండ్రోమ్ ఓ వ్యాధి మాదిరే బుర్రలో అలా నిలిచిపోతుంది. ఈ భావం తక్కువే ఉన్నా నేను బయటిదాన్నే అన్న విషయాన్ని మర్చిపోలేను" అంటున్నది తాప్సీపన్ను.



కొత్త స్వాతి తీశారుగా, ఎక్కడెట్టారు?" అన్న కేక వినిపించింది. "అది డ్రాయింగ్ రూమ్‌లో టీపాయ్ అడుగు అరలో ఉంది" అన్నాడు రాయుడు లోపలకు వినిపించేంత గట్టిగా.

తర్వాత నావైపు తిరిగి "మా ఆవిడ టాంకులోకి నీళ్ళెక్కించడానికి మోటారేసిందన్న మాట! టైమరు ఆన్ చేసి, అలారం మోగేలోగా స్వాతి వీక్లీలో రెండు పేజీలు తిరగేస్తుంది" అని "ఇందాక ఏం చెబుతున్నానూ?" అన్నాడు.

"నిలబడి ఏం మాట్లాడుకుంటాం? వాకింగ్‌లో చెప్పుకుందాంలెండి" అన్నాను.

"అలాగంటారేమిటి? మనమిప్పుడు వాకింగ్‌లోనే ఉన్నాం కదా!" అన్నాడు రాయుడు ఆశ్చర్యంగా.

తెల్లబోయి "వాకింగ్‌లో ఉన్నామా, మరి మనమింకా గేటుదగ్గరే ఉన్నాంకదా!" అన్నాను.

"ఔనండీ, గేటు దగ్గరే ఉన్నాం. వాకింగ్‌కి వెళితే తను పిలిస్తే వినబడేంత దూరంలో ఉండాలని మా ఆవిడ షరతు పెట్టింది. గేటు దాటితే మా ఆవిడ మాట వినబడదు నాకు" అన్నాడు రాయుడు.

"అవుననుకోండి, కానీ వాకింగంటే కొన్ని అడుగులు వెయ్యాలిగా" అన్నాను.

"మనమిప్పుడు అడుగులు వేస్తూనే ఉన్నాంగా" అన్నాడు రాయుడు.

అంతలో, "ఏమండీ, వాకింగై వచ్చేటప్పుడు కరివేపాకు తీసుకురండి. ఉప్మాలోకి కావాలి" అంది ఆయన భార్య ఇంట్లోంచి.

"అలాగే, మరి నిమ్మకాయలు కూడా కావాలా?" అన్నాడు రాయుడు.

"అక్కర్లేదు... ఇంకా ఫ్రిజ్‌లో మూడు వున్నాయి" లోపలినుంచి ఆయన భార్య.

"సరేలే, మరీ అవసరమైతేతప్ప పిల్చి డిస్టర్బ్‌చెయ్యకు. ఈ రోజు నాతోపాటు పొరుగింటి శ్రీపతిగారు కూడా వాకింగ్ చేస్తున్నారు"అన్నాడు రాయుడు.

"సారీ అండీ" అని "హ్యాపీ వాకింగ్ శ్రీపతిగారూ!" అంది రాయుడు భార్య.

"థ్యాంక్యూ" అన్నాను అప్రయత్నంగా, నేను రాయుడితో, "ఆమెకి చెప్పేశారుగా, ఇకనైనా నాలుగడుగులేసి అలా కిరాణా దుకాణందాకా నడుద్దాం. ఎలాగూ మీరు కరివేపాకు తేవాలిగా" అన్నాను.

"కరివేపాకుకి దుకాణందాకా ఎందుకూ మా పెరట్లో కరివేపాకే కాదు, నిమ్మచెట్టు కూడా ఉంది. మనం వాకింగ్ ఇక్కడే కొనసాగిద్దాం..." అన్నాడు రాయుడు. ఒకసారి ఆయన కాళ్ళనీ, నా కాళ్ళనీ చూశాను, గేటుదగ్గర భూమిలో పాతుకుపోయినట్లు ఉన్నాయవి.

"ఒక్కడుగు కూడా వెయ్యకుండా వాకింగేమిటండీ! అసలు వాకింగ్ ఎందుకు? ఒళ్ళు అలవడానికి. ఇలా నిలబడితే ఒళ్ళెలా అలుస్తుందండీ" అన్నాను.

"మీకు తెలియందేముంది? అంతా మనసులో ఉంది. కాకరకాయని బత్తాయిపండనుకోండి. తియ్యగా ఉంటుంది. చేంతాణ్ణి పామనుకోండి. అది కరిచినా కరుస్తుంది. ఇక్కడ నిలబడి వాకింగ్ చేస్తున్నామనుకోండి. అంతే ఎంతసేపుంటే అంత సేపూ నడిచినట్లే! దీన్ని స్టాంకింగ్ అంటారు.

అంటే స్టాండింగ్ పోజులో వాకింగ్ అన్నమాట. కావాలంటే చూడండి" అంటూ తన మొలకి కట్టిన చిన్న పరికరాన్ని తీసి, "దీన్ని పెడోమీటర్ అంటారు. మనం నడుస్తున్నప్పుడు ఇది మనం ఎన్నడుగులు నడిచామో చెబుతుంది. మామూలుగా అయితే ఒక అడుగేస్తే రెండడుగుల దూరం అనుకోండి.



నవ్వితే చాలు

మనసారా నవ్వుకోవడమే నావరకు నాకు రిఫ్రెష్‌మెంట్ అంటున్నది రకుల్‌ప్రీత్‌సింగ్.

ఏ రంగంలోనైనా సరే ఒత్తిడికి గురైతే విరామం తీసుకుని సేదతీరాలని భావిస్తారు. నేనూ అంతే కాని, రిఫ్రెష్‌మెంట్ అంటే విహారయాత్రలకు వెళ్ళడమని అనుకోను. విహారయాత్రలకు సరదాగా వెళ్ళడం నాకూ ఇష్టమేకాని, సేద తీరడానికి కాదు, నలుగురిలో కూర్చుని మనసారా నవ్వుకుంటే ఇట్టే సేదతీరతాను" అని చెప్పింది.

ఎన్నికల కమిషన్‌పై గౌరవం ఉంది. కాని ఇ.సి.ని కేంద్రం తప్పుదోవ పట్టిస్తోంది.

-మమతా బెనర్జీ, బెంగాల్ సి.ఎమ్.



మాటల్లోపడి కొంచెం నెమ్మదిగా అడుగులు వేస్తున్నాం కదా... చూడండి ఒక అడుక్కి అడుగున్నర దూరమే పడుతోంది. ఇప్పటికి నేను 480 అడుగులు వేశాను. అంటే పావుకిలోమీటరు పైనే నడిచాను. లేటుగా వచ్చారుకాబట్టి మీరు నడిచిన దూరం ఇంకాస్త తక్కువ వుండొచ్చు" అన్నాడు.

పెడోమీటరులో రీడింగ్ మారాలంటే అడుగులెయ్యాలి. కానీ రాయుడు అక్కడే నిలబడివున్నా అందులో రీడింగ్ మారుతోంది. అంతా మనసు ప్రభావమేనా?

"ఏమిటో, మీరెన్ని చెప్పండి...! నడవకుండానే మనసుతో వాకింగ్ చెయ్యడం సాధ్యపడుతుందంటే నేను నమ్మలేకుండా ఉన్నాను" అన్నాను.

"గేటుదగ్గర నిలబడితేనే ఇలా అంటున్నారు, మరి స్లీకింగ్ గురించి చెబితే ఏమంటారో!" అన్నాడు రాయుడు వెంటనే.

"స్లీకింగా, అదేమిటి?" అన్నాను.

"మంచంమీద పడుకోండి. కళ్ళు మూసుకోండి. వాకింగ్‌కి వెళుతున్నానని మనసుని నమ్మించండి. నిద్రపోతున్నా శరీరంమీద వాకింగ్ ప్రభావముంటుంది. తెల్లవాళ్ళు దీన్ని స్లీకింగ్ అంటారు"

"అంటే స్లీప్ వాకింగా?" అన్నాను.

రాయుడు తల అడ్డంగా ఊపి, "స్లీప్ వాకింగ్‌లో మనిషి ఉన్నచోట్నించి కదులుతాడు. కదలకుండా నిద్రపోతూ చేసేది స్లీకింగ్" అన్నాడు. అంతలోనే పక్కకు చూసి- "అరే! మన కాలనీలో నత్తలు లేవే, ఇదెక్కణ్ణించి వచ్చింది?" అన్నాడు.

అటు చూస్తే నేలమీద నత్త ఒకటి కనిపించింది. అది ఇప్పుడిప్పుడే మమ్మల్ని దాటించి ముందుకెళుతోంది. అంటే నత్త వాకింగ్‌లో రాయుణ్ణి మించింది. అంటే రాయుడు నిజంగానే వాకింగ్ చేస్తున్నాడు.

అమ్మో ఉదయం కలొచ్చి మంచి పనయింది. లేకపోతే రాయుడి మాటలు నమ్మేవాణ్ణి కాదు.

"మిమ్మల్ని నమ్ముతున్నాను. మీరు చేస్తున్నది నిజంగా వాకింగే" అన్నాను రాయుడితో.

రాయుడు టైమ్ చూసుకుని, "ఈ రోజుకి నా వాకింగ్ టైమ్ అయిపోయింది. రేపు మీరు కరెక్టుగా అయిదున్నరకి వచ్చెయ్యండి" అన్నాడు.

నేను అవుననలేదు, కాదనలేదు. నా వాకింగ్ నాకోసం కాదు, నా భార్య మాలకోసం. అలాంటప్పుడు స్లీకింగ్ ఎందుకు ప్రయత్నించకూడదూ అనిపించింది. అందులోనూ కింగ్ ఉంది మరి!

WhatsApp

డబ్బును సంపాదించటం, గుండుసూదితో నేలను తవ్వటంతో సమానం.
చాలా కష్టం. ఖర్చుపెట్టటం ఊదిన బూరను (బెలూను) గుండుసూదితో గుచ్చి పగలగొట్టటం లాంటిది. చాలా తేలిక.

ఉద్యోగులకు ప్రేరణ కలిగించి వారిలో ఉత్సాహము నింపే గొప్ప మాటలు :

- చేసే ఉద్యోగం నచ్చకపోతే హోమ్‌లోన్ తీసుకోండి. నెమ్మదిగా నచ్చటం మొదలుపెడుతుంది.
- మరో లోన్ తీసుకోండి, మీ బాస్‌ని కూడా ఇష్టపడటం మొదలుపెడతారు.
- పెళ్ళిచేసుకోండి. మొత్తం ఆఫీసంతా మీకు ఇష్టంగా మారుతుంది.

ఒక నిమిషం కోపంవలన మన శరీరంలోని రోగనిరోధకవ్యవస్థ నాలుగు నుండి అయిదు గంటలపాటు బలహీనపడుతుంది.
ఒక నిమిషం నవ్వితే అదే వ్యవస్థ 24 గంటలపాటు కొత్త శక్తితో పనిచేస్తుంది.



Courtesy : VANITHA

రిటైర్మెంట్‌కు దగ్గరయిన ఇద్దరు మిత్రులు మాట్లాడుకుంటున్నారు ఫోనులో. "ఒరేయ్! ఈ మధ్య మతిమరుపు ఎక్కువయిపోతోందిరా, ప్రతిసారీ పెన్ను ఎక్కడ పెట్టానో మర్చిపోతున్నాను" అని చెప్పాడు.
"ఎందుకు అలా?"
"ఏమో! అందుకే ఖరీదైన పెన్నులు కొనటం మానేశాను. 5 రూపాయల పెన్నులే వాడుతున్నా. అవి పోయినా బాధ లేదు. కానీ మతిమరుపుతోనే పిచ్చెక్కుతోంది?"
"నేను ఒక సలహా ఇవ్వనా?"
"మతిమరుపు పోతుందా?"
"పోవచ్చు. అది నీమీద ఆధారపడివుంటుంది"
"ఏమిటది?"
"నువ్వు కొనగలిగిన అతి ఖరీదయిన పెన్ను కొని వాడుతూవుండు. అప్పుడు కూడా మరిచిపోతావేమో చూద్దాం"
"అలాగే" ఆరునెలలు గడిచాయి.
స్నేహితుడు ఫోనుచేసి "పెన్ను మరిచిపోతున్నావా?" అని అడిగాడు.
"లేదురా. నేను 22 క్యారెట్ల బంగారం పెన్ను కొన్నాను. ఈ 6 నెలల్లో ఒక్కసారి కూడా దాన్ని ఎక్కడా మర్చిపోలేదు"
"సంతోషం. దీనికి కారణం ఏమిటో తెల్సా? నువ్వు పెన్నుకిచ్చిన విలువ"
పైవిధంగానే మనం అనుబంధాలకు విలువ ఇస్తే కుటుంబసభ్యులను, స్నేహితులను, సన్నిహితులను మర్చిపోం, వదులుకోం. డబ్బుకు విలువనిస్తే జాగ్రత్తగా ఖర్చుపెడతాం. కాలానికి విలువనిస్తే, వృథా చెయ్యం. దేనికెంత విలువనివ్వాలో తెల్సి వ్యవహరించటమే ఆనందమయ జీవనానికి మార్గం. ◆

పిల్లలు ఎప్పుడూ ఓడిపోరు, గెలిచేదాకా స్వేచ్ఛగా ముందుకెళతారు. పిల్లల స్వేచ్ఛను అంగీకరించలేక, ఓపికపట్టలేక, వారు ఓడిపోయారని ముద్ర వేస్తారు పెద్దలు.
వాళ్ళకి ఇష్టమైన పనుల్లో పిల్లలు గెలుస్తారు. వారిపై రుద్దబడిన పనుల్లోనే ఓడిపోబడతారు.

కొన్నిసార్లు భగవంతుని ప్రార్థించటంవలన పరిస్థితులు మారవు. కాని మన దృక్పథం మారుతుంది.
కొత్త కోణంలో పరిస్థితులను చూస్తాం. వాటిని దాటుకుని ముందుకు సాగుతాం.

గతం ఓ 'చిత్తుకాగితం', వర్తమానం ఓ 'న్యూస్ పేపర్', భవిష్యత్తు ఓ 'ప్రశ్నాపత్రం'. గతాన్ని వదిలేసి, వర్తమానాన్ని ఒడిసిపట్టి మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి.

ప్రపంచం, చెడ్డవారి దుర్మార్గాలవల్లకంటే, మంచివారి మౌనంవల్లే ఎక్కువ బాధపడుతోంది. - నెపోలియన్

ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ సందేశాలు :

- ఒక మనిషి అసలు తప్పులేమీ చేయటం లేదంటే, అతను కొత్త పనులు ఏవీ మొదలుపెట్టలేదని అర్థం.
- ప్రయత్నం చేయటం ఆపేవరకూ ఓడిపోవటము జరుగదు.
- మన ప్రవర్తనలోని లోపాలు, మన వ్యక్తిత్వాన్ని బలహీనపరుస్తాయి.
- జీవితం సైకిల్ తొక్కటంలాంటిది. క్రింద పడకుండా వుండాలంటే అలా తొక్కుతూనే వుండాలి.

భార్య : నా మనసు మార్చుకున్నానండీ.
భర్త : ఇదన్నా సరిగా పనిచేస్తుందా?

ఏదయినా చెడు జరిగితే మనకు మూడు అవకాశాలు వుంటాయి.

- మన శక్తి ఏమిటో తెలుసుకోవటం.
- దానివల్ల నాశనం అయిపోవటం.
- మరింత బలపడటం.

ఎన్నిక ఎప్పుడూ మన చేతిలోనే వుంటుంది.

వెలుగులో వున్నప్పుడు, అన్నీ నిన్ను అనుసరిస్తాయి. ఒక్కసారి చీకట్లోకి అడుగుపెట్టాక, నీ నీడకూడా నీతో వుండదు - హిట్లర్

SEX AND సైకాలజీ

Sex Pretty much cures everything



డా॥ జి. సమరం

ఆర్.ఆర్. కరీంనగర్

నేను అనుకోకుండా ఓ అపరిచిత వ్యక్తితో ఎటువంటి రక్షణ లేకుండా సెక్స్‌లో పాల్గొన్నాను. ఇలా పాల్గొంటే హెచ్.ఐ.వి. రావచ్చుకదా.

అపరిచిత వ్యక్తులతో కండోమ్ లేకుండా సెక్స్‌లో పాల్గొంటే వెంటనే ఏదో మందువాడితే ఆ జబ్బు రాకుండా నిరోధింపబడుతుందని ఎక్కడో చదివాను. నిజంగానే అటువంటి మందులు ఉన్నాయా?

స్త్రీలుగాని, పురుషులుగాని ఎటువంటి రక్షణ లేకుండా సెక్స్‌లో పాల్గొన్నప్పుడు హెచ్.ఐ.వి.రాకుండా పోస్ట్ ఎక్స్‌పోజర్ ప్రాఫ్లాక్సిస్‌గా యాంటీ రిట్రోవైరల్ డ్రగ్స్ గంటా రెండు గంటలులో మొదలుపెట్టి ఒక నెలరోజులు వేసుకుంటే ఆ వ్యాధి సోకకుండా అవుతుంది. అంత త్వరగా వేసుకోవడం కుదరనివాళ్ళు కనీసం 72 గంటలలోగా యాంటీ రిట్రోవైరల్ డ్రగ్స్ వాడాలి. ఈ పద్ధతినే పెప్ ట్రీట్‌మెంట్ అంటారు.

యాంటీ రిట్రోవైరల్ డ్రగ్స్ అయిన టినోఫివర్ మరియు లామివిడిన్ కాంబినేషన్‌తో ఉన్న బిళ్ళ రోజూ ఒకటి చొప్పున నెలరోజులు వాడాలి. ఇలాగే ఇతర కాంబినేషన్ బిళ్ళలు కూడా ఉన్నాయి. వేటినైనా సరే వెంటనే డాక్టరుకి చూపించుకుని పెప్ ట్రీట్‌మెంట్ మొదలుపెట్టడం అవసరం.

డి.కె. యలమంచిలి

నా వయస్సు 26 సంవత్సరాలు. చాలా చిన్న వయస్సులోనే పెళ్ళయింది. ఇద్దరు పిల్లలు పుట్టారు. పిల్లలు కలగకుండా ఆపరేషను కూడా ఐపోయింది. మావారు ఇంకో అమ్మాయి మోజులోపడి నన్ను వదిలేశారు. ఆమెను పెళ్ళికూడా చేసుకున్నారు. నాకు సెక్స్ కోరికలు విపరీతంగా ఉంటున్నాయి.

ఇటీవల ఒక వ్యక్తితో నాకు పరిచయం అయింది. ఆయన నన్ను పెళ్ళి చేసుకుంటానని అంటున్నారు. కాని ఆయనద్వారా పిల్లలు కలగాలని అంటున్నారు. అలా అయితేనే నన్ను పెళ్ళిచేసుకుంటానని చెబుతున్నారు. నాకు పిల్లలు పుట్టే అవకాశం ఉందా? మీ సలహాపై నా బ్రతుకు ఆధారపడి ఉంది.

పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకున్నప్పటికీ తిరిగి పిల్లలు పుట్టేందుకు ట్యూబోప్లాస్టీ ఆపరేషన్ చేయించుకోవచ్చు. ట్యూబోప్లాస్టీ ఆపరేషన్ ద్వారా తిరిగి గర్భం వస్తుంది. అందుకని మీరు ఇష్టపడిన వ్యక్తిని వివాహం చేసుకోండి.

సి.ఐ.ఆర్. కడప

గర్భం ధరించినతర్వాత ఎన్ని నెలలవరకు సెక్స్‌లో పాల్గొనవచ్చు? గర్భం వచ్చిన స్త్రీతో రతిలో పాల్గొనాలంటే ఏమైనా ప్రత్యేకమైన భంగిమలు పాటించాలా? జాగ్రత్తలు తీసుకోవాలా? సలహా చెప్పండి.

వైవాహిక ఆనందం... ఆధారం జన్యువుల్లో

ప్రతి ఒక్కరిలో జీన్స్ (జన్యువులు) వుంటాయి. అవి తల్లిదండ్రుల నుండి అందుకుంటాం. ఆ జన్యువులవల్లనే మనకు వారి పోలికలొస్తాయి.

క్రోమోకోమ్‌లు, వాటిలోని జన్యువులు ఇలా ఒక్కొక్కదాన్ని నిశితంగా పరిశీలన, వివరంగా అధ్యయనం చేస్తూపోతున్నారు మొత్తం ఏ జీన్ ఎందుకు, ఏ లక్షణం ఇస్తుంది, అదెక్కడ వుంటుందనేవి వెతుకుతూ వెళ్ళగా వెళ్ళగా చివరికి సంసారంలో ఎంతటి సుఖంగా, తృప్తిగా వుంటారనేది కూడా జీన్స్‌లోనే వుంటుందని తేలుతోంది.

ఆ లక్షణాలకు ప్రేమ, దాంపత్యంలో ఆనందంకి సంబంధముందని తాజా పరిశోధనలు తెలియచెపుతున్నాయి. ఆక్సీటాసిన్ అనే హార్మోన్ రిసెప్టార్ జీన్ (ఒ.ఎక్స్.టి.ఆర్) అనేది దాంపత్య బంధంలో కీలక పాత్ర పోషిస్తుంది అంటున్నారు పరిశోధకులు.

దాంపత్య బంధంలో ఎంత ఆనందంగా బ్రతుకుతున్నారన్నది నిర్ణయమయ్యేది దీనివల్లనే.

ఒ.ఎక్స్.టి.ఆర్ అనేదాని ప్రభావానే ఆక్సీటాసిన్ అనే హార్మోన్ విడుదలవుతుంది. ఆక్సీటాసిన్ అనేది ప్రేమ హార్మోన్. ప్రేమ కలిగించేది, ప్రేమబంధం దృఢం చేసేది ఆ హార్మోన్. అది ఎంత బాగుంటే అంత దగ్గరవుతారు దంపతులు.

ఆక్సీటాసిన్ ఉత్పత్తి అందరిలో ఒకేస్థాయిలో వుండటంలేదు. ఆక్సీటాసిన్ ఉత్పత్తికి మూలమైన జన్యువును గుర్తించారు. ఎవరిలో అయితే ఆ జన్యువు సరిగా వుండి ఆక్సీటాసిన్‌ని తగిన మోతాదులో అందిస్తుందో ఆ దంపతులలో అన్యోన్యత అధికం. ఒకరికోసం మరొకరుగా జీవితం సాగించగలుగుతారు.

ఈ ప్రయోగంలో పాల్గొన్న జంటలలో వారి వ్యక్తిగత సమస్యల గురించి విడివిడిగా తెలుసుకున్నారు. ఆ తర్వాత ఆ సమస్యల పరిష్కారంలో భాగస్వామి నుండి లభిస్తున్న మద్దతు అంశం చర్చించారు.

ఎవరు ఎలా మద్దతు ఇస్తున్నామనుకుంటున్నది, రెండవవారు ఆ మద్దతు నిజంగా లభిస్తున్నదని అనుకుంటున్నది కూడా నమోదు చేశారు. ఆ రెండూ ఒకే స్థాయిలో లేవు.ఇందులో భర్త తాను తన భార్యను బాగా చూసుకుంటున్నా అనుకుంటుండవచ్చు. కాని ఆమెకుమాత్రం అసంతృప్తి.

అదేవిధంగా భార్య తాను సేవలు అందిస్తున్నానని అనుకుంటున్నది. భర్తలో అసంతృప్తి. ఆ రెండింటి మధ్య వున్న తేడాకు కారణం వారివారిలోని ఆక్సీటాసిన్ ఉత్పత్తి, ప్రభావాలు అని తేలింది.

ఆక్సీటాసిన్ సరిగా లేకపోవటం ప్రేమ సరిగా లేకపోవటం గమనించారు. ప్రేమ సరిగా లేనివారిలో సామాజిక సంబంధాల లోపం కూడా కనిపించింది. ఎవరితో స్నేహం చెయ్యలేరు. అటువంటివారు భాగస్వామితోనూ మానసికంగా దగ్గరవలేరు. ఇది అసలు సమస్య. లోపలి జీన్స్‌ద్వారా వస్తున్న సమస్య. అందుకే నేమో అటు ఏడుతరాలు ఇటు ఏడుతరాలు చూసిగాని పెళ్ళిళ్ళు చేయకూడదని పెద్దలు అన్నది. ◆

డా॥ జి. సమరం వాసవ్య నర్సింగ్‌హోమ్ బెంజిసర్కిల్ విజయవాడ 520 010 ఫోన్ 0866-2472370 E-mail drsamaram@hotmail.com www.gsamaram.com



గర్భంవచ్చిన స్త్రీతో ఏడవనెల నిండే వరకు మామూలుగానే శృంగారంలో పాల్గొనవచ్చు. ఎటువంటి జాగ్రత్తలు తీసుకోనవసరం లేదు.

ఆ తర్వాత కూడా సెక్స్‌లో పాల్గొన వచ్చు. కాని ఆమె కడుపుమీద ఒత్తిడి పడకుండా చూసుకోవాలి. పురుషుడు కింద, స్త్రీ పైన ఉండి చేసే భంగిమవల్ల గాని, పక్కకు తిరిగి చేసే భంగిమవల్ల గాని ఎటువంటి ఇబ్బందీ ఉండదు.

కె.కె.ఆర్. కైకలూరు

నా వయస్సు 22 సంవత్సరాలు. ఇంకా పెళ్ళికాలేదు. హస్తప్రయోగం అలవాటు ఎప్పటినుంచి మొదలైందో గుర్తులేదుగాని రోజుకి రెండు-మూడు సార్లు చేస్తాను. మానుకుందామని ఎంత ప్రయత్నించినప్పటికీ మానలేకపోతున్నాను. హస్తప్రయోగం చేస్తే సెక్స్‌కి పనికిరాకుండాపోతారని విన్నాను.

నేను పెళ్ళికి పనికిరానా? నేను హస్తప్రయోగం మానడం ఎలా?

హస్తప్రయోగం ఏ విధంగానూ హానికరం కాదు. దానివల్ల ఎటువంటి నష్టం లేదు. హస్తప్రయోగం అతిసహజమైన అలవాటు. ఆకలి వేస్తే అన్నం తినడం ఎంత సహజమో, యుక్తవయస్సు వచ్చినతరువాత హస్తప్రయోగం చేయడము అంతే సహజం.

హాని లేనిదాని గురించి ఆలోచించడం అనవసరం. రోజుకి ఎన్నిసార్లు హస్తప్రయోగం చేసినప్పటికీ నష్టంలేదు. నిర్భయంగా హస్తప్రయోగం చేయండి. ఎటువంటి భయం లేకుండా పెళ్ళిచేసుకోండి. భార్యతో చక్కగా శృంగారంలో పాల్గొనగలుగుతారు.

సి.కె. రాజోలు

నా వయస్సు 28 సంవత్సరాలు. నాకు ఇంకా పెళ్ళి కాలేదు. ఈమధ్య నాకు ఎడమ బీర్జం వాచింది. బాగా నొప్పి అనిపించింది. ఆ తర్వాత నుంచి అంగం గట్టిపడటంలేదు. బీర్జం వాయబట్టే సెక్స్ లేకుండాపోయిందా? చాలా భయంగా ఉంది. నేను పెళ్ళికి పనికి రాకుండాపోతానా?

మీ బీర్జానికి ఇన్‌ఫెక్షన్ వచ్చింది. మందులు వాడితే తగ్గిపోతుంది. ఎప్పుడయినా నొప్పి వున్నప్పుడు సెక్సువల్ ఫీలింగ్స్ ఉండవు. అంతేతప్ప, శాశ్వతంగా సెక్స్‌కి దెబ్బతినడం కాదు.

మీరు నిరభ్యంతరంగా పెళ్ళిచేసుకోవచ్చు. డాక్టర్‌కి చూపించుకుని పూర్తి కోర్సు మందులు వాడండి.

సీరియల్

"ఇస్తాడు.నిషాంత్‌కి నీమీద మోహం కన్నా ఇప్పుడు భయం ఎక్కువ. నువ్వు పోలీసుల చేతిలో పడితే మునిగి పోతాడని వాడికి తెలుసు.

దీన్నే అస్త్రంగా వాడతాను. నా వ్యూహం లోంచి తప్పించుకోలేడు. చచ్చినట్టు అడిగి నంతా ఇస్తాడు" అన్నాడు కశ్యప్.

"అంతేకాదు మాయా, ఇప్పుడు నువ్వు వెనక్కి వెళ్ళినా నీ ప్రాణాలకు గ్యారంటీ లేదు. తన భార్య సుమిత్రని హత్య చేస్తూండగా చూసిన ప్రత్యక్ష సాక్షివి నువ్వు. అంతా తెలిసినదానివికాబట్టి సాక్ష్యాన్ని తుడి చేసే ఉద్దేశ్యంతో నిన్ను కూడా చంపేస్తాడు" అంటూ హెచ్చరించింది సింధూర.

"ఆ భయంతోనేగా వెళ్ళనంటున్నాను ఓకే! నాకు హ్యాంగోవర్‌గా ఉంది. స్నానం చేయాలి. ఓ పెగ్గు విస్కీ తీసుకోవాలి. ఆకలిగా ఉంది. ఏమన్నా తినాలి ప్లీజ్" అంటూ సింధూరవంక చూసింది మాయ.

"డోన్ట్‌వర్రీ! సోపు, టవల్ అన్నీ బాత్‌రూమ్‌లో వున్నాయి. వెళ్ళి స్నానం చేసిరా. కశ్యప్! పద వెళ్దాం" అంటూ లేచింది మాయ.

రూమ్‌కి తాళంపెట్టి వచ్చేశారు ఇద్దరూ.

మాయ స్నానంచేసి సింధూర ఇచ్చిన చీర, జాకెట్టు కట్టుకుంది. కడిగిన ముత్యంలా వున్న మాయ సౌంద ర్యము చూసి ముచ్చటపడింది సింధూర.

లార్జ్ పెగ్ విస్కీతాగి కాసేపాగి సాంబార్ ఇడ్లీ తిని నిశ్చింతగా బెడ్‌మీదపడి నిద్రపోయింది మాయ. ఇక్కడ ఇలా ఉండగా...

ట్రస్ట్‌పురంలోని కశ్యప్ ఇంటివద్ద పరిస్థితి చాలా బీభత్సంగా ఉంది. ఆ ఇంటిని చుట్టి పోలీస్ పహరా. వీధిలో తుపాకులతో రిజర్వు పోలీసులు.

ఇంటి తలుపులు, కిటికీలు అన్నీ మూసి ఉన్నాయి. గాంధార మేడమీదకు రాకుండా పైన వేరే కొందరు పోలీసులు కాపలా ఉన్నారు.

అసలక్కడ ఏం జరుగుతోందో తెలీక వీధిలో జనం భయభ్రాంతులై చూస్తున్నారు. విడతలు విడత లుగా రౌడీగుంపులు అరుపులు కేకలతో దూసుకు వచ్చి పోలీసులమీదికి రాళ్ళు రువ్వి కవ్వించటం, పోలీసులు గూండాల దాడుల్ని తిప్పికొట్టి తరమటం మధ్యాహ్నమయ్యేసరికి ఐదారుసార్లు జరిగింది.

ఎలాగైనా పోలీసుల్ని ఆ ఇంటినుంచి దూరంచేసి గాంధారను ఎత్తుకుపోవాలని శతవిధాలా ప్రయత్నిస్తు న్నారు గూండాలు. పోలీసులు కూడా పట్టుదలగా ఆ ఇంటినుంచి కదలటంలేదు.

స్వయంగా విశ్వాస్ అక్కడ ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షించి కామ్యకు ఫోన్‌లో వివరిస్తూనే ఉన్నాడు. నుంగంబాక్కం కశ్యప్ గ్యారేజ్‌వద్ద పరి





డబ్బులెవరికీ ఊరికే రావు

స్థితి పూర్తిగా పోలీసుల అదుపులో ఉంది. కామ్య ట్రస్ట్‌పురం చేరుకునేసరికి పరిస్థితి అది.

మరోపక్క హౌస్ అరెస్ట్‌లో ఇంట్లో వున్న కశ్యప్ భార్య గాంధారకు అసలేం జరుగుతోందో తెలీక పిచ్చిపట్టినట్టుంది. ఫోన్‌చేద్దామన్నా వీల్లేకుండా ఉదయమే సెల్‌ఫోన్ తీసేసుకున్నారు.

తప్పించుకుని పారిపోదామన్నా తలుపులు, కిటికీలు మూసేసి గృహనిర్బంధంలో ఉంచారు. ఆకలికి తట్టుకోలేక టిఫిన్ చేసుకుని తినటమే. వంటకూడా చేయలేదు. చాలాసార్లు అసహనంతో తలుపులు తెరవమంటూ అరిచింది. తలుపుల్ని బాది కాళ్ళతో తన్నింది. ఆమె గోల అరణ్యరోదనే అయింది.

తనభర్త కశ్యప్ ఏదో చేసుండాలి... లేకపోతే ఇంత సెక్యూరిటీ రాదు. ఏం చేసుంటాడు? ఊహాకందటం లేదు. కనీసం తన ముందుకొచ్చి ఎవరూ ప్రశ్నించకపోవటం మరీ ఆశ్చర్యంగా ఉంది.

కశ్యప్ ఇంటికొచ్చి ఐదురోజులైంది. ఆ రోజైనా ముఖం చూపించి వెళ్ళిపోయాడు. కాదు... వెళ్ళేలా చేసింది తను. అతడ్ని మానసికంగా హింసించింది. చాలా రోజులుగా ఇంటికి దూరంగా ఉంచుతోంది. కారణం బ్యాంకర్ నిషాంత్.

ఒకవేళ నిషాంత్ తన భర్తని అరెస్ట్ చేయించాడా? అలా జరిగినా తనకి ఇంత నిర్బంధం రాదే. పదేపదే ఆలోచిస్తుండగా ముఖద్వారం తెరుచుకుని స్పెషల్ బ్రాంచ్ కామ్య లోనకొచ్చింది.

"ఏంటి! ఉదయం నుంచి తలుపు తెరవమని గొడవ చేస్తున్నావట? నోర్మూసుకుని ఉండలేవా?" అంటూ కరుగ్గా అడిగింది.

"ఎందుకు వుండాలి? అసలేమనుకుంటున్నారు మీరు? నాకు పోలీస్ ప్రొటెక్షన్ కావాలని నేను అడిగానా? ఏంటీ గోలంతా... అసలేం జరుగుతోందో చెప్పకపోతే మీ అంతు చూస్తాను" అంటూ కళ్ళెర్రజేసి వేలుచూపి బెదిరించింది కామ్యని.

"నీ గయ్యాళితనం నీ మొగుడిదగ్గర పెట్టుకో. నా దగ్గర కాదు. తిక్కరేగితే కుక్కని కాల్చినట్టు కాల్చిపారేస్తాను. అంతు చూస్తుందట... మా అంతు చూస్తావా? ఏమిటే అంత ధైర్యం? ఆ నిషాంత్‌ని చూసుకునేగా?" అంటూ నిలదీసింది.

నిషాంత్ పేరు వినగానే... ఒక్కసారిగా నెత్తురు లేనట్టు గాంధార ముఖం తెల్లగా పాలిపోయింది. కళ్ళలో భయం తొంగిచూసింది. షాక్‌తో నోట మాట రాలేదు. ఇంతకాలం ఎవరికీ తెలీకుండా గుట్టుగా వున్న రహస్యం. ఇదెలా తెలిసింది? అంటే కశ్యప్‌కి కూడా తెలుసా?

"కశ్యప్ ఎక్కడ?" ఎలాగో నోరుతెరిచి అడిగింది.

"ఎందుకు? తను ఇంకా



E-mail: Suryadevaranovelist@gmail.com

సూర్యదేవర రామ్‌మోహనరావు

30

జరిగిన కథ

కశ్యప్ మళ్ళీ దొరక్కుండా తప్పించుకున్నాడని తెలిసి రౌడీషీటర్ కరుపయ్యమీద మండిపడతాడు నిషాంత్.

యూరప్ నుంచి వచ్చిన సుమిత్ర తనలా ఉన్న మాయతో నిషాంత్ ఉండటం కళ్ళారా చూసి అతనితో గొడవపడటమేకాక మాయను గొంతు పట్టుకునేసరికి నిషాంత్ ఐరన్‌రాడ్‌తో సుమిత్ర తల పగలగొట్టి చంపేస్తాడు.

నుంగంబాక్కంలోని తన గెస్ట్‌హౌస్‌లో సుమిత్ర శవాన్ని దాచేస్తాడు నిషాంత్. ఆ తరువాత జరిగిన కిడ్నాప్ డ్రామా అంతా నీకు తెలిసిందే అంటూ అప్పటిదాకా జరిగినదంతా కశ్యప్, సింధూరలకు వివరిస్తుంది మాయ. తను అడిగిన సందేహాలను తీరుస్తుంది. తన భార్య గాంధారకి, నిషాంత్‌కి మధ్య అక్రమ సంబంధం ఉందని తెలిసి నిర్ఘాంతపోతాడు కశ్యప్.

నిషాంత్ భార్య సుమిత్ర చనిపోయిందన్న విషయం కశ్యప్, కామ్యకు తెలియజేస్తాడు. మాయ కశ్యప్‌ను గాఢంగా ముద్దుపెట్టుకుంటుంది. నిషాంత్ చేసిన పనికి ఈసారి వాడితో వందకోట్లు డిమాండ్ చేస్తానంటాడు కోపంగా కశ్యప్. తర్వాత జరిగేది చదవండి.

చిలిపి



టీచర్లకు వేసవిసెలవులెందుకు?
ఊరగాయలు పెట్టుకొనుటకు.

'పదండి ముందుకు' అని పదేపదే పాడే దేశభక్తుడెవరు?
'సిటీబస్' కండక్టర్.

భయపడకుండా అందరి ఎదుట అబద్ధాలు చెప్పేవాడు ఎవరు?
లాయరు!

కొందరు ఆడవాళ్ళు గోళ్ళు పెంచుతారెందుకు?
సిగ్గేసినప్పుడు గిల్లుకోవడానికి.

లక్కీడిప్‌లు ఎందుకు?
దురదృష్టవంతుల సంఖ్య పెంచేందుకు.

పెళ్ళిళ్ళలో టేబుల్‌మీల్స్ పెడతారు ఎందుకు?
చెప్పులు పోకుండా ఉండటానికి.

రావణాసురునకు పదికంఠాలెందుకు?
మిమిక్రీ చేయటానికి.

బస్సు బయల్దేరిన వెంటనే కండక్టర్ ఎందుచేత వెనక్కితిరిగి మనుషుల్ని లెక్కపెడతాడు?
ఎన్ని పావలాలు, ఎన్ని అర్ధరూపాయలు మిగిలాయోనని.

మన తెలుగు హీరోయిన్లు నేర్చుకోవలసింది?
తెలుగుభాష.

బంధువులు అనగా?
నిన్ను ఎప్పుడూ సుఖంగా ఉండనీయని జనం.

సభలకు అధ్యక్షులు దేనికి?
మాట్లాడే వక్తలకు మైకులు అందించటానికి!

"బతికున్నాడో చచ్చాడో తెలుసుకోవడానికా?" సీరియస్‌గా అడిగింది కామ్య.

"చూడు! మొగుణ్ణి చంపుకుని బాగుపడాలని చూసే డబ్బు పిచ్చిపట్టిన లేడీని నిన్నే చూస్తున్నాను. అదీ నిషాంత్‌లాంటి రోగ్‌ని నమ్ముకుని. వెళ్ళు... నువ్వేమీ తెలుసుకోనక్కర్లేదు. నోరు మూసుకుని లోపలికెళ్ళు" అంటూ హెచ్చరించి తలుపులు మూసి బయట తాళంవేసింది కామ్య. ఇదే సమయంలో...

అక్కడ శిథిల భవనంలోవున్న నిషాంత్ పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. పడుకుంటే నిద్రపట్టడం లేదు. లేస్తే టెన్షన్. అటూ ఇటూ తిరుగుతూనే ఉన్నాడు. మధ్యమధ్య విస్కీ తాగి సిగరెట్లు తగలేస్తున్నాడు. ఎప్పటికప్పుడు కరుపయ్య లోనకొచ్చి పరిస్థితి వివరిస్తున్నాడు. కాని ఒక్క వార్త కూడా తనకు అనుకూలంగా లేదు. కశ్యప్ కన్పిస్తే చాలు ముక్కలుగా నరకాలని నాల్గు బ్యాచ్‌లు గాలిస్తున్నాయి.

కశ్యప్ గ్యారేజ్‌వద్ద పోలీసులు. ఇంటి వద్ద పోలీసులు. తెల్లవారుజామున ఎప్పుడో మాయను కిడ్నాప్ చేశాడు కశ్యప్. ఇప్పటికే తనను ఫోన్‌లో కాంటాక్ట్ చేయాలి.

ఇంతవరకు ఫోన్ లేదు. ఏం చేయబోతున్నాడు? వాడి వ్యూహం ఏమిటి? డబ్బు డిమాండ్ చేయొచ్చు. చేయలేదు. మాయను పోలీసులకు అప్పగించాడా? ఆ స్పెషల్ బ్రాంచ్ వాళ్ళతో అసలే తలనొప్పి. తను మునిగిపోయినట్టే.

కాని ఇంతవరకు ఇక్కడికి పోలీసులు వస్తున్న జాడలేదంటే ఇంకా పోలీసులకు అప్పగించి ఉండడు.కనీసం గాంధారనైనా వీళ్ళు తీసుకువస్తే తనకి కాస్త ధైర్యంగా ఉండేది. ఎక్స్‌ఛేంజ్ ఆఫర్ చేయొచ్చు. అదీ జరగలేదు.

గాంధారకు ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్‌లో వుంది. తనైనా ఇంట్లోంచి పారిపోయిరావచ్చు. రాలేదు. కశ్యప్ ఎక్కడున్నాడు? ఏం చేయబోతున్నాడు? సో... ఇన్ని సమస్యలమధ్య నిషాంత్‌కి మనశ్శాంతి ఎక్కడిది?

అశాంతి ఆందోళనలతో బుర్ర వేడెక్కిపోతోంది. ఎవరిమీద చూపించాలో తెలీని పిచ్చికోపం. అసహనం. ప్రతిక్షణం ముళ్ళమీద కూర్చున్నట్టుంది తనకి. టైమ్ నెమ్మదిగా సాయంకాలంవైపు కదులుతూనే ఉంది. ఈ పరిస్థితిలో సరిగ్గా సాయంకాలం మూడు గంటలకు సడెన్‌గా ఫోన్ మోగింది.

అది తన పర్సనల్ ఫోన్ కాదు. మాయకోసం ప్రత్యేకించి వాడుతున్న రెండో ఫోను. చేసింది మాయ అనుకున్నాడు. కశ్యప్ గ్రిప్‌నుంచి తప్పించుకుని వచ్చేస్తోందనుకుని ఉత్సాహంగా ఫోన్ లిఫ్ట్ చేశాడు. నెంబర్ మాయదే కాని ఫోన్ చేసింది మాత్రం మాయ కాదు. తన శత్రువు కశ్యప్.

"హలో నిషాంత్! ఎలా ఉన్నావేంటి?" అటునుంచి కాస్త వెటకారంగా ధ్వనించింది కశ్యప్ గొంతు.

అసలే టెన్షన్‌లో ఉన్న నిషాంత్‌కి కశ్యప్ గొంతు వింటుంటే కత్తితో కోసి కారం అద్దినట్టుంది. కోపంతో భగ్గుమంటూ "ఒరేయ్ నిన్ను" అంటూ అరిచాడు.

అతడి మాటల్ని అడ్డుకుంటూ... "వద్దు... అరిచి ఆయాసం తెచ్చుకోవద్దు. నేను చెప్పాలి, నువ్వు వినాలి. అంతే... లిజన్. మాయ ఇప్పుడు నా కస్టడీలో ఉంది. అదే... నీ నకిలీ వైఫ్ సుమిత్ర. ఇప్పుడు నీతో మాట్లాడేది దాని ఫోన్‌నుండే.వింటున్నావా?" అనడిగాడు.


"ఓకే... చెప్పు" కోపాన్ని అదుపు చేసుకుంటూ అడిగాడు నిషాంత్.

"ఇప్పుడు నీ ముందు రెండు ఆప్షన్స్ ఉంచుతున్నాను. ఒకటి మాయను పోలీసులకు అప్పగించటం. అంతా వాళ్ళే చూసుకుంటారు. రెండు నాకు నువ్వు వందకోట్లు అన్నీ యూజ్డ్ నోట్స్‌ఇచ్చి మాయను విడిపించుకోవటం. నేను ఏం చేయాలన్నది ఇప్పుడు నీ నిర్ణయంమీద ఆధారపడివుంది. ఆప్షన్ వన్నా... టూనా?" అనడిగాడు.

"ఓకే! మాయ నాక్కావాలి. కాని వందకోట్లు చాలా ఎక్కువ. యాభై ఇస్తాను"

"ఇదేమీ ఉల్లిపాయల బేరం కాదు. నీ మూలంగా నేను పడిన కష్టాలకి ఇది చాలా తక్కువ"

"అంత ఇచ్చుకోలేను"



ఎన్నికలకోసమే సర్జికల్ స్ట్రైక్స్ జరిగాయి... అభినందన్ క్షేమంగా వెనక్కి రావటం అదృష్టం. -ఫరూక్ అబ్దుల్లా
జె & కె మాజీ సి.ఎమ్.


"ఇవ్వాలి... అంతే. లేదంటే నాకు డబ్బక్కర్లేదు. మాయను స్పెషల్‌బ్రాంచ్‌వాళ్ళకి అప్పగించేస్తాను"

"ఓకే ఓకే! తొందరపడకు. నువ్వు అడిగినంత డబ్బిస్తాను. బట్... స్పాట్ ఎక్స్‌ఛేంజ్... ఓకేనా?"

"నాట్ ఓకే! నువ్వో గుంటనక్కవని తెలుసు. నిన్నెవడు నమ్మేది. మాయ నీ చేతికి రాగానే మళ్ళీ ఎక్కడో నన్నిరికించాలని చూస్తావ్. అలాకాదు, నేను చెప్పినట్టు చేస్తేనే"

"చెప్పు... ఏం చేయాలి?"

"సరిగ్గా ఈ రాత్రి ఎనిమిదిగంటలకి నీకు ఇదే నెంబర్‌కి ఫోన్ చేస్తా. డబ్బు ఎక్కడికి తేవాలో చెప్తాను. వెంట నీ మనుషులు ఎవరూ రాకూడదు. పోలీసులకు చెప్పకూడదు. డోన్ట్ ప్లే ఎనీ ట్రిక్స్. నీకే ప్రమాదం. డబ్బు నా చేతికొచ్చిన సరిగ్గా రెండు గంటల తర్వాత మాయ నీ ఇంటికొస్తుంది.ఆ టైమ్ చాలు. నేను డబ్బుతో చెన్నై వదిలివెళ్ళిపోవడానికి"



మీ రాజకీయాలకోసం రంజాన్ నెలను, ముస్లిమ్‌లను వాడుకోవద్దు.

-అసదుద్దీన్ ఒవైసీ, మజ్లీస్ ఎమ్.పి.

"మాయ రాకపోతే? నిన్నెలా నమ్మేది?"

"నమ్మాలి. ఆ వగలాడి నాకెందుకు. పంపించేస్తాను. అలాగే నా పెళ్ళాం గాంధారతో నీకున్న అక్రమ సంబంధం గురించీ తెలుసు. అదీ నాకు వద్దు. గాంధారను నీకే వదిలేస్తాను. నువ్వే ఉంచుకో. ఏమంటావ్?"

నిషాంత్ కాసేపు మౌనంగా ఉండిపోయాడు. కశ్యప్ లైన్లో వెయిట్ చేస్తున్నాడు. డీల్ ఓకే చేద్దామా, వద్దాని మనసులోనే కాసేపు గింజుకున్నాడు నిషాంత్. ఒప్పుకోవాలి. తప్పదు. మాయతోపాటు గాంధారనూ వదిలేస్తానంటున్నాడు. ఇక సమస్యేముంది?

సమస్య ఏముందిలే అనుకున్నాడుగాని తనను ముంచేసే సమస్య ఒకటి కాచుకునుందని ఆక్షణంలో నిషాంత్ ఊహించలేదు. అందుకే ఓకే చెప్పేశాడు.

"థ్యాంక్యూ" అన్నాడు కశ్యప్.

"నువ్వు మాయను వదిలేస్తున్నావ్"

"ష్యూర్!"

"నీ భార్య గాంధార కూడా నాదే"

"చెప్పాగా... దాన్నికూడా నీకే వదిలేసి చెన్నై వదిలి వెళ్ళిపోతాను"

"మాట తప్పవుగా?"

"మాట తప్పటం, మోసాలు చేయటం అది నా అలవాటు కాదు. చెప్పింది చేస్తాను"

"అయితే ఓకే! డబ్బు రెడీ చేస్తాను". "ఆ పనిమీద ఉండు. అన్నీ యూజ్డ్ నోట్స్. కొత్తవి కాదు"

"ఇస్తాను"

"ఓకే! ఇక నీ రౌడీ మూకల్ని వెనక్కి పిలువు. ఇక ఎక్కడా నాకు వాళ్ళు కన్పించకూడదు. రాత్రి సరిగ్గా ఎనిమిదిగంటలకు డబ్బు ఎక్కడకు తేవాలో చెప్తాను. బై" అంటూ లైన్ కట్ చేశాడు కశ్యప్.

నిషాంత్‌తో మాట్లాడి ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాక ఇద్దరి వంక చూశాడు కశ్యప్.

ముగ్గురూ మాయ గదిలోనే వున్నారు.

కశ్యప్ ఏం చెబుతాడాని ఆత్రంగా చూస్తున్నారు అతివలిద్దరూ. వాళ్ళని సస్పెన్స్‌లో ఉంచకుండా "డీల్ ఓకే. నా డిమాండ్స్‌కి నిషాంత్ ఒప్పుకున్నాడు..." అన్నాడు వెంటనే.

"డీల్ ఎంత?" అడిగింది సింధూర.

"వందకోట్లు" చెప్పాడు కశ్యప్.

"బాప్‌రే... వందకోట్లు" అంటూ ఆనందముతో గుండెల మీద చేతులు వేసుకుని వెనక్కి పడిపోయింది మాయ.

"అప్పుడే సంతోషపడకు. డబ్బు ఇంకా మన చేతికి రాలేదు"

"నువ్వు తెచ్చేస్తావ్. నాకు తెలుసు. జాగ్రత్తగా హ్యాండిల్ చేయాలి. నిషాంత్ కౌంటర్ ప్లాన్ వేయక ముందే పని పూర్తిచేయాలి..." అంది మాయ లేచి కూర్చుంటూ. అంతలోనే ఏదో గుర్తొచ్చి... కశ్యప్ వంక భయంగా చూసింది. "నిజం చెప్పు! నన్ను ఆ దుర్మార్గుడికి అప్పగించవుగా. అలాంటిది ఏమన్నా వుంటే ఇప్పుడే చెప్పు" అనడిగింది.

కశ్యప్ నవ్వాడు.

"డోన్ట్‌వర్రీ! అలాంటిదేమీ లేదు. ఇకనుంచి నీ జీవితం... నీ ఇష్టం... స్వేచ్ఛగా ఎగరొచ్చు. చెప్పాగా... నిన్ను స్పెషల్ బ్రాంచ్‌కి అప్పగిస్తాననగానే భయపడి నా షరతులకి ఒప్పేసుకున్నాడు. పని పూర్తయ్యే వరకు నువ్విక్కడే ఉంటావ్. నీ షేర్ పాతిక కోట్లు నీకు ఇచ్చేస్తాను. ఓకేనా?" అన్నాడు.

"థ్యాంక్యూ కశ్యప్" అంది మాయ.

"అవునూ... నువ్వేంటి చెప్తా చెప్తానంటూ ఊరిస్తావుగాని, సుమిత్ర డెడ్‌బాడీ విషయం ఏంటో చెప్పవేంటి? ఇప్పుడన్నా చెప్తావా?" అడిగాడు.

"చివర్లో చెప్తానన్నాగా"

"చివరేంటి మొదలేంటి నాన్‌సెన్స్... ఇప్పుడు చెప్పు" అన్నాడు కశ్యప్.

"చెప్పాల్సిందేనా?"

"చెప్పితీరాలి. అంతే"

"ఉత్తినే చెప్పేస్తే ఎలా?"

"అదేంటి?"

"నీమీద నాకు మనస్సుంది. ఆ సంగతి నీకూ తెలుసు. ఇఫ్ యూ డోన్ట్ మైండ్... నీ వయస్సు సొగసు ఓ గంట నా కోసం కేటాయించావనుకో చాలు. అంతా చెప్పేస్తాను" అన్నది.

"లంచమా! చంపేస్తాను... ఇంత కంత్రీ పిల్లవేంటే?" అన్నాడు కశ్యప్.

"నువ్వు తిట్టు, కొట్టు, చంపు. నేనింతే! మనమధ్య అది జరగాల్సిందే!"

"ఏయ్! నీకసలు సిగ్గుందా? పక్కన అమ్మాయి ఉండగా అడగటానికి?"

"ఎవరికైనా మూడ్ ఒకటే బాబూ. సిగ్గుపడ్డానికి తనకు తెలియనిదా... ఏంటి. అయినా నేనేమీ నిన్ను లైఫ్‌లాంగ్ అడగడంలేదుగా.

జస్ట్ వనవర్... ఎనఫ్. నచ్చింది ఒక్కసారైనా నాకు దక్కాలి. లేదంటే నాకు మనశ్శాంతి ఉండదు. ఇది నా వీక్‌నెస్. ఏంచేయను. నువ్వు చెప్పు సింధూర! నేనడగటంలో న్యాయం ఉందా లేదా?"

"మాయ ఆర్గుమెంట్‌కి, కశ్యప్ ఇరకటానికి, తన

తీరు మారింది

చిత్రసీమకు వచ్చాక తన తీరు మారిపోయిందంటున్నది కీర్తి సురేష్.

"వ్యక్తిగతంగా అయితే నచ్చిన పని చేయడానికి ఎప్పుడూ వెనుకాడను. కాని, వృత్తిరీత్యా కొత్తలో చాలా భయాలు ఉండేవి. తెలిసీ తెలియక ఏంచేస్తే ఏమవుతుందో అని భయపడేదాన్ని. రానురాను ఆ భయం తగ్గి, ఆత్మవిశ్వాసం పెరిగింది.

వృత్తిపరంగా కీలక నిర్ణయాలు తీసుకున్నాను. ఫలితాలు అందుకున్నాను. నాకు నచ్చే పాత్రలు మాత్రమే చేస్తున్నాను" అంటున్నది.





అమ్మ చెప్పేది

అమ్మ శ్రీదేవిమాదిరే ఎప్పుడూ భారీ ఫ్యాషన్ పోకడ దుస్తుల్లో కనపడుతుంటుంది జాన్వీకపూర్. వేసవిలో ఏ దుస్తులు ఇష్టపడతారని అడిగితే, నవ్వులతో సమాధానం ఇచ్చింది.

"మిగతావారిమాదిరే వేసవిలో చాలా వేడిగా ఫీలవుతుంటా. ఎక్కువగా షార్ట్స్ ధరిస్తాను.

ఖాదీ, కాటన్ షర్టులు, కుర్తాలు కూడా ధరిస్తాను. ఆకుపచ్చ నా లక్కీ కలర్. ఆ విషయం అమ్మ చెప్పింది. వీలు వున్నప్పుడల్లా, తరచూ ఆకుపచ్చ దుస్తులు ధరించమని అమ్మ చెప్పేది" అని తెలిపింది జాన్వీకపూర్.

కొస్తున్న నవ్వుని బలవంతంగా ఆపుకుంది సింధూర. "సరి సరి... ఈ మాత్రానికి గొడవలొద్దు. తనకు ఓ గంట నువ్వు కావాలి. నీకు ఆ సీక్రెట్ తెలియాలి. సో... కశ్యా! పంతాలకు పోవద్దు.

తన కోరికతీర్చి తనేం చెపుతుందో తెలుసుకుని రా... నే వెళ్తాను" అంటూ లేచింది.

"అదికాదు సింధూ! నన్నీ ఆడపులికి అప్పగించి పోతానంటావేంటి ఆగు" అరిచాడు కశ్యప్.

సింధూర ఆగలేదు. తిరిగిచూడలేదు. ముసిముసిగా నవ్వుతూ "డోంట్ ఆర్యూ" అంటూ బయటికెళ్ళి తలుపు మూసి గొళ్ళెం పెట్టింది.

అంతే... మొగమాటం లేకుండా కశ్యప్ ఒళ్ళో వాలిపోయింది మాయ.

కశ్యప్ మాట్లాడక నిషాంత్‌కి కొంత ఊరట లభించిన మాట వాస్తవం. పోతే పోయింది వందకోట్లు. తనకు వున్న సంపదలో వందకోట్లు ఏమూల? అది ఉంటే ఎంత, పోతే ఎంత?

ఆ డబ్బు తీసుకుని వాడు ఎక్కడికయినా పోనీ. మాయ వచ్చేస్తుంది. గాంధార శాశ్వతంగా తనదవుతుంది. ఇక పోలీసుల బెడద వుండదు. కిడ్నాపర్ చెరలోంచి తన భార్యసుమిత్రతప్పించుకొచ్చేసిందంటూ మాయను సుమిత్ర స్థానంలో డమ్మీగా వుంచి పోలీసుల్ని తప్పుదోవ పట్టించటం తనకు పెద్ద కష్టం కాదు. గాంధార, మాయ వాళ్ళిద్దరితో ఇక తన జీవితం నిశ్చింత.

ఈ విధంగా ఆలోచించిన నిషాంత్ ఇక టైమ్ వేస్ట్ చేయలేదు.

డబ్బు రెడీ చేయాలి. ఇంట్లో సీక్రెట్ ప్లేస్‌లో బ్లాక్ మనీ మూలుగుతోంది. అన్నీ టూ థౌజెండ్ నోట్స్ డినామినేషన్‌లో కౌంటింగ్ మెషిన్‌లు లెక్కించినా మూడుగంటలు పడుతుంది. వాటిని నీట్‌గా ప్యాక్ చేసి ట్రాలీబ్యాగ్‌లో సర్దాలి.

ఈ పనులన్నీ తనే చేసుకోవాలి. ఎవర్నీ సాయం తెచ్చుకోవటం కుదరదు. వెంటనే తన బ్యాంకు మేనేజర్‌కి ఫోన్‌చేసి మెకానిక్ కశ్యప్ పేరన ఉన్న బాకీ మొత్తం రద్దు చేయమని ఆర్డర్ వేశాడు.

అలాగే కరుపయ్యని పిలిచి 'ఇక గూండాలతో పనిలేదు. వాళ్ళందర్నీ వెనక్కి రప్పించమని' చెప్పాడు. ఎందుకైనా మంచిదని తన కారు అక్కడే వదిలేసి వ్యాన్లో ఇంటికి బయలుదేరాడు.

జస్ట్ వన్ అవర్ అంది మాయ. కాని టూ అవర్స్ వరకు కశ్యప్‌ను వదల్లేదామె.ఆడుకోవడానికి ఓ కొత్త బొమ్మ దొరికితే పసిపిల్లాడు ఎలా వదలడో అలా. ఆమె సొగసులు వంపులు, సొంపులు, చలాకీతనాల మాయలోపడి సమయం మర్చిపోయాడు కశ్యప్.

ముఖంమీది చిరుచెమటకు అతుక్కుపోయిన ముంగురుల్ని సవరించి మాయ కళ్ళలోకి చూశాడు కశ్యప్. తృప్తిగా అతడి పెదవుల్ని ముద్దాడింది మాయ. "సో... ఇప్పుడన్నా చెప్తావా?" అడిగాడు.

"ఏంటి?" అంది మాయ.

"నిన్నూ..." అంటూ చేయెత్తాడు కశ్యప్.

"ఆగాగు... ఇప్పటికే ఒళ్ళంతా కందిపోయింది. చెప్తాలే" అంటూ నవ్వి లేచి కూర్చుంది మాయ.

"చెప్పు..." అంటూ సిగరెట్ ముట్టించుకున్నాడు కశ్యప్.

"సుమిత్ర శవం ఇప్పుడు ఆ గెస్ట్‌హౌస్‌లోనే బెడ్ మీద ఉంది" అంది. వింటూనే నిర్ఘాంతపోయాడు కశ్యప్ "అదెలా?" అనడిగాడు వెంటనే.

"ఆశ్చర్యపోకు. జరిగింది ఓసారి గుర్తుతెచ్చుకో. ఆ రోజు రాత్రి నువ్వు పోలీసుల్ని ఏమార్చి సుమిత్ర డెడ్‌బాడీని ఎవరికీ తెలీకుండా వర్షంలో శ్రమపడి ఎక్కడికో తీసుకెళ్ళి పాతిపెట్టొచ్చావ్ సరే.

మరుసటి రోజు రాత్రి స్పెషల్ బ్రాంచ్ వాళ్ళు సుమిత్ర ఫోటోతో టీవీలో ఇచ్చిన ప్రకటన చూశాక డౌటు వచ్చింది. అవునా?

"అది కరక్టే. ఆ టైమ్‌లో నేను ఉడ్ లాండ్స్ బార్ అండ్ రెస్టారెంట్‌లో వున్నా. పెదవి కింద పుట్టుమచ్చ లేకపోవడంతో సుమిత్రలు ఒకరా, ఇద్దరా మరణించింది ఎవరని సందేహం వచ్చింది. డౌటు తీర్చుకోవడానికి తిరిగి కోవళం వెళ్ళాను"

"కదా! ఆ రాత్రి నీ వెనక స్పెషల్ బ్రాంచ్ నియమించిన నిఘా పోలీసు, కరుపయ్య నియమించిన ఇద్దరు రౌడీలు వున్నారు. దారిలో నిఘా పోలీస్‌కి స్లిప్ ఇచ్చావుగాని రౌడీలు ఇద్దర్నీ వదిలించుకోలేకపోయావ్. నీ రూట్ కనిపెట్టి బైక్‌మీద నిన్ను ఫాలో చేసిన సంగతి నీకు తెలీదు"

"లేదు... నా వెనక ఎవరూ రాలేదు"

"వచ్చారు. హెడ్‌లైట్ ఆఫ్ చేశారు. అందుకే నీకు తెలీలేదు. వాళ్ళు ఫోన్ చేయటంతో కార్లో నిషాంత్, వాడి వెనకే కరుపయ్య వాడి మనుషులు వ్యాన్‌లో అంతా మహాబలిపురం రూట్‌లో వచ్చారు.

వాళ్ళు వచ్చేలోపలే నువ్వుశవాన్ని తవ్వి తీసి డౌటు క్లియర్ చేసుకుని తిరిగి అక్కడే పాతిపెట్టి వచ్చేశావు. కాని నిన్ను బైక్‌మీద ఫాలో చేసిన ఇద్దరూ అక్కడే ఉండి చూసేశారు. శవాన్ని తవ్వితీసి అక్కడే కడిగి ఫ్రెష్‌గా వేరే కంబళిలో చుట్టి రాత్రికి రాత్రి గెస్ట్‌హౌస్‌కి తెచ్చేశారు. బాడీ పాడైపోకుండా వాసనరాకుండా కెమికల్స్ స్ప్రే చేశారు.

ఆ గెస్ట్‌హౌస్‌లోనే నేను వున్నా అనుకుని నాకోసం నువ్వొస్తావని రాగానే శవంతోసహా హత్యానేరం కింద నిన్ను పోలీసులకు అప్పగించాలని ట్రాప్ వేశారు. కాని నువ్వు రాలేదు.

మొన్న నిన్ను గెస్ట్‌హౌస్‌కి రమ్మని నాచేత ఫోన్ చేయించటానిక్కూడా కారణం ఇదే.

నిన్నుకొట్టి శవంతో పోలీసులకు అప్పగించాలని. వీలుగాకపోతే నిన్ను చంపేయమని నిషాంత్ ఆర్డర్.

అయితే అక్కడా రౌడీల్ని విరగదీసి నువ్వు తప్పించుకున్నావ్. నిజానికి ఆ టైమ్‌లో సుమిత్ర శవం లోపలే వుందన్న సంగతి నీకు తెలీదు" అంటూ వివరించింది మాయ.

"అంటే... సుమిత్ర శవం ఇంకా గెస్ట్‌హౌస్‌లోనే ఉందా?" నమ్మలేనట్టు అడిగాడు కశ్యప్. **ఇంకా ఉంది**

మేము వెళ్ళి అడిగితే ఇతర పార్టీ అభిమానులు టి.ఆర్.ఎస్.కి ఓటు వెయ్యటానికి సిద్ధంగా వున్నారు.

-కె.సి.ఆర్., తెలంగాణ సి.ఎమ్.



హెయిర్

వేసవి కాలంలో వచ్చే శిరోజాల సమస్యలు ఎక్కువగా ఉంటాయి. తలలో స్వేదం అధికంగా ఉండి, దుమ్ము, ధూళి తలపై ఉండే చర్మానికి ఇట్టే అంటుకుపోతుంటాయి. దీంతో చాలామంది ప్రతి రోజూ తలస్నానం చేస్తుంటారు. దీనివల్ల మాడు సహజ నూనెలను కోల్పోయి, జుట్టు నిర్జీవంగా మారుతుంది. రోజు మార్చి రోజు తలస్నానం చేస్తే సరిపోతుంది. వేసవిలో జుట్టు పొడిగా అయి, కొసలు చిట్లిపోతుంటాయి.

చివరలు కొద్దిగా కత్తిరిస్తుంటే, జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా కనిపిస్తుంది. తరచూ షాంపూ చేయడంవల్ల జుట్టు పొడిబారిపోకుండా ప్రోటీన్లు ఉండే కండిషనర్లు వాడుతుండాలి.

ఈ కండిషనర్‌ను వారానికి ఒక్కసారి వాడితే సరిపోతుంది. తలస్నానం చేయడానికి తగినంత సమయం లేదు అనుకుంటూ వాయిదా వేయడం మంచిది కాదు. దుమ్ము, ధూళి, స్వేదం కలసి మాడు దురద పెడుతుంది. వెంట్రుకలు బలహీనపడి రాలిపోయే అవకాశం ఉంటుంది.

తప్పనిసరిగా వారానికి మూడుసార్లు, కుదరకపోతే కనీసం రెండుసార్లు తలస్నానం చేస్తుండాలి.

కలర్ : తరచూ ఎండకు గురికావడంవల్ల హెయిర్ కలర్ త్వరగా ఫేడ్ అయిపోతుంటుంది. పరిరక్షణ కోసం సరయిన ఉత్పత్తులను ఎంపిక చేసుకోవాల్సి వుంటుంది. ముఖ్యంగా వేసవి కాలంలో హైడ్రేషన్ అనేది చాలా ముఖ్యం. ఎక్కువగా నీరు తాగడంవలన ఫలితం ఉంటుంది.

అలాగే, హెయిర్ స్టైల్ విషయంలో ఈ సీజన్‌కు తగినట్లు ఉండడం అవసరం. స్టయిలిష్‌గా అల్లుకునే జడలు వేసవిలో సౌకర్యంగా ఉంటాయి.

జుట్టు ఎక్కువసేపు ఎండకు ఎక్స్‌పోజ్ కాకుండా హ్యాట్ పెట్టుకోవడం లేదా స్కార్ఫ్ చుట్టుకోవడంవంటి జాగ్రత్తలు తీసుకోవాలి. లేని పక్షంలో జుట్టు సహజ టెక్చర్ కోల్పోతుంది. హెయిర్ సన్‌స్క్రీన్లు లేదా ప్రొటెక్షన్ సెరమ్స్‌తో జుట్టును కాపాడుకోవాలి.

సూర్యకిరణాలవలన జరిగిన హానినుంచి హాట్ ఆయిల్ చికిత్సలు పరిరక్షిస్తాయి.

ఒక టేబుల్‌స్పూన్ స్వచ్ఛమైన కొబ్బరినూనెలో ఒక టీ స్పూన్ ఆముదం కలిపి వేడిచేసి, వారానికి రెండుసార్లు జుట్టుకు రాస్తుండాలి.

హెయిర్ కండిషనర్‌లో కొద్దిగా నీరుకలిపి, స్ప్రే బాటిల్‌లో పోసి, శిరోజాలపై స్ప్రేచేసి జుట్టు దువ్వాలి. ఇది సమంగా స్ప్రెడ్ అయి లీవ్-ఇన్-కండిషనర్‌గా పనిచేస్తుంది.


ఎక్కువ రోజులు ఉండాలంటే : హెయిర్ కలర్ మెరుపులు ఎక్కువ రోజులు వుండాలంటే హెయిర్ కలరింగ్ అయినతర్వాత మూడు రోజులకు వాష్ చేసుకోవాలి.

వేడినీళ్ళతో వాష్ చేయకూడదు. గోరువెచ్చని లేదా చల్లని నీళ్ళతో తలస్నానం చేయాలి. మైల్డ్ షాంపూ మాత్రమే ఉపయోగించాలి.

ఎక్కువసార్లు కాకుండా, వారానికి రెండుసార్లు తలస్నానంచేస్తే చాలు. షాంపూ చేయడానికి ముందు ఆలివ్ ఆయిల్ అప్లయ్‌చేస్తే జుట్టుకు, కలర్‌కు రక్షణ లభిస్తుంది. షాంపూ చేసుకోవడానికి అరగంటముందు మయొన్నైజ్ రాసినా కలర్ ఎక్కువ రోజులుంటుంది. జుట్టుకూ పోషకాలు లభిస్తాయి.

బ్రౌన్ కలర్ వేసినట్లయితే టీ నీళ్ళు లేదా కాఫీతో వాష్ చేసుకుంటే బావుంటుంది.

షాంపూ చేసుకున్నతరువాత ఓ మగ్గు నీటిలో రెండు టీస్పూన్లు కాఫీపొడి కలిపి చివరి రిన్స్‌గా, ఆ నీటితో జుట్టు కడుక్కోవాలి. హెయిర్ డ్రయ్యర్‌లు, హీట్ అప్లికేషన్లు వాడవద్దు.



Courtesy : VANITHA

మానసిక ఆరోగ్యం



Courtesy : CHITRALEKHA

మనిషి శారీరకంగా, దృఢంగా వుండటమే కాదు. మనస్సు కూడా సరిగా వుండాలి. మనస్సు ఎప్పుడూ ప్రశాంతంగా ఆరోగ్యంగా వుంటూ భావోద్వేగాలు అదు పులో వుంటేనే, మనం పూర్తి స్థాయిలో ఆరోగ్యంగా వున్నట్టు చెప్పాలి.

జిమ్‌కువెళ్ళటం, నడవటం, ఆటలుఆడటం, ఈత కొట్టటంలాంటి పనులద్వారా శరీరాన్ని దృఢంగా, ఆరోగ్యంగావుంచుకుంటారు. భావో ద్వేగపరంగా, మానసికంగా, ఆరోగ్యంగా వుండ టానికి పైవిధంగానే కొన్నిరకాల కార్యకలాపాలు మన జీవితంలో భాగం చేసుకోవాలి.

ఏ మానసిక సమస్యలు లేకపోవటమే మాన సిక ఆరోగ్యమని మనంఅపోహపడతాం. ఆందో ళన, ఒత్తిడి, కృంగుబాటు లేకపోవటమే మనిషి మానసికంగా, భావోద్వేగపరంగా, ఆరోగ్యంగా వున్నాడని చెప్పటానికికొలమానం కాదు.

ఎందుకు దృష్టి పెట్టాలి

భావోద్వేగాలను నియంత్రణలో ఉంచుకోవటం, సంయమనాన్ని పాటించటం గొప్ప నైపుణ్యం. భావో ద్వేగాలను అదుపులో ఉంచుకోలేకపోతే, ఆరోగ్యం దెబ్బతింటుంది. అనుబంధాలు బీటలువారతాయి. మానసిక సమస్యలు తలెత్తుతాయి.

మనస్సు, భావోద్వేగాలు మన నియంత్రణలో వున్నప్పుడు ఒత్తిడులను, అపజయాలను, సవాళ్ళను ఎదుర్కోవటంలో సరైన సహాయం లభిస్తుంది.

రోజువారీ జీవితాలలో మరింత క్రియాశీలకంగా పనిచేయగలుగుతాం. మానసికఆరోగ్యం బాగున్న వారు తనతోతాను, ఇతరులతోను, మంచిఅనుబంధా లను ఏర్పాటుచేసుకోగలుగుతారు. బ్రతుకు దారిలో ఎదురయ్యేసవాళ్ళకు ప్రతిస్పందించగలుగుతారు.

మనస్సును కుశలంగా వుంచుకోండి

మనస్సును కుశలంగా ఉంచుకోవాలన్న మాట అర్థం లేనిదిగాను, ఒక సవాళ్ళుగాను, లేదా క్లిష్టమైన విషయంగాను అనిపిస్తుంది. రోజువారీ జీవితంలో కొన్ని తేలికైన పనులను కలుపుకోవటం ద్వారా లేదా జీవనశైలిలో చిన్నచిన్న మార్పు లను చేసుకోవటం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చుని అంటున్నారు నిపుణులు. మీకోసం ఈ వ్యాసంలో అందుకు పనికివచ్చే 10 మార్గాలను అందిస్తున్నాం.

1 ఆరోగ్యంపై దృష్టిపెట్టండి :

మనస్సు దృఢంగా వుండాలంటే శరీరం దృఢంగావుండాలి. చక్కగా తింటూ, శారీరక వ్యాయా మాలుచేస్తూ సరిగా విశ్రాంతి తీసుకుంటూ, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించే పనుల్ని చేస్తూవుంటే శరీరం ఆరోగ్యంగా వుంటుంది. పోషక విలువలు కలిగిన తాజా ఆహారాన్నితింటూవుంటే శరీరం రోజు వారీ ఒత్తిడులను తట్టుకోగలుగుతుంది.

విటమిన్ బి 12 మరియు ఒమెగా3, కొవ్వు ఆమ్లాలు మన మెదడులో మన మూడ్‌ను నియం త్రించే రసాయనాల స్థాయిని పెంచుతాయి.

సరైన విశ్రాంతి తీసుకోవటంకూడా ఎంతో ముఖ్య మైనది. మనం నిద్రించినప్పుడు మన శరీరం పగలు పనివల్ల శరీరంలోఏర్పడిన లోటుపాట్లను సరిచేస్తుంది. నిద్ర తక్కువైతే బాగా అలసటగా వుంటుంది, ఒత్తిడి పెరుగుతుంది, తిక్కతిక్కగా వుంటుంది.

అలాగే చక్కగా వ్యాయామం చేయటంవల్ల ఆకలి పెరుగుతుంది, చక్కగా నిద్రపడుతుంది. దానివల్ల మనస్సు ఆరోగ్యంగా వుంటుంది.

2 తాజా గాలిని పీల్చండి:

సూర్యకాంతి శరీరంలో సెరటోనిన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఈ సెరటోనిన్ మన మెదడులోఉత్పత్తి అయి మన మూడ్‌ను నియంత్రిస్తుంది. రోజూ సూర్యకాంతి మన శరీరంపై పడితే మానసిక కృంగుబాటు రాకుండా చూసుకోవచ్చు.

శారీరక క్రియలు కూడా మెదడుకు ఎంతో మేలుచేస్తాయి. వ్యాయామం వల్ల మానసిక అల సట, ఒత్తిడి దూరమవుతాయి. శరీరంలో శక్తి పెరుగుతుంది. మీకునచ్చే, ఉత్సాహాన్ని నింపే ఏదోఒక పనిని రోజూ చేస్తూవుండండి.

3 మీపై మీకు శ్రద్ధ :

మనపట్ల మనం శ్రద్ధతీసుకోవటం,మాన సిక ఆరోగ్యానికి ఎంతో అవసరం. భావోద్వేగా లను సరైన రీతిలో వ్యక్తం చేయగలిగితే ఒత్తిడి మరియు ఘర్షణల నుండి తేలికగా బయట పడవచ్చు. మీకోసం కొంత సమయం కేటా యించుకోండి. మీ భావోద్వేగాలకు అవసరమైనదేంటో చూడండి. ఒక పుస్తకం చదవండి.

మిమ్మల్ని మీరు గారాబంగా చూసుకోండి లేదా రోజువారీ పనుల గురించిన విచారమంతా వదిలేసి ప్రశాంతంగా విశ్రాంతి తీసుకోండి. ఫోన్లు, ట్యాబ్‌లు, టీవీలులాంటి అన్నిరకాల గాడ్జెట్లను వదిలేసి మీ చుట్టూ ఏమి జరుగుతుందో గమనించండి.

4 నచ్చేలా సమయం గడపండి :

మీరు ఇష్టపడే, ప్రేమించే వ్యక్తులతో సమ యం గడపడంవల్ల మీ విలువ పెరిగింది, మీకు గుర్తింపు దొరికింది అన్న మానసిక తృప్తి కలుగు తుంది. కుటుంబంతో, స్నేహితులతో, సహోద్యోగు లతో, ఇరుగుపొరుగువారితో చక్కటి అనుబంధం

పెరుగుతున్నకొద్దీ మీరు భావోద్వేగాలపరంగా ఆరోగ్యంగా వుంటారు. అందరినీ కలుపుకుపోయిన తృప్తి దొరుకుతుంది. చాలారోజులుగా కలవని స్నేహితుడితోనో లేదా సహోద్యోగితోనో సరదాగా ఒకరోజు భోజనానికి వెళ్ళండి, ఏ టెక్నాలజీ కూడా చిరునవ్వుకు కానీ, కౌగిలింతకు కానీ సాటిరావు.

5 కొత్త పని మొదలెట్టండి:

మనకు బాగా ఆనందం కలిగించే పనిచేస్తే అది మనలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది. మనస్సు పనిలో లగ్నం అవుతుంది. భావోద్వేగాలను వ్యక్తీకరించటం కుదురుతుంది. హాబీలవల్ల ఒత్తిడి దూరం అవుతుంది. ఆత్మగౌరవం ఇనుమడిస్తుంది.

కొత్తపనులు మొదలుపెట్టినప్పుడు వాటిలోని తాజాదనం మీ కమ్‌ఫర్ట్ జోన్ నుంచి, బయటకు అడుగువేయటాన్ని ప్రోత్సహిస్తుంది.

కొత్త విషయాలు నేర్చుకునే క్రమంలో మూసపద్ధతులు దూరమై, కొత్తనైపుణ్యాలు సొంతమవుతాయి. నేర్చుకునే క్రమంలో ప్రతికొత్తవిషయం మనకు సవాలును విసురుతుంది. ఆ సవాలును స్వీకరించి ముందుకు సాగి విజయంసాధిస్తేనైపుణ్యం మనదవుతుంది. అంతేకాక కొత్తపరిస్థితులు, సవాళ్ళు,కొత్తవ్యక్తులను ఎదుర్కొనే ధైర్యాన్ని మీరు పొందగలుగుతారు.

6 ఒత్తిడిని అదుపు చేయండి :

మనందరం కొన్ని పరిస్థితులకు, కొందరు మనుష్యులవల్ల ఒత్తిడికి గురి అవుతాం.ఆ యా పరిస్థితుల గురించి తిరిగి ఆలోచించి, పునర్‌నిర్వచించే ప్రయత్నం చేస్తే ఒత్తిడి ఎందుకు, ఏ రకం అన్నది తెలుస్తుంది. అటువంటి పరిస్థితులను ఎల్లప్పుడూ తప్పించుకుని తిరగటం సాధ్యం కాదు.

కొన్నిసార్లు కొన్ని సంఘటనలను ఎలా ఎదుర్కోవాలో తెలీకపోవటంవల్ల కూడా ఒత్తిడి పెరుగుతుంది. అందుచేత, ఒత్తిడిని గురించి తెలుసుకుని దాన్ని అదుపుచేసుకునే నైపుణ్యాలను పెంచుకోవాలి.

7 కృతజ్ఞతతో:

మీకున్నవాటిపట్ల కృతజ్ఞత కలిగివుంటే, లేని వాటి గురించిన ఆలోచన వుండదు. తాము పొందిన వాటికి కృతజ్ఞత చూపించేవారు. మంచి ఆలోచనా ధోరణి కలిగివుంటారని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. మంచి ఆలోచనలవల్ల మానసికఆరోగ్యం మెరుగుపడుతుంది. ప్రతిరోజూ నిద్రపోయే ముందు, ఆ రోజు ఏయేవిషయాలకు, ఏయేవ్యక్తులకు కృతజ్ఞత తెలియజేయాలనుకుంటున్నారో రాసిపెట్టుకోండి. మీరు కృతజ్ఞత వ్యక్తం చేయటానికి సిద్ధంగా వుంటే మీరుపొందిన ఆశీర్వాదాలను గుర్తుతెచ్చుకోండి.

మన జీవితాలలో ఏ ఒక్కరోజూ కూడా కృతజ్ఞత ప్రకటించనక్కర్లేనిది కాదు.

ప్రతిరోజూ ఏదోఒక విషయం మనం కృతజ్ఞత చెప్పటానికి కారణమైవుంటుంది.

8 ఆత్మ వ్యక్తీకరణ :

చాలాసార్లు మన మనస్సులోని చెడ్డ ఆలోచనలు లేదా అనుభూతులను బయటకు వ్యక్తం చేయటానికి సిగ్గుపడతాం లేదా భయపడతాం.

మన అనుభూతులను వ్యక్తం చేయగలిగినప్పుడు మనం మెచ్చే మనకు నచ్చని విషయాలను స్వేచ్ఛగా చెప్పగలిగినప్పుడు మనస్సుకున్న సంకెళ్ళు తొలగిపోతాయి. భావోద్వేగాలను అణిచివేయటం మనలో చాలామందికి అలవాటు.

కానీ అది ఎంతో అపాయకరం. భావోద్వేగాలను ఎంతగా తొక్కిపడితే అవి అంతగా బలపడతాయని పరిశోధనలో నిరూపితమైనది. అవి ఒత్తిడిని మరింత పెంచుతాయి. పనికిరాని విషయాలు, అల్పవిషయాలవైపు మనస్సు పరుగెడుతుంది.

భావోద్వేగాల అణచివేతవల్ల ఆందోళన పెరుగుతుంది, కృంగుబాటు తలెత్తుతుంది. కోపం, బాధా కూడా భావోద్వేగాలే. వాటిని వ్యక్తం చేయాలి. కానీ ఎలా వ్యక్తంచేయాలన్నది తెలుసుకోవాలి.వ్యక్తం చేసే తీరుమనకుగానీ మన అనుబంధాలకుగానీ పరిసరాలకుగానీ హానికారకం కాకూడదు.

9 సహాయం తీసుకోండి :

ఈ ప్రపంచంలో ఎవరూ కూడా సంపూర్ణ జీవితాన్ని, ఒత్తిడి, ఆందోళన లేదా మనోవేదన లేకుండా గడిపినవారులేరు.

దుఃఖం కలిగినప్పుడు సవాళ్ళను ఎదుర్కొన్నప్పుడు నిరాశ చుట్టుముట్టినప్పుడు కలవరపాటు కలిగినప్పుడు కోపం చుట్టుముట్టినప్పుడు ఒకేదాంట్లో పూర్తిగా మునిగిపోయినప్పుడు, బయటకు రాలేని స్థితిలో నమ్మినవారితో సంప్రదించాలి. అది స్నేహితుడు లేదా తల్లిదండ్రులు, భార్య/భర్త, సంతానం లేదా బంధువులు ఎవరైనా కావచ్చు.

మీకు మరింత సహాయం కావాలనిపిస్తే డాక్టరునో మానసిక నిపుణుడినో కలుసుకోండి. ఎంత తొందరగా కలిస్తే అంత మంచిది. సహాయం కోరటం, సిగ్గు పడవలసిన విషయం ఏమీకాదు. అది ధైర్యం వున్నవారే చేస్తారు, బలహీనులు కాదు.

జీవితపు సవాళ్ళను మీరు ఒక్కరే ఒంటరిగా ఎదుర్కోవలసిన అవసరం లేదు.

తన పూర్వస్థితిని అందుకోవాలనుకునే వ్యక్తులు తమకు అందుబాటులోవున్న సహాయాన్ని స్వీకరిస్తారు. తమపట్లతాము బాధ్యతగా మెలుగుతారు.

10 మిమ్మల్ని మీరు నమ్మండి :

మనందరికీ ఎవరిప్రత్యేకత వారికుంది. ఎవరిబలాలు,బలహీనతలువారికున్నాయి.బలాన్ని తెలుసుకుని నిలుపుకోవటం,బలహీనతలను ఒప్పుకోవటంవల్ల మనమీద మనకి నమ్మకం కలుగుతుంది. ధైర్యంతో బలంగా ముందడుగువేస్తాం.

అందరికీ ఏదో ఒక బలహీనత ఉంటుంది. అలాగే మీకు కూడా. ఎవడూ పరిపూర్ణ మానవుడు కాదు. మీలోవున్న బలహీనతలను మార్చుకునే ప్రయత్నం చేయొచ్చు, లేదా వాటిని అంగీకరిస్తూ జీవితాంతం మనతోనే ఉంచుకోవచ్చు.

ఎప్పుడైతే మనం మనలో బలహీనత వుందని గుర్తించామో, మనం పరిపూర్ణత కాదని తెలుసుకున్నామో అది మన మానసిక ఆరోగ్యానికి కీలకమైన ప్రాతిపదిక అవుతుంది.


ఆచరణ సాధ్యమైన లక్ష్యాలను పెట్టుకోవాలి. మీ పరిమితులు తెలుసుకోవాలి. దానికి తగ్గట్టు ఎల్లలు ఏర్పరచుకోవాలి. విషయాలకు ప్రాధాన్యతా క్రమాన్ని ఇచ్చుకుంటూ వెళ్ళాలి. మీరు ఎన్నుకున్న లక్ష్యానికి తగినవారని తెలుసుకోవాలి.



Courtesy : ABHIYAAN

పాలపర్తి శ్రీకాంత్

అయినా మనిషికి ఏం కావాలి?



భువనచంద్ర

“మనిషికి ఏంకావాలి?పుట్టినప్పుడుబొడ్డు తాడు కొయ్యడానికి ఓ మంత్రసాని, కాస్త ఆలనాపాలనా చూడ్డానికి తల్లిదండ్రులూ, కాల క్షేపానికి అక్కచెల్లెళ్ళూ, అన్నదమ్ములూ, తిట్టించు కోవడానికో, తిట్టడానికో మగవాడికి పెళ్ళాం, ఆడ దానికి భర్త, గతజన్మరుణాల్ని తీర్చుకుచావడానికి కొడుకులూ, కూతుళ్ళూ, అల్లుళ్ళూ,కోడళ్ళూ...బస్... ఇంకేం కావాలీ?” ఏకబిగిన ఎస్.టి.డి.లో ఉపన్యాసం ఇచ్చాడు జగన్నాథరావు మామయ్య.

“అవునవును...!” గద్గదస్వరంతో అన్నాను.

మా మామయ్య ఏం చెప్పినా స్వచ్ఛంగా, సూటిగా చెబుతాడు.“కదూ!... అయితే మనిషికి ఆనంద మంటూ ఒకటి ఏడవాలి గదా! అది లేకపోతే అసలు బతకడం ఎందుకూ?” సూటిగా అడిగాడు.

“అవునవును” స్థిరంగా అన్నాను.

“అందుకే... ఒరే వేదాయ్... నేను సపరివార సమే తంగా మీ ఊరొస్తున్నాను. ‘అదికాదు బాబాయ్‌గారూ, మేము మా తమ్ముడి కూతురిపెళ్ళికో, మేనత్త మనవ రాలి పెళ్ళికో పోతున్నాం’ అని మీ ఆవిడ అడ్డుకట్టవేసే అవకాశం ఇవ్వకుండా ఆల్‌రెడీ నేనూ మావాళ్ళు ఇప్పుడే చెన్నై సెంట్రల్‌లో దిగాం. ఈ ఇన్‌ఫర్‌మేషన్ కేవలం నీకే... మీ ఆవిడకి కాదు” ఠక్కున పెట్టేశాడు.

నా గుండెల్లో బండరాయి పడింది. అసలే గత రెండు రోజులుగా మౌనపోరాటం జరుగుతోంది. ఒక చుట్టం అయితే ‘తడిక’లా ఉపయోగపడ తాడని సంతోషించేవాణ్ణి.

సపరివారసమేతంగా అంటే కనీసం... లెక్క పెట్టే ప్రయత్నం చేసినా లెక్క కుదర్లా. బావిలో చుక్కనీరు లేదు. ట్యాంకులు కొని సంపులో పొయ్యడమే. ఆ ట్యాంకువాడెప్పుడొస్తాడో దేవుడికే తెలియాలి.

రోజుకి మూడుపూట్ల స్నానంచేసే నేనే ఏక స్నానిని అయిపోయా. ఇప్పుడు వీళ్ళందరికీ నీళ్ళు? నీళ్ళ సంగతి పక్కనపెట్టినా పాలు? ఇవాళ పాలబూతుల స్ట్రైకని నిన్నే డిక్లేర్ చేశారు.

సమయం ఉదయం ఏడు మాత్రమే అయింది గనుక టిఫిన్లా? ఆవిడతో చెప్పకుండా ఎలా కుదురుతుందీ? మౌనపోరాటం జరిగేటప్పుడు మాట్లాడటం అంటే యుద్ధం ఓడినట్టేగా. పోనీ ఓ కాయితం మీద రాసి ఇస్తే... అసలే ఆవిడకి వాళ్ళ వాళ్ళు తప్ప మన వాళ్ళంటే పడదు. ఏం చేసేదీ!

నేను ఆలోచనలోవుండగానే ఆవిడో ఫర్లాంగు పొడుగుండే ‘లిస్టు’ చేతికిచ్చి ‘అర్జంట్’ అన్నది. ఓ.కే. ఎలాగైతేనేం... మనసు కరిగిందిగదా అనుకుని లిస్టు చూస్తే గుండె గుభేల్ మంది. ఉప్పులూ పప్పులే కాక హోర్లిక్సులూ, బూస్టులూ, ఓట్సు, కార్న్ ఫ్లేక్సూ కూడా ఉన్నాయి. తప్పేదేముందీ.

“మావాళ్ళొస్తున్నారు”అని ఒక్కమాట చెప్పి బయటికి జంపుచేశా. పొద్దున్నే ప్రశ్నల వర్షాలూ, సూటీపోటీల జడివానా తట్టుకునే శక్తి నాకు లేదు.

మొత్తానికి సామాన్లన్నీ మా బ్రిలియంట్ క్రష్ వాడి షాపులోనే ప్యాక్ చేయించి, కార్డుగోకి, ఆ తర్వాత ‘మాడుగుల మోదా కొండమ్మ’కాఫీ షాప్‌లో ఓ మాంఛి కాఫీ తాగి ఇంటికి చేరాను.

వాకిట్లో వెక్కిరిస్తూ మా పెద్దమాంగారు, బుగ్గలు ఇటూ అటూ ఝుళిపిస్తూ నానా హంగామా చేస్తున్నాడు. “ఏమిటీ” అన్నట్టు సైగ చేశా. నోట్లో ద్రవపదార్థాన్ని ఓ బుగ్గలో బిగించి పెదాలు సగం మూసి “ఆయ్.. ఫూయ్” అన్నాడు. చస్తే నాకు అర్థంకాలా.


ఇంతలోకి వాళ్ళావిడ నన్ను చూసి...“అదా... ఆయిల్ పుల్లింగ్ చేస్తున్నారు”అన్నది.

ఇంతలోకి ఓ అమ్మాయి హాఫ్ నిక్కరూ టీషర్టుతో బైటికొచ్చింది. మొహంనిండా తెల్లగా సున్నం కొట్టినట్టు ఏదో పూత పూసుకుని ఉండటంవల్ల ఆ పిల్ల ఎవరో నాకుతెలీలా.

“ఇది మా రెండోది. నైమిశ... ఫేస్‌ప్యాక్ వేసుకుంది” కూతుర్ని చూసుకుంటూ అన్నది పెదమాంగారిభార్య నాగవల్లిగారు.లోపలికిపోయి చూద్దునుగదా అందరూ ‘వాళ్ళ వాళ్ళే’ మా జగన్నాథం మావయ్య మాత్రం బాసింపట్లు వేసుకుని కాఫీ తాగుతున్నాడు.


“రావోయ్ రా...! మీ ఆవిడకి నిన్ననే ఫోన్ చేశాలే. ఇదుగో అమ్మాయి ముందుగా ఆ ఓట్లు నానేసి ఆ తర్వాత మీగడ గట్టిన వేడిపాలల్లో పడేసి నాచేతికి ఇవ్వు. అప్పటికిగానీ పొట్ట శాంతించదు. ఈ కాఫీకేం లే... ఇదో తచ్చాంతి... అంతే!” అన్నాడు నా మీదనుంచి మొహం ఆవిడవైపు తిప్పి. ‘ఓరి దుర్మార్గుడా ఆవిడకి చెప్పాకే నాకు చెప్పావన్నమాట’ లోపల్లోపలే ఆయన్ని తిట్టుకున్నాను.

“ఏవైనాసరే నన్ను జయలలితగారి సమాధి దగ్గరికి తీసికెళ్ళాలి అల్లుడు గారూ. కుదరదంటే ఒప్పుకోను”నోట్లో ఆయిల్‌ని వదిలించుకుని అన్నాడు పెద మాంగారు. ఆయిల్ పుల్లింగ్‌వల్ల ఇతర లాభాలు ఏం కలుగుతాయో నాకు తెలీదు గానీ, ఈయనకి మాత్రం లోపలికి పోయి ఛండాలంగా వుండే బుగ్గలు కాస్తా బయటికొచ్చి బూరెల్లా ఉబ్బాయి.



వానలో ఇంతంత లావు బుగ్గల్తో అరిచే బొదురుకప్పలు జ్ఞాపకం వచ్చాయి నాకు ఆ బుగ్గల్ని చూడంగానే.

"అలాగే ఆ టీనగర్‌లో లలితో, పద్మినో, రాణినో జ్యూయలరీ షాపుందిగా... అక్కడికి నన్ను తీసుకెళ్ళాల్సిందే!" తన వంతు డిమాండ్ బయట పెట్టింది నాగవల్లిగారు.కాఫీ ఇస్తుందేమో అని చూశాను. ఉహూ వాళ్ళవాళ్ళకి హార్లిక్సులూ, బూస్టులూ, గ్రీన్‌టీలూ కలపడం మాత్రం తెలుస్తోంది. వంట గది పుల్లుగా రైల్వే ప్లాట్‌ఫామ్‌లా



వుంది. ఇంతలోకి మరో ఆవిడ ఫేస్ మాస్క్ (ఫేస్‌ప్యాక్)తో రావడం చూశా.ఆ లావూ,ఆ నడకా చూసి కాస్త వాళ్ళమావయ్య కూతుర్లా అనిపించి "ఏమ్మా మృగనయనీ బాగున్నావా" అన్నాను.

"ఫో బావా... నేను విశ్వధాత్రిని" అన్నది చిరు కోపంగా. అంటే చినమాంగారి ఫ్యామిలీ కూడా వచ్చారన్నమాట."ఇదిగో మిమ్మల్నే మా బాబాయి టిఫిన్‌తోపాటు 'వెళ్ళిరుకా' (పందిరి దోస/లేక కీర) ముక్కలుకూడా తింటాట్ట.అర్జంటుగా పట్టుకు రండి" సుడిగాలిలా బయటికొచ్చి ఆర్డరువేసి మళ్ళీ లోప లికిపోయింది. తప్పుతుందా.

"అన్నట్టు మీ చెన్నై ఇడియాపానికీ, వడకరికీ ప్రసిద్ధి కదా... అదేమైనా ఇవ్వాళ తినిపిస్తారా?" మధురవాణిని రామప్పంతులు ఫస్టుటైము చూసినప్పుడెలా చూసి వుంటాడో అలా చూస్తూ అన్నాడు ఆవిడ చెల్లెలు మొగుడు. సామాన్యంగా ఆయన మొహంమీద ఎప్పుడూ పేలాలు వేగుతూనేవుంటాయి.

ఇలాంటి అవసరసందర్భాల్లో మాత్రమే ఆయన నవ్వు పులుముకుంటాడు.

"అలాగే" అన్నాను వీలున్నంత గంభీరంగా.మోదీ గార్ని మెచ్చుకోవాలి. ఇవాళా రేపూ ఏ అర్జంటుఖర్చులు వచ్చినా ఎ.టి.ఎమ్. ఖాళీ అని తప్పించుకోవచ్చు. ముఖ్యంగా ఈ పేలాలు వేగే మొహంగారికి ఇతర్ల డబ్బు ఖర్చుపెట్టించడమంటే మహా సరదా. సరదా మాత్రమే కాదు... హాబీ కూడా.

మీ ఇంటికొస్తే ఏం పెడతావూ, మా ఇంటికొస్తే ఏం తెస్తావూ అనే టైపు. వెళ్ళిరుక్కా కోసం బయటికి

పోతూ ఆలోచించా అసలు వీళ్ళందరికీ నామీద ఇంత 'దయ' కలగడానికి కారణమేమిటా అని.


"ఒరే బాబూ బ్రహ్మచారీ శత మర్కటః అనగా, వన్ బ్యాచులర్ ఈజ్ ఈక్వలెంటూ హండ్రెడ్ మంకీస్.

మరి సదరు బ్రహ్మచారి పెళ్ళిచేసుకోగానే ఆ యొక్క వందకోతులూ ఎక్కడికిపోతాయో తెలుసుట్రా?" అని చతురాడే లక్ష్మీపతి గుర్తొచ్చాడు నాకు. ప్రశ్నకి జవాబు చెప్పకలేక నేను తెల్లమొహంవేస్తే-

"పిచ్చోడా మూడో ముడి వెయ్యంగానే ఆ కోతులన్నీ సదరు భార్యామణి బుర్రలోకి ట్రాన్స్‌ఫర్ అయిపోతాయిరా!" అని జాలిగా నన్ను చూసేవాడు. అప్పటికి కేవలం నాకు పెళ్ళి కుదిరింది. అంతే... చేసుకోలేదు.

అఫ్ కోర్స్ ఇప్పుడా ప్రశ్నకి సమాధానం అనుభవపూర్వకంగా తెలిసిందనుకోండీ!ఉడుపి హోటల్లో ఓ పది ఇడియాప్పాలూ+వడకరీ కట్టించి ఓ కిలో వెళ్ళిరుక్కా తూయించి ఇంటికి చేరేసరికి ఎనిమిదిన్నర.

> ప్రతి మగాడి వైఫల్యాల వెనుక ఒక స్త్రీ వుంటుంది.
> -రామ్‌గోపాల్ వర్మ, దర్శకుడు



"నీళ్ళు అయిపోయినాయండోయ్" అరిచింది విశ్వధాత్రి. "స్నానం సగంలో వున్నానే ఎట్టా చచ్చేదీ" మరో బాత్రూమ్ లోనించి అరిచాడు విశ్వధాత్రి భర్త భూశయనం.

ఆయన అసలుపేరు కోదండ రామయ్యో కల్యాణరామయ్యో ఆయన మంచం మీద పడుకోడు. నడుంనొప్పి రాకుండా వుండాలని ఫ్లాట్‌గా నేలమీదే పడుకుంటాడు. అందుకే భూశయనం అని ఆయనకి పేరెట్టారు జనాలు.

"ఏవండోయ్... నీళ్ళు" నావంక చూసి ఈవిడ అరిచింది.

"నేనేం చెయ్యనూ? నేనేమన్నా పుళీల్ చెరువునా?"చికాగ్గా అన్నాను.

"స్నానం సగంలో వున్నానండీ... ఏదో ఏర్పాటు చెయ్యండి" కొంత చికాకుతోనూ, మరికొంత జాలిగానూ అరిచాడు భూశయనం. "నాదీ అదే పరిస్థితి" అరిచింది విశ్వధాత్రి.

ఏం చేస్తాం మెట్రో వాటర్ సప్లై వాడికి ఎన్నిసార్లు ఫోన్ కొట్టినా వాళ్ళు తియ్యట్లేదు. పొద్దున్నే ఆఫీసుకి వాళ్ళెందుకొస్తారూ?

చచ్చినట్టు బజారుకెళ్ళి 'సంబందర్ స్ట్రీట్'మూలగా ఎడ్లబండి వాటర్‌ట్యాంక్ వాడి దగ్గరికి పోయి 'బిందె పద్రూపాల్' అన్నాడు వాడు స్టైల్‌గా.

నేను తెలుగువాడ్నని తెలుసు. ఈ దిక్కుమాలిన దేశంలో తెలుగువాడికో నీతి, తమిళ ప్రభువులకో నీతీ.

నా ప్లేస్‌లోనే ఓ అరవ్వాడుంటే వాడికి బిందె అయిదు రూపాయలకే ఇచ్చేవాడు. అదీ అరగంటసేపు వాడికి రీజన్లుచెప్పి. నాకు ఒళ్ళు మండింది.

పొద్దుట్నించీ ఆవిడ వాళ్ళ వాళ్ళ మర్యాదలతో నాకు కాఫీ కూడా ఇవ్వలేదన్న మంట ఇంకోపక్క రగులుతోంది. "మూడ్రూపాల్. ఇల్లైన్న నా ఎన్నఏణ్ణువో ఎనక్కే తెరియాదు" అన్నాను. 'మూడ్రూపాయలు. లేకపోతే నేనేం చేస్తానో నాకే తెలీదు' అని అన్నట్టు నేను అనుకున్నా. నా తమిళ పరిజ్ఞానం అంతంతమాత్రమే.

వాడ్ని నేనూ, నన్ను వాడూ చూసుకుంటూనే వుంటాం. నేను, ఏనాడూ ఇంత కోపంగా ఇంత తీవ్రంగా హెచ్చరిస్తానని వాడు ఊహించను కూడా ఊహించివుండడు.

పైగా నేను మాట్లాడిన విధానం కూడా ముఖ్యమంత్రీ, ఉపముఖ్యమంత్రీ నా అతిదగ్గర చుట్టాలు కాస్కో' అన్నట్టుగా ఉందాయే.

"అంజిరూబా కుడుంగ సార్" అన్నాడు తక్కున బండి దిగి.

"సరే రా" విజయగర్వంతో ముందుకి నడిచా. ఇది మామూలు రోజు కాదు. ఓ తెలుగువాడు ఓ తమిళ వాడి మీద సాధించిన చారిత్రాత్మకవిజయం. ఓ పదిబిందెలు పోయించి "నీళ్ళు అతి జాగ్రత్తగా వాడండి.

మరో రోజుకి ఫుల్లుగా నీళ్లుండవట. రేపు ఈ బండివాడు ఉండడట" అని అందరికీ వినబడేట్టు అరిచా.

వాళ్ళ వాళ్ళందరి టిఫిన్లూ అయ్యాక, "మనకి ఏమీ మిగల్లేదండీ.ఆ అయ్యరు హోటల్‌కి పోయి మనకి టిఫినూ, మధ్యాహ్నం విశ్వధాత్రిగారి చుట్టాలకీ, అలాగే మృగనయనిని చూసుకోవడానికి వచ్చే పెళ్ళివాళ్ళకీ, ఇహ ఇంట్లో వున్న వాళ్ళకీ అందరికీ సరిపోయేట్టు ఓ మూడు కేజీల స్వీట్లూ, ఓ మూడు కేజీల మిక్చరూ, రిబ్బను పకోడా పట్టుకురండి" అన్నది.

నా ఇంట్లో పెళ్ళిచూపులా!

దానికి మగపెళ్ళివారు మాత్రమేగాక మద్రాసులో తగలడ్డ విశ్వధాత్రి చుట్టాలు కూడానా. ఒళ్ళంతా భగభగలాడింది.

"ఓ పావుకిలో తాటిబెల్లం తెస్త తలో ముక్కా, తగలేసి,ఏ దిక్కుమాలిన పిండితోనో 'సవరంప కోడీలు' వండిపెట్టు. పొద్దున్నించీ కాఫీ అయినా అడగని నీకు తగిన శాస్తి ఒక్కటే. ఛీ... నా దారిన నేను పోతున్నా" అని చొక్కా వేసుకుని బయటికి నడిచాను.

అసలు వీళ్ళందరికీ నేనెలా కనపడుతున్నానూ? "ఇదిగో, అరిస్తే పోయేది మీ పరువే" నా వెనకే నడుస్తూ అన్నదావిడ.

"ఆహా! మహా పరువేడ్చింది. వెళ్ళిరుక్కా ఒకడికీ, ఇడియాప్పాలు మీ చెల్లిమొగుడికీ మింగబెట్టేసరికే నా పరువు బజార్నపడింది. ఫో... నా వెనకాల రాకు" స్పీడు పెంచాను.

"మరి మధ్యాహ్న భోజనం?" కోపంగా అంది.

"ఛస్తే రాను. మీరే మెక్కండి" తీవ్రంగా అని గేటు దాటాను.

"**చా**లా తప్పు చేశావోయ్! అటువంటి సిట్యుయేషన్లో ఆవిడ్ని ఒంటరిగా వదిలివస్తే ఎలా సంబాళించగలరూ?" మాతృభూతంగారి భార్య మహిళా అయ్యంగార్ అన్నది.

"అట్లదా సెయ్యవాలి. అసలు మా బాంబు గనక సారు ప్లేస్‌లో వుంటేనా... నిండా తన్నివొచ్చేవాడు" నన్ను సపోర్టు చేస్తూ అన్నాడు మాతృభూతం.

(బాంబు అంటే ఫాదర్)

"మూసుకోండ! బాంబువాట్ట బాంబువాడు" చర్రున లేచింది మహిళా అయ్యంగార్. ఠక్కున నోరు మూశాడు మాతృభూతం. నాకు ఆయన సపోర్టున్నాడు గానీ, నేను వెళ్ళిపోతే ఆయనకి సపోర్టెవరూ!

"ఏమైనా సరేనండి. సాయంత్రం దాకా ఇంటికి పోయేదిలేదు" డిక్లేర్ చేశాను.

"మరి మా ఇంట్లో 'సమయిల్'(వంట" సణిగింది మహిళ.

"హ... హి... మీ ఇంట్లో చప్పిడికూడు నేనెందుకు తింటానూ... ఐ... యిూట్ ద గ్రేట్ శరవణాభవన్" అంటూ కాలరెగరేశాను. "నేను కూడా వస్తున్నా... అమ్మణ్ణే నువ్వు కూడా రా. అందరం అక్కడే భోంచేస్తుము" ఉత్సాహంగా అన్నాడు మాతృభూతం.

ఒక్కరోజు కూడా పువ్వులు కొనకుండా రోజూ తట్టెడు పూలతో పూజ చేసే ఘనుడు మాతృభూతం. తెల్లరితెల్లారి చెట్లు నిద్రపోతూ వుండగానే పువ్వుల్ని తెంపుకువచ్చే మహా చోర్.

ఫ్రీఫుడ్ ఎలా వదుల్తాడూ? మహిళా అయ్యంగార్ మహా పొదుపు. గుళ్ళో ప్రసాదాల్ని మూడుసార్లు అడిగి మరీ వేయించుకుని బ్రేక్ ఫాస్ట్ ఖర్చులు మిగుల్చుకునే మహాభక్తురాలు.

శరవణాభవన్ కోలాహలంగా ఉంది.

"మూడు మద్రాస్‌మీల్సు చెప్పనా?" అడిగాను.

"వేండప్పా... రోజూ తిని బోరుగా వుండాది.

ఇదో తంబీ, అవురికి(నన్ను చూపించి) ఓ మద్రాసు మీల్సు, మా ఇద్దరికీ రెండు ప్లేటు బటర్ నాన్, కేప్సికమ్ మసాలా, రెండు ప్లేట్ వెజ్ ఫ్రైడ్ రైసూ, రెండు కసాటా ఐస్‌క్రీమ్స్,ఆ రెండు ప్లేటు గులాబ్ జాం... అన్నట్టు రెండు ప్లేటు సలాడ్స్ కూడా పట్టుకురా. టిప్పు బాగా ఇస్తును... వేగంగా పట్రా" అన్నాడు.

నా గుండె గుభేల్‌మంది. బయట అయిదు రూపాయలకి దొరికే ఇడ్లీ ఇక్కడ ఇరవై.

ఆ లెక్కన బిల్లెంతవుతుందీ?

"మహిళా, ఏమైనా తెలుగువోళ్ళు నిండా మంచోళ్ళు. మన్ని తీసుకొచ్చి ఎంత మంచి ఫుడ్ ఆర్డరిచ్చినాడో చూడు" మెచ్చుకోలుగా నన్ను చూస్తూ అన్నాడు అయ్యంగార్.

నాకు తెలుసు... పైకి ఎంత వెన్న రాస్తున్నా, లోపల్లోపల నన్ను 'బకరా'ని చేసి వాళ్ళు తృ-ప్తి-గా-నవ్వుకుంటున్నారని.

మీల్సు సగం తిన్నాక కడుపులో నొప్పి.

"ఎన్నాచ్చి?" బటర్ నాన్ తింటూ అన్నాడు మాతృభూతం. "పెయిన్... ఒక్క నిముషం" అంటూ బాత్‌రూమ్‌కి పరిగెత్తా.

"స్వారీరా... నువ్వుంటే ఏదీ సక్రమంగా జరగనివ్వవనీ, నిన్ను ఎలాగొలా బయటికి పంపితే పనులు నిర్విఘ్నంగా జరుగుతాయనీ నేనే మీ ఆవిడకి పురమాయించాను.

అఫ్‌కోర్స్... ఓ రోజు తిండి లేనంతమాత్రాన ఒరిగేది ఆరోగ్యమేకానీ అనర్థం కాదుగా. మొత్తానికి పెళ్ళిచూపులు ఘనంగా జరిగాయి. వచ్చేనెల్లో మద్రాసులోనే పెళ్ళిమరి!" నా భుజం తట్టి ఓదారుస్తూ అన్నాడు జగన్నాథం మావయ్య.

"ఒరే... మీ ఆవిడ్ని మళ్ళీ ఏమీ అనబాక. అయినా మనిషికి ఏం కావాలీ? నలుగురి సంతోషం తప్ప!" అని అన్నాడు. ఒళ్ళు మండదూ?

"భలే పనిచేశారండీ. మాతృభూతాన్నీ, వాళ్ళావిడ్నీ శరవణాభవన్‌లో ఇరికించి వచ్చారుట గదా. బిల్లు కట్టకుండా మీరొచ్చేశారని తెగ ఏడుస్తున్నారు" వీపు తట్టి అన్నది ఈవిడ.

"అన్నట్టు చుట్టాలందరూ మిమ్మల్ని తెగమెచ్చుకున్నారండీ. స్వీట్లూ, హాట్లూ నేనే తెప్పించి మీరు పంపించారని చెప్పా" అని కూడా అన్నది.


హతవిధీ... ఇది విజయమా?? విషాదమా???



ఓ బహుమతి

ఇప్పటిదాకా చేసిన సినిమాల గురించిన పశ్చాత్తాపం లేనేలేదని, చేసిన సినిమాలు అన్నింటిపట్లా సంతోషంగానే ఉన్నానని చెప్తోంది బాలీవుడ్ సుందరి జాక్వెలిన్ ఫెర్నాండెజ్.

"బాలీవుడ్‌లో నా ప్రయాణమే ఓ బహుమతి. నాకెన్నో మంచి అవకాశాలు, పేరు దక్కాయి. ఇదంతా నా అదృష్టం. పరిశ్రమలో గొప్ప వ్యక్తులతో కలసి పనిచేయగలిగాను. నేను ఎంచుకున్న చిత్రాలే నన్నీ దశకు తెచ్చాయి" అంటున్న జాక్వెలిన్‌కు మరోమారు అక్షయ్‌కుమార్‌తో కలసి నటించే అవకాశం దక్కిందట.



ప్రజలలో స్ఫూర్తి పెంచుతూ ఎ.పి. అభివృద్ధివైపు ప్రయాణం చేసింది. -చంద్రబాబునాయుడు, ముఖ్యమంత్రి. ఎ.పి.

ఫర్ U

A leader has a sense of humility



జీర్ణసమస్యలా?

జీవనశైలి, ఆహారవిధానాలు, ఒత్తిడి, అధిక బరువు వంటి అనేకానేక కారణాలవల్ల చాలా మంది గ్యాస్, ఎసిడిటీ సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. వాటిని తగ్గించుకునే మందులు వాడితే కొన్ని సైడ్ ఎఫెక్టులు తప్పవు.

సహజ పద్ధతులను కొన్నింటిని పాటించడం ద్వారా సమస్యనుంచి ఉపశమనం పొందే వీలు వుంటుంది. ఓ కప్పు యాపిల్ ముక్కలపైన టీ స్పూన్ ఆలివ్‌నూనె వేసుకుని, ప్రతిరోజూ తింటుండాలి. దీనివల్ల జీర్ణసమస్యలు తగ్గిపోతాయి.

నీరు ఎక్కువగా తాగుతుండాలి. ఓ గ్లాసు నీటిలో కొంచెం అల్లంవేసి మరిగించి నీరు వేడిగా తాగుతుంటే ఆహారం త్వరితంగా జీర్ణమౌతుంది. కొంచెం వాములో, ఉప్పువేసి నలిపి తింటుంటే జీర్ణసంబంధిత సమస్యలు తగ్గుతాయి. ◆

ఒత్తిడికి చెక్

ఇతరులపట్ల మరీ ముఖ్యంగా అవసరంలో వున్నవారిపట్ల దయ, కరుణ చూపిస్తుంటే కలిగే సంతృప్తి అనంతం. ఇలా దయా గుణం చూపేవారికి జీవితంలో ఒత్తిడి తగ్గుతుందని గుర్తించారు.

సన్నిహితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం, అవసరంలో ఉన్న వారికి తోచిన, చేతనైన సాయం చేయడంవంటి చర్యలవల్లనిరాశా నిస్పృహలు గలవారిలో ఎంతో మెరుగుదల కనిపించిందని వివరించారు. అలా సాయ పడ్డవారిలో ఒత్తిడితగ్గి, దానిస్థానే సంతృప్తి స్థాయిలు పెరిగినట్లు గుర్తించారు. ◆

విడవని దగ్గు

ఈ సీజన్‌లో జలుబు, దగ్గు అనేవి సాధారణ సమస్యలు. దగ్గు మామూలుగా వచ్చిపోతుంటుంది. అయితే, కొన్నాళ్ళపాటు విడవకుండా సాగుతుంటే కారణాన్ని వెతుక్కోవాల్సివుంటుంది. దగ్గు రెండురకాలుగా వుంటుంది.

ఎక్యూట్, క్రానిక్ రకాలు. మొదటిరకం దగ్గు ఒకటి, రెండు వారాల్లో తగ్గిపోతుంది.

సాధారణ జలుబు, నిమోనియా, ఫ్లూ వంటివి ఇందుకు కారణం కావచ్చు.

అంతకంటే ఎక్కువ రోజులు దగ్గు వస్తుంటే ఆస్తమా, ఎలర్జీలు బ్రాంకైటిస్ వంటివి కారణం కావచ్చు. బాత్‌రూమ్, స్ప్రేలు, పర్‌ఫ్యూమ్‌లు కూడా దగ్గుకు దారితీస్తాయి.

వీటివలన గొంతులోపల అదనపు మ్యూకస్ ఉత్పత్తి అయి దగ్గు వస్తుంటుంది.

ఎక్కువ ద్రవపదార్థాలు తాగుతుంటే గొంతులోని మ్యూకస్ పల్చబడుతుంది.

అల్లం, తేనె కలుపుకుని వేడిగా టీ తాగినా ఉపశమనంగా వుంటుంది. తగ్గకుండా ఎక్కువ రోజులు దగ్గు కొనసాగితే కనుక వైద్యసహాయం తప్పనిసరిగా తీసుకోవాలి.

Courtesy : MERI SAHELI



విజయ్ విలాస్ ప్యాలెస్

సముద్రం, నౌకలు ఇష్టపడేవారికి మాండ్వి సరైన ప్రదేశం. షిప్ బిల్డింగ్ యార్డ్‌కు పెట్టింది పేరు. 1574లో కుచ్ పాలకులు ఈ ప్రదేశాన్ని గుర్తించారు. పోర్ట్‌సిటీగా ప్రసిద్ధిగాంచింది.

మాండ్వికి గొప్ప చరిత్ర వుంది. నౌకల యజమానులందరూ కలిసి, సమీపపోర్టులనుంచి ఏ నౌకలుముందు వస్తాయని పందేలు కాసేవారు.

అక్కడి ప్రసిద్ధ ప్రదేశాల్లో 1929లో విజయ్ రాజ్జీ నిర్మించిన విజయ్ విలాస్ ప్యాలెస్ ప్రముఖమైనది. మాండ్వికిగల ప్రాపంచిక అనుబంధాలకు చిహ్నంగా విభిన్న ఆర్కిటెక్చరల్ సమ్మిళితాలతో వుంటుంది. 'లగాన్', 'హమ్‌దిల్ దె చుకె సనమ్' వంటి చిత్రాల్ని ఇక్కడ తీశారు.

Courtesy: DISCOVER INDIA

జరిగిన కథ (12)

కారు యాక్సిడెంట్‌లో చనిపోయాడనుకున్న రాజేష్ వచ్చి కాత్యాయనిని కలుస్తాడు. ఆమె అతడెవరో మోసగాడని భావిస్తుంది.

తను రాజేష్‌నని ఇన్స్పెక్టర్‌సహదేవ్‌తో చెబుతాడు మదన్. మహదేవ్ అతని తమ్ముడు రాజేష్ తీయించుకున్న ఫోటోలు రాజేష్ స్థానంలో మదన్ ఫోటో కనబడేసరికి ఆశ్చర్యపోతుందికాత్యాయని. కాత్యాయని సేఫ్‌లాకర్‌లోనికవర్‌ను దొంగిలించి ఆగంతకునికిఇస్తుంది క్రిస్టీ. క్రిస్టీ ఆమెస్నేహితురాళ్ళిద్దరూ శృంగారంలో వున్నఫోటోల నెగెటివ్‌లను క్రిస్టీకి ఇచ్చివేస్తాడు అతను. నా భర్త మహదేవ్ రాత్రి పావుకోళ్ళు వేసుకుని తిరగడం చూశానని భయంతో చెబుతుంది కాత్యాయని ఇన్స్పెక్టర్‌సహదేవ్‌తో.

మదన్ రాజేష్ కాదని, తన మరిది రాజేష్‌కు కారు రేసుల పిచ్చి వుందని అతనంత ఫాస్ట్‌గా ఎవరూ డ్రైవ్ చేయలేరని, రాజేష్ అంటూ వచ్చిన మదన్‌ని కారు రేస్‌పోటీలో పాల్గొనమని ఛాలెంజ్ చేస్తుంది. మన కంపెనీలో తయారయ్యే పాలపొడి మరింత కావాలని డిస్ట్రిబ్యూటర్ మెహతా కాత్యాయనిని కోరతాడు.

కొంతమంది ఫ్యాక్టరీ యజమానులు సిండికేట్‌గా ఏర్పడి మహదేవ్‌ని తుదముట్టించాలన్న ప్లాన్ ఫలితమే అతనిమరణం. ఇప్పుడు సహదేవ్ ఇన్ఫర్మేషన్‌తీసే ప్రయత్నంలోవిశాఖపట్నం వెళ్తాడు. ఇక చదవండి.

వాయుజుడు



సహదేవ్ బోయ్‌కు పది రూపాయలు టిప్ ఇచ్చాడు. అది తీసుకుని బాయ్ నవ్వుతూ వెళ్ళిపోయాడు. గదిలోకి వచ్చిన తరువాత గది తలుపులు మూసి మంచంమీద కూర్చున్నాడు. షిప్పింగ్ కార్పొరేషన్ మేనేజర్ ఇచ్చిన వివరాలను ముందు పెట్టుకున్నాడు.

ఆ రోజు ఓడలో మహదేవ్‌తో ప్రయాణం చేసిన పాసింజర్స్ లిస్ట్ అది. అందులో ఒక్కో పేరును జాగ్రత్తగాచూస్తూ ముందుకుసాగిపోయాడు. రెండు పేజీలుతిప్పిన తరువాత మూడోపేజీ మొదట్లో ఒకచోట ఆగిపోయాడు.

పైన ఇద్దరు ప్యాసింజర్స్ పేర్లు కనిపించాయి. అందులో మొదటిపేరు రంగరాజు, రెండో పేరు పైడితల్లి. వాళ్ళిద్దరూ మహదేవ్ ప్రయాణం చేసిన రోజున అతనితోపాటు ప్రయాణం చేశారు.

అంతేకాదు వాళ్ళ క్యాబిన్స్ కూడా మహదేవ్ క్యాబిన్ పక్కనే. వాళ్ళిద్దరికీ తప్పకుండా ఆ రోజు ఏం జరిగిందో తెలిసి ఉంటుంది.

అంతకంటే ముందు ఆ రోజు కేసును టేకాఫ్ చేసిన ఇన్స్‌పెక్టర్‌ను కలుసుకోవాలి.

తన దర్యాప్తులో అతను ఏం తెలుసుకున్నాడో తెలుసుకోవాలి. అప్పుడే సహదేవ్ ఒక నిర్ణయానికి రాగలడు. వెంటనే టెలిఫోన్ తీసి తనకు తెలిసిన ఇన్స్‌పెక్టర్‌కు కాల్ చేశాడు.

"నేను సహదేవ్‌ను మాట్లాడుతున్నాను" అన్నాడు సహదేవ్.

"నువ్వా సహదేవ్. చాలా రోజులైంది నీ గొంతు విని. ఏంచేస్తున్నావు. ఎక్కడ ఉన్నావు" ఉత్సాహంగా అడిగాడు అతని స్నేహితుడు.

"ప్రస్తుతం నేను వైజాగ్‌లో ఉన్నాను.ఒక కేసు విషయమై వచ్చాను.నాకో చిన్న సమాచారంకావాలి. అది నువ్వు మాత్రమే ఇవ్వగలవు" అన్నాడు సహదేవ్.

"ఏమిటి?"

"సరిగ్గా సంవత్సరం ముందు మాల్ ద్వీపానికి వెళుతున్న ఓడలోంచి ప్రమాదవశాత్తూ మహదేవ్ అనే వ్యక్తి సముద్రంలోకి జారిపడ్డాడు. ఆ కేసు నీకు గుర్తుందా" అడిగాడు సహదేవ్.

"ఎందుకు గుర్తులేదు. ఆ సంఘటన ఎవరు మాత్రం మరిచిపోగలరు. ఇంతకీ ఆ కేసు విషయంలో నీకేమిటి ఇంట్రెస్ట్. కొంపదీసి ఆ కేసుకాని నువ్వు పరిశోధిస్తున్నావా" నవ్వుతూ అడిగాడు సహదేవ్ స్నేహితుడు.

"సరిగ్గా ఊహించావు. ఇప్పుడు ఆ కేసు నా దగ్గరకు వచ్చింది. ఆ రోజు ఆ కేసును ఇన్వెస్టిగేట్ చేసిన ఇన్స్‌పెక్టర్ గురించి నీకు ఏమైనా తెలుసా"

"తెలుసు. అతను నాకు మంచి స్నేహితుడు. ఇద్దరం తరచూ ఇక్కడ ఉన్న లోకల్‌క్లబ్‌లో కలుసు

చిత్ర వెంకటేష్



కుని పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నాం. అతనిద్వారానే ఆ కేసు గురించి వివరాలు తెలిశాయి"

"గుడ్ ఆ ఇన్స్పెక్టర్ ఎక్కడ ఉన్నాడో చెప్పు.నేను అర్జెంటుగా వెళ్ళి కలుసుకోవాలి" అన్నాడుసహదేవ్.

అయిదు నిమిషాల తరువాత సహదేవ్ స్నేహితుడు ఆ ఇన్స్పెక్టర్ పేరు, ఏ పోలీస్స్టేషన్లో పని చేస్తున్నాడో వివరాలు చెప్పాడు. వాటిని ఒక కాగితం మీద జాగ్రత్తగా నోట్ చేసుకున్నాడు సహదేవ్.

జరిగిన సంఘటన ప్రకారం ఆ రోజు మహదేవ్తో పాటు అతని భార్య కాత్యాయని ఓడలో ప్రయాణం చేశారు. వాళ్ళతోపాటు రంగరాజు, పైడితల్లి అనే వ్యక్తులు కూడా ప్రయాణం చేశారు.

వాళ్ళ క్యాబిన్స్ కూడా మహదేవ్ క్యాబిన్ పక్కన ఉన్నాయి. ఆ రోజు మహదేవ్ ప్రమాదవశాత్తు నీళ్ళలో పడినప్పుడు వాళ్ళిద్దరూ క్యాబిన్లోనే ఉన్నారు. కాత్యాయని అరుపులు విని కంగారుగా పరిగెత్తుకుంటూ వచ్చారు. వాళ్ళు వచ్చిన తరువాత ఓడ సిబ్బంది వచ్చారు. జరిగింది విని వాళ్ళు లైఫ్ బోటు తీసుకుని మహదేవ్ కోసం సముద్రంలోకి వెళ్ళారు.

కాని ఏం లాభంలేకుండాపోయింది. ఎన్ని గంటలు వెతికినా మహదేవ్ ఆచూకీ దొరకలేదు. దాంతోవాళ్ళు నిరాశతో తిరిగివచ్చారు. రెండు రోజుల తరువాత మహదేవ్ నిర్జీవమైన శరీరం సముద్రం ఒడ్డున కనిపించింది.

మొహం గుర్తుపట్టటానికి వీలులేకుండా జలాచరాలు అతని మొహాన్ని ఛిద్రం చేశాయి. శవానికి ఉన్న బట్టలు కొన్ని గుర్తులు చూసి అది మహదేవ్ శవంగా నిర్ధారణచేశారు పోలీసు అధికారులు. కాత్యాయని కూడా తన భర్తను గుర్తుపట్టింది.

ఫార్మాలిటీస్ పూర్తయిన తరువాత శవాన్ని కాత్యాయనికి అప్పగించారు. తన చేతులతో స్వయంగా భర్తకు దహన సంస్కారాలు చేసింది ఆమె. ఈ విషయాలు పోలీస్ఫైల్స్లో ఉన్నాయి. మామూలు వివరాలు తప్ప కేసుకు ఉపయోగపడే చిన్న సమాచారం కూడా ఫైలులో లేదు.


భోజనం చేసిన తరువాత రంగరాజు ఇంటికి బయలుదేరాడు సహదేవ్. ప్యాసింజర్స్ లిస్ట్లో అతని చిరునామా ఉంది. అతను వైజాగ్లోనే ఉంటున్నాడు. సహదేవ్ రంగరాజు ఇంటికి చేరుకునేసరికి అరగంట పట్టింది. ఆటో దిగి ఫేర్ చెల్లించి ఎదురుగా ఉన్న ఇంటివైపు నడిచాడు. ఇల్లు చిన్నదైనా అందంగా ఆకర్షణీయంగా ఉంది. ఇంటిచుట్టూ పూలచెట్లు, అందమైన మొక్కలు దర్శనం ఇస్తున్నాయి.

గేటు తెరుచుకుని లోపలికి వెళ్ళాడు సహదేవ్. తలుపు దగ్గర నిలబడి కాలింగ్ బజర్ నొక్కాడు.

లోపల బెల్ మోగుతున్న చప్పుడు లీలగా వినిపిస్తోంది. నిమిషం తరువాత యాభై సంవత్సరాలున్న వ్యక్తి తలుపు తెరిచాడు. ఏం కావాలి అన్నట్టు సహదేవ్ వైపు ప్రశ్నార్థకంగా చూశాడు.

"మీరేనా రంగరాజు" అడిగాడు సహదేవ్.

"అవును మీరెవరు.మీకేంకావాలి?" అడిగాడు.



"నా పేరు సహదేవ్. భైవరలంక నుంచి వస్తున్నాను. ఒక కేసు విషయంలో మీతో మాట్లాడాలి. దయచేసి నాతో సహకరించండి" అన్నాడు సహదేవ్.

"లోపలికి రండి. కూర్చోండి" అని సోఫా చూపించాడు. అతను కూడా కూర్చున్న తరువాత సహదేవ్ అతనివైపు సాభిప్రాయంగా చూసి అన్నాడు-

"సరిగ్గా సంవత్సరంముందు మీరు ఓడలో మాల్ద్వీపానికి ప్రయాణం చేశారు అవునా?"

"అవును" అన్నాడు రంగరాజు.

"ఆ ఓడలో మీతోపాటు పెద్ద బిజినెస్ మాగ్నెట్ మహదేవ్, అతని భార్య కాత్యాయనికూడా ప్రయాణం చేశారు. మీ క్యాబిన్ కూడా వాళ్ళ క్యాబిన్ పక్కనే ఉంది. ఓడ బయలుదేరిన కొంతసేపైన తరువాత మహదేవ్ ప్రమాదవశాత్తూ డెక్‌మీద నుంచి జారి నీళ్ళలో పడ్డాడు. ఆ సమయంలో ఆయన భార్యతో పాటు మీరు కూడా అక్కడే ఉన్నారు అవునా"

"అవును. అప్పుడే ఇన్స్‌పెక్టర్‌కు నేను చెప్పవలసింది చెప్పాను. ఆ కేసు ఇన్వెస్టిగేట్ చేసిన పోలీస్ ఆఫీసర్‌ను కలుసుకుంటే మీకు అన్ని వివరాలు తెలుస్తాయి"అన్నాడు రంగరాజు కించిత్ విసుగ్గా.

"ఆ రిపోర్ట్స్ అన్నీ నేనుచదివాను.అందులో ముఖ్యమైన విషయాలు ఏంలేవు. పర్సనల్‌గా కలుసుకుంటే ఉపయోగం ఉంటుందని వచ్చాను"

"ఈరోజే నేను చెప్పవలసింది అంతా చెప్పాను. ఇప్పుడు కొత్తగా చెప్పటానికి ఏముంది చెప్పండి. కాని ఒక విషయం మాత్రం స్పష్టంగా చెప్పగలను.

మహదేవ్ అతని భార్యను చూస్తుంటే మేడ్ ఫర్ ఈచ్ అదర్‌లా కనిపించారు. ఇద్దరూ చాలా మంచి వాళ్ళు. సహృదయులు. ఏమాత్రం గర్వం లేకుండా మాతో కలిసిపోయారు"

"మహదేవ్ నీళ్ళలో పడినప్పుడు మీరు ఎక్కడ ఉన్నారు" అడిగాడు సహదేవ్.


"నేను నా క్యాబిన్‌లో కూర్చుని నా భార్యతో మాట్లాడుతున్నాను. ఇంతలో కారిడార్‌లో చాలామంది హడావుడిగా పరిగెత్తుతున్న చప్పుడు వినిపించింది. కంగారుగా క్యాబిన్ తలుపులు తెరుచుకుని నేను బయటకు వచ్చాను. అందరూ డెక్ వైపు పరిగెత్తుతున్నారు. ఏం జరిగిందో తెలుసుకుందామన్న ఆసక్తితో నేను కూడా వాళ్ళతోపాటు వెళ్ళాను.

మేడమ్‌గారు నీళ్ళవైపు చూస్తూ గట్టిగా ఏడుస్తున్నారు. అప్పుడే ఓడ సిబ్బందికూడా వచ్చారు.

వాళ్ళతో ఇంగ్లీష్‌లో ఏదో చెప్పి నీళ్ళవైపు చూపించింది. వాళ్ళు వెంటనే లైఫ్ బోటు తీసుకుని సముద్రంలోకి వెళ్ళారు. నాకేం అర్థంకాలేదు. మేడమ్ దగ్గరకు వెళ్ళి ఏం జరిగిందని అడిగాను.

తన భర్త ప్రమాదవశాత్తు నీళ్ళలో పడిపోయాడని ఏడుస్తూ చెప్పింది. అప్పుడు నాకు అసలు విషయం తెలిసింది. చాలా బాధపడ్డాను.

గంటముందు ఇద్దరినీ చిలకా గోరింకలా చూసిన నాకు అప్పుడు ఒంటరిగా ఏడుస్తూ కనిపించేసరికి తట్టుకోలేకపోయాను. ఆ తరువాత ప్రయాణంచేస్తున్న ఓడ అర్ధాంతరంగా ఆగిపోయింది. మళ్ళీ హార్బర్ వైపు తిరుగు ప్రయాణం అయింది. ఇదీ జరిగింది.



సాంకేతికతకు మంచి, చెడు వుండదు. దానిని మనం ఉపయోగించే తీరులోనే మంచి, చెడూ.

-జగ్గీవాసుదేవ్, ఆధ్యాత్మిక గురు

ఇంతకుముంచి నాకు ఏం తెలియదు" అన్నాడు రంగరాజు భారంగా.

"అందరూ అనుకున్నట్టు ఇది ప్రమాదవశాత్తూ జరగలేదని మా డిపార్ట్‌మెంట్‌కు అనుమానం వేసింది. కాని సరయిన ఆధారాలు లేకపోవటంవల్ల ముందుకు ప్రొసీడ్ కాలేకపోయాం. కాని అనుకోకుండా కాత్యాయని గారు స్వయంగా మా దగ్గరకు వచ్చి ఈ కేసు పరిశోధించమని కోరారు. అందుకే ఇన్వెస్టిగేషన్ మొదలుపెట్టాం" అన్నాడు సహదేవ్.

కరెంటు షాక్ తగిలినట్టు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు రంగరాజు.

"మేడమ్ గారు స్వయంగా కేసు పరిశోధించమని కోరారా" ఆశ్చర్యంగా అడిగాడు రంగరాజు.

"అవును. ఎందుకు అలా అడుగుతున్నారు" అడిగాడు సహదేవ్.

"ఏం లేదు ఊరికే అడిగాను" అన్నాడు రంగరాజు. సహదేవ్‌కు ఎందుకో అతని మాటలు కొంచెం అసహజంగా కనిపించాయి. రంగరాజు పైకి కనిపించేటంత అమాయకుడుకాడని అతనికి తోస్తుంది.

సహదేవ్ తలుచుకుంటే అతన్ని బెదిరించి మాట్లాడించవచ్చు. కాని దానివల్ల ఏమాత్రం లాభంలేదు.

ఒకవేళ రంగరాజుకు ఏం తెలియకపోతే సహదేవ్ చిక్కుల్లోపడతాడు. తన అధికారాన్ని దుర్వినియోగం చేశాడని రంగరాజు అతనిమీద కేసుపెట్టవచ్చు.

"ఇంకా ఏమైనా మీరు చెప్పదలుచుకున్నారా" అడిగాడు లేస్తూ సహదేవ్.

"నాకు తెలిసినంతవరకు అంతా చెప్పాను. ఇక చెప్పాల్సింది ఏంలేదు" అన్నాడు.

"ఇదిగో నా విజిటింగ్ కార్డ్. ఇందులో నా ఫోన్ నెంబర్ ఉంది. మీకు ఏదైనా మరిచిపోయిన విషయం గుర్తుకువస్తే నాకు కాల్ చెయ్యండి. వెంటనే వచ్చి మిమ్మల్ని కలుసుకుంటాను" అని తన విజిటింగ్ కార్డ్‌ను టీపాయ్ మీద పెట్టాడు సహదేవ్.

నిద్రలో ఉన్నవాడిలా కార్డు తీసుకున్నాడు రంగరాజు. అతని మొహంలో పూర్తిగా కళ ఇంకిపోయింది. అతని బుర్ర మసిపోసిన అద్దంలా బ్లాంక్ అయిపోయింది. అతని పరిస్థితిని సహదేవ్ గమనించాడు. కాని ఏం మాట్లాడకుండా అక్కడనుంచి బయట పడ్డాడు. రంగరాజు ఇంటినుంచి బయటకు వచ్చిన సహదేవ్ అటూ ఇటూ చూశాడు.

చుట్టుపక్కల ఒక్క ఆటోకాని టాక్సీ కాని కనిపించలేదు. రంగరాజుతో ఇంటర్వ్యూ అతనికి పెద్దగా లాభం కనిపించలేదు. కాని ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది.రంగరాజుకు ఏదో తెలుసు. కాని అది బయటకు చెప్పటానికి భయపడుతున్నాడు. కారణం ఏమిటో సహదేవ్‌కు బోధపడలేదు.

పది నిమిషాల తరువాత ఖాళీగా వున్న ఒక ఆటో అటువైపు వచ్చింది. అందులో కూర్చుని హోటల్ పేరు చెప్పాడు. రిసెప్షన్ కౌంటర్ దగ్గర

తాళంచెవులు తీసుకుని లిఫ్ట్‌వైపు సాగిపోయాడు. హోటల్ మెయిన్‌గేటు పక్కన ఒక టెలిఫోన్ బూత్ ఉంది.

అందులో ఒకవ్యక్తి సహదేవ్‌ను జాగ్రత్తగా గమనిస్తున్నాడు.

సహదేవ్ హోటల్ లోపలికి వెళ్ళిన వెంటనే ఒక నెంబర్ డయల్ చేశాడు. మెల్లగా గుసగుసగా ఏదో చెప్పాడు.

"నువ్వు ఇక్కడికి రావలసిన పని లేదు. అక్కడేఉండి సహదేవ్‌ను జాగ్రత్తగా ఫాలోఅవుతూ ఉండు.

ఎప్పటికి అప్పుడు నాకు రిపోర్ట్‌చెయ్యి చాలు. నీ ఫీజు రెట్టింపు చేస్తాను" అని అవతలనుంచి వినిపించింది.

"థ్యాంక్స్" అని ఉత్సాహంగా రిసీవర్ క్రెడిల్ చేశాడు అతను.



మదన్ మెట్లమీద నిలబడి సిగరెట్ కాలుస్తున్నాడు. అతను ఎస్టేటుకు వచ్చి దాదాపు వారంరోజులు కావస్తోంది. జూడాకు రిపోర్ట్ పంపించవలసి ఉంది. అందుకే కాల్ చేసి మాట్లాడాడు. తనని హోటల్ ఇంపీరియల్‌లో కలుసుకోమని చెప్పాడు జూడా.

ప్రస్తుతం అక్కడికే బయలుదేరాడు. సిగరెట్ తాగుతూ ఓరకంటితో అటూ ఇటూ చూశాడు. చుట్టుపక్కల ఎవరూ కనిపించలేదు. చుట్టూ నిశ్శబ్దంగాఉంది. కాని ఒక విషయం అతను గమనించలేదు. మేడమీద కిటికీదగ్గర కాత్యాయని నిలబడి మదన్‌ను తీక్షణంగా గమనిస్తోంది.

సాధ్యమైనంత తొందరలో తగినసాక్ష్యాలు సంపాదించి అతని మోసం బయటపెట్టాలి. అందుకే ప్రతిక్షణం అతన్ని గమనిస్తోంది.

పది నిమిషాలకు అతను ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడటం గమనించింది. చాటుగా అతని మాటలు కూడా వింది. అతను ఎవరితో మాట్లాడుతున్నాడో ఆమెకు తెలియదు. కాని తన బాస్‌తో మాట్లాడుతున్నాడని మాత్రం అర్థమైంది. రెండుసార్లు అతను 'యస్ బాస్' అనడం ఆమె వింది.

అందుకే అతను ఎప్పుడు బయలుదేరుతాడా అని కాచుకుంది కాత్యాయని. అయిదు నిమిషాల తరువాత మదన్ కారులో కూర్చుని స్టార్ట్ చేశాడు. ఆ రోజు ట్రాఫిక్ విపరీతంగా ఉంది. మదన్ డ్రైవ్ చేస్తున్న కారు సిగ్నల్ దగ్గర ఆగి ఉంది.

అతనికి నాలుగు కారుల వెనుక తన కారు ఆపింది కాత్యాయని. సిగ్నల్ క్లియర్ అయిన తరువాత మదన్ కారు బయలుదేరింది. కాత్యాయని అతని కారును గమనిస్తూ జాగ్రత్తగా ఫాలో అవుతోంది.

కొంచెంసేపైన తరువాత మదన్ కారు ఇంపీరియల్ హోటల్ ముందు ఆగింది. కారు లాక్ చేసి గబగబ లోపలికి వెళ్ళాడు. కాత్యాయని తన కారుని కొంచెం దూరంలో పార్క్ చేసి లోపలికి వెళ్ళింది. లోపల విపరీతంగా రష్‌గా ఉంది.

కస్టమర్స్‌తో టేబుల్స్ కిటకిటలాడిపోతున్నాయి. లోపలికొచ్చిన కాత్యాయని అటూ ఇటూ చూసింది. మూలగా వున్న టేబుల్ ముందు కూర్చొని ఉన్నాడు మదన్. అతనికి కొంచెందూరంలో కూర్చుంది కాత్యాయని. కాని తలపైకి ఎత్తకుండా కిందికిదించి కూర్చుంది. పదినిమిషాల తరువాత ఒక వ్యక్తి మదన్ టేబుల్ దగ్గరకు వచ్చాడు.

అతను లాంగ్ కోటు టోపీ వేసుకున్నాడు. అతనికి ఒకకాలు కుంటి. మెల్లగా మదన్‌కు ఎదురుగా కూర్చున్నాడు. కాత్యాయని శరీరం ఉద్వేగంతో కంపిస్తోంది. ఓరకంటితో వాళ్ళను గమనిస్తోంది ఆమె.

వాళ్ళిద్దరూ మెల్లగా మాట్లాడుకోవటం మొదలుపెట్టారు. వాళ్ళ మాటలు కొంచెం కూడా కాత్యాయనికి వినిపించటం లేదు. మదన్ ఏదో చెప్తున్నాడు. అతనికి ఎదురుగా ఉన్న వ్యక్తి గంభీరంగా తలాడిస్తున్నాడు.

ఇంతకుముందు ఎప్పుడూ ఆ మనిషిని మదన్‌తో మాట్లాడటం కాత్యాయని చూడలేదు. చూడటానికి అచ్చు మిలట్రీ మనిషిలా ఉన్నాడు.

ఇద్దరూ రహస్యంగా మాట్లాడుకుంటున్నారంటే బహుశా అతను డూప్లికేట్ రాజేష్‌కు బాస్ అయి ఉండాలి.

పది నిమిషాలపాటు ఇద్దరూ రహస్యంగా మాట్లాడుకున్నారు. తరువాత ఆ వ్యక్తి లేచి మదన్ భుజంమీద ఆప్యాయంగా తట్టి కుంటుకుంటూ హోటల్ లోంచి బయటకు వెళ్ళిపోయాడు.

డూప్లికేట్ రాజేష్ కూడా ఆదరబాదరగా టేబుల్‌మీద ఉన్న కూల్‌డ్రింక్‌తాగి లేచాడు. ప్లేటులో యాభై రూపాయలు పడేసి బయలుదేరాడు. అతను సూటిగా ముందుకు చూసి బయటకు వెళ్ళాడు.

ఒక్కసారి తన తల పక్కకు తిప్పి ఉంటే అతనికి తప్పకుండా కాత్యాయని కనిపించేది.

మదన్ వెళ్ళిన వెంటనే లేచింది కాత్యాయని. తల వంచుకుని గబగబ తన కారు దగ్గరకు నడిచింది. కారు స్టార్ట్‌చేసి ముందుకుపోనిచ్చింది. అప్పుడే డూప్లికేట్ రాజేష్ కారు మెయిన్ గేటు దాటుతోంది.

ఉదయం పదిగంటలు కావస్తోంది. మంచులో తడిసిన పువ్వులా ఉంది భైరవలంక. ఇంకా కొద్దిక్షణాల్లో కాత్యాయని పెట్టిన ఛాలెంజ్‌ను డూప్లికేట్ రాజేష్ ఎదురుకాబోతున్నాడు.

రేసుకు కావల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. అప్పుడే పోలీస్ జీపు వచ్చి ఎస్టేటు ముందుఆగింది. అందులోంచి సహదేవ్, అతని సిబ్బంది దిగారు. అందరి దగ్గరా శక్తివంతమైన వాకీటాకీలు ఉన్నాయి. తన గదిలోంచి నింపాదిగా బయటకు వచ్చాడు రాజేష్ వేషంలో ఉన్న మదన్.

> **కిందపడకుండా ముందుకు సాగడంలో గొప్పదనం లేదు. కిందపడిన ప్రతిసారీ లేచి నిలబడి ముందుకు సాగడంలోనే గొప్పతనం ఉంది.**

మరో ఆఫర్

టాలీవుడ్ సంగతి పక్కనపెడితే, బాలీవుడ్‌లో ఆఫర్లపైన ఆఫర్లు వస్తున్నాయట. ఇప్పటికే మూడు క్రేజీ ఆఫర్లు చేతిలోవుండగా, మరో మంచి అవకాశం అందుకున్నదట.

తమిళ, తెలుగుభాషల్లో విజయం సాధించిన 'కాంచన' సినిమాను హిందీలో రీమేక్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

అక్షయ్‌కుమార్ హీరో కాగా, అతని సరసన నటించడానికి కైరా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసిందట.

ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో 2009లో భారత్ ఒంటరి... నేడు ప్రపంచ మద్దతు లభిస్తోంది.

-సుష్మాస్వరాజ్, కేంద్రమంత్రి



సమాజం, దేశం మారాలని కోరుకునేవారంతా ముందుగా చేయాల్సిన పని తమ ఓటు వేయటం.

-విద్యాబాలన్, నటి



బ్లూజీన్స్ దానిమీద తెల్లని టీషర్ట్ వేసుకున్నాడు. ఆ దుస్తుల్లో అచ్చు అతను సినిమా హీరోలా ఉన్నాడు. అతను వచ్చేసరికి కాత్యాయని సహదేవ్ ఏదో మాట్లాడుకుంటూ కనిపించారు. "పోటీకి సిద్ధమేనా" అడిగాడు సహదేవ్ రాజేష్‌ను చూసి.

"నేను సిద్ధమే"అన్నాడు చిరునవ్వుతో రాజేష్.

అతని నవ్వు చూసి చిర్రెత్తుకొచ్చింది కాత్యాయనికి. ఏ ధైర్యంతో అతను నవ్వుతున్నాడో అర్థంకాలేదు. జరగబోతోంది మామూలు కారు రేసు కాదు.

ప్రాణాంతకమైన రేసు. ఏ మాత్రం చిన్న పొరపాటు జరిగినా ఇంతే సంగతులు.

కారు కంట్రోల్ తప్పి పక్కన ఉన్న లోయలోకి పడిపోతుంది. దాంతోపాటు డ్రైవర్ కూడా నామరూపాలు లేకుండా నాశనం అవుతాడు.

అందుకే కారు డ్రైవింగ్‌లో ఎంత నైపుణ్యం ఉన్నా ఘాట్‌రోడ్డులో డ్రైవ్‌చెయ్యటానికి చాలామంది భయపడతారు, జంకుతారు. ఒక్క రాజేష్ మాత్రమే అవలీలగా డ్రైవ్‌చేసి రికార్డ్ నెలకొల్పాడు.

సహదేవ్ తన సిబ్బందికి సైగ చేశారు. ఇద్దరూ సిబ్బంది జీపులో బయలుదేరి స్టార్టింగ్ పాయింట్ వైపు బయలు దేరారు.

వాళ్ళిద్దరి దగ్గర స్టాప్ వాచ్ ఉంది. వాటితో పాటు వాకీటాకీ కూడా ఉంది.

"మిస్టర్ రాజేష్ మీరు కూడా మీ కారు తీసుకుని స్టార్టింగ్ పాయింట్ దగ్గరకు చేరుకోండి"అన్నాడు.

అలాగే అని తలూపి కాత్యాయని వైపు చూసి నవ్వాడు రాజేష్. తరువాత కారులో కూర్చుని స్టార్ట్ చేశాడు. రెండు నిమిషాల తరువాత అతని కారు కంటికి కనిపించకుండా మాయమైపోయింది.

పది గంటలు కావటానికి ఇంకా పదిహేను నిమిషాలు ఉంది. ఇటువైపు నుంచి అటువైపునుంచి ఎవరూ మధ్యలో రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నాడు సహదేవ్. పావుగంట తరువాత స్టార్టింగ్ పాయింట్ దగ్గర నుంచి వాకీటాకీ నుంచి కాల్ వచ్చింది.

"అంతా రెడీగా ఉంది సార్" అన్నాడు సహదేవ్ సిబ్బంది ఒకరు.

అప్పుడే సరిగ్గా పదిగంటలైంది. "వెంటనే బయలుదేరమని చెప్పు" అని ఆదేశించాడు సహదేవ్.

సిబ్బంది దగ్గరనుంచి సిగ్నల్ అందుకోగానే డూప్లికేట్ రాజేష్ తన కారు స్టార్ట్ చేసి ముందుకు పోనిచ్చాడు. ఇక్కడ సహదేవ్ తన స్టాప్‌వాచ్ వైపు చూస్తుంటే కాత్యాయని తన చేతి గడియారంవైపు ఉద్వేగంగా చూస్తోంది.

క్షణాలు నిమిషాలు గడుస్తున్నాయి. కొంచెం సేపయిన తరువాత రాజేష్ డ్రైవ్ చేస్తున్న కారు వేగంగా వచ్చి సహదేవ్ ముందు ఆగింది.

సహదేవ్ ఆత్రంగా తన స్టాప్ వాచ్ వైపు చూశాడు. ఆశ్చర్యంతో అతని కళ్ళు విశాలంగా విచ్చుకున్నాయి. ఇది కలా నిజమా అన్న సందేహంలో పడిపోయాడు.

"ఏం జరిగింది సహదేవ్‌గారు. ఎంతటైం తీసుకున్నాడు" ఉద్వేగంతో కంపించిపోతూ అడిగింది కాత్యాయని. "తొమ్మిది నిమిషాల యాభై సెకండ్లు" మెల్లగా అన్నాడు సహదేవ్.

ఆ మాటలు ఒక మిస్సైల్‌లా కాత్యాయనిని తాకాయి. ఆమెకు ఎందుకో నమ్మకం కలగలేదు. సహదేవ్ దగ్గరఉన్న స్టాప్‌వాచ్‌ను తీసుకుని చూసింది. సహదేవ్ చెప్పింది నిజమే. రాజేష్ నెలకొల్పిన రికార్డ్‌ను డూప్లికేట్ రాజేష్ బద్దలు చేశాడు.

ఒక నిమిషం కంటే ముందుగా గమ్యస్థానం చేరుకుని రికార్డ్ నెలకొల్పాడు. ఒక్కక్షణం అక్కడ ఆగలేదు కాత్యాయని. ఎవరో తరుముతున్నట్టుగా గబగబా లోపలికివెళ్ళింది. పరుగులాంటి నడకతో మెట్లు ఎక్కి తన గదిలోకి వెళ్ళింది. తలుపులు గడియ వేసుకుని కుప్పలా మంచంమీద కూలిపోయింది.

"ఈరోజు అయినా క్రిస్టీ వచ్చిందా" అడిగింది తన స్టాఫ్‌లో ఒకరిని.

"లేదు మేడమ్" అంది ఆ అమ్మాయి.

"వెంటనే ఇంటికి ఫోన్‌చేసి విషయం కనుక్కోండి" అని టేబుల్ మీద ఉన్న ఒక ఫైలును ముందుకు లాక్కుంది. ఒక్క క్షణం కూడా పనిమీద కాన్సన్‌ట్రేషన్ చెయ్యలేకపోయింది. జరిగిన చేదు అనుభవంఆమెను ఇంకా ఇబ్బందిపెడుతోంది.

డూప్లికేట్ రాజేష్ తప్పకుండా రేసు ఓడిపోతాడని ఎంతో నమ్మకంతో ఉంది. ఆ దెబ్బతో వాడి పీడ విరగడ అవుతుందని భావించింది. కాని ఆమె అనుకున్నది ఒకటి. జరిగింది ఇంకొకటి.

వాడు రేసు గెలవటం మాత్రమే కాకుండా ఒక కొత్త రికార్డ్ నెలకొల్పాడు. అసలు రాజేష్‌కంటే ఒక నిమిషం ముందు రేసు పూర్తిచేశాడు.

ఈ పరిణామాన్ని ఎలా అర్థంచేసుకోవాలో కాత్యాయనికి అర్థంకాలేదు. ఉన్న ఒక్క ఆశ అడుగంటిపోవటంతో ఆమెకు పిచ్చి ఎత్తినట్టుగా ఉంది.

ఇప్పుడు ఏరకంగా అతను నిజమైన రాజేష్ కాదని నిరూపించాలో ఆమెకు అర్థంకావటంలేదు.

పుండుమీద కారం జల్లినట్టు క్రిస్టీ రెండు రోజుల నుంచి ఆఫీసుకు రావటంలేదు.

ఇంటికి ఫోన్ చేసినా రెస్పాన్స్ లేదు. ఆమె ఆలోచనలకు బ్రేక్ వేస్తూ టెలిఫోన్ మోగింది.

రిసీవర్ ఎత్తి హలో అంది కాత్యాయని.

ఇంకా ఉంది



మళ్ళీ మలయాళం

మొదట మలయాళ 'ప్రేమమ్'తో తెరపైకి వచ్చిన సాయిపల్లవి మళ్ళీ మూడేళ్ళ తర్వాత మలయాళంలో నటిస్తున్నది.

"నేను సినీ ప్రయాణాన్ని ఎక్కడ ప్రారంభించానో అక్కడికే మళ్ళీ వచ్చాను. మూడేళ్ళ తర్వాత మలయాళంలో సినిమా చేయడం ఎంతో సంతోషంగా వుంది" అని చెప్పింది సాయిపల్లవి.

ఈ సినిమా పేరు 'అథిరన్'. ఏప్రిల్‌లో ఈ సినిమా విడుదల అవుతుంది.

సెల్ : 94921 56064

వారఫలం

మార్చి 28 నుండి ఏప్రిల్ 3, 2019 వరకు

పిడపర్తి వీరేశ్వరశాస్త్రి, పిడపర్తి భాస్కర సుబ్రహ్మణ్యశాస్త్రి



మేషం: అశ్విని, భరణి, కృత్తిక 1వ పా. ఈ వారంలో మీరు చేయు వృత్తి, వ్యాపారాలలో ఎత్తుపల్లాలు చూడవలసిరావచ్చును. భాగస్వామ్యవ్యాపారాలలో భాగస్తులతో సంయమనంతో సాగాలి. విద్యార్థులు వ్యాసంగాలలో పట్టుదలలు చూపుకోవాలి. ఉద్యోగాలలో అధికమైన ఒత్తిడులు, ఊపిరి సలపని పనులు చికాకునిచ్చే సూచనలున్నాయి. ఖర్చులు, ఆదాయం సమానంగా ఉంటాయి. శని, ఆది, సోమ వారాలు అనువైనవి.



వృషభం: కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా. ఈ వారంలో అనవసరమైన ఒత్తిడులు, వివాదాలచే మానసిక ఇబ్బందులను చూడవలసిరావచ్చును. ఖర్చులను నియంత్రించుకుంటూ సాగాలి.మీరు తీసుకొనే నిర్ణయాలకు సుదీర్ఘమైన ఆలోచనలు అవసరం.వృత్తి, వ్యాపారాలలో కర్తవ్యాలలో అంకితమగుచూ సాగాలి.అనారోగ్యం, ఔషధ సేవలు ఉండే సూచనలున్నాయి. విద్యార్థులకు అనుకూల సమయం. ప్రయత్నాలను ముమ్మరం చేయండి. గురు, శుక్ర వారాలలో మెలకువలు అవసరం.



మిథునం: మృగశిర 3, 4పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా. జన్మరాహువు శనికేతువుల సప్తమంలో కలయికలచే నిరాశభావాలు పెరిగే సూచనలున్నాయి. వివాదాలలో తెలివిగా వ్యవహరించుకోవాలి. సమయ దుర్వినియోగాలు ఉండకుండా నిత్యకృత్యములను, కర్తవ్యాలను పాటించాలి.అవసరాలకు తగినట్లు ఆర్థికవ్యవహారాలను చేపట్టుకోవాలి.కుటుంబంలో ఏకవాక్యతలుండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలి.సంతాన వ్యవహారాలపై ప్రత్యేకశ్రద్ధ చూపాలి.శని,ఆదివారాలలో మెలకువలు పాటించుకోవాలి.



కర్కాటకం: పునర్వసు 4వ పా, పుష్యమి, ఆశ్లేష. ఈ వారంలో మీ ప్రయత్నాలను ముమ్మరం చేయగలుగుతారు. ప్రయత్న కార్యములు అనుకూలిస్తాయి. కుటుంబంలో వృత్తిక్షేత్రములలో మీదైన తరహాలో వ్యవహరించగల్గుతారు. ఆదాయ,వ్యయాలు మీకనుకూలంగాఉంటాయి. షార్ట్ జర్నీస్ వంటివి తరచూ ఉంటాయి.మానసికాందోళనలు ఉంటున్నా గంభీరంగా వ్యవహరించుకోండి.విద్యాపరీక్షలు వంటి విషయాలలో తొందరపడకుండా వ్యవహరించుకోండి.మంగళ, బుధ వారాలలో మెలకువలు అవసరం.



సింహం: మఘ, పూర్వఫల్గుని,ఉత్తరఫల్గుని 1వ పా. ఈ వారంలో మిశ్రమంగా ఉంటుంది. కుటుంబంలో ఉత్సాహాలు ఉండి, వృత్తి, ఉద్యోగ,వ్యాపారాలపరంగా కొన్ని ఒత్తిడులను ఎదుర్కోవలసిరావచ్చును.సంతాన అవసరములు తీర్చుటకు అనువైన సమయం. ఆర్థికపరమైన ఒత్తి డిలు కొనసాగుతాయి. ప్రయత్నములకు పట్టుదలలు అవసరం. సేవకాజనంచే ప్రయోజనాలు పొందుతారు. కొన్నిట అసౌకర్యములచే రోజులు సాగించవలసిరావచ్చును. శని, ఆది, సోమ వారములు అనువైనవి.



కన్య: ఉత్తరఫల్గుని 2, 3, 4పా, హస్త, చిత్త 1, 2పా. ఈవారంలో మీ అవసరాలు తీరునట్లుగా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించుకొంటారు. కుటుంబంలో మీ వృత్తి, వ్యాపారాలలో మీదైన తరహాలో వ్యవహరించుకోగలరు.ఆత్మీయులతో సలహాలు, సంప్రదింపులు చేయగల్గుతారు. సమిష్టికృషికి ప్రాధాన్యతనిచ్చి ప్రయోజనాలు పొందుతారు. భాగస్వామ్య వ్యాపారాలు నిర్వహించువారు భాగస్తుల కదలికలపై ప్రత్యేకశ్రద్ధ చూపుకోవాలి. ఈ రాశివారికి ఆది, సోమ బుధ వారములు అనువైనవి.



తుల: చిత్త 3, 4పా, స్వాతి, విశాఖ 1, 2, 3 పా. అష్టమ కుజస్థితి కొనసాగుచుండుటచే అన్నిటా జాగ్రత్తలతో వ్యవహరించుకోవాలి. ఉత్సాహాలు,అనుకూలతలు అంతంతమాత్రంగా ఉంటాయి. ఆత్మీయుల కలయికలున్నా దెప్పిపొడుచుతీరుతో సాగుతాయి. ఆదాయాలు ఖర్చులకు తగినట్లుగా ఉంటాయి. ముఖ్యకార్యములందు జాప్యములేర్పడకుండా వ్యవహరించుకోవాలి.విద్యార్థులకు ఒకింతమంచి ఫలితాలుంటాయి. ఇచ్చిపుచ్చుకోవడాలలో ముందుచూపు అవసరం. గురు, శుక్ర, బుధ వారాలు అనువైనవి.



వృశ్చికం: విశాఖ 4వ పా,అనూరాధ, జ్యేష్ఠ. ఈ వారంలో శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది. పట్టుదలలు చూపుతారు. అనుకొన్నవి ఆలస్యముగానైనా పూర్తిచేసుకోగలరు. ఆదాయాలు, ఖర్చులు పరవాలేనివిగా ఉంటాయి. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో మీ నిర్ణయములు కొన్ని వికటించు సూచనలున్నాయి. మెలకువలు అవసరం.ఇతరులను నమ్మి ఆర్థిక ప్రణాళికలు రూపొందించుకోకండి. శని, ఆది, బుధ వారములు అనువైనవి.



ధనుస్సు: మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పా. చిన్న, చిన్న ఆటంకాలు,అనారోగ్యభావనలు ఉంటున్నా చేపట్టుకొన్నవి పూర్తిచేసుకొంటారు. స్థిరమైన వ్యవహారాలను కొన్నిటిని అనుకూలింపచేసుకుంటారు. తీర్థయాత్రలు, దైవదర్శనాలకు ప్రాధాన్యతనిచ్చే సూచనలున్నాయి. మీ సమీపుల అనుకూలతలను జీర్ణించుకోలేకపోతారు. విద్యార్థులు ముందు జాగ్రత్తలతో వ్యవహరించాలి. గురు, శుక్ర, సోమ వారాలు అనువైనవి.



మకరం: ఉత్తరాషాఢ 2, 3, 4పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2పా. గుర్తింపులు ఊహించుకొన్న వ్యక్తులచే ప్రయోజనాలు పొందుతారు. వాగ్వాదాలకు దిగకండి.వృత్తి, ఉద్యోగాలలో అదనపుబాధ్యతలను స్వీకరించవలసిరావచ్చును.నూతన ఆదాయమార్గాలను అన్వేషించగలరు. కొందరికి రాజకీయఅవకాశాలేర్పడతాయి. విద్యార్థులు ముందుచూపుతో వ్యవహరించుకోవాలి. సంతానంచే శుభవార్తలు వింటారు. ఈ రాశివారికి ముఖ్యమైన పనులు చేపట్టుటకు శని, ఆది, బుధ వారాలు అనువైనవి.



కుంభం: ధనిష్ఠ 3, 4పా, శతతార, పూర్వాభాద్ర 1, 2, 3పా. మనోధైర్యాలు చూపి వ్యవహరించుకుంటే విజయాలున్నాయి. సహకరించేవారిసంఖ్య పెరుగుతుంది. గతంలో రావలసినవి రాబట్టుకోగలరు. ఆర్థికస్థితి మిశ్రమంగా ఉంటుంది. ఆరోగ్యపరంగా మంచి మార్పులు ఏర్పడతాయి. వివాహాది శుభాలు నిశ్చయదిశగా సాగుతాయి. క్రయవిక్రయాలు అనుకొన్నట్లుగా పూర్తిచేసుకోగలరు. గురు, శుక్ర, సోమ వారాలు అనువైనవి.




మీనం: పూర్వాభాద్ర 4వ పా, ఉత్తరాభాద్ర, రేవతి. ఈ వారంలో అవకాశాలను అందిపుచ్చుకోగలరు. మంచి పరిచయాలు ఏర్పడతాయి. అవసరాలకు తగినట్లుగా ఆదాయాలుంటాయి. వృత్తి, ఉపాధులకు చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. కొన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకొని అమలుచేయగల్గుతారు. మీ బాధ్యతలలో కుటుంబవ్యక్తులను భాగస్తులు చేయగల్గుతారు.విద్యార్థులకు అనుకూల సమయం.ఈ రాశివారికి గురు, శుక్ర, శని, ఆది వారములు అనుకూలమైనవి.

పట్టుదల, సహనం, పవిత్రత అనేవి జీవిత ప్రధానసూత్రాలు.

వంగిన మొక్క

గంగుల నరసింహారెడ్డి



"నమస్కారమండీ మేనేజర్ గారూ" అంటూ నా క్యాబిన్ లోపలికి వచ్చిన రాఘవరెడ్డి గారికి ప్రతి నమస్కారం చేస్తూ "రండి, కూర్చోండి" అన్నాను. "మీ క్యాషియర్ సుకుమార్ పద్ధతేం బాగాలేదండీ,అర్జంటుగా డబ్బుకావల్సి వస్తేటైమైపోయింది, ఇవ్వనంటున్నాడు" ఆవేశం, ఆక్రోశాలతోబాటు, అవమానం కూడా కలగలిసిన స్వరంతో ఫిర్యాదు చేశారు రాఘవరెడ్డిగారు.

రాఘవరెడ్డిగారు పొరుగూరి మోతుబరి రైతు. మా బ్యాంకుకు విలువైన కస్టమరు.

పైగా ఆ ఊరిలో మొండిబాకీల వసూళ్ళలో మాకు చాలా సహాయం చేస్తుంటారు. ఎదురుగా ఉన్న గోడ గడియారంవంక చూశాను.

నాలుగు ముప్పై ఐదు దాటుతోంది. సమయం కేవలం అయిదు నిమిషాలలోపే క్యాష్ కౌంటర్ క్లోజ్ కాదని నాకు తెలుసు. డబ్బు పేమెంట్ చేయవచ్చు. కాని క్యాషియర్ సుకుమార్ అలా చేయడు.

సుకుమార్ ఈ మధ్య బ్యాంకు ఉద్యోగంలో చేరిన కొత్త కుర్రాడు. తన డ్యూటీమేరకు గిరిగీసుకొని పనిచేస్తాడు. కస్టమర్లపట్ల సానుకూల దృక్పథం ఉండాలని ఎన్ని సార్లు చెప్పినా వినిపించుకోడు. పైగా మొండిగా వాదిస్తాడు.

ప్రతిరోజూ కస్టమర్లతోనూ, సహోద్యోగుల తోనూ గొడవపడుతూనే ఉంటాడు.

"మా పాలేరు మల్లయ్య కూతురికి సీరియస్‌గా ఉంది. హైదరాబాద్‌కు తీసుకెళ్తున్నాం. డబ్బులు అర్జెంటుగా కావాలి. అయిదు నిమిషాలకే టైమై పోయిందని తలబిరుసుగా మాట్లాడుతున్నాడు.

నేను కంప్లెయింట్ రాసిస్తాను. అతనిమీద గట్టి చర్య తీసుకోండి..." ఆవేశం ఇంకా పెరుగుతూనే ఉంది రాఘవ రెడ్డిగారి స్వరంలో. పైకి నవ్వితే బాగుండదని లోలోపలే నవ్వుకున్నాను నేను.ఎందుకంటే సుకుమార్ జాయినైన ఈ ఎనిమిది నెలల కాలంలో ఓరల్‌గా ఎన్నోసార్లు చెప్పడమే కాకుండా అయిదు సార్లు వార్నింగ్ లెటర్స్ కూడా ఇచ్చాను. ఆ రోజూ, మరుసటి రోజు మాత్రమే కొంత మెరుగ్గా ఉంటాడు. ఆ తరువాత మళ్ళీ కుక్కతోక వంకరే అన్నట్లుగా ప్రవర్తిస్తుంటాడు.

"రెడ్డిగారూ శాంతించండి. నేను మీకు పేమెంట్ ఇప్పిస్తాను. మీ పాలేరు కూతురు అదే పేషెంటు ఇప్పుడు బ్యాంకు బయట మీ కారులో ఉందా?" అని అడిగాను.

"అవునుసార్.కడుపునొప్పితో పాప చాలా యాతనపడుతోంది.అపెండిసైటిసేమో అంటున్నారు"

ఇంటర్‌కంలో అకౌంటెంట్‌ను పిలిచి సుకుమార్‌ని నా దగ్గరికి అర్జంటుగా పంపమని చెప్పాను.

ఓ నిమిషం తరువాత సుకుమార్ నా క్యాబిన్ లోపలికి వచ్చాడు. వచ్చీ రావడంతోనే రాఘవరెడ్డి గార్ని చూసి "పేమెంటు చేయడం వీలుపడదు సర్. క్యాష్..." అంటున్నాడు.


నేను చేయెత్తి మాట్లాడవద్దన్నట్లుగా సూచించి "నీవు వీరికి పేమెంటు ఇవ్వననడానికి కారణాల్ని ఇప్పుడే చెప్పొద్దు. ఈ రెడ్డిగారి వెంబడి బయటకు వెళ్ళి కారులో పరిస్థితి చూసి వచ్చినతరువాత చెప్పు" అని రాఘవరెడ్డిగారివైపుకు తిరిగి-

"దయచేసి మీరు మా సుకుమార్‌కి కారులోని పేషెంటును చూపించి మీకు డబ్బు ఎందుకంత అర్జెంటుగా కావాలో తెలియజేయండి" అన్నాను.

ఇద్దరూ బయటకు వెళ్ళారు.

కారణాలు చెప్పడానికి సుకుమార్ నా దగ్గరికి మళ్ళీ రాలేదు కానీ రాఘవరెడ్డి గారే డబ్బు తీసుకుని నా దగ్గరికి వచ్చి "థ్యాంక్స్ సర్" అన్నాడు.

"కూతురికినయమవుతుందనిమల్లయ్యకి ధైర్యం



ఇష్టాయిష్టాలు

'అర్జున్‌రెడ్డి' ముద్దుపిల్ల షాలినీపాండే తాను మెచ్చే, తనకు నచ్చని విషయాల జాబితా విప్పింది "డైటింగ్ అంటూ నోరు కట్టుకోలేను. సినిమాల్లోకి వచ్చాక శాకాహారిగా మారిపోయా.

వాకింగ్, రన్నింగ్ ఇష్టం. బయటకు వెళ్ళడానికి కుదరకపోతే జిమ్ చేస్తాను. సామాజిక మాధ్యమాల్లో ఫోటోలు, వ్యాఖ్యానాలు పెట్టడం అస్సలు నచ్చదు. పుస్తకాలు చదవడం ఇష్టం. స్నేహితులు తక్కువ మందే. వారితో మాత్రమే బయటకు వెళ్తుంటా" అని చెప్పింది.

చెప్పండి. ఇక తొందరగా బయలుదేరండి'' అన్నాను చిరునవ్వుతో. మల్లయ్య కూడా లోపలికి వచ్చి నాకు నమస్కరించి వెళ్ళాడు.

పదిరోజుల తరువాత సాయంత్రం రాఘవరెడ్డి గారు మళ్ళీ వచ్చారు నా దగ్గరికి. “మీకు చాలాచాలా థ్యాంక్స్ సర్, మల్లయ్య కూతురికి అదేరోజు రాత్రి ఆపరేషన్ చేశారు. పూర్తిగా నయమైంది.

నిన్ననే ఊరికి తీసుకొచ్చాము. మీరు చేసిన సహాయం ఒక ప్రాణాన్ని నిలబెట్టింది సర్'' అన్నాడు కృతజ్ఞతా పూర్వకంగా.


“అలా అంటారేంటండి రెడ్డిగారూ, మీ పెద్ద మనసు ముందు మా సహాయం ఎంతటిది?అయినా మీ డబ్బే మీకు ఇచ్చాంగానీ మా జేబు లోంచి మేం ఇవ్వలేదుగా''

“అయినా సుకుమార్ ఇవ్వనని మొండికేసినా లేట్ పేమెంట్ ఇప్పించారుగా...''

“ఆ రోజు కారులో అమ్మాయి బాధనిచూసి ఇంకేం మాట్లాడకుండా మీకు పేమెంటు చేసిన సుకుమార్‌లో కూడా మానవత్వం ఉన్నట్లేగా.

అందుకే అతనికి కూడా కృతజ్ఞతలు చెప్పి మళ్ళీ నా దగ్గరికి రండి. మీతో కొంచెం పని ఉంది''

నాక్యాబిన్‌లోంచి బయటకువెళ్ళిన రాఘవరెడ్డి గారు అయిదు నిమిషాల తరువాత నవ్వుతూ లోనికి వచ్చారు. “ఏమంటున్నాడు సుకుమార్?'' చిరునవ్వుతో అడిగాను. “నేను థ్యాంక్స్ చెప్పేసరికి సంతోషపడటమే కాకుండా బాగా సిగ్గుపడిపోయాడండి ఆ అబ్బాయి''



“అతనలా సిగ్గుపడతాడని నేనూహించాను''

“చెప్పండి సార్ ఏదో చిన్న పని ఉందన్నారు'' కుర్చీలో కూర్చుంటూ అడిగారు రెడ్డిగారు.

“ఆ రోజు సుకుమార్‌పై కంప్లయింట్ ఇస్తానన్నారుగా. నేను వద్దని చెప్పాను గుర్తుందా''

“అవును సార్''

“కస్టమర్లు ఎవరైనా పని జరగనట్లయితే వెంటనే ఫిర్యాదు చేస్తారు. కాని ఏ ఉద్యోగి అయినా బాగా సర్వీసు చేస్తుంటే అతన్ని మెచ్చుకుంటూ రెండు వాక్యాలు కూడా రాసివ్వరు.

నేను డిక్టేట్ చేస్తాను. మీరు మా సుకు మార్ గురించి రెండు మంచి మాటలు రాసివ్వండి. ఇలా అయినా ఆ అబ్బాయిలో మార్పు వస్తే అందరికీ లాభమే కదా'' అన్నాను.

“తప్పక రాస్తాను సార్ చెప్పండి'' రాఘవరెడ్డి గారు ఉత్సాహంగా పెన్ను బయటకు తీశారు. నేను కాగితం ఇచ్చాను.

రాఘవరెడ్డి గారి ఉత్తరాన్ని రీజనల్ ఆఫీసుకు పంపించి మా రీజనల్ మేనేజర్‌గారితో సుకుమార్ వైఖరి గురించి ఫోన్‌లో వివరించి ఆయన సంతకంతో ఒక అప్రిషియేషన్ లెటర్ ఇవ్వమని కోరాను. అలా చేయడంవల్ల ఆ కుర్రాడిలో కొంత సానుకూల దృక్పథం ఏర్పడుతుందని ఆశిస్తున్నానన్నాను.

వారం రోజుల తరువాత రీజనల్ ఆఫీసునుండి సుకుమార్ పేరున అందంగా ముద్రించబడిన ఒక ప్రశంసాపత్రం వచ్చింది. ఆ సాయంత్రమే స్టాఫ్ మీటింగ్ ఏర్పాటుచేసి అందరి కరతాళధ్వనుల మధ్య సుకుమార్‌కి ఆ ప్రశంసాపత్రాన్ని అందజేశాను.

ఆ సందర్భంగా నేను మాట్లాడిన మాటల్లోని సారాంశం క్లుప్తంగా చెప్పాలంటే...

“మనిషికి ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యానికి ప్రాధాన్యతా క్రమంలో మొదటిస్థానమైతే డబ్బుది నిస్సందేహంగా రెండవ స్థానం. ఆరోగ్యం కొరకు డాక్టర్లు ఎలా ఉన్నారో మనిషికి డబ్బు వ్యవహారాల్ని చూసేందుకు మనం అంటే బ్యాంకర్లం ఉన్నాం.

డాక్టర్ల తరువాత అంతగా ముఖ్యులైనవాళ్ళం మనం. అందుకే మనం మన ఉద్యోగాల్ని కేవలం వ్యక్తిగత బాధ్యతగా కాకుండా సామాజిక బాధ్యతగా చేయాలి. నిర్దిష్ట వ్యాపారవేళలవరకు మనం చేసేపని ఉద్యోగధర్మమైతే ఆ తర్వాత అవకాశం ఉన్నంతవరకు నిజంగా అవసరంఉన్నవారికి సహాయం చేయడం సేవాధర్మమవుతుంది.

అలా సహాయం పొందినవారే మనను గుర్తుంచుకుంటారు. పైగా బ్యాంకుకు విశ్వాస ఖాతాదారులుగా ఎల్లకాలం ఉండిపోతారు.

నా మాటలసారాంశంకన్నా ఆ తర్వాత నాల్గు రోజులకు జరిగిన సంఘటన సుకుమార్‌ని ఎక్కువ ప్రభావితం చేసి ఉంటుందనుకున్నాను.

ఆ రోజు బ్యాంకు వ్యాపార వేళలు ముగిసిన తరువాత చూసుకుంటే సుకుమార్‌కి అయిదువేల రూపాయలు తక్కువ వున్నాయి.

గ్లామర్ డోస్


'గురు' సినిమాతో గుర్తుండిపోయిన రితికా సింగ్ హిట్ కొట్టినా, తర్వాత సినీకెరీర్‌లో ఊపందుకోలేకపోయింది. తొలి సినిమా మూడు భాషల్లో విడుదలై హిట్టయినా ఫలితం సోసో...

రీల్ లైఫ్‌లో రితికకు అంతగా వర్కవుట్ కాలేదు. కారణం ఇదో, మరొకటో తెలియదు కాని, రితిక గ్లామర్‌పాళ్ళు పెంచేసి, స్టిల్స్ వదులుతున్నది.

ఇన్‌స్టాగ్రామ్‌లో రితికాసింగ్ పోస్ట్‌చేసిన ఫోటో చూపరుల్ని చిత్తుచేస్తున్నది.



పంజాబీ ఇష్టం



'కేసరి'లో పంజాబీగా నటిస్తున్న పరిణీతి చోప్రాకు అదెంతో ఆనందాన్ని ఇస్తోందని చెప్తున్నది. ఇంతకుముందు 'నమస్తే ఇంగ్లండ్'లో కూడా ఇదే అవతారంలో కనపడింది.

"నాకు పంజాబీ సంస్కృతి అంటే ఇష్టం. లండన్, కెన్యాలలో పెరిగినప్పటికీ హృదయంలో పంజాబీ భావనే ఉంటుంది.

పంజాబీలో మాట్లాడడం, నటించడం నాకు ఇష్టం. దక్షిణాదిలో సమయపాలన ఎక్కువ. ఇక్కడ సినిమాలు చేయడం నాకు ఇష్టం" అంటున్నది పరిణీతి చోప్రా.

సుకుమార్ కంగారుపడిపోవడమే కాకుండా బాగా భయపడిపోయాడు కూడా. స్టాఫ్ అందరం కలిసి వెతికాం.ఎక్కడా పొరపాటు జరగలేదు.

చివరికి అకౌంటెంటు అంచనా ప్రకారం ఎవరికో అయిదువేలకి బదులు పదివేల ప్యాకెట్ పొరబాటుగా ఇచ్చి ఉంటాడని.

ఆ రకంగా వెతికితే ఆ రోజు అయ్యవారిపల్లి అనే ఊరిలో ఆశన్న అనే కస్టమరుకు అయిదువేల రూపాయల పేమెంటు ఉంది.

"అయ్యవారిపల్లి అంటే మన రాఘవరెడ్డి గారి ఊరే. మన అకౌంటు రికవర్ అవుతుంది. ఇప్పుడే ఫోన్ చేస్తా" అంటూ రాఘవరెడ్డి గారికి ఫోన్ చేశాను. కానీ ఎన్నిసార్లు చేసినా "అవుటాఫ్ కవరేజి ఏరియా" అనే వస్తోంది.

"ఇప్పుడెలా సర్"దీనంగా,బేలగా అన్నాడు సుకుమార్. ఏడుపొక్కటే తక్కువ అన్నట్లుగా ఉంది అతని పరిస్థితి. "పద మనమిద్దరం ఆ ఊరికి వెళ్ళి ఆశన్నను పట్టుకుందాం" అంటూ మోటారు సైకిల్ తీశాను.

అరగంట తరువాత ఆ ఊరికి చేరుకున్నాం. నేరుగా రాఘవరెడ్డి గారి ఇంటికి వెళ్ళాం.

ఇల్లు తాళం వేసి ఉంది. వేరే ఊరెళ్ళారని పక్కింటి వారు చెప్పారు.వాళ్ళకి ఆశన్న విషయం చెప్పి ఇల్లు చూపించమని అడిగాను.

"అబ్బో ఆశన్నగాడా సార్, పెద్ద కేడీగాడు సార్ వాడు. వాడి దగ్గర్నుండి అయిదువేలు కాదు కదా అయిదు రూపాయలు కూడా రావు సార్, మీరు ఆశ వదులుకోండి. అయినా వాడిల్లు చూపిస్తాను పదండి" అంటూ మాతో బయలుదేరాడు అతడు. ఆశన్న ఇంట్లో లేడు.

ఎక్కడికెళ్ళాడో తెలియదన్నారు ఇంట్లోని వారు. నిరాశగా తిరిగి వస్తుండగా మల్లయ్య ఎదురయ్యాడు మాకు. "ఎందుకో వచ్చి అప్పుడే వెళ్ళిపోతున్నారేంటి సార్" అంటూ ఆప్యాయంగా పలకరించాడు.

"మారెడ్డి సాబ్ రెండురోజులకి గాని రాడు సార్" అని కూడా అన్నాడు. మల్లయ్యకి ఆశన్న విషయం చెప్పి అయిదువేల రూపాయలకై వచ్చి తిరిగి వెళ్ళిపోతున్నామన్నాను.

"మీబండి నాకివ్వండి సార్. ఇక్కడే ఐదు నిమిషాలు నిలబడండి, ఆశన్నను పట్టుకొస్తాను" అంటూ మల్లయ్య మా బండి తీసుకుని వెళ్ళాడు. పదిహేను నిమిషాల తరువాత ఆశన్నను వెనక కూర్చోబెట్టుకుని వస్తున్న మల్లయ్యను చూడగానే మాలో ఆశలు చిగురించాయి.

"ఇదిగోండి సార్ మీరిచ్చిన పదివేల రూపాయల్ని చూసుకోకుండానే కర్చీఫ్‌లో కట్టుకుని జేబులో పెట్టుకుని ఊరికివచ్చాడంట ఆశన్న" అంటూ మల్లయ్య వంద రూపాయల ప్యాకెట్‌ను ఇచ్చాడు.

అందులోంచి యాభై లెక్కపెట్టి ఆశన్నకి ఇచ్చి మిగతా యాభైనోట్లు సుకుమార్‌కి అందించాను. "థ్యాంక్స్ మల్లయ్యా... మెనీ మెనీ థ్యాంక్స్ మల్లయ్యా" అంటూ మల్లయ్య చేతుల్ని పట్టుకుని చాలా ఉద్వేగంగా తన కృతజ్ఞతలను తెలియజేసుకున్నాడు సుకుమార్.

"చూశావా సుకుమార్, మల్లయ్యకు నీవు చేసిన చిన్న సహాయం అప్పుడే నీకెంతటి ప్రతిఫలాన్ని ఇచ్చిందో" బ్యాంకుకు తిరిగివస్తుండగా అన్నాను. "అవును, నిజమే సార్" అంటూ నిజాయితీగా ఒప్పుకున్నాడతడు.

నాలుగో శనివారం సెలవు కావడంతో శుక్రవారం సాయంత్రం నేనూ సుకుమార్ హైదరాబాద్‌కు బస్సులో బయలుదేరాం.

మిగతావారు కుటుంబాలతో ఉంటున్నారు కాబట్టి వాళ్ళు రారు. బస్టాండునుండి బయలుదేరిన బస్సు ఊరు దాటగానే ఆగిపోయింది.


కండక్టరు ఒక పాసింజరుతో గొడవపడుతున్నాడు. ఆ పాసింజరు దగ్గర కేవలం రెండువేల రూపాయల నోటు తప్ప అదనపు డబ్బు లేదట. ఆ నోటేమో సగానికిపైగా చిరిగిపోయి ఉంది.

ఆ చిరిగిన నోటును తీసుకోను, దిగిపో అని అంటు న్నాడు కండక్టరు. నాకు అర్జంటు పని ఉంది నేను దిగనని మొండికేస్తున్నాడు పాసింజరు.

ఆ సమస్యని ఎలా పరిష్కరించాలో ఎవరికీ అర్థం కావడం లేదు. నా పక్కనే కూర్చొని ఉన్న సుకుమార్ అప్పుడు సీట్లోంచి లేచి జేబులోంచి కొత్త రెండు వేల రూపాయల నోటు తీశాడు.

"కండక్టరు గారూ ఆ చినిగిన నోటు నాకివ్వండి, ఈ కొత్త నోటు తీసుకొని అతనికి టికెట్టూ మిగతా చిల్లర ఇవ్వండి" అన్నాడు.

ప్రయాణీకులంతా ఆశ్చర్య చకితులయితే నేను అదనంగా ఆనందపరవశుణ్ణి కూడా అయి సంతృప్తిగా, మెచ్చుకోలుగా చూశాను సుకుమార్ వంక! ఇదంతా మీ చలవే అన్నట్లుగా చూశాడు సుకుమార్ నా వంక!




ఇరు రాష్ట్రాలలోనూ ఆంధ్రులమే. అనవసరంగా ప్రజలమధ్య గొడవలుపెట్టకండి అని కె.సి.ఆర్.ని వేడుకుంటున్నా.

-పవన్‌కళ్యాణ్, జనసేన అధినేత



కాంగ్రెస్‌పార్టీ అధికారంలో వుండగా 15 సార్లు సర్జికల్ స్ట్రైక్స్ చేశాం... కాని వాటి గురించి చెప్పుకోలేదు.

-అశోక్ గెహ్లోట్, రాజస్థాన్ సి.ఎమ్.



Courtesy : GRUHASOBHA

ఒక చిన్నమాట

“రేపంటే తగని భయం అన్నా, మనకీ లోకం పన్నిన పద్మవ్యూహం”అని అంటాడు కవి. భయం పలువిధాలు. దానికి పలు కారణాలు.

ఏదో ఒక ఆఘాతం తగులుతుందనే భయంతోనే చాలామంది జీవిస్తుంటారు. వివేకవంతంగా ఆలోచించటానికి, ఆచరించటానికి ఈ భయం పెద్ద అవాంతరమవుతుంది.

“ఒక పిడికెడు మట్టిలో నేను భయాన్ని చూపిస్తా” అని టి.ఎస్.ఎలియెట్ మర్మంగా అంటారు.

“మనం భయపడవలసినదల్లా భయానికే” అని రూజ్‌వెల్ట్ అన్నారు.

నిజానికి సంఘటనకంటె దానిగురించిన ఆలోచనే భయంకరంగా ఉంటుంది. తుపాకీ మోత అంత భయాన్ని సృష్టించదని, అది మోగుతుందని వేచివుండటంలో భయమెక్కువని ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్ అంటారు.అందుకేనేమో ఆయన అటువంటి సస్పెన్స్ చిత్రాలు నిర్మించగలిగారు.

పోగొట్టుకోవటంకంటె పోగొట్టుకొంటామేమో అనే భయం విపరీతంగా వేధిస్తుంది.

ఇప్పుడు ఎన్నికల సమయం. పరీక్షల సమయం. గెలుపు దక్కేనా, విజయం పొందేమా అని ఆందోళన, ఎక్కడ వైఫల్యం ఎదురవుతుందో అనే భయం నిండుకొనివుంటుంది. వైఫల్యం గురించి చింత ఎందుకు? మంచి భవిష్యత్తుకు ఎదురుచూచే యువత నిఘంటువులో వైఫల్యం అనే పదమే ఉండకూడదంటారు.

వైఫల్యం విజయానికి సోపానాలు పేరుస్తుందని వింటుంటాం. శామ్యూల్ బెకెట్‌లాంటి గొప్ప కవులు వైఫల్యంగురించి ఎంతో ప్రోత్సాహకరంగా రాశారు.

ప్రయత్నిస్తూనేవున్నావు
విఫలమవుతూనేవున్నావు
ఫర్వాలేదు
మళ్ళీ ప్రయత్నించు
మళ్ళీ వైఫల్యం పొందు
మరింత మెరుగ్గా వైఫల్యం పొందు

ఎప్పుడూ పోరాడకపోవటంకంటె పోరాడి ఓడిపోవటం మేలని మరికొందరు చెపుతారు. వైఫల్యం వైఫల్యం కాదు, విజయాన్ని పొందలేని మరో మార్గం కనుక్కోవటమనీ అనుకోవాలి.

పోగొట్టుకొంటామేమో అనే భయం ముందుగానే మనల్ని బలహీనపరుస్తుంది. ఆ భయాన్ని మన దరిదాపుల రాకుండా చేయాలంటే అసలు ఏదీ మనది కాదనే దృక్పథాన్ని అలవరచుకోవాలి.

కష్టమే. కాని ఆలోచిస్తే ప్రారంభంలో అది మనది కాదు అనే అవగాహన వస్తుంది. మనదికాని వస్తువు పోగొట్టుకొంటామనే భయం కల్గదు.

నా లక్షరూపాయలు పోతాయేమోననే భయం వెయ్యిరూపాయలు కూడా దగ్గరలేని వ్యక్తికి కలగదుకదా! జీవితంలోనయినా సరే. మనది అనుకొన్నదే కాలక్రమేణా పోతుంది.

అందం కావచ్చు. యౌవనం కావచ్చు. శక్తి కావచ్చు. నైపుణ్యం కావచ్చు. వయస్సు మీదపడేకొద్దీ అవి మాయమవుతాయి.

ఈ పోగొట్టుకోవటానికై దుఃఖించి లాభం లేదు కదా! సహజంగా తీసుకోవలసిందే కదా!శ్రమకోర్చి సంపాదించిన ధనసంపదలైనా, బంధుత్వాలు, మిత్రత్వాలు అయినా మనం పోగొట్టుకోక తప్పదు.

మన ప్రమేయం లేకుండానే అవి చెయ్యి జారిపోతాయి. ఎప్పుడు అని తెలియకపోయినా అవి మన చెంత ఉండవనేది మనకు స్పష్టంగా తెల్సు.

పోగొట్టుకొంటామేమో అనే భయాన్ని దాటటమెలాగ? దానికి లొంగిపోకుండా మనమే జాగ్రత్తలు పాటించాలి? పోగొట్టుకోవటం అన్నా, నష్టమన్నా విముఖత చూపించటం ఆర్థికంగా నిర్ణయాలు తీసుకోవటంలో ప్రముఖంగా ఉంటుందని ఆర్థికవేత్తలు అంటారు. ఎక్కువ లాభం పొందాలనే ఆకాంక్షకంటె నష్టపోకూడదనే కోరిక బలంగా ఉంటుందట.

నష్టాన్ని అరికట్టటమే ప్రథమంగా పెట్టుకొని తీసుకొనే నిర్ణయాలు సరైనవికావు. నిత్యజీవితంలో కూడా ఎన్నో నిర్ణయాలు తీసుకోవలసివస్తుంది.

ఏదైనా ఎంపిక చేసుకొనేటప్పుడు ఏదో పోగొట్టుకొంటామో, నష్టం వాటిల్లుతుందో అనే భయంతో తప్పు నిర్ణయం తీసుకోవటమవుతుంది. ముందుగానే మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. ఏది పోగొట్టుకొంటామని మనం భయపడుతున్నట్టు?

భద్రతా, సౌకర్యమా, నియంత్రణా, ధనమా, స్నేహమా, సంబంధమా మరేదైనానా అని విశ్లేషించుకోవాలి. అవగాహన కలిగినతర్వాత పోగొట్టుకొంటామనే భయం పోయినతరువాత సరయిన నిర్ణయం తీసుకోవటమవుతుంది.

ఏదో పోగొట్టుకొంటామని ఒక నిర్ణయం తీసుకోలేకపోయినట్లయితే, ఆ నిర్ణయం తీసుకోకపోతే పోగొట్టుకొనేదెంతో అంచనా వేసుకోవాలి. జీవితంలో ఏదీ శాశ్వతం కాదని ఎలా గ్రహిస్తామో అదేవిధంగా నష్టపోవటం కూడా శాశ్వతం కాదని గ్రహించాలి.

మరణానికి సంబంధించిన భయంతో వ్యవహరించటం కూడా చాలా క్లిష్టం. ప్రపంచంలో జీవించటానికి మనకు ఎన్నో సంబంధాలు అవసరమవుతాయి.

ప్రాణాధికంగా ప్రేమించేవారిని పోగొట్టుకొంటామనే భయాన్ని జయించటం సామాన్యమైన విషయం కాదు. దేనిగురించి ఆలోచించకూడదనుకుంటామో ఆ ఆలోచనలే మరీమరీ మనల్ని వేధిస్తాయి.

మనల్ని మనం శాంతపరచుకొని దృష్టిని మరోవైపు మళ్ళించటమే మనం చేయగలిగినది.

ఈ ప్రపంచములోకి రాకముందు మనం భయపడి ఉంటామా? “చావంటే భయం లేదుకాని నా చావు వచ్చినప్పుడు నేనక్కడ ఉండకూడదు” అని ప్రపంచ ఖ్యాతి చెందిన హాస్యనటుడు అన్నట్లు మన ఆలోచనలు మళ్ళించాలి.

భయం విషయానికి వస్తే పోరాడ గలిగిన ధైర్యము, పోగొట్టుకొనే ధైర్యమివ్వమని పరమాత్మని ప్రార్థించకతప్పదు.



డాక్టర్ జె.భాగ్యలక్ష్మి
E-mail: jbhagyalakshmi43@yahoo.in



ఏడ్చేస్తే ఆపైన ప్రశాంతత



'ముకుందా', 'ఒక లైలాకోసం' సినిమాల తర్వాత టాలీవుడ్‌వదిలేసి బోలెడన్ని ఆశలతో ఉత్తరాదికి చెక్కేసిన పూజాహెగ్డె. ఒక్క సినిమాతోనే తిరిగి దక్షిణాదికి చేరిపోయింది.

వస్తూనే వరుస సినిమాలతో హోరెత్తిస్తున్నది. 'అరవింద సమేత వీర రాఘవ' తర్వాత అన్నీ మంచిఆఫర్లే. మహేష్‌బాబుతో 'మహర్షి'షూటింగ్‌లో వుంది. ప్రభాస్‌తో మరో చిత్రం చేస్తున్నది. ఆమెతో ఇంటర్వ్యూ :

కెరీర్‌లో ఇంతగా బిజీకాగలనని అనుకున్నారా?

ఇలా బిజీగా వుండడాన్ని నేను చాలా ఇష్టపడతాను. నా పనిని నేను బాగా ఎంజాయ్ చేస్తాను కాబట్టి నాకు కష్టంగా అనిపించదు.

అయినా నేను ఏదో ఒకటి, రెండు సినిమాలు చేసేసి వెళ్ళిపోదామని పరిశ్రమలోకి రాలేదు. బిజీ కావాలనే కోరుకున్నాను. అదే జరిగింది.

ఈ అయిదు సంవత్సరాలలో మీ సినిమాలసంఖ్య అంతగా పెరగక పోవడానికి కారణం ఏమిటంటారు?

నేను చేసిన 'మొహంజదారో' సినిమానే అందుకు కారణం. ఆదిలోనే బాలీవుడ్‌లో భారీ అవకాశం అన్న కారణంతో వాళ్ళకు రెండేళ్ళపాటు కాల్షీట్లు ఇచ్చాను. కెరీర్ ఆరంభంలో అంత సమయం అంటే ఎంత కీలకమో అప్పట్లో నాకు తెలియదు. మొదట్లో నేను చేసిన చిత్రాలు సత్ఫలితాలు ఇవ్వకపోవడంతో జాగ్రత్తగా ఎంచుకోవాలనుకున్నాను.

పరిశ్రమలోకి వచ్చాక ఇబ్బందులు ఏవైనా ఉన్నాయా?

వ్యక్తిగత స్వేచ్ఛ కోల్పోయాను కదా (నవ్వేస్తూ) ఇంతకుముందు మాదిరి స్నేహితులతో స్వేచ్ఛగా సినిమాలు, షికార్లు, పార్టీలకు తిరగలేక పోతున్నాను. అంతేతప్ప ఇతరత్రా ఇబ్బందులేవీ లేవు.

ఐటమ్ సాంగ్ ఎందుకు చేశారు?

'రంగస్థలం' చిత్రంలో నేను చేసిన పాటకు చాలా ప్రాముఖ్యం ఉంది. ఇప్పటిదాకా నా కెరీర్‌లోనే ఉత్తమ

పాటగా గుర్తింపు పొందింది. మళ్ళీ అటువంటి పాట అవకాశం వస్తుందనుకోను. ఒకవేళ వచ్చినా ఇప్పటి నా బిజీ షెడ్యూల్ నడుమ ప్రత్యేక గీతాలు చెయ్యలేను.

దక్షిణాది,ఉత్తరాదిల నడుమ ఎలా బ్యాలెన్స్‌చేస్తున్నారు?

ఏడాదిగా బాలీవుడ్, టాలీవుడ్‌ల నడుమ షటిల్ కొట్టడంతో సరిపోయింది. ఒక సినిమాకు షూటింగ్ చేసి, రాత్రులలో ప్రయాణించి వేరే సినిమాకు షూటింగ్‌కు వెళ్ళిన సందర్భాలున్నాయి. ఇప్పుడైతే బాలీవుడ్‌లో ఒక్క సినిమానే చేస్తున్నాను. ఆఫర్లు వచ్చాయి కాని, డేట్లు కుదరక ఒప్పుకోలేదు. ఈ ఏడాది తర్వాత చెయ్యగలనేమో.

మీ సినిమాలు విజయం సాధించలేనప్పుడు... ?

సినిమా వైఫల్యం చెందితే ఎవరైనా బాధపడతారు కదా. నేనూ అంతే. ఓ పావుగంట ఒంటరిగా కూర్చుని ఏడ్చేస్తే, మనస్సు కొంత కుదుటపడుతుంది. ప్రశాంతంగా అనిపిస్తుంది. మొదట్లోమాత్రం గంటల తరబడి కూర్చుని బాధపడేదాన్ని.

ఆ ప్రభావం కొన్నాళ్ళపాటు అలాగే వుండిపోయేది. ఇప్పుడిలా మనసారా ఏడవడం మొదలుపెట్టాక రోజుల తరబడి బాధ పడిన సందర్భాలు లేవులెండి.

హీరోయిన్ల పారితోషికం గురించి మీరు గట్టిగా అడుగుతున్నారేమో?

ప్రశ్నించడంలో తప్పులేదుగా. ఇప్పటిదాకా హీరోల పారితోషికాలే ఎక్కువ. హీరోయిన్‌కు సినిమాలో ఎంత ప్రాధాన్యం ఉన్నప్పటికీ పారితోషికం మాత్రం వారికంటే తక్కువే. లేడీ ఓరియంటెడ్ చిత్రాల పరిస్థితీ అంతే.

హిందీలో 'రాజి' వంటి చిత్రాలు వందకోట్లకు పైగా వసూలు చేస్తే, తర్వాతి సినిమాకు హీరోల పారితోషికం భారీగా వుంటుంది. మా విషయంలో అలా జరగదు. ఆ విషయాన్నే నేను ప్రశ్నించాను- అంతే.

ఖాళీ సమయాల్లో ఏంచేస్తారు?

సరదాగా డ్యాన్స్ చేస్తా. పాటలు పాడ్తా. పుస్తకాలు చదువుకుంటా. అలాగే టీవీలో ఇంగ్లీష్ సినిమాలు చూస్తా.

పార్టీలూ, షాపింగ్‌లూ?

షాపింగ్‌లు అంతగా ఇష్టం వుండవు. పార్టీలకు కూడా దూరంగానే వుంటుంటా. మరీ తప్పదనుకుంటేనే వెళ్తాను అంటూ ముగించింది పూజా హెగ్డే.

అయినపూరి సుజాత









సీరియల్

రెండు అబద్ధాలు!

జరిగిన కథ

ఏ కళ్యాణమండపంలో కార్తిక్, శ్రావణిల వివాహం జరపాలనే విషయంలో శ్రీనివాసరావుగారికి, కార్తిక్ తండ్రికి అభిప్రాయభేదాలు వస్తాయి. శ్రీనివాసరావుగారింటికి శుభలేఖ ఇద్దామని కార్తిక్, అతని తల్లీ తండ్రీ వెళ్ళేసరికి తమ సంబంధము గురించి వాళ్ళు విమర్శించుకోవడం విని కార్తిక్ తల్లిదండ్రులకి కోపం వస్తుంది.

కాఫీ డేలో కలసిన శ్రావణి, పిచ్చయ్యశాస్త్రి మన జాతకాలు కలవలేదు అన్న విషయాన్ని మా నాన్నకు చెప్పేశాడని చెబుతుంది. తలపట్టుకుంటాడు కార్తిక్.

ఆ విషయమై శ్రీనివాసరావు గారు, సుభద్రమ్మ వచ్చి కార్తిక్ తల్లిదండ్రులతో ఘర్షణపడతారు. శాంతి తన అక్క అని, వేరే కులం వ్యక్తి అయిన నవీన్‌ని ప్రేమించి పెళ్ళిచేసుకున్నందుకు ఆమెను ఇంటికి రానీయడని కార్తిక్‌కి చెబుతుంది శ్రావణి.

ఇప్పుడు జాతకాలు మార్చేసినందుకు వీరిద్దరూ విడిపోయే పరిస్థితి వచ్చింది.కస్టమర్లు తమ బ్యాంక్‌లో డబ్బు డ్రాచేయకపోయినా లక్షల్లో డబ్బు డ్రా అయిపోతోందని ఫోన్ వచ్చేసరికి బ్యాంక్‌కెళ్తాడు కార్తిక్. తమ సర్వర్‌ని ఎవరో హ్యాక్‌చేశారని అర్జున్ కార్తిక్‌తో చెబుతాడు. దీనికంతటికీ కారకుడైన నవీన్ ఫోన్ చేస్తాడు కార్తిక్‌కి. ఇక చదవండి.

అకునూరి మురళీకృష్ణ

"మరెందుకు?" విసుగ్గా అన్నాను.

"నీ ఫియాన్సీకి చెప్పి ఆమె అక్కచేత నామీద ఇచ్చిన పోలీసు కంప్లయింట్ వెనక్కి తీసుకోమను! శాంతి చేత నేను ఎవరితో తిరిగినా తనకి అభ్యంతరం లేదని రాసి ఇమ్మను" అన్నాడు నవీన్.

'శ్రావణి ఇప్పుడు నా ఫియాన్సీ కాదు' అని అతడికి చెబుదామనుకున్నాను కానీ ఆ ఇన్ఫర్మేషన్ అంతా అతడికి అనవసరం అనిపించింది.

"అవన్నీ మనం తరువాత మాట్లాడుకుందాం. ముందు నువ్వు ఇదంతా ఆపు. అసలు ఎక్కడున్నావు నువ్వు?" అన్నాను.

"నేనెక్కడున్నానో నువ్వు కాదు, ఆ బ్రహ్మదేవుడు కూడా కనిపెట్టలేడు. నామీదున్న కంప్లయింట్ వెనక్కి తీసుకున్నాకే ఈ గేమ్ ఆగేది!" అని ఫోన్ పెట్టేశాడు నవీన్.

నేను రెండు చేతులూ జుట్టులోకి పోనిస్తూ తల పట్టుకుని అలాగే కూర్చుండిపోయాను.

"ఏమయింది?" అన్నాడు అర్జున్ నా దగ్గరకి వచ్చి.

నేను జరిగిందంతా అతడికి చెప్పి అన్నాను. "ఈ విషయం సౌరభ్‌కి తెలిసిందంటే నన్ను చంపేస్తాడు"



నచ్చిన కథకోసం

కథల ఎంపికలో రష్మికమండన్న ఆచితూచి వ్యవహరిస్తున్నది.

అదే విషయాన్ని ఆమెను అడిగితే, నవ్వులజల్లు కురిపించింది.

"ఓ కథ విన్నప్పుడు దానిపైన ఒక నమ్మకం కుదురుతుంది. అటువంటి నమ్మకమే నా బలం. ఏ సినిమాకైనా ఒకే రకంగా కష్టపడతాం. మనస్సుకు నచ్చిన, నమ్మకం కుదిరిన కథకోసం ఆ కష్టంపడితే బావుంటుందని నేనెప్పుడూ అనుకుంటా. అందుకే, కథ నచ్చకపోతే మొహమాటం లేకుండా చెప్పేస్తుంటా అని తెలిపింది.

"ఏం చేద్దాం?" అన్నాడు అర్జున్ కూడా ఆందోళనగా.

"అదృష్టం ఏంటంటే డబ్బు ఎక్కడికీ బయటకి పోవడంలేదు" అన్నాను. అంతలోనే నాకొక ఆలోచనవచ్చింది.

"ఒకలా చెయ్యచ్చు. అతడుచేస్తున్న ఈ ట్రాన్సాక్షన్స్ అన్నీ మనం రివర్స్ చేస్తే?" అన్నాను.కానీ వెంటనే నా ఆలోచన ఎంతర్థంలేనిదో నాకే తెలిసింది.

"రోజుకి ఆన్‌లైన్‌లో కొన్ని వేల ట్రాన్సాక్షన్స్ జరుగుతూ ఉంటాయి. వాటిల్లో ఏవి జెన్యూన్ ట్రాన్సాక్షన్లో, ఏవి నవీన్ చేస్తున్నాడో మనకెలా తెలుస్తుంది? ఎన్నింటినని రివర్స్ చేస్తూ కూర్చుంటాం? అతడుచేస్తున్నది ఫ్రాడ్ కాకపోవచ్చు కానీ అకౌంట్‌లో డబ్బు పడితే అందరూ చూస్తూవూరుకోరు!

బ్యాంక్‌కి కూడా చెప్పకుండా వెంటనే ట్రాన్స్‌ఫర్ చెయ్యడమో, డ్రా చెయ్యడమో చేస్తే తరువాత ఒరిజినల్ కస్టమర్‌కి మనమే సమాధానము చెప్పుకోవాలి" అన్నాడు అర్జున్.

నేను వెంటనే ఇందాక నాకు వచ్చిన నెంబర్‌కి కాల్ చేశాను. స్విచ్డ్ ఆఫ్ అని వస్తోంది. ఏం చెయ్యడం? అసలు నవీన్ ఎక్కడున్నాడు? ఎక్కడినుంచి ఇదంతా చేస్తున్నాడు? శాంతి నెంబర్‌కి కాల్ చేశాను. "కార్తీక్! నేను విన్నది నిజమేనా?" ఫోన్ ఎత్తగానే అంది శాంతి.

"ఏం విన్నావు...?" ఆశ్చర్యంగా అడిగాను.

"మీ పెళ్ళి క్యాన్సిల్ అయిందటగా? శ్రావణి చెప్పింది. అయామ్ వెరీ సారీ కార్తీక్... ఇట్స్ ఎ షాకింగ్ న్యూస్ ఫర్ మీ. అసలెందుకిలా జరిగింది?"

నేను విసుగ్గా తలాడించాను "ఆ విషయం తర్వాత మాట్లాడుకుందాం. ముందు నాకొక సంగతి చెప్పు? నవీన్ ఇంట్లో ఉన్నాడా?" అన్నాను.

"లేదు! దేనికి?"

జరిగిన విషయం బ్రీఫ్‌గా ఆమెకి చెప్పాను. "నవీన్ ఫోన్లో నాకు దొరకడం లేదు. అసలతను ఎక్కడ వున్నాడు? అతణ్ణి ఎలాగయినా పట్టుకుని దీన్ని ఆపాలి. లేకపోతే చాలా పెద్ద ప్రమాదం జరుగుతుంది" అన్నాను.

"అయ్యో కార్తీక్! ఇదంతా నావల్లే కదా? అయామ్ వెరీసారీ" అంది శాంతి. పరిస్థితులెలా వున్నా తమ మనసులో

ఏమనుకుంటున్నారో ఎదుటివాళ్ళకి చెప్పెయ్యకపోతే తోచదా ఈ ఆడవాళ్ళకి? అనుకున్నాను.

"శాంతీ... నువ్వు నాకు తర్వాత తీరికగా సారీ చెబుదువుగాని. ముందర నవీన్ ఎక్కడ ఉన్నాడో చెప్పు?" అన్నాను అసహనంగా.

"నాకూ తెలియదు కార్తీక్. రెండు రోజులైంది ఇంటికి వచ్చి" అంది శాంతి.

"ఫోన్ కూడా చెయ్యలేదా?"

"నిన్న రాత్రి నుంచీ ఫోన్ కూడా చెయ్యలేదు. ఇది నాకు మామూలే" అంది బాధగా.

ఆ పరిస్థితుల్లో నాకు నిమిషానికొకలా మారుతున్న శాంతి ఎమోషన్స్‌ని భరించడం కష్టంగా ఉంది.

"నువ్వొక పని చెయ్యి. అతడి నెంబర్‌కి ఒకసారి కాల్ చేసి ఏమీ తెలియనట్టుగా అతడెక్కడ ఉన్నాడో కనుక్కో. నేను నీకు రెండు నిమిషాల తరువాత ఫోన్ చేస్తాను" అని ఫోన్ పెట్టేశాను.

నేను ఫోన్‌పెట్టేస్తుంటే ఆశా వచ్చింది నా దగ్గరికి- "సౌరభ్ చెమట్లు పట్టి కుర్చీలోనే కూలబడిపోయారు. నాకేదో భయంగా ఉంది" అంది.


కూడా చెప్పి అక్కడ పనిచేసే మా కస్టమర్ అయిన ఒక డాక్టర్‌కి కాల్ చేసి పరిస్థితి వివరించాడు.


"కార్తీక్ ఏంటి ఆలోచిస్తున్నావ్..?" కళ్ళు మూసుకున్న నేను అర్జున్ భుజాన్ని పట్టుకుని కుదపడంతో శ్రావణితాలూకు ఆలోచనల్లోంచి బయటకు వచ్చాను.

"మనం ఏదో ఒకటి త్వరగా నిర్ణయించుకోవాలి. ఇలాంటి విషయాల్లో సెంటిమెంటల్‌గా ఉండకూడదు. బీ ప్రాక్టికల్! ఇప్పటికే అతడెక్కడ ఉన్నాడో మనకి తెలియడం లేదు. అతడి దగ్గరనుంచి మళ్ళీ ఫోన్ వచ్చేసరికైనా మనం కంప్లయింట్ విత్‌డ్రా చేసుకుంటే అప్పుడు అతడికి ఆ విషయం చెప్పి ఇదంతా ఆపించవచ్చు" అన్నాడు అర్జున్.

అది మొండితనమో, గుడ్డినమ్మకమో లేక శ్రావణిమీదున్న ప్రేమో తెలియదుకానీ నాకెందుకో ఆ విషయంలో వెనక్కి తగ్గాలనిపించ లేదు. "అర్జున్, రేపు ఉదయంవరకూ నాకు టైమ్ ఇవ్వు. నేను దీన్ని సాల్వ్ చెయ్యలేకపోతే అలాగే కంప్లయింట్ విత్‌డ్రా చేసేసుకుందాం" అన్నాను.

అర్జున్ మొదటిసారిగా జీవితంలో నన్నొక హీరోని చూసినట్టు చూశాడు!





నేనూ, అర్జున్ గబగబా సౌరభ్ కేబిన్‌లోకి పరిగెట్టాం. అతడు రెగ్యులర్‌గా కాల్చే సిగరెట్లవల్లో లేక అప్పుడు తగిలిన షాక్‌వల్లో తెలియదుకానీ సౌరభ్ పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని అర్థమయింది మాకు.

"కిరణ్, నువ్వూ ఇంకో ఆఫీసరూ నీ కారులో సౌరభ్‌ని హాస్పిటల్‌కి తీసుకు వెళ్ళండి. ఇక్కడి విషయాలు మేం చూసుకుంటాం" అన్నాడు అర్జున్.

అతణ్ణి ఏ హాస్పిటల్‌కి తీసుకువెళ్ళాలో

ఈలోగా శాంతి నుంచి నాకు కాల్ వచ్చింది. "నవీన్ సెల్ స్విచ్ఛాఫ్డ్ అని మెసేజ్ వస్తోంది" అంది ఆందోళనగా.

"నవీన్ లవర్ ప్రియాంక ఇల్లు ఎక్కడో నీకు తెలుసా?" అన్నాను. ఆమె బాధపడుతుందని తెలిసినా, అడగక తప్పలేదు నాకు.

"ఆమె ఉండేది అమీర్‌పేటలో" అంటూ శాంతి ఆమె అడ్రస్ చెప్పింది. నేను అర్జున్‌కి చెప్పి అడ్రస్ కాగితంమీద నోట్ చేసుకోమన్నాను.

అర్జున్ గబగబా స్టాఫ్ అందరికీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాడు. సెక్యూరిటీ ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం బ్యాంకు క్లోజ్ చెయ్యమనీ, ఒకరిద్దరు స్టాఫ్‌ని మాత్రం మాదాపూర్లో ఉన్న సెంట్రల్ సర్వర్ ఆఫీసుకి వెళ్ళి రిపోర్టులు తీసుకుని చెక్ చేస్తూ ఉండమని చెప్పాడు.

"నా ఉద్దేశ్యం ప్రకారం నవీన్ తన లవర్ ప్రియాంక ఇంట్లోనే ఉండివుంటాడు. అక్కడనుంచే ఈ పని

చేస్తూవుంటాడు పంజాగుట్ట వెళదాం పద!" అన్నాను.

"అతడు అంత సులువుగా మనకి దొరుకుతాడంటావా...?" అన్నాడు అర్జున్. "చూద్దాం. సైబర్ పోలీస్ స్టేషన్ ఎస్సైకి కూడా విషయం చెబుదాం"

అర్జున్ డ్రైవ్ చేస్తుంటే నేను సైబర్ పోలీస్‌స్టేషన్‌కి ఫోన్‌చేసి ఎస్సైకి జరిగిన విషయం చెప్పాను. మేం నవీన్‌ని వెతికే పనిలో ఉన్నామని కూడా చెప్పాను.

ఆ ఎస్సై రవికుమార్ బాగా రియాక్టయ్యాడు నేను చేసిన కంప్లయింట్‌కి. నా ఫోన్ నెంబర్ అడిగి దాన్ని అబ్జర్వేషన్లో ఉంచమని తన స్టాఫ్‌కిచెప్పాడు. నవీన్ నాకు మళ్ళీ ఫోన్‌చేస్తే అతడి కాల్ ఎక్కడినుంచి వస్తుందో ఆ లొకేషన్ని ట్రేస్ చెయ్యడానికి. ఆ విషయం నాకు చెప్పి "ఆ అమ్మాయి ఇల్లెక్కడ?" అని అడిగాడు.

నేను శాంతి చెప్పిన అడ్రస్ అతడికి చెప్పాను. "మీరక్కడికి వెళ్ళండి. నేనుకూడా వస్తాను" అన్నాడతడు.

నేను అతడికి థ్యాంక్స్ చెప్పి ఫోన్ పెట్టేశాను. అన్నట్టుగానే మేం ప్రియాంక ఇంటి దగ్గరికి వెళ్ళేసరికి ఎస్సై రవికుమార్ అక్కడ ఉన్నాడు.

ఆమె ఉంటున్న అపార్టుమెంటు దగ్గరకు వెళ్ళి కాలింగ్‌బెల్ కొట్టాం. ఎక్కువగా ఎదురుచూడకుండానే తలుపు తెరిచింది ప్రియాంక.

ఎదురుగా ఉన్న నన్నూ, అర్జున్‌ని మా కూడా ఉన్న ఎస్సై రవికుమార్‌ని చూసిఒక్కక్షణంఏమీ అర్థంకానిదానిలా అలా నిలబడిపోయింది ఆమె.

"మీరు?" అంటూ ఆశ్చర్యంగా అని "ఎవరు కావాలి మీకు?" అంది.

"ప్రియాంక అంటే మీరేనా...?" అన్నాడు రవికుమార్.

"అవును" అందామె.

"మీతో కొంచెం మాట్లాడాలి. లోపలకి రావచ్చా?" అన్నాడు ఎస్సై.

ఆమె గుమ్మంలోంచి అడ్డు తప్పుకుని మమ్మల్ని లోపలికి రమ్మంది.

మేము వెళ్ళి హాల్లో సోఫాల్లో కూర్చున్నాం. "నవీన్ మీకు ఎన్నిరోజులుగా తెలుసు?" అడిగాడు రవికుమార్.

"ఏ నవీన్?" అంది ప్రియాంక.

"అంత డ్రామా వద్దు. మేము ఏ నవీన్ గురించి అడుగుతున్నామో నీకు తెలుసు" సీరియస్‌గా అన్నాడు రవికుమార్.ఈసారి ప్రియాంక ఏమాత్రం కూడా తడబడలేదు.

నన్ను చూస్తూ "మీరు ఎన్.డి.సి. బ్యాంక్ స్టాఫ్ కదూ? శాంతి చెల్లెలు శ్రావణికి కాబోయే భర్త?" అంది.

శ్రావణి పేరు వినగానే నా మనసు మళ్ళీ బాధగా మూలిగింది.

ఔనూ కాదూ అన్నదానికి మధ్యగా తలూపాను. ఆమె ఏదో అర్థమయినట్టుగా తలూపి అంది-

"మీరు చెబుతున్న నవీన్ మా కంపెనీకి డేటా సెక్యూరిటీ కన్సల్టెంట్‌గా వచ్చేవాడు. ఏడాదిగా పరిచయం అతడు నాకు.

పొత్తులు ఎలా కుదుర్చుకోవాలో, కూటమిని ఎలా నడపాలో బి.జె.పి.ని చూసి కాంగ్రెస్ నేర్చుకోవాలి.
-అఖిలేష్ యాదవ్, ఎస్.పి.నేత



మీరు నా మీద, నవీన్ మీదా పోలీస్ స్టేషన్లో కంప్లయింట్ ఇచ్చారని నాకు నవీన్ చెప్పాడు. అసలు మా మధ్యన మీరనుకుంటున్నలాంటి సంబంధమేమీ లేదు, అదంతా అతడి భార్య శాంతి అనుమానం! అంతే"

"నవీన్ ఇంట్లో ఉన్నాడా...?" అన్నాడు రవికుమార్.

ఆమె తడబడింది. "నవీన్ ఇక్కడెందుకు ఉంటాడు?" అంది.

"మేం ఒకసారి లోపలకి వెళ్ళొచ్చా?" అన్నాడు అతడు ఆమె మాటలని వినిపించుకోకుండా. అలా అనడముతో పాటూ ఆమె అనుమతితో సంబంధం లేకుండా లేచి లోపల గదిలోకి వెళ్ళిపోయాడు. ఆమె చూస్తూవుండగానే ఇంట్లో అన్ని గదుల్లోకీ వెళ్ళి చివరకి బాత్రూమ్స్ కూడా చెక్ చేసేశాడు.

తిరిగి హాల్‌లోకి వస్తూ "ఇక్కడకూడా లేడు!" అన్నాడు.

"నవీన్ ఎక్కడున్నాడు?" అన్నాడు ప్రియాంకవైపు తిరిగి. అతడి ప్రవర్తనకి ప్రియాంక షాక్ అయినట్టుగా అలా చూస్తూ ఉండిపోయింది

"తెలియదు! అతడెక్కడ ఉన్నాడో నాకెలా తెలుస్తుంది?" అంది.

"పోనీ ఈ విషయం చెప్పు. అతడితో కలిసి నువ్వు తరచుగా వీళ్ళ బ్యాంకుకి ఎందుకు వెళ్ళావు? అతడి అకౌంట్ నుంచి నీ అకౌంట్‌కి తరచుగా డబ్బెందుకు ట్రాన్స్‌ఫర్ అయ్యేది?"

"అతడు నా ఫ్రెండ్. అతడి తరపున నేను కొన్ని ఇన్వెస్ట్‌మెంట్లు చేశాను. మా మధ్యన జరిగినవి ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్లు! అంతే" అంది ప్రియాంక.

ఆమె చాలా ప్రిపేర్డ్‌గా వుందని అర్థమయింది, ఆమె సమాధానాలు చూస్తుంటే. ఇల్లంతా చిందరవందరగా ఎవరో ప్రయాణానికి వెళుతుంటే ప్యాక్ చేస్తున్న హడావిడి కనిపిస్తోంది.

"ఏమిటిదంతా?" అని అడిగాడు ఎస్సై రవికుమార్.

"నేను... నేను రేపు యు.ఎస్. వెళుతున్నాను" తడబడుతూ చెప్పిందామె. నాకేదో అర్థమైనట్టుగా అనిపించింది.

"బ్యాంకులో అందరి డబ్బూ కాజేసి మీ అకౌంట్‌కి వేసుకుని చెయ్యాల్సిన గందరగోళం అంతా చేసేసి నువ్వూ నవీన్ కలిసి యు.ఎస్. చెక్కేద్దామని ప్లాన్‌చేస్తున్నారా?" అన్నాను కోపంగా.

"అయ్యో! యు.ఎస్. వెళ్ళేది నేను మాత్రమే. నవీన్‌తో కల్సికాదు. అసలు నవీన్ ఎక్కడున్నాడో ఏం చేస్తున్నాడో కూడా నాకు తెలియదు.

బ్యాంకులో అందరి డబ్బూ మేం కాజెయ్యడమేమిటి? మీరు ఎందుకు అతడికోసం వెతుకుతున్నారు? నన్ను ఎందుకు వేధిస్తున్నారు?" ఏడుపు గొంతుతో అంది ఆమె.

"ఇవాళ నీ అకౌంట్‌కి ఎంత డబ్బు వచ్చింది?" అని గాల్లో బాణం వేస్తూ అన్నాను. "డబ్బు రావడం ఏమిటి?" అందామె భయంగా.

అసలు ఇదంతా నవీన్ చేస్తున్నాడన్న విషయం తెలియగానే ఆమె అకౌంట్ చెక్‌చేసివుండాల్సింది. నాకు ఆ ఆలోచన ఇప్పుడు ఆమెనీ, ఆమె ప్రయాణ సన్నాహాలనీ చూస్తేకానీ రాలేదు.

"నాటకాలాడద్దు. మాకు అన్ని విషయాలూ తెలుసు. ఇవాళ నీ అకౌంట్‌కి నవీన్ నీకు ఎంత డబ్బు పంపించాడు?



ఆనందమానందమాయె...

'ఇన్‌షా అల్లా' సినిమాలో సల్మాన్‌ఖాన్‌తో కలసి నటించే అవకాశం దక్కినందుకు అలియాభట్ ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నది.

ఈ చిత్రాన్ని సంజయ్‌లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్నారు.

"సల్మాన్ సర్, సంజయ్ సర్‌ల కలయికలో సినిమా అంటేనే అద్భుతం. దానిలో నేను భాగం కావడం మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. నాకు తొమ్మిదేళ్ళ వయస్సులో సంజయ్ సర్ ఆఫీసుకు వెళ్ళినప్పుడే జీవితంలో ఎప్పటికయినా ఆయనతో కలసి సినిమా చేయాలని అనుకున్నాను" అంటూ అలియాభట్ ట్వీట్ చేసింది.

చెప్పు? లేకపోతే పోలీస్‌స్టేషన్‌కి రావాల్సి ఉంటుంది" అన్నాడు రవికుమార్.

"యాభై లక్షలు" చెప్పింది.

నేనూ, అర్జున్ ఒకరిముఖాలొకరు చూసుకున్నాం. రవికుమార్ ఆమెని చూస్తూ తన స్టైల్లో నవ్వాడు.

"ఇప్పుడు కూడా నవీన్ ఎక్కడున్నాడో నీకు తెలియదంటే నమ్మమంటావా? మర్యాదగా నవీన్ ఎక్కడ వున్నాడో చెప్పు. నవీన్ దొరికేవరకూ నువ్వు యు.ఎస్. కాదు, అస్సలు హైదరాబాద్ వదిలిపెట్టి వెళ్ళడానికి వీల్లేదు" అన్నాడు.

"నిజంగా నవీన్ ఎక్కడున్నాడో నాకు తెలియదు. నవీన్ ఇంతకు ముందు నాకు చాలాసార్లు డబ్బు ఇచ్చాడు. అలాగే ఈ యాభై లక్షలు కూడా ఇచ్చాడనుకున్నాను.

అతడు బ్యాంకులో దొంగిలించాడని నాకు తెలియదు. నిజానికీ డబ్బు అతడే పంపారో మరెవరైనా పంపారో కూడా నాకు తెలియదు.

నా అకౌంట్లో జమ అయితే అతడే పంపాడు అనుకున్నాను. కావాలంటే ఈ యాభైలక్షల్లో ఒక్క పైసాకూడానేను ముట్టుకోను. నన్ను యు.ఎస్. మాత్రం వెళ్ళనివ్వండి"అందామె ఎస్సైకిచేతులు జోడించి నమస్కారం చేస్తూ.

మేము మాట్లాడుకుంటుండగానే తలుపు తోసుకుని ఒక యువకుడు లోపలికి వచ్చాడు.

లోపల ఉన్న మమ్మల్నీ, ఎస్సైనీ చూసి స్టన్నయినట్టుగా ఆగిపోయాడు. ఆ వ్యక్తి అలా హఠాత్తుగా లోపలకి వచ్చేసరికి మేము నవీన్ గురించి అడిగినప్పటికన్నా ఎక్కువగా కంగారు పడింది ప్రియాంక. నేను ఆలోచిస్తుండగానే ఎస్సై అడిగాడు ప్రియాంకని "ఎవరు ఇతను?" అని

"మా కజిన్! నాకు తోడుగా అతనూ నాతోపాటు యుఎస్‌కి వస్తున్నాడు" తడబాటుని కప్పిపుచ్చుకుంటూ అంది ప్రియాంక.

ఒక్క నిమిషం మేమెవ్వరం ఏమీ మాట్లాడలేదు. అక్కడ జరుగుతున్న దాంట్లో ఏదో తేడావుంది. కానీ అదేమిటన్నది అర్థంకావడంలేదు. మా అందరిలోకీ ముందు తేరుకున్నది ఎస్సై రవికుమార్. "మీ ఇద్దరి మొబైల్ ఫోన్లూ, పాస్‌పోర్టులూ, టిక్కెట్లూ ఒకసారి నాకివ్వండి" అన్నాడు ప్రియాంకతో.

"ఎందుకు...?"

భయంగా అంది ప్రియాంక.

"ఎందుకో చెబితే కానీ ఇవ్వరా?" సీరియస్‌గా అన్నాడు ఎస్సై.

మారు మాట్లాడకుండా వాళ్ళ మొబైల్స్‌నీ, పాస్‌పోర్టులనీ తీసుకొచ్చి రవికుమార్‌కి ఇచ్చింది ఆమె.

అతడు వాటిని తీసుకుని జేబులో పెట్టుకుంటూ "రేపు ఉదయం మీరు పోలీస్‌స్టేషన్‌కి వచ్చి వీటిని కలెక్ట్ చేసుకోండి" అన్నాడు.

ప్రియాంక ఏమ్మాట్లాడాలో తెలియనిదానిలా చూస్తూండిపోయింది.

"నవీన్ ఎక్కడ ఉన్నా ప్రియాంకని కాంటాక్ట్ చెయ్యకుండా వుండడు. అతడి ఫోన్‌వస్తే, ఆ సిగ్నల్‌నిబట్టి అతడెక్కడున్నాడో ట్రేస్ చెయ్యచ్చు!" అన్నాడు ఎస్సై బయటకి వస్తుంటే.

తన ఆఫీసులో ఎవరికో ఫోన్ చేసి ప్రియాంక నెంబర్ చెప్పి "ఈ నెంబరుకి ఏ కాల్‌వచ్చినా వెంటనే ఎక్కడినుంచి వస్తోందో ట్రేస్ చేసి నాకు ఫోన్ చేసి చెప్పు. బీ అలర్ట్..." అని చెప్పాడు.

అతడు కేస్ డీల్‌చేస్తున్న విధానానికి ముచ్చటేసింది నాకు. అతడు రాకపోతే మా పని అంత సులువుగా అయ్యేదికాదనిపించింది.

మేము ప్రియాంక ఇంటినుంచి బయలుదేరి ఐదునిమిషాలు కాగానే నా ఫోన్ మ్రోగింది.

"ఏదో తెలియని నెంబర్. నవీనే ఐవుంటాడు!" అన్నాను ఉద్వేగంగా.

ఎస్సై రవికుమార్ వెంటనే తన ఆఫీసుకి ఫోన్ చేశాడు. వాళ్ళు ఆల్రెడీ అలర్ట్‌గానే ఉన్నారు.

నావంక బొటనవేలు ఎత్తిచూపించి మాట్లాడమన్నట్టుగా సైగ చేశాడు. నేను స్పీకర్ ఆన్ చేసి ఫోన్ ఎత్తాను.

మేము ఊహించినట్టుగా మాట్లాడుతున్నది నవీనే! "పోలీస్ కంప్లయింట్ విత్ డ్రా చేసుకున్నావా...? శాంతితో మాట్లాడావా?" అన్నాడు.

"చూడు నవీన్! నేనిప్పుడు కంప్లయింట్ విత్‌డ్రా చేసుకుంటే నీ భార్యని మోసగించిన కేసు పోతుందేమోకానీ, బ్యాంకు సాఫ్ట్‌వేర్ హ్యాక్ చేసిన కేసు మాత్రం నిన్ను వదలదు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. నువ్వు మాకు కోపరేట్ చేసి ఇదంతా ఆపేస్తే నీమీద కేసులేకుండా చేస్తాను" అన్నాను.

నవీన్ నవ్వాడు. "ఇదంతా నేనే చేశానని నేను చెబితేకానీ మీకెవ్వరికీ తెలియలేదు. ఇదంతా నిరూపించి మీరు నాకు శిక్షపడేలా చెయ్యాలంటే కొన్ని యుగాలు పడుతుంది. ఇంక మీరు నన్నేం చేస్తారు? నేను శాంతి నామీద పెట్టిన కేసుగురించి మాట్లాడుతున్నాను"

"నువ్వు ఎంత మూర్ఖముగా ఉన్నావో నీకు అర్థంకావడంలేదు. నేను ఈ గేమ్ ఇంకొద్దిసేపు కొనసాగించానంటే నీ ఉద్యోగంకూడా పోతుంది. కాబోయే భార్య అక్కకోసం ఇంత త్యాగం చెయ్యాలా?"

నేను మాట్లాడలేదు.

"నీకు రేపు ఉదయందాకా టైమిస్తున్నాను. అప్పట్లోగా నిర్ణయించుకుని నామీద ఇచ్చిన కంప్లయింట్ విత్ డ్రా చేసుకుని శాంతి నుంచి లెటర్ ఇప్పించు. నువ్వు బయటపడతావు" అని చెప్పి ఫోన్ పెట్టేశాడు నవీన్.

"బహుశా ఆ నవీన్ ఈపాటికేదేశం వదిలేసి పారిపోయివుంటాడు. అందుకే అంత ధైర్యంగా మాట్లాడుతున్నాడు. ఇప్పుడు వీళ్ళిద్దరూ వెళ్ళిపోవడానికి ప్లాన్‌చేసుకున్నారు"అన్నాడు అర్జున్.

అతడు ఫోన్ పెట్టెయ్యగానే తన ఆఫీసుకి ఫోన్ చేశాడు రవికుమార్.

"కాల్ ఎక్కడ్నుంచి వచ్చిందో ట్రేస్ అయ్యిందా?" అన్నాడు.

"ట్రేస్ అయింది సార్! ఆ కాల్ పంజాగుట్టనుంచి వచ్చింది"

రవికుమార్ వెంటనే పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కి ఫోన్‌చేశాడు. పంజాగుట్ట


పెళ్ళిపై ధ్యాసా...

ప్రస్తుతం కెరీర్‌లో ఆశించిన పరుగు కనపడలేదేమో త్రిషకు మళ్ళీ పెళ్ళివైపునకు మనస్సు మళ్ళినట్లుంది. ఇంతకుముందు ఓ వ్యాపారవేత్తతో నిశ్చితార్థం కూడా అయి, వివాహతంతు అక్కడితో ముగిసిపోయింది. దాంతో పెళ్ళిమాట ఆపేసి, కెరీర్‌పైనే దృష్టి సారించింది.

తెరపై బిజీ అయ్యే ప్రయత్నాల్లో పడింది. ముప్ఫయ్ దాటేసిన వయస్సు తొందరపడుతుందేమో మళ్ళీ పెళ్ళికబుర్లు చెపుతున్నది.

"భారతీయ వైవాహిక సాంప్రదాయంపైన పూర్తి నమ్మకం ఉంది. తప్పకుండా పెళ్ళిచేసుకుంటాను. బహుశా ప్రేమవివాహమేమో" అంటూ ఈమధ్య కబుర్లు వల్లించింది. మనస్సులో ఎవరైనా తిష్టవేశారా...?





ఒక కొత్త, మెరుగయిన నాయకత్వం బాధ్యతలు స్వీకరించేందుకు సరయిన సమయం ఇదే.

-శత్రుఘ్నసిన్హా, బి.జె.పి. ఎమ్.పి.

పోలీసులకి నవీన్ ఫోటోని మొబైల్ ఫోన్లో పంపి చెప్పాడు.

"ఈ ఫోటోలోని వ్యక్తి పంజాగుట్ట ప్రాంతంలోనే ఉన్నాడు.బ్యాంక్‌డేటాని హ్యాక్ చేసి గందరగోళం చేస్తున్నాడు.

నలుగురు కానిస్టేబుల్స్‌ని వెంటనే పంపి పంజాగుట్టలో ఉన్న హోటల్ రూమ్స్‌లోనూ, బ్యాచిలర్స్ హాస్టళ్లోనూ కూడా వెతికించండి. అవసరమయితే అనుమానంగా ఉన్న ఇళ్ళల్లో కూడా చూడండి. రెండుగంటల్లో అతడెక్కడున్నా మా ముందు ఉండాలి"

"నవీన్ గురించిన సమాచారం నాకు కచ్చితంగా రెండు గంటల్లో తెలుస్తుంది. తెలియగానే మీకు కబురుపెడతాను" అని చెప్పాడు ఎస్సై రవికుమార్.

నేనూ, అర్జున్ సెంట్రల్ సర్వర్ ఆఫీసుకి వెళ్ళాం. ఇంకా అన్నోన్ ట్రాన్సాక్షన్స్ జరుగుతూనే ఉన్నాయనీ, టోల్ ఫ్రీ నెంబర్‌కి విపరీతంగా కాల్స్ వస్తున్నాయని చెప్పింది ఆశా.

"అన్నీ మన బ్రాంచి అకౌంట్లే. ఎవరో మన బ్రాంచి డేటాని హ్యాక్ చేసి ఏదో వైరస్‌ని ప్రవేశపెట్టారట. దాంతో డేటా కరప్ట్ అయి ఈ ట్రాన్సాక్షన్స్ జరుగుతున్నాయని డేటా సెంటర్ వాళ్ళు చెప్పారు. రెమిడీ కోసం వాళ్ళు కూడా ట్రై చేస్తున్నారు" అంది.

నేనూ, అర్జున్ నీరసంగా కుర్చీల్లో కూలబడిపోయాం. నాకు ప్రియాంక ఇంట్లోచూసిన వ్యక్తిని ఎక్కడో చూశానని ఇందాకటి నుంచీ అనిపిస్తోంది.

ఎక్కడా? ఆమె ఇంటినుంచి బయటికి వచ్చినదగ్గరనుంచీ అదే విషయం ఆలోచిస్తున్నాను. అయినా గుర్తుకు రావడంలేదు. ఆ విషయం ప్రస్తుతం అనవసరమైనదే అయినా, ఎందుకో ఆ ఆలోచన నన్ను వదలడంలేదు.

కళ్ళుమూసుకుని గుర్తుతెచ్చుకోవడానికి ప్రయత్నించాను. ఎంత ఆలోచించినా గుర్తుకురాలేదు.

మూడుగంటలు గడిచాయి. ఆశా కుర్చీలో కూర్చునే నిద్రపోతోంది.

హాస్పిటల్‌కి ఫోన్ చేసి సౌరభ్ ఎలా ఉన్నాడో కనుక్కున్నాం.

అర్జున్ గంటగంటకీ రిపోర్టులు తీస్తూనేవున్నాడు. ఎస్సై రవికుమార్ దగ్గరనుంచి ఫోన్ రాలేదు. నిద్రలేక కళ్ళు మండుతున్నాయి.

ఆ రాత్రి అలాగే తెల్లవారిపోతుందేమోనని భయం వేసింది నాకు. సరిగ్గా తెల్లవారుఝూమున ఫోన్ వచ్చింది, ఎస్సై రవికుమార్ ఆఫీసునుంచి.

"సార్, మీరు ఇంకా ఇంటికి వెళ్ళలేదా?" ఆశ్చర్యంగా అడిగాను.

నా మాటలని పట్టించుకోకుండా అన్నాడు రవికుమార్ "ఆ ఫేక్ ట్రాన్సాక్షన్స్ ఏమైనా ఆగాయా?" అన్నాడు.

"లేదు సార్! నేనూ అర్జున్ గంట గంటకీ రిపోర్టులు తీస్తూనేవున్నాం. రేపు తెల్లారితే ఈ ట్రాన్సాక్షన్స్ ద్వారా ఎవరెవరి అకౌంట్లో డబ్బులు పడ్డాయో వాళ్ళు మెసేజీలు చూసుకుంటారు. చాలామంది డబ్బు డ్రా చేసేస్తారేమో కూడా. నాకు భయంగా ఉంది"అన్నాను. అతడేం మాట్లాడలేదు.

"నవీన్ ఆచూకీ ఏమయినా తెలిసిందా సార్?" అన్నాను.

"పంజాగుట్ట ప్రాంతము మొత్తం జల్లెడ వేసినట్టు వెతికేశారు మావాళ్ళు. అనుమానమున్న ప్రతి హోటల్‌రూమ్‌లోనూ, హాస్టల్స్‌లోనూ, రైల్వేస్టేషన్‌లోనూ, బస్టాపుల్లో మెట్రోస్టేషన్‌లోనూ, కొన్ని ప్రైవేటు ఇళ్ళల్లో కూడా వెతికారు.

అతడి జాడ ఎక్కడా కూడా తెలియలేదు. కానీ నీకు ఫోన్ చేసినప్పుడు వచ్చిన సిగ్నల్‌నిబట్టి అతడు కచ్చితంగా అక్కడే ఉన్నాడు. ఇంక వెతకాల్సిన ప్లేసులు కూడా ఏమీలేవు..." అన్నాడు ఎస్సై రవికుమార్.

"మరిప్పుడేం చేద్దాం సార్?"

ఇంకా ఉంది

పర్సనల్ ఎజెండా

సన్నీలియోన్

సన్నీలియోన్ ప్రయాణం గురించిన కబుర్లు, విమర్శలు ఎక్కువ. హార్డ్‌వర్క్ చేసే నైజం ఆమెలో పుష్కలంగా ఉంది.

భర్త డానియల్ వెబర్ ఆమెకో పిల్లర్. పిల్లల్ని దత్తత తీసుకుని అమ్మ అయింది.

▶ **కుటుంబాన్ని పెంచుకోవాలన్న ఆలోచన :** డానియల్ వెబర్‌కు, నాకు ఎనిమిదీ పది సంవత్సరాల క్రితమే కలిగింది

▶ **సరోగసి వర్కింగవుట్ కావడంలేదని :** బాధపడ్డాం. ప్రయత్నాలు చేస్తున్న కాలం అంతా అనేకలో ఫీలింగ్స్ ఉండేవి. ప్రతిరోజూ ఎమోషనల్‌గానే ఉండేది

▶ **ఇప్పుడు నేను :** ముగ్గురు పిల్లల తల్లిని. ప్రతి ఉదయం వారి నవ్వులతో, ఆటపాటలతో అన్నీ మర్చిపోతాము

▶ **పిల్లల పనులన్నీ :** నేను, నా భర్త దగ్గరుండి స్వయంగా చూసుకుంటాం. వేళకి తినిపించడం, ఆటలు, స్నానంవంటి పనులన్నీ పిల్లలు ముగ్గురికీ ఒకేసారి చేస్తుంటాం

▶ **మా కెరీర్‌గురించి :** నా కూతురు నిష ఇప్పుడిప్పుడే అర్థంచేసుకుంటున్నది. పనికోసం అమ్మానాన్నలు తమను వదిలివెళ్ళాలని తనకు అర్థమవుతున్నది. మగపిల్లలిద్దరికీ అప్పుడే తెలియదు. ఇంకా బాగా చిన్నవాళ్ళు కదా

▶ **నాపట్ల వచ్చే ప్రతికూల వ్యాఖ్యలు :** పిల్లల దృష్టికి వెళ్ళకుండా చూడాలని నేను ప్రయత్నించేంత వయస్సు వారికి లేదు. సామాజిక మాద్యమాలు, టెలివిజన్ వార్తలు, వార్తాపత్రికలు ఏవీ వాళ్ళకు తెలియని వయస్సు. సమయం, వయస్సు వచ్చినప్పుడు ఈ విషయాల్లో జాగ్రత్తపడతాను

▶ **గతంలోని తప్పుల్ని ఎలా సర్దుకున్నానంటే :** నేను, డానియల్ కలసి కూర్చుని వృత్తిరీత్యా అంశాలను విశ్లేషించుకునేవారం. ఏ మార్పులు కావాలో చర్చించేవాళ్ళం. మా చుట్టూ వున్నవాళ్ళతోనూ మాట్లాడి, ప్రశ్నించేవాళ్ళం. అలా, మా తప్పులనుంచి పాఠాలు అభ్యసించాం

▶ **విమర్శలను ఎదుర్కొనే తీరు :** నా వాస్తవిక ఆలోచనా విధానాలే అందుకు ఉపకరిస్తాయి. డానియల్ నుంచి అందే బలం ఎన్నోసార్లు నాకు ఉపకరిస్తుంది. ఇప్పుడా విమర్శలన్నీ పరిగణనలోకి తీసుకుంటూ నా సమయాన్ని వృథాపుచ్చుకోవడంలేదు

▶ **వృత్తిరీత్యా :** నేను పోగొట్టుకున్నది ఏదీలేదు. ఓ తలుపుతెరిచి లేకపోతే మరో తెరిచివున్న తలుపు కోసం వెతుక్కున్నాను. ఓ సినిమా విఫలం అయితే మరో విజయంకోసం ప్రయత్నించాను

▶ **ఇక్కడ నేను :** కేవలం పనికోసమే ఉన్నాను. అది నాకు కావాలి. అందుకోసం ఎంత శ్రమ అయినా చేస్తాను. ఎన్ని కష్టాల్ని అయినా భరిస్తాను



కదిలే బొమ్మల కబుర్లు



కావాలనే చేశా

కొంత విరామం తీసుకున్నాక చేసిన '118' సినిమాలో పాత్రనిడివి మరీ తక్కువ కదా అని నివేదా థామస్‌ను కదిలిస్తే, నిడివి ఇరవైనిమిషాలే అని తెలిసినా, ఇటువంటి పాత్రలో నేను ఎలా నటిస్తానో చూడాలని, ఛాలెంజ్‌గా తీసుకుని చేశా.

బాగా చేశానని అందరూ మెచ్చుకుంటుంటే ఆనందంగా ఉంది. అయినా నటించగల ప్రతిభ ఉన్నప్పుడు పాత్ర చిన్నదా? పెద్దదా అన్న మీమాంస అనవసరం" అంటూ సమాధానం ఇచ్చింది. ◆

Review

పులిజూదం

సాగదీసిన పరిశోధన

కొన్నాళ్ళక్రితం మలయాళంలో వచ్చిన సినిమా 'విలన్'. ఈ సినిమాను ఇప్పుడు తెలుగులోకి 'పులిజూదం' అంటూ అనువదించారు. ఈ వారం విడుదలయిన ఈ సినిమాలో భారీ తారాగణమే ఉంది. మోహన్‌లాల్, విశాల్, హన్సిక, రాశీఖన్నా, తెలుగు హీరో శ్రీకాంత్ తదితరులు ఉన్నారీ సినిమాలో.

ఇంతకీ ఇంత భారీ తారాగణం ఉన్న ఈ సినిమా కథేంటీ అంటే... సినిమా ఓపెన్ అవుతూనే మూడు హత్యలు జరుగుతాయి. వాటిని పరిశోధించడానికి ముందు పెద్దగా ఇష్టపడడు టాస్క్‌ఫోర్స్ ఆఫీసర్ మాథ్యూస్ (మోహన్‌లాల్). దానికి కారణం కొద్ది నెలలక్రితమే మాథ్యూస్ భార్య, కూతురు ఘోర ప్రమాదంలో మరణిస్తారు. ఐతే పై అధికారి కోరిక మేరకు రంగంలోకి దిగుతాడు.

హతులైన ముగ్గురిలో ఇద్దరికి ఓ సంఘటనతో లింక్ ఉంటుంది. మూడో వ్యక్తి ఎందుకు చంపబడ్డాడో అంతుపట్టదు. కానీ అంతలోనే మరో మూడు హత్యలు జరుగుతాయి. అందులో ఇద్దరికి మొదటి హత్యల్లో ఒక్కరికి లింక్ ఉంటుంది.దాంతో మాథ్యూస్‌కి ఓ ఐడియా వస్తుంది. అసలు ఈ హత్యలు ఏమిటి? చివరకు ఏం జరిగింది అన్నది మిగిలిన సినిమా.

మలయాళ సినిమాల్లో స్క్రీన్‌ప్లే అల్లిక బాగుంటుంది. ప్రేక్షకుడిని అలా అలా చూస్తూ ముందుకు సాగిపోయేలా చేస్తాయి మలయాళ సినిమాల స్క్రీన్‌ప్లేలు. అయితే ఈ సినిమావరకు దర్శకుడు ఉన్ని కృష్ణన్ ఓ కొత్త థియరీ తీసుకున్నాడు.

కర్మ సిద్ధాంతం లేదా ఫిలాసఫీని జోడిస్తూ పరిశోధనను ముందుకు తీసుకెళ్ళే పని పెట్టుకున్నాడు. నిజానికి నేరము... ఫిలాసఫీ ఈ రెండూ మిస్ మ్యాచింగ్ వ్యవహారాలు. కానీ సినిమాను ప్రారంభిస్తూనే, పరిశోధించే అధికారికి దుఃఖంపెట్టి, వృత్తిమీద విరక్తిపెట్టి, ఆపైన రంగంలోకి దింపాడు దర్శకుడు.

'ప్రపంచంలో ఓ మనిషిని ఇంకో మనిషి చంపడంకన్నా అసహజమైన చర్య మరోటి లేదు' అన్నది సినిమా విషయంలో కీలకమైన డైలాగు. తప్పు చేసిన వాడిని కర్మఫలితానికి వదిలేయాలన్నది అండర్ కరెంట్ మెసేజ్. ఎప్పుడయితే దర్శకుడు ఇలాంటి వైవిధ్యమైన వ్యవహారాన్ని తలకెత్తుకున్నాడో, సినిమా నడక చాలా నెమ్మదిగా సాగుతుంది.

సినిమాలో ఆసక్తికరమైన హత్యలు-పరిశోధన అనే విషయాలు వున్నాకూడా, మధ్యలో ఈ తరహా విధానంవలన సినిమా నడక బాగా నెమ్మదించినట్లు కనిపిస్తుంది. అందువల్ల ప్రత్యేకించి, ఈ జోనర్‌ను ఇష్టపడేవారికితప్ప మిగిలినవారికి కాస్త ఇబ్బంది అనిపిస్తుంది. సినిమా తొలిసగం స్మూత్‌గా టేకాఫ్ తీసుకుని, కాస్త మంచి సినిమా చూడబోతున్నాం అనే ఫీలింగ్ కలుగచేస్తుంది.

కానీ రాను రాను విశ్రాంతి దగ్గరకు వెళ్తున్నకొద్దీ సినిమాను సాగదీసిన ఫీలింగ్ బలపడుతూవస్తుంది. సినిమా రెండో సగంలోకి ప్రవేశించాక, ఎప్పుడయితే సినిమాలోని కీలక సస్పెన్స్ పాయింట్‌ను వెల్లడించేస్తారో? ఇక వ్యవహారం చప్పబడిపోతుంది. దాంతో సినిమా ఇంక ఏ దారిన వెళుతుందో అని అనుకుంటూ చూడడంతప్ప వేరే ఆసక్తికర పాయింట్ వుండదు.

బావున్నదండీ...

కెరీర్‌లో పెద్దగా దూసుకుపోలేకపోయినప్పటికీ కేథరిన్ తెలుగు, తమిళ, మలయాళ భాషలను చుట్టేస్తూ, నెమ్మది నెమ్మదిగా సినిమాల సంఖ్యను పెంచుకుంటూవస్తున్నది.

కళ్ళను ఎటు కావాలంటే అటు తిప్పేస్తూ వగలు ఒలికించే ఈ కులుకులాడికి యూత్‌లో క్రేజ్ బాగానే ఉంది. అందుకేనేమో సినీ జయాపజయాలతో నిమిత్తంలేకుండా ఏదోక చిన్నో చితకో అవకాశాలు వస్తూనే వున్నాయి. తమిళంలో విజయం సాధించిన 'తేరి' సినిమాను తెలుగులో రీమేక్ చెయ్యబోతున్నారు.

ఈ సినిమాలో కాజల్‌తోపాటు కేథరిన్ కూడా నటిస్తుంది. అలాగే అల్లు అర్జున్‌తో కలసి పూజా హెగ్డేతోపాటు మరో హీరోయిన్‌గా నటిస్తున్నది. మొత్తానికి రెండు పెద్ద సినిమాల్లో అవకాశాలు పొంది భలే ఛాన్సులంటూ మురిసిపోతున్నది. ◆





పైగా సినిమాలో కీలకపాత్రకు, పెద్ద స్టార్‌లను ఎప్పుడయితే తీసుకున్నారో, ముగింపు విషయంలో కాస్త అటు ఇటుగా వెళ్ళాల్సివస్తుందని ముందుగానే అర్థమయిపోతుంది. దాంతో ద్వితీయార్థం అంతగా ఆసక్తికరంగా నడవదు. ముగియదు.

అయితే సినిమాలో కెమెరా పనితనం, షాట్ డివిజన్, నేపథ్యసంగీతం బాగుండి సినిమాను మరీ చూడలేనంత భయంకరంగా మార్చలేదు.

కేవలం దర్శకుడు ఎన్నుకున్న స్క్రీన్‌ప్లే విధానం, ఫిలాసఫీ టచ్ కథ కలిసి సినిమాను సామాన్య ప్రేక్షకులకు దూరం చేశాయి.

ఇలాంటి సినిమాలో నటించినవారంతా కాకలు తీరినవారే. మోహన్‌లాల్, విశాల్, శ్రీకాంత్, హన్సిక, రాశీఖన్నా ఇలా అందరూ పాత్రల్లోకి ఒదిగి నటించ గలిగిన వారే. అందువల్ల బాగానే చేశారు.

డబ్బింగ్ డైలాగులు బాగానే వున్నాయి. పరిశోధన సినిమాలు ఇష్టపడేవారు చూడొచ్చు. బోర్‌గా వుంటాయనుకునేవారు వదిలేయవచ్చు.

ప్లస్‌పాయింట్స్...
స్టార్ కాస్ట్, టెక్నికల్ వర్క్

మైనస్‌పాయింట్స్...
స్లో నెరేషన్

పంచ్‌లైన్
నేరము-వేదాంతము ◆

ఎలా ఆడుతున్నాయి?

- అసలే ప్రీ సమ్మర్, పరీక్షలు, నాన్ సీజన్ అనుకుంటే, ఎన్నికలు వచ్చాయి. జనం దృష్టి అంతా ఎన్నికలమీద ఉందితప్ప సినిమాలమీద లేదు. దాంతో సినిమాల విడుదల కూడా ప్రీ సమ్మర్‌లో ఉండే అవకాశం తగ్గింది.
- ఏప్రిల్ ఫస్ట్ వీక్ తరువాతతప్ప థియేటర్‌లలోకి సినిమాలు వచ్చే పరిస్థితి లేదు. అదికూడా సమ్మర్ అంతా వారానికి ఒక్క సినిమాతప్ప అవకాశం కనిపించడంలేదు.
- సమ్మర్ దాటితే అంటే మే దాటితే మళ్ళీ సినిమాలు ఉండే అవకాశం చాలా తక్కువ కనిపిస్తోంది. ◆



తెలుగుకే తొలి ప్రాధాన్యం

మొదటి సినిమా 'ఆర్ ఎక్స్ 100'తో పాయల్ రాజ్‌పుత్ పేరయితే బ్రహ్మాండంగా గడించిందికాని, అవకాశాలుమాత్రం అంతంతమాత్రంగానే ఉండిపోయాయి. ప్రస్తుతం గాడిలోపడి అవకాశాల్ని బాగానే అందుకుంటున్నది. 'వెంకీ మామ'లో ఓ హీరోయిన్‌గా నటిస్తున్నది. తాజాగా ఇంకో రెండు ఆఫర్లొచ్చాయట. నాగార్జున హీరోగా రాబోయే చిత్రంలో బెల్లంకొండ శ్రీనివాస్ సినిమాలో నటించనున్నదని వినికిడి.

ప్రస్తుతం పంజాబీ సినిమాలూ చేస్తున్న పాయల్ రాజ్‌పుత్ ఈ వరస అవకాశాలతో ఇకపై తెలుగు చిత్రాలకే తొలి ప్రాధాన్యం ఇస్తానంటున్నది. ◆



దురుసుగానూ ఉండాలి

తాను ఎప్పుడూ తప్పుచేయలేదుకాబట్టి తనకు భయమనేది తెలియదంటున్నది కాజల్ అగర్వాల్.

"నా మనస్సులో ఏదుంటే అదే మాట్లాడతాను. ప్రతిసారీ పరిశ్రమలో అణిగిమణిగివుండాలంటే కుదరదు. కొన్నిసార్లు దురుసుగానూ ఉండాల్సివస్తుంది. అది అవసరం.

నేను చెప్పుడు మాటలు వినను. వాటిని ప్రోత్సహించను. ఎదుటివారిని గౌరవిస్తాను. వారి మాటలు వింటాను. అమ్మా, నాన్న, చెల్లి నా చుట్టూ ఎప్పుడూ రక్షణకవచంలా ఉంటారు" అంటూ అవీ ఇవీ అన్నట్లు చెప్పుకొచ్చింది. ఇప్పుడెందుకో ఈ స్వోత్కర్ష? ◆



ఆ రెండూ వదలను

కెరీర్ పరుగు ఎలాగూ లేదుకదా, పెళ్ళెప్పుడో అని పూర్ణను కదిలిస్తే, సిన్సియర్‌గా సమాధానం చెప్పింది. "నాకు పెళ్ళిచేయాలని మా ఇంట్లోవాళ్ళు గట్టిగా ప్రయత్నిస్తున్నారు. కాని పెళ్ళికొడుకు తరుపు వాళ్ళు నేను నటన వదిలేయాలని అంటున్నారు.


నేనెంతో ఇష్టపడే డ్యాన్స్ చెయ్యకూడదంటున్నారు. పెళ్ళికోసం నేను ఈ రెండింటినీ వదులుకోలేను. నా కెరీర్‌ను, నా ఇష్టాలను గౌరవించే వ్యక్తి లభిస్తే తప్పకుండా చేసుకుంటాను" అని చెప్పింది. ◆



ఇష్టమైన పాత్ర

'కోటి గొబ్బ 3'లో ఇంటర్‌పోల్ ఆఫీసర్ కంగన పాత్రలో నటిస్తున్నది, హాటెస్ట్ అందాల తార శ్రద్ధా దాస్. కోటిగొబ్బ ఫ్రాంచైజీలో ఇది మూడోచిత్రం.

"ఈ సినిమా షూటింగ్ మళ్ళీ మొదలయింది. నాకెంతో ఇష్టమయిన పాత్ర ఇది. అటువంటి పాత్ర చేస్తున్నందుకు నాకు చాలా చాలా ఆనందంగా ఉంది" అంటున్నది శ్రద్ధాదాస్. 'కోటి గొప్ప 2' తెలుగులో 'కోటికొక్కడు' టైటిల్‌తో విడుదలైంది. ◆



అతని సిఫార్సుతో...

పాత్రల నిడివితో నిమిత్తం లేకుండా అభినయానికి అవకాశం ఉన్న పాత్రలకే నిత్యామీనన్ ఓటు వేస్తుంటుంది. అలా మంచి నటి అన్న ముద్ర వేయించుకున్నది. ముక్కుసూటిగా నడిచే తత్వమూ ఆమె స్వంతం. తెలుగులో సంఖ్య తక్కువే అయినా తమిళ, మలయాళ భాషల్లో బిజీగా ఉంది.

తొలిసారిగా ఉత్తరాది నుంచి పిలుపు అందుకుని గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసింది. 'మిషన్' సినిమాలో మరో ముగ్గురు తారలతో కలసి నటిస్తున్నది.

ఇంతకూ విషయం ఏమిటంటే, ఈ సినిమాలో పాత్రకోసం నిత్యామీనన్‌ను హీరో అక్షయ్‌కుమార్ సిఫార్సు చేశాడట! ◆



నా ఫోటోలు... నా ఇష్టం

ఎన్నో ఆశలు పెట్టుకున్న 'వేర్ ఈజ్ వెంకటలక్ష్మి' సినిమా ప్రేక్షకులముందుకు వచ్చిందికాని, రాయ్ లక్ష్మికి పెద్దగా ప్లస్ కాలేదు.

ఆశించినమేరకు స్పందన రాలేదన్న నిరాశను పక్కన పెట్టేసిన రాయ్‌లక్ష్మి తమిళ సినిమా 'నీయా-2' ప్రమోషన్లలో అనేక విషయాలను చెప్పుకున్నది.

తాను అమితంగా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసే బికినీ ఫోటోలగురించి ప్రస్తావిస్తూ-

"నేను ఎక్కడకు వెళ్ళినా గుర్తుగా ఉంటాయని సెల్ఫీలు తీసుకుంటాను. ముంబయ్‌లో బికినీలు వెరీ కామన్. అవే పెట్టా. అంతేకాని, నేను వీటిని పబ్లిసిటీకోసం పోస్ట్ చేయలేదు. నన్ను బికినీలో చూడడం ఇష్టంలేకపోతే కళ్ళుమూసుకోండి" అంటూ రుసరుసలాడింది రాయ్‌లక్ష్మి.

చివరి రోజుల్లో...

రచయితను అతని రచనల ద్వారానే చూడాలా! అతని వ్యక్తిగత జీవితం కూడా చూడాలా! ఇది ఒక చిత్రమయిన ప్రశ్న.

కొందరు పేరుపొందిన కళాకారులు నా కళకు.. నా వ్యక్తిగత జీవితానికి సంబంధం ఏమిటి... నన్ను నా కళద్వారానే కదా వారు తెలుసుకుంది. నాలోని కళాకారుడిని మాత్రమే వారు చూడాలిగాని, నా ఇంటిలో నేనేమి చేస్తానో, ఎవరితో తిరుగుతానో వారికెందుకు అని ప్రశ్నించాడు.

ఆ సమాధానంతో ఆయన స్థాయి కళాకారులే చాలామంది అంగీకరించలేదు. కళలో ఎంత నిష్ఠాతులో అంత స్వచ్ఛత, వ్యక్తిగత జీవితంలోనూ వుండి తీరాలని వారు వాదించారు. ఆ వాదోపవాదాలకు అంతు ఉండదు. అలా వ్యక్తిగత జీవితం నీచంగా ఉన్నా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందిన రచయితగా గుర్తింపుతెచ్చుకున్నవాడు దోస్తోవ్ స్కీ.

రష్యన్ రచయితల్లో అతని స్థాయిలో నిలిచే రచయితలను వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు.



దోస్తోవ్ స్కీ
(1821-1881)

దోస్తోవ్ స్కీ రచనలు 170 భాషలలోకి అనువదింపబడ్డాయంటే అతను పాఠకులను ఎంత గొప్పగా మెప్పించగలిగాడో ఊహించవచ్చు.

1821 నవంబరులో ఒక సంపన్న కుటుంబంలో పుట్టినప్పటికీ టీనేజ్ వయసు వచ్చేసరికి సంపద పోయింది. ఇంజనీరింగ్ చదివి ఉద్యోగం రావటంతో విలాస జీవితం గడిపే ఆదాయం వచ్చింది.

అదనపు ఆదాయంకోసం ఇతరుల రచనలు అనువాదం చేసేవాడు. అలా అతనికి రచన అలవాటయింది. తొలి రచన 'పూర్ ఫోల్క్' అనేదానితోనే దోస్తోవ్ స్కీకి ప్రాచుర్యం లభించింది. అయితే దానితోపాటే అతనికి అహంభావం వచ్చింది.

తనలాంటి రచయిత మరొకరు రష్యాలో లేరని, తాను రంగంలోకి దిగితే మిగిలినవారంతా తప్పుకోక తప్పదన్న గర్వం వచ్చింది. ఆ గర్వం దిగిపోవటానికి ఆ తర్వాత వరసగా వచ్చిన ఫ్లాప్ నవలలు చాలు. ఇక అక్కడనుండి అతిజాగ్రత్తగా రచనలు చెయ్యటం మొదలుపెట్టాడు.

దోస్తోవ్ స్కీవంటి ఒక గొప్ప రచయితను ఈ లోకం కోల్పోయే పరిస్థితులు ఒకసారి వచ్చాయి. అతను ప్రకటించిన ఉదారభావాలను నేరంగా పరిగణించి నాటి రష్యన్ జార్ రాజులు అతనికి ఉరిశిక్ష విధించారు. ఇక ఉరితీస్తారనగా రాజు మనసు మార్చుకుని క్షమాభిక్షపెట్టి, ప్రవాస శిక్షగా మార్చాడు.

సైబీరియాలో పలు సంవత్సరాలు శిక్ష భరించాడు. ఆ కాలంలో అటువంటి శిక్షలకు గురైన రచయితలు శిక్ష ముగిసినతర్వాత తిరిగి రచనలు చేయాలంటే రాజు అనుమతి అవసరం. ఆ అనుమతికోసం రాజుగారిని పొగుడుతూ, స్తుతిస్తూ కవిత్వం రాశాడు.

అతనికి ప్రేమ తెలియదు. కాని అమ్మాయిలతో అనుభవాలు కావాలి. ఏ అమ్మాయిని చూసినా వారిని లైంగిక కోణంలోనే చూసేవాడు. రచనలు మహా అద్భుతంగా చేసేవాడు. అందుకే దోస్తోవ్ స్కీని ఈవిల్ జీనియస్‌గా వర్ణించాడు గోర్కీ.

దేశభక్తి గేయాలు రాశాడు. అలా దిగజారి మనసు చేసి చంపుకున్న పనులతో దోస్తోవ్ స్కీ తిరిగి రచయితగా కొత్త జీవితం ప్రారంభించాడు.

ఒకవైపు రచనలు, మరోవైపు వ్యక్తిగత జీవితంలో ఒడుదుడుకులు. ఒక చిత్రమైన మనసు అతనిది. అతని రచనమీద అతనికి అదుపు ఉండదు అని ఒప్పుకునేవాడు. ఎక్కడో మొదలుపెట్టి ఎటో పోతుంది.

అతని నవలలోని అంశాలులాగానే అతని జీవితం కూడా ఎటువంటి అదుపు లేకుండా మలుపులు తిరిగింది. దోస్తోవ్ స్కీకి చిన్నప్పుడే వచ్చిన మూర్ఛవ్యాధి అతన్ని వదలలేదు. మరోవైపు అతనికి ప్రేమ తెలియదు.కాని అమ్మాయిలతో అనుభవాలు కావాలి.

ఏ అమ్మాయిని చూసినా వారిని లైంగిక కోణంలోనే చూసేవాడు. రచనలు మహా అద్భుతంగా చేసేవాడు. అందుకే దోస్తోవ్ స్కీని ఈవిల్ జీనియస్‌గా వర్ణించాడు గోర్కీ. ప్రియురాలితో అనుభవాల గురించి, తనతో ప్రేమగా మెలిగినవారిచుట్టూ నవలలు అల్లేవాడు. రచనలతో డబ్బు ఒక మోస్తరుగా వచ్చేది. ఆ వచ్చిన డబ్బును జూదంలో పెట్టేవాడు.

దోస్తోవ్ స్కీ వ్యసనపరుడు. జూదంకోసం ఐరోపా దేశం వెళ్ళాడు. తనవెంట ప్రియురాలిని తీసుకు వెళ్ళాడు. అతనిలోని రచయితను అభిమానించిన అమ్మాయిలకు అతనిలోని 'సైకికో'ని చూసి భయం వేసేది. ఎంతోకాలం అతనితో ఉండేవారు కాదు.

వెళ్ళిపోతామంటే కాళ్ళమీదపడి బ్రతిమిలాడేవాడు. ప్రియురాలిగా వద్దు, కేవలం సోదరిగా అయినా వెంట ఉండు అంటూ బ్రతిమలాడుకునే అతని మనస్తత్వం చూసి నివ్వెరపోయేవారు.

ఆదాయం తక్కువ, వ్యసనం ఎక్కువ. జల్సాలపై మక్కువ. ఫలితం అప్పులు. ఆ అప్పుకోసం పబ్లిషర్స్ పెట్టిన నిబంధనలకన్నింటికీ ఒప్పుకుని సంతకం పెట్టేవాడు. ఒప్పుకున్న సమయానికి నవల రాసి అందివ్వలేక నానా ఇబ్బందీ పడేవాడు.

అందుకే సోమర్‌సెట్‌మామ్ దోస్తోవ్ స్కీని తన గురించితప్ప మరి ఎవరిగురించీ పట్టించుకోని మనిషి అని విమర్శించాడు.

దోస్తోవ్ స్కీకి పేరు తెచ్చిన 'క్రైమ్ అండ్ పనిష్మెంట్' అనే నవల అటువంటి ఒత్తిడిలో రాసింది.

చివరిగా అతని జీవితంలోకి వచ్చింది అసలైన ప్రేమికురాలు అన్నా గ్రిగోర్ యేకనా. ఆమె అతన్ని ఆరాధించింది. కాని అతను ఆమెను కామించాడు. అతని జూదపు అలవాటును ఆమె భరించింది. ఇంట్లోని వస్తువులనమ్మి అతనికి డబ్బు ఇచ్చేది.

చివరి దశలో అర్థంచేసుకున్నాడు, తన జూదం అలవాటు ఎటువంటి పతనానికి దారితీయించింది. ఇక ఆడను అని ఒట్టుపెట్టుకున్నాడు. అది అతని చేతిలోని పని. కాని అప్పులు, ఆర్థిక ఇబ్బందులు, మూర్ఛవ్యాధి... అవి అంత సులభంగా వదిలేవి కావు. అయినా ఆదాయంకోసం రచనలు చేశాడు.

మిగిలిన రచయితలకన్నా తనకు తక్కువ ఇస్తున్నారన్న బాధ ఉండేది. కాని అతడు చేయగలిగిందేమీ లేదు. డబ్బులేక, తగిన పోషక పదార్థాల ఆహారం తినక అతని మూర్ఛవ్యాధి ముదిరింది. ఐనా అద్భుతమైన రచనలు, ప్రసంగాలు చేసి మెప్పించాడు.

గౌరవ సంస్థలలో సభ్యుడయ్యాడు. కాని చిన్న అపార్ట్‌మెంట్‌లోకి నివాసం మార్చుకోవాల్సివచ్చింది. ఊపిరితిత్తులలో నీరు చేరింది. ఊపిరి ఇబ్బంది. శరీరానికి రక్తసరఫరా సరిగా లేదు.

అది తగ్గేది కాదన్నారు వైద్యులు. చివరి నాలుగు సంవత్సరాలు అలాగే ఇబ్బందిపడ్డాడు. తన పిల్లలను చుట్టూ కూర్చోపెట్టుకుని బైబిల్‌లోని వాక్యం చదివి వినిపించాడు.

"హియర్ నౌ... పర్మిట్ ఇట్. డునాట్ రిస్ట్రైన్ మీ" అంటూ ప్రాణాలు వదిలాడు.

వేలాదిమంది పాఠకులు వెంటనడిచివచ్చి దోస్తోవ్ స్కీకి వీడ్కోలు పలికారు.

ఈ శీర్షిక మీదే

ఉత్తమ ప్రశ్న-సమాధానం

ఉత్తమ ప్రశ్నకు ₹500
ప్రతి ప్రశ్నకు ₹300 బహుమతి

➜ ఒ.వెంకటేశ్వర్లు, నెల్లూరు
పుస్తకం?
తలదించుకొని చదివితే, తల ఎత్తుకునేలా చేస్తుంది.

➜ ఆర్.ప్రశాంతి, విజయనగరం
తారలు లావెక్కేదెప్పుడు?
అవకాశాలు 'సన్న'గిల్లినప్పుడు.

➜ ఎ.అశోక్‌కుమార్, హైదరాబాద్
ఎవరూ ఇష్టపడని శుద్ధి కార్యక్రమం?
దేహశుద్ధి.

➜ ఎన్.ఎస్.చంద్రబోస్, విశాఖపట్నం
కొంతమంది ఆడవాళ్ళు 'కాలు' జారుతారు ఎందుకు?
'ఎత్తుమడం' 'హైహీల్స్' చెప్పులు వేసుకుంటారు కనుక.

➜ యల్లా ముత్యాలరావు, రాయకుదురు
టీవీ సీరియళ్ళకుసెన్సార్‌పెడితే?
ఒక్క ఎపిసోడ్‌తో సీరియల్ పూర్తవుతుంది!

➜ మొర్రి గోపి, కవిటి
ఆకతాయి?
తెలుగు టీచర్ అతిశయోక్తి అలంకారానికి ఉదాహరణ చెప్పమంటే, 'మీరు చాలా చక్కగా పాఠం చెబుతారు' అని అనేవాడు.

➜ బి.మాన్‌సింగ్ నాయక్, కారంపూడి
ఆస్పత్రులు... కామెంట్?
మందుపాతరలు.

➜ బి.ప్రసాదరావు, హైదరాబాద్
కష్టాలు కలకాలం ఉండవంటారెందుకని?
'కల' కాలం తక్కువ కాబట్టి.

➜ కె.ఉదయబాబు, సికింద్రాబాద్
'జిగురు-నిప్పు'ల పోలిక?
రెండూ అంటించడానికే.

➜ పి.వి.రమణకుమార్, చిలకలూరిపేట
వి.ఐ.పి. అంటే?
విచిత్రంగా ఇతరులతో ప్రవర్తించేవాడు.

➜ షేక్ యాకుబ్ పాషా, ఖమ్మం
భర్త అవాక్కయ్యేదెప్పుడు?
'నా చెప్పులను శుభ్రంగా తుడుస్తున్నావెందుకు?' అని భర్త అంటే, 'నీకు ఏదైనా పనిచెప్తే నా చెప్పుతో నేను కొట్టుకుంటానన్నారుకదా' భార్య అన్నప్పుడు.

➜ ఎల్.లక్ష్మీనాయుడు, విశాఖపట్నం
రౌడీలు ఎలా ప్రవర్తిస్తారు?
'చాకు' చక్యంతో!


B హ్యాపీ

ఇంటర్నెట్ కొత్తగా వస్తున్న రోజులు.

బాలీవుడ్ నటుడు షమ్మీకపూర్ కంప్యూటర్‌లో కనిపించేవాడు ఎప్పుడూ.

"మీకు అంత సులభంగా కంప్యూటర్ విషయం ఎలా అర్థమైంది" అంటే, "భలేవాడివే... అసలు యాహూని కనుక్కుందే నేనుకదా.. 'జంగ్లీ' సినిమాలో 'యాహూ' అని పాడుతూ గెంతులేసింది గుర్తులేదా" అనేసరికి, అందరూ నవ్వారు.

ఈ కార్టూన్ మీదే



"**మీ** పేరేమిటండీ" అడిగాడు బ్యాంక్ క్లర్క్.

"చెక్‌మీద సంతకం పెట్టా చూడలేదా" అన్నాడు కాంట్రాక్టర్ కనకయ్య అహంభావంతో.

"అయ్యా ఆ సంతకం చూసే మీ పేరు తెలుసుకోవాలనుకుంటున్నా" అన్నాడు బ్యాంక్ క్లర్క్.

"**ఇ**ప్పుడే చెపుతున్నా మన పిల్లాడికి హోమ్‌వర్క్‌లో సహాయం చెయ్యండి... ఇంకో రెండు క్లాసులు దాటి హైస్కూల్‌కి వచ్చాడంటే మీరుచెప్పాలన్నా ఆ లెక్కలు చెప్పలేరు" అంటూ హెచ్చరించింది భార్య.

"**నా**లుగు రోజులనుండి గొడ్డులాగా పనిచేశా... ఇప్పుడేమో జ్వరం వచ్చింది" అంటూ వచ్చాడు గుమాస్తా సదానందం.

"అలాగా... కాస్త రెస్ట్ తీసుకుంటుండు. పశువుల డాక్టర్‌ని పిలిపిస్తా" అన్నాడు అలవాటుగా.

"**భ**గవంతుడు రెండు కాళ్ళు ఎందుకు ఇచ్చాడురా!" అని అడిగితే,

"కారు నడపటానికి" అన్నాడు గుజరాతీ.

"మరి రెండు చేతులు ఎందుకు" అంటే,

"డబ్బులు లెక్కపెట్టుకోవటానికి" అని ఠక్కున సమాధానం చెప్పాడు మరో గుజరాతీ.

"**అ**దేమిట్రా అ గుండెభాగానికి బ్యాండేజ్ కట్టు ఉన్నావు"

"ఏం చెయ్యనురా... నిన్న మా నాన్న తిట్టినతిట్లకు హృదయం గాయపడిందిరా"



SWATI SAPARIVARA PATRIKA PRINTED AT ANIL SWATI PRESS AUTONAGAR VIJAYAWADA
RNI 38008 / 1984 REGD NO.VJ / 025 / 2018-20

